నవతెలంగాణ శుక్రవారం 2 మే 2025

# నేటినుంచి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో గతనెల 29న ప్రారంభమయ్యాయి. గతనెల 30 వరకు ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు 86,762 మంది అభ్యర్థులు దరఖాస్తు చేస్తే 81,198 మంది హాజరయ్యారు. శుక్రవారం నుంచి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆదివారం వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. మూడు రోజులపాటు ఆరు విడతల్లో పరీక్షలను నిర్వహిస్తారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగానికి 2,20,117 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు.

# నేడు దోస్త్ నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ శుక్రవారం విడుదల కానుంది. దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియతోపాటు షెడ్యూల్‌ను ప్రకటిస్తారు. గతనెల 22న ఇంటర్మీడియెట్ ఫలితాలు విడుదలైన విషయం తెలిసిందే. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 2,93,852 మంది, ఒకేషనల్ విభాగంలో 28,339 మంది ఉత్తీర్ణత పొందారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగం రెగ్యులర్‌లో 2,85,435 మంది, ఒకేషనల్ జనరల్ విభాగం రెగ్యులర్‌లో 28,713 మంది విద్యార్థులు పాసయ్యారు.

మన తెలంగాణ
శుక్రవారం 2, మే 2025

# నేడు దోస్త్ నోటిఫికేషన్

మన తెలంగాణ/హైదరాబాద్:ఇంటర్ మీడియట్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ జారీ చే సింది. డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహించే దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ) నోటిఫికేషన్ నేడు వి డుదల చేయనున్నట్లు తెలిపింది. శుక్రవారం మధ్యా హ్నం 12.30 గంటలకు ఉన్నత విద్యామండలి చై ర్మన్, కన్వీనర్ బాలకృష్ణా రెడ్డి దోస్త్ నోటిఫికేషన్ వి డుదల చేయనుంది. ఈ మేరకు గురువారం జరిగిన దోస్త్ కమిటీ సమావేశంలో షెడ్యూల్‌ను ఖరారు చే శారు. ఈ సారి మూడు విడతల్లో సీట్లు భర్తీ చేయ నున్నారు. కాగా, తెలంగాణలో ఇంటర్ ఫలితాలు వెలువడి వారం రోజులు గడుస్తున్నా ఇంకా దోస్త్ నోటిఫికేషన్ వి డుదల కాకపోవంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఈ క్రమంలోనే శుక్రవారం దోస్త్ నోటిఫికేషన్ రానున్నడంతో కళాశాలల్లో దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థులు సిద్ధం అవుతున్నారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 2, మే 2025

# డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం నేడే దోస్త్ నోటిఫికేషన్

## 3 విడతల్లో ప్రవేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం శుక్రవారం దోస్త్ నోటిఫికేషన్ విడుదల కానుంది. మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మగాంధీ, శాతవాహన, జేఎన్టీయూహెచ్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, తదితర సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. మూడు విడతల్లో ప్రవేశాలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. దోస్త్ వెబ్‌సైట్, మొబైల్ యాప్, మీసేవ యాప్, మీసేవ కేంద్రాల ద్వారా ప్రవేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

శుక్రవారం | 2 | మే | 2025
హైదరాబాద్ | www.sakshi.com

# నేడు దోస్త్ నోటిఫికేషన్

## డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు రంగం సిద్ధం

- సున్నా ప్రవేశాలున్న కాలేజీలకు గుర్తింపు రద్దు
- అందుబాటులో 3.93 లక్షల సీట్లు
- బకెట్ విధానం యథాతథం.. సిలబస్‌పై రాని స్పష్టత



సాక్షి, హైదరాబాద్: డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన ప్రక్రియ మొదలైంది. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ శుక్రవారం విడుదల చేస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి తెలిపారు. ఇలా ఆలస్యంగా నోటిఫికేషన్ ఇవ్వడం కొన్నేళ్లలో ఇదే తొలిసారి. దోస్త్ నిర్వహణకు కొన్ని మార్పులు, చేర్పులు సూచిస్తూ మండలి పలు సిఫార్సులు చేసింది. వీటికి విద్యాశాఖ ఉన్నతాధికారులు అడ్డు చెప్పారు. దీంతో నోటిఫికేషన్ విడుదలకు ఇంతకాలం బ్రేక్ పడింది. ఎట్టకేలకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నోటిఫికేషన్ విడుదలకు అధికారులు సిద్ధమయ్యారు. అయితే దోస్త్‌లో కోర్సులు, సిలబస్ మార్పుపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. విద్యార్థి ఇష్టమైన సబ్జెక్టును ఎంచుకునేందుకు వీలు కల్పించే బకెట్ విధానాన్ని ఎత్తివేయాలని మండలి, విశ్వవిద్యాలయాల వీసీలు భావించారు. కానీ దీనికి ఉన్నత విద్యాశాఖలో ఓ అధికారి అడ్డు చెప్పారు. ఫలితంగా ఈ విధానాన్ని గత ఏడాది మాదిరిగానే అమలు చేయాలని నిర్ణయించారు.

**అందుబాటులో సీట్లు 3.93 లక్షలు**

దోస్త్ పరిధిలో 1,055 కాలేజీలున్నాయి. వీటిల్లో 4.6 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రతీ సంవత్సరం దాదాపు 2.25 లక్షల సీట్లు మాత్రమే భర్తీ అవుతున్నాయి. పెద్ద ఎత్తున సీట్లు మిగిలిపోవడంతో రెండేళ్లుగా లక్ష సీట్లను దోస్త్ అడ్మిషన్‌లో చేర్చలేదు. గతేడాది సున్నా అడ్మిషన్లు జరిగిన 82 కాలేజీలకు ఈసారి అనుబంధ గుర్తింపు ఇవ్వకూడదని అధికారులు నిర్ణయించారు. కొత్త కోర్సులు ప్రారంభించాలనుకొనే కాలేజీల సీట్లకు అనుమతి ఇచ్చే వీలుంది. మొత్తంగా ఈ ఏడాది దోస్త్ పరిధిలో 3.93 లక్షల సీట్లు అందుబాటులో ఉండొచ్చని అధికారులు తెలిపారు. డిగ్రీలో విద్యా ప్రమాణాల పెంపు కోసం సిలబస్ మార్పుపై నాలుగు– నెలలుగా మండలి తీవ్రంగా కృషి చేస్తోంది. పారిశ్రామిక సంస్థల భాగస్వామ్యంతో ఉండే కొన్ని నైపుణ్యాలను చేర్చాలని నిర్ణయించారు. వర్సిటీల వీసీలు, నిపుణులతో సిలబస్ మార్పుపై మండలి చైర్మన్ చర్చలు జరిపారు. ఈ ఏడాది నుంచే కొత్త సిలబస్ అమలులోకి తెస్తామని తెలిపారు. కానీ దీనికి విద్యాశాఖ ఇంత వరకూ ఆమోదం తెలపలేదు. దీంతో సిలబస్ మార్పుపై సందేహాలు నెలకొన్నాయి.

**రెండు విడతల్లోనే దోస్త్ కౌన్సెలింగ్?**

ఏటా దోస్త్ కౌన్సెలింగ్‌ను ఐదు విడతలుగా నిర్వహిస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఒక్కోసారి ప్రత్యేక కౌన్సెలింగ్ కూడా పెడుతున్నారు. దీనివల్ల డిగ్రీ తరగతులు ప్రారంభం ఆలస్యమవుతోంది. దీంతో ఈసారి రెండు విడతల్లోనే కౌన్సెలింగ్ ముగించేలా చర్యలు చేపడుతున్నారు. డిమాండ్ ఉంటే మరో విడతకు అవకాశం ఉండొచ్చని ఒక ఉన్నతాధికారి తెలిపారు. జూన్ నెలాఖరు నాటికి సీట్ల భర్తీ పూర్తవ్వాలని, జూలై నుంచి క్లాసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## కన్వీనర్ ఎవరు?

ఉన్నత విద్యా మండలిలో వైస్ చైర్మన్–1ను దోస్త్ కన్వీనర్‌గా ఏటా నియమిస్తున్నారు. గతేడాది వీసీ–1 పోస్టుపై ఇద్దరు వైస్ చైర్మన్ల మధ్య రగడ జరిగింది. ఈ ఏడాది ఒక వైస్ చైర్మన్ బదిలీ అయ్యి.. కొత్త వ్యక్తి వచ్చారు. ఆయనే వీసీ–1గా ఉన్నారు. అయితే, దోస్త్ కన్వీనర్‌గా ఆయనను నియమిస్తారా? లేక మండలి చైర్మన్ కన్వీనర్‌గా ఉంటారా? అనేదానిపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు కన్వీనర్ల నియామకం జరిగింది. దోస్త్ విషయంలో ఇంకా రగడ కొనసాగుతోందని అధికారులు అంటున్నారు. నోటిఫికేషన్ విడుదల సందర్భంగానైనా స్పష్టత ఇస్తారా అనేది తేలాల్సి ఉంది.

ఈనాడు శుక్రవారం మే 2, 2025

# నేడు దోస్త్ షెడ్యూల్ విడుదల

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో చేరేందుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి శుక్రవారం షెడ్యూల్ జారీ చేయనుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి గురువారమే షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంది. రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన దిల్లీ వెళ్లిన నేపథ్యంలో శుక్రవారానికి వాయిదా వేశారు.

THE NEW INDIAN EXPRESS

TELANGANA

FRIDAY 02.05.2025

NEW LESSONS AHEAD

# TGCHE revamps UG curricula in line with NEP

AARTI KASHYAP @ Hyderabad

THE Telangana Council of Higher Education (TGCHE) has initiated a comprehensive revision of undergraduate curricula across the state, aligning with the National Education Policy (NEP) 2020 and the directives of the University Grants Commission (UGC).

In response to a letter dated April 29 by the UGC directing all the V-Cs of universities and principals of colleges across the country to overhaul their curricula in accordance with the NEP, the Council announced on Thursday that it had proactively begun this process two months ago.

In an official statement, TGCHE affirmed its alignment with the UGC's vision of curriculum modernisation, highlighting its leadership in revising UG courses to integrate skill development, multidisciplinary learning and experiential education as emphasised in NEP 2020.

CONTINUED ON P2

# 'Goal is to integrate NEP's best practices'

FROM PAGE 1

"OUR efforts are focused on reducing content overload while fostering critical thinking, creativity and industry-relevant skills. The revised curriculum will incorporate key UGC frameworks such as National Credit Framework (NCrF), apprenticeship-linked degree programmes, short-term skill modules, multiple entry and exit options and digital pedagogy. This initiative aims to bridge the gap between academia and evolving societal needs, preparing students for the future."

TGCHE chairman Prof V Balakista Reddy told *TNIE*: " We have prioritised the education system in the state, beginning with syllabus revision — which is mandated every three years but has been delayed. Our goal is to integrate NEP's best practices into the curriculum and academic structure to align education with current industry standards and emerging trends."

The chairman reiterated the Council's commitment to 21st century education, emphasising digital learning, skill enhancement and holistic development.

# TGCHE aligns curriculum revision with UGC guidelines, NEP 2020 vision

## EARLIER, UGC DIRECTED ALL UNIVERSITIES TO REVISE THEIR UNDERGRADUATE SYLLABUS

HANS NEWS SERVICE
HYDERABAD

TELANGANA Council for Higher Education (TGCHE) Chairman Prof Balakista Reddy said that in a proactive move to align with the National Education Policy (NEP) 2020 and the University Grants Commission (UGC) directives, the TGCHE has already initiated the comprehensive revision of undergraduate (UG) curriculum over the past two months.

He said on Thursday, that this forward-thinking exercise underscores TGCHE's commitment to modern education in the 21st century through digital learning, skill enhancement and holistic development.

The TGCHE Chairman said, "We are in full conformity with the UGC's vision for curriculum modernisation.



I am pleased to share that TGCHE has taken the lead in revising UG courses to integrate emerging trends in skill development, multidisciplinary learning, and experiential education, as outlined in the NEP 2020." Further, efforts are focused on reducing content overload while embedding critical thinking, creativity, and industry-relevant competencies. The revised curriculum will incorporate key UGC frameworks, including the National Credit Framework (NCrF), apprenticeship-linked degree programmes, short-term skill modules, multiple exit and entry options and digital pedagogy. This initiative aims to bridge the gap between academia and dynamic societal needs, ensuring students are future-ready. Prof Balakista Reddy The ongoing dialogue with Vice-Chancellors, academic institutions, industry partners, and students, along with various committees, has enabled the TGCHE to initiate efforts to advance higher education in the state. This timely action reflects TGCHE's commitment to aligning higher education with global standards. Earlier, the UGC issued a directive urging all Indian universities to conduct a comprehensive revision of their academic curricula in line with the transformative goals of the National Education Policy (NEP) 2020.

### DOST NOTIFICATION TO BE RELEASED TODAY

HANS NEWS SERVICE
HYDERABAD

THE TGCHE on Thursday said that the notification of the DOST (Degree Online Services, Telangana) for admission into undergraduate courses will be released on May 2. DOST Convener and Chairman of the TGCHE, Prof Balakista Reddy, will release the DOST notification at 12.30 PM on May 2.

శనివారం । 3 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# డిగ్రీ కోసం 'దోస్త్' రెడీ

**నోటిఫికేషన్ విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి**

- అందుబాటులో మొత్తం 3,93,467 సీట్లు
- నేటి నుంచి రిజిస్ట్రేషన్.. 10 నుంచి వెబ్ ఆప్షన్లకు చాన్స్
- 29న తొలిదశ సీట్ల కేటాయింపు.. జూన్ 30 నుంచి తరగతులు



దోస్త్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, దేవసేన తదితరులు

సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులకు 'దోస్త్' ఆహ్వానం పలికింది. 2025–26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి తలుపులు తెరిచింది. తెలంగాణ డిగ్రీ ఆన్‌లైన్ సేవలు (దోస్త్) నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. కార్యక్రమంలో సాంకేతిక విద్యా కమిషనర్ దేవసేన, మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 3 నుంచి 21వ తేదీ వరకూ రూ.200 చెల్లించి 'దోస్త్'లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈనెల 10 నుంచి 22 వరకూ వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చినట్టు చెప్పారు. మొత్తం మూడు దశల్లో దోస్త్ కౌన్సెలింగ్ ఉంటుందని, తొలి దశ సీట్ల కేటాయింపు వివరాలను ఈ నెల 29న ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలో 1,057 డిగ్రీ కాలేజీలుండగా, దోస్త్ పరిధిలో 3,93,467 సీట్లు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది జీరో అడ్మిషన్లు నమోదైన 80 కాలేజీలకు ఈసారి అనుమతి ఇవ్వడం లేదన్నారు.

**ఈ వెబ్‌కు లాగిన్ అవ్వాలి**

రాష్ట్రంలోని ఏ కాలేజీకైనా ఇంటి వద్దే ఉండి డిగ్రీ కోర్సులకు దరఖాస్తు చేసేందుకు 'దోస్త్' వీలు కల్పిస్తుంది. https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌కు లాగిన్ అయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ తేలిక. ఇక్కడే సమాచారం అంతా ఉంటుంది. అన్ని డిగ్రీ కోర్సుల వివరాలను దీని ద్వారా తెలుసుకోవచ్చు. రిజిస్ట్రేషన్‌తో 'దోస్త్' ఐడీ పొంది, దరఖాస్తు ఫీజు చెల్లించిన తర్వాత పిన్ వస్తుంది. ఇది చివరి వరకూ జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఐడీ ద్వారా లాగిన్ అయి, ఆప్షన్లు ఎంపిక చేసుకోవచ్చు. విద్యార్థి మొబైల్ నంబర్‌కు ఆధార్ లింక్ అయి ఉంటే, మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. దీనిద్వారా 'దోస్త్' వెబ్‌కు లాగిన్ అవ్వొచ్చు. 'దోస్త్' మొబైల్ యాప్ కూడా అందుబాటులో ఉంది. సెల్‌కు వచ్చే ఓటీపీ ద్వారా దీనికి లాగాన్ అవ్వొచ్చు. ఏ మార్గంలోనైనా డిగ్రీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**సీట్ల కేటాయింపు ఇలా..:** వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సీట్లు కేటాయిస్తారు. వచ్చిన సీటు నచ్చితే వెంటనే ఆన్‌లైన్ ద్వారా సీటును అంగీకరించాలి. లేని పక్షంలో తదుపరి కౌన్సెలింగ్‌కు ఆప్షన్లు ఇవ్వొచ్చు. 2024 ఏప్రిల్ 1 తర్వాత తీసుకున్న ఆదాయ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లను సీటు పొందే సమయంలో చూపించాలి. 'దోస్త్'కు సంబంధించి మొత్తం 40 హెల్ప్‌లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర హెల్ప్‌లైన్ సెంటర్ ఒకటి, విశ్వవిద్యాలయాల సేవా కేంద్రాలు ఆరు, జిల్లా కేంద్రాలు 33 వీటిలో ఉన్నాయి. హెల్ప్ లైన్ నంబర్ 040-23120416 ద్వారా సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కారం చేసుకోవచ్చు.

**దోస్త్ ముఖ్యమైన తేదీలు ఇవీ..**

| ఏది | ఎప్పటి నుంచి ఎప్పటివరకు... |
|---|---|
| **తొలి దశ రిజిస్ట్రేషన్** | **3.5.25 - 21.5.25** |
| వెబ్ ఆప్షన్లు | 10.5.25- 22.5.25 |
| ధ్రువపత్రాల పరిశీలన (ప్రత్యేక కేటగిరీలకు) | 21.5.25 - 22.5.25 |
| తొలి దశ సీట్ల కేటాయింపు | 29.5.25 |
| సెల్ఫ్ రిపోర్టింగ్ | 30.5.25 - 09.6.25 |
| **రెండో దశ రిజిస్ట్రేషన్** | **30.5.25 - 08.6.25** |
| వెబ్ ఆప్షన్లు | 30.5.25 - 09.6.25 |
| ధ్రువపత్రాల పరిశీలన (ప్రత్యేక కేటగిరీలకు) | 09.6.25 |
| సీట్ల కేటాయింపు | 13.6.25 |
| సెల్ఫ్ రిపోర్టింగ్ | 13.6.25 - 18.6.25 |
| **మూడో దశ రిజిస్ట్రేషన్** | **13.6.25 - 19.6.25** |
| వెబ్ ఆప్షన్లు | 13.6.25 - 19.6.25 |
| ధ్రువపత్రాల పరిశీలన (ప్రత్యేక కేటగిరీలకు) | 18.6.25 |
| సీట్ల కేటాయింపు | 23.6.25 |
| సెల్ఫ్ రిపోర్టింగ్ | 23.6.25 - 28.6.25 |
| **అన్ని దశల్లో సీట్లు పొందిన వారు** | |
| కాలేజీలో రిపోర్టింగ్ చేయాల్సిన తేదీ | 24.6.25- 28.6.25 |
| కాలేజీలో విద్యార్థుల ఓరియంటేషన్ | 24.6.25 - 28.6.25 |
| డిగ్రీ మొదటి సెమిస్టర్ క్లాసులు | 30.6.25 నుంచి |

అందుబాటులో ఉన్న మొత్తం సీట్లు, భర్తీ అయిన సీట్ల వివరాలు సాక్షిప్లస్‌లో

## ఇంజనీరింగ్ సెట్‌కు 94 శాతం హాజరు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష శుక్రవారం ప్రారంభమైంది. తొలి రోజున ఉదయం 93.46 శాతం, సాయంత్రం 94.28 శాతం విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరైనట్టు ఈఏపీసెట్ కోకన్వీనర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి జేఎన్‌టీయూహెచ్ నేతృత్వంలో ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీఈఏపీసెట్) నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రి, ఫార్మా సెట్ పూర్తయింది. శుక్రవారం మొదలైన ఇంజనీరింగ్ సెట్ ఈ నెల 4వ తేదీతో ముగుస్తుంది.

వార్త, హైదరాబాద్, శనివారం 3, మే 2025

# డిగ్రీ సీట్లలో 8 వేలు పెంపు



## నేటి నుంచి దోస్త్ దరఖాస్తులు.. 21 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్

## 10 నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం...29న సీట్ల కేటాయింపు

### ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)-2025 దరఖాస్తులను నేటి(శనివారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. 10 నుంచి వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ నెల 29న మొదటి విడత సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. గత ఏడాదికంటే ఈ ఏడాది డిగ్రీ కోర్సుల్లో 8,275 సీట్లు పెరిగాయి. గత ఏడాది 1066 కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉండగా.. ఈ ఏడాది అదికాస్త 1057 కాలేజీల్లో 4,57,724 సీట్లకు పెరిగింది. దోస్త్-2025కి సంబంధించిన నోటిఫికేషన్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, కళాశాల విద్య ఆర్‌జేడీ రాజేంద్ర సింగ్, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి బాల భాస్కర్, దోస్త్ అడ్మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ డి వసుంధర, దోస్త్ హెల్ప్‌డెస్క్ కోఆర్డినేటర్ విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది దోస్త్ ద్వారా మొదటి విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను నేటి( శనివారం మే3) నుంచి ప్రారంభిస్తున్నట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు 29న చేపట్టి.. మే 30 నుంచి జూన్ 6 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జూన్ 30 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బిఎ, బికామ్, బిఎస్సీ, బిబిఎ, బిసిఎ, బిబిఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1057 డిగ్రీ కాలేజీల్లో 4,57,724 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిలో 143 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయని తెలిపారు. విద్యార్థి ఫోన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్‌తో ఫోన్ నంబర్ లింకు కాకుంటే తల్లి లేదా తండ్రి ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి టీ యాప్ పోలియో మొబైల్ యాప్ ద్వారా ఫోటో అథెంటికేషన్‌ను

>>2

# డిగ్రీ సీట్లలో 8 వేలు పెంపు

>> చేసుకోవడానికి వీలవుతుంది. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తోపాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూ ట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా చూడవచ్చు.

**రిజిస్ట్రేషన్ వివరాలు..**

మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 3 నుంచి 21 వరకు
వెబ్ ఆప్షన్లు మే 10 నుంచి 22 వరకు
మొదటి విడత సీట్ల కేటాయింపు మే 29
ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ మే 30 నుంచి జూన్ 6 వరకు
రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) మే 30 నుంచి జూన్ 8వరకు
వెబ్ ఆప్షన్లు మే 30 నుంచి జూన్ 9 వరకు
సీట్ల కేటాయింపు జూన్ 13
సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 13 నుంచి జూన్ 18 వరకు
మూడో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 13 నుంచి జూన్ 19 వరకు
వెబ్ ఆప్షన్లన జూన్ 13 నుంచి జూన్ 19 వరకు
సీట్ల కేటాయింపు జూన్ 23
సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 23 నుంచి జూన్ 28 వరకు

మూడు విడతల్లో ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో అలాట్ అయిన కాలేజీల్లో జూన్ 24 నుంచి జూన్ 28 వరకు సమర్పించాల్సి ఉంటుంది.

స్టూడెంట్స్ ఓరియంటేషన్ ఇన్ కాలేజెస్‌ను జూన్ 24 నుంచి 28 వరకు నిర్వహించి.. జూన్ 30 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభించనున్నారు.

వార్త, హైదరాబాద్, శనివారం 3, మే 2025

### ఎప్‌సెట్ ఇంజనీరింగ్‌కు

# 93.8% హాజరు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్(ఇఎపి) సెట్-2025కి సంబంధించిన పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎప్ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టియూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మరో రెండు రోజులపాటు పరీక్షలు కొనసాగనున్నాయి. శుక్రవారం జరిగిన పరీక్షలకి 93.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇఎపి సెట్-2025కి 3,06,796 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులువచ్చాయి. పరీక్షల నిర్వహణ కోసం 124 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండుసెషన్‌లలో >>2

# 93.8% హాజరు

>> ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. శుక్రవారం ప్రారంభమైన ఇంజనీరింగ్ పరీక్షకి ఉదయం సెషన్‌లో 37,041 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 34,618 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 93.46 శాతం మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో 37,164 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 35,040 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 94.28 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

# అన్ని వర్సిటీల్లో డిగ్రీ పరీక్షలకు చర్యలు తీసుకోవాలి

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల సమస్యతో ఆగిన డిగ్రీ పరీక్షలను వెంటనే జరిగేలా చూడాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాకతీయ, పాల మూరు, తెలంగాణ, శాతవాహన, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ విద్యార్థుల పరిస్థితి గందరగోళంగా ఉందదని.. పరీక్షలు ఏప్రిల్ చివరి నాటికి పూర్తి కావాల్సినప్పటికీ ఇంకా పూర్తి కాలేదన్నారు. ఇప్పటికే రెండు సార్లు వాయిదాలు వేసి.. మరలా పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించక పోవడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జోక్యం చేసుకుని పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాల కిష్టారెడ్డిని కోరారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకుంటే డిగ్రీ పరీక్షలకు సహకరించమని ఆయా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్లకు ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు విన్నవించాయని.. కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో వారు మళ్ళీ పరీక్షలు జరపలేమని తెలిపారన్నారు. ఇటూ ప్రభుత్వం, అటూ యాజమాన్యాల వైఖరి వల్ల పేద విద్యార్థులు చదువులు నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని ఈ 5 యూనివర్సిటీల పరిధిలో 4.80లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని.. వారిలో ఫైనల్ ఇయర్ వారు లక్ష మందికిపైగా చదువుతున్నారు. ఈ పరీక్షలు జరగకుంటే చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నష్ట పోయే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ ప్రవేశ పరీక్షలకు తేదీలు ప్రకటించిన నేపథ్యంలో.. డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు పూర్తి కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తెలుగు యూనివర్శిటీలో ఈ మధ్యకాలంలో భర్తీ చేసిన పిహెచ్‌డి అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని.. వాటిని తక్షణమే రద్దు చేసి తిరిగి అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్.. అర్హత లేనివారికి, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఫుల్ టైం పిహెచ్‌డి అడ్మిషన్లు ఇచ్చారని ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఈనాడు శనివారం మే 3, 2025

# 908 కళాశాలలు.. 3.93 లక్షల సీట్లు

(మొదటి పేజీ తరువాయి)

దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యామండలి ఉపాధ్యక్షుడు ఎస్కే మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్ తదితరులు దోస్త్ షెడ్యూల్ విడుదల చేశారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్ అమలవుతుందన్నారు. సబ్జెక్టులను ఎంచుకునే బకెట్ విధానం ఈసారీ ఉంటుందని చెప్పారు. దోస్త్ పరిధిలో 908 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు కళాశాలలున్నాయని.. వాటిల్లో 3.93 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యామండలి ఛైర్మన్ దోస్త్ కన్వీనర్‌గా వ్యవహరించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ మేరకే తాను నడుచుకుంటున్నానని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. దోస్త్ పరిధిలో, గురుకులాలు, నాన్ దోస్త్ పరిధిలో కలుపుకొంటే మొత్తం రాష్ట్రంలో 4.58 లక్షల డిగ్రీ సీట్లున్నాయని చెప్పారు.

దోస్త్ పరిధిలోకి రాకుండా సొంతంగా ప్రవేశాలు జరుపుకొంటున్న ప్రైవేటు కళాశాలలు 70 ఉన్నాయని ఛైర్మన్ చెప్పారు. వాటిని కూడా దోస్త్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ జేడీ ఆచార్య రాజేందర్‌సింగ్, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ఆచార్య బాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇటిక్యాల పురుషోత్తం ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యక్షుడు-1గా ఉన్న తనను సమావేశాలు, కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదన్న అసంతృప్తితో ఆయన దూరంగా ఉన్నట్లు సమాచారం.

## అమ్మాయిలకు హాస్టళ్లు నిర్మిస్తాం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో స్థలం ఉన్న చోట అమ్మాయిలకు హాస్టళ్లు నిర్మిస్తామని కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. దోస్త్ షెడ్యూల్ విడుదల అనంతరం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డితో కలిసి ఆమె విలేకర్లతో మాట్లాడారు. గతేడాది 14 కళాశాలలు తమకు అదనపు సీట్లు కావాలని అడిగాయని, ప్రభుత్వం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాయని చెప్పారు. అయితే శుక్రవారం ఆ కళాశాలల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందన్నారు.




దోస్త్ షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న శ్రీదేవసేన, బాలకిష్టారెడ్డి. చిత్రంలో బాలభాస్కర్, రాజేందర్‌సింగ్, వెంకటేశ్, మహమూద్

### 3 విడతల షెడ్యూల్ ఇలా...

| అంశం | తొలి విడత... | రెండో విడత | మూడో విడత |
|---|---|---|---|
| రిజిస్ట్రేషన్ | మే 3 నుంచి 21వరకు (ఫీజు రూ.200) | మే 30 నుంచి జూన్ 8 వరకు (ఫీజు రూ.400) | జూన్ 13 నుంచి 19 వరకు (ఫీజు రూ.400) |
| వెబ్ ఆప్షన్ల గడువు | మే 10 నుంచి 22 వరకు | మే 30 నుంచి జూన్ 9 వరకు | జూన్ 13 నుంచి 19 వరకు |
| సీట్ల కేటాయింపు | మే 29 | జూన్ 13 | జూన్ 23 |
| ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ | మే 30 నుంచి జూన్ 6వరకు | జూన్ 13 నుంచి 18 వరకు | జూన్ 23 నుంచి 28వరకు |

- ◆ నోటిఫికేషన్ విడుదల : మే 2
- ◆ కళాశాలల్లో రిపోర్టింగ్(అన్ని విడతలు): జూన్ 24 నుంచి 28 వరకు
- ◆ తరగతుల ప్రారంభం(ఒకటో సెమిస్టర్): జూన్ 30

# 908 కళాశాలలు.. 3.93 లక్షల సీట్లు

- 3 విడతలుగా 'దోస్త్'
- షెడ్యూల్ విడుదల.. నేటి నుంచి రిజిస్ట్రేషన్
- జూన్ 30న తరగతులు ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలను మూడు విడతలుగా చేపట్టనున్నారు. విద్యార్థులు శనివారం నుంచి రూ.200 చెల్లించి తొలి విడత ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.




మూడు విడతల ప్రవేశాలు ముగిసిన అనంతరం జూన్ 30న మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శుక్రవారం విద్యామండలి ఛైర్మన్,

...మిగతా 2లో

# ఎప్‌సెట్ ఇంజినీరింగ్.. తొలిరోజు 93.87% హాజరు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు 74,205 మందికి.. 69,658 మంది (93.87 శాతం) హాజరయ్యారు. ఉదయం విడత (షిఫ్ట్-1) పరీక్షలో గణితంలో 80 ప్రశ్నల్లో ఏడెనిమిది ప్రశ్నలు ఎక్కువ సమయం తీసుకునేలా ఉన్నాయని, కాకపోతే గతేడాదితో పోల్చితే కొంత సులభంగా ఉందని శ్రీచైతన్య విద్యాసంస్థల ఐఐటీ జాతీయ సమన్వయకర్త ఎం.ఉమాశంకర్ తెలిపారు. రసాయన శాస్త్రంలో రెండు మూడు ప్రశ్నలు కఠినంగా ఉన్నాయని, సగటు విద్యార్థి 60-70 మార్కులు తెచ్చుకోవడం కూడా కష్టమేనని అభిప్రాయపడ్డారు.

శనివారం | హైదరాబాద్
03.05.2025
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# ఇయ్యాల్టి నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో సర్కారు, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ రిలీజైంది. డిగ్రీ ఫస్టియర్‌లో 2025-26 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్లను మూడు విడతల్లో చేపట్టనున్నట్టు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుండగా, మే 29న సీట్ల అలాట్‌మెంట్ చేయనున్నారు. కాగా, జూన్ 30 నుంచి డిగ్రీ ఫస్టియర్ క్లాసులు మొదలుకానున్నాయి. శుక్రవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో దోస్త్-2025 కమిటీ సమావేశం జరిగింది. అనంతరం కౌన్సిల్‌లో దోస్త్ నోటిఫికేషన్, షెడ్యూల్‌ను టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన రిలీజ్ చేశారు. స్టేట్‌లోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, జేఎన్టీయూ, చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల్లో అడ్మిషన్లు చేపట్టనున్నారు. స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు ఆధ్వర్యంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో డీ-ఫార్మసీ కోర్సుల్లోనూ ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలోని సర్కారు, ప్రైవేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు 908ఉండగా, వాటిలో 3,93,467 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దీంతోపాటు 79 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు ఉండగా, వాటిలో 23,654 సీట్లున్నాయి. అయితే రెసిడెన్షియల్ కాలేజీల్లో ఆయా సొసైటీలే ప్రవేశాలు నిర్వహిస్తుంటాయి. కాగా, ఈ నెల 3 నుంచి ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా, 10 నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలు కానున్నది. 29న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ కు ఫీజు రూ.200 ఉండగా, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.400 ఉంటుందని అధికారులు ప్రకటించారు. కార్యక్రమంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ మహమూద్, కౌన్సిల్ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, కళాశాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



దోస్త్ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తున్న టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు

- మూడు విడతల్లో డిగ్రీ అడ్మిషన్లు
- మే10 నుంచి ఫస్ట్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు, 29న సీట్ల అలాట్‌మెంట్
- జూన్ 30 నుంచి క్లాసులు

**40 హెల్ప్ లైన్ సెంటర్లు**

డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియలో విద్యార్థులకు సహాయం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 40 హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్టు కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి చెప్పారు. ఆధార్ వివరాల్లో పొరపాట్లు, అప్‌లోడ్ చేసిన సర్టిఫికేట్లలో ఏమైనా లోపాలుంటే వాటికి ఆయా సెంటర్లలో పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా హెల్ప్ లైన్ సెంటర్లు 33, వర్సిటీ హెల్ప్ లైన్ సెంటర్లు ఆరు, రాష్ట్ర స్థాయి సెంటర్ ఒకటి ఉంటుందని వెల్లడించారు. విద్యార్థులు దోస్త్ వెబ్ సైట్ https://dost.cgg.gov.in ద్వారా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. స్టూడెంట్ మొబైల్ నంబర్ కు ఆధార్ లింక్ చేసి ఉంటే, నేరుగా తమ మొబైల్ కు వచ్చిన ఓటీపీ ద్వారా దోస్త్ వెబ్ సైట్ లో నమోదు చేసుకోవచ్చు.

# వెంటనే డిగ్రీ పరీక్షలు నిర్వహించాలి

- **టీజీసీహెచ్ఈ చైర్మన్‌కు ఎస్ఎఫ్ఐ వినతి**

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని కాకతీయ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, మహాత్మా గాంధీ వర్సిటీల పరిధిలో డిగ్రీ విద్యార్థులకు వెంటనే పరీక్షలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ చివరి నాటికి పూర్తికావాల్సిన పరీక్షలకు ఇంకా షెడ్యూల్ ప్రకటించలేదన్నారు. ఇప్పటికే పలు వర్సిటీల్లో వాయిదాలు పడ్డాయనీ, దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణకు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మన తెలంగాణ
శనివారం 3, మే 2025

# దోస్త్ వచ్చేసింది



- నేటి నుంచి రిజిస్ట్రేషన్లు
- మూడు విడతల్లో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు

**మన తెలంగాణ**/హైదరాబాద్ : రాష్ట్రంలోని వివిధ యూనివర్సటీల పరిధిలో డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) నోటిఫికేషన్ విడుదలైంది. నేటి నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రా రంభం కానుంది. ఈ మేరకు శుక్రవా రం రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ ఎ .శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మ న్, దోస్త్ కన్వీనర్ వి.బాలకిష్టారెడ్డి దోస్త్ 2025 నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండ లి వైస్ ఛైర్మన్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఇతర తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మ న్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, డిగ్రీ ప్ర వేశాలకు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చె ల్లించి విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. మొదటి విడత దోస్త్ ప్ర వేశాల ప్రక్రియ శనివారం నుంచి ప్రా రంభమవుతుందని అన్నారు. ఈనెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి, 10 నుం చి 21 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇవ్వనున్నట్టు వివరించారు. ఈనెల 29న తొలి విడత డిగ్రీ సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 24 నుంచి జూన్ 28 లోపు నేరుగా కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జూన్ 30 నుంచి డిగ్రీ మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలో దోస్త్ పరిధిలో 1025 డిగ్రీ కాలేజీల్లో 4,57,724 సీట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, జెఎన్‌టియుహెచ్, తెలంగాణ మహిళా యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పొందాలనుకునే డిగ్రీ చేరాలనుకునే అభ్యర్థులకు దోస్త్ సింగిల్ విండోలాంటిది. రాష్ట్రంలో దోస్త్ ద్వారా నిర్వహించే డిగ్రీ ప్రవేశాలలో మిగతా రిజర్వేషన్లతో పాటు ఈసారి ఎస్‌సి వర్గీకరణ తరువాయి 12లో

# దోస్త్ వచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేయనున్నట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు.

అందుబాటులోకి వాట్సాప్ చాట్‌బాట్

దోస్త్ వాట్సాప్ నెంబరు: 7901002200 ద్వారా వాట్సాప్ చాట్‌బాట్ అందుబాటులోకి తీసుకువచ్చారు. విద్యార్థులు ఈ వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని టైప్ చేసి పంపిస్తే దోస్త్ మెను వస్తుంది. అందులో విద్యార్థులు తమ ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవాలి.

విద్యార్థులు కోరితే వారి వాట్సాప్ నెంబర్‌కు ఒటిపి, ఇతర అలర్ట్స్ కూడా వస్తాయి. వీటితోపాటు ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ఛానెల్ ద్వారా విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆయా అంశాలపై స్పష్టత ఇవ్వనున్నారు.

దోస్త్ ఫేస్‌బుక్ పేజీ: facebook.com/dost.telangana దోస్త్ యూట్యూబ్ చానల్: http:// youtube.com/ c/ dost.telanganaదోస్త్ ట్విట్టర్ ఖాతా : twitter.com/ dost. telangana

దోస్త్ వాట్సాప్ నెంబరు: 7901002200

హెల్ప్ లైన్ నెంబర్ : 040 23120416

## ఇదీ దోస్త్ షెడ్యూల్

- మే 3 నుంచి 21 వరకు రూ.200 ఫీజుతో మొదటి విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు
- మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం
- మే 29వ తేదీన మొదటి విడత డిగ్రీ సీట్ల కేటాయింపు
- మే 30 నుంచి జూన్ 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం
- మే 30 నుంచి జూన్ 8 వరకు రూ.400 ఫీజుతో రెండవ విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు
- మే 30 నుంచి జూన్ 9 వరకు రెండవ విడత వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం
- జూన్ 13వ తేదీన రెండవ విడత డిగ్రీ సీట్ల కేటాయింపు
- జూన్ 13 నుంచి 18 వరకు విద్యార్థుల సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం
- జూన్ 13 నుంచి 19 వరకు మూడవ విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు
- జూన్ 13 నుంచి 19 వరకు మూడవ విడత వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం
- జూన్ 23వ తేదీన మూడవ విడత సీట్ల కేటాయింపు
- జూన్ 23 నుంచి 28 వరకు విద్యార్థుల సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం
- జూన్ 24 నుంచి 28 వరకు మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు నేరుగా కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాలి
- జూన్ 24 నుంచి 28 వరకు విద్యార్థులకుకళాశాలల్లో ఒరియెంటేషన్ ఉంటుంది.
- జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభమవుతాయి.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శనివారం 3 మే 2025

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

- మూడు విడుతల్లో అడ్మిషన్లు
- జూన్ 30 నుంచి ఫస్టియర్ క్లాసులు
- డిగ్రీలోనూ మొత్తం సీట్లు మనోళ్లకే
- దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్
- ఎస్సీ వర్గీకరణ ప్రకారమే సీట్ల భర్తీ

హైదరాబాద్, మే 2 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో డిగ్రీ ఫస్టియర్‌లో ప్రవేశాలు కల్పించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) 2025 నోటిఫికేషన్ విడుదలైంది. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ దోస్త్ నోటిఫికేషన్‌ను విడుదలచేశారు. మొత్తం మూడు విడుతల్లో సీట్లను భర్తీచేయనుండగా, శనివారం నుంచే మొదటి విడుత రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని 8 విశ్వవిద్యాలయాల పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కాలేజీల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు దోస్త్ వెబ్‌సైట్‌ను సంప్రదించి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. మూడు విడుతల వెబ్ కౌన్సెలింగ్ జూన్ 28న ముగి[illegible]ది. మూడు విడుతల్లో సీట్లు పొం[illegible]న్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసిన విద్యార్థు[illegible] 24 నుంచి 28 వరకు సీట్లు పొందిన [illegible]ల్లో నేరుగా రిపోర్టుచేయాల్సి ఉంటు[illegible] జూన్ 24 నుంచి 28 వరకు కాలేజీల్లో [illegible]ర్థులకు ఓరియంటేషన్ నిర్వహిస్తారు. [illegible]30 నుంచి డిగ్రీ మొదటి సెమిస్టర్ క్లాసు[illegible]ప్రారంభం కానున్నాయి.

## ఇక మొత్తం సీట్[illegible] మనోళ్లకే..

రాష్ట్రంలో 1,[illegible]7 డిగ్రీ కాలేజీలు ఉండగా, మొత్తం 4,57,724 సీట్లు ఉన్నాయి. వీటిలో 70 కాలేజీలు నాన్ దోస్త్ కాలేజీలు ఉండగా, 40,603 సీట్లు ఉన్నాయి. ఈ సీట్లను దోస్త్ ద్వారా కాకుండా ఆయా కాలేజీలే సొంతంగా భర్తీ చేసుకుంటున్నాయి. అయితే, ఈ విద్యా సంవత్సరం నుంచి మొత్తం సీట్లు తెలంగాణ విద్యార్థులకే దక్కనున్నాయి. డిగ్రీలో ఇంత కాలం అమలైన 15 శాతం ఏపీ కోటా ఇక నుంచి ఉండదు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏండ్లు పూర్తవడంతో ఏపీ కోటాను తొలగించారు. మొత్తం 95 శాతం సీట్లను తెలంగాణ స్థానికులతో, మరో 5 శాతం సీట్లను రాష్ట్రంలో స్థిరపడ్డ ఇతర రాష్ట్రాల వారి పిల్లలు, మన రాష్ట్రం వారిని వివాహం చేసుకున్న వారితో భర్తీచేస్తారు. దీంతో మొత్తం సీట్లు మనోళ్లకే దక్కనున్నాయి. ఈసారి దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్‌పాటు ఎస్సీ వర్గీకరణను దోస్త్‌లో అమలుచేయాలని నిర్ణయించారు.



మీడియాతో మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి

## దోస్త్ షెడ్యూల్ వివరాలు..

| విషయం | మొదటి విడుత | రెండో విడుత | మూడోవిడుత |
|---|---|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | 3-5-25 నుంచి 21-5-25 | 30-5-25 నుంచి 8-6-25 | 13-6-25 నుంచి 19-6-25 |
| వెబ్ ఆప్షన్లు | 10-5-25 నుంచి 22-5-25 | 30-5-25 నుంచి 9-6-25 | 13-6-25 నుంచి 19-6-25 |
| స్పెషల్ క్యాటగిరీ ధ్రువపత్రాల పరిశీలన (పీహెచ్, క్యాప్) | 21-5-25 | 9-6-25 | 18-6-25 |
| ఎన్‌సీసీ, స్పోర్ట్స్ పత్రాల పరిశీలన | 22-5-25 | 9-6-25 | 18-6-25 |
| సీట్ల కేటాయింపు | 29-5-25 | 13-6-25 | 23-6-25 |
| ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ | 30-5-25 నుంచి 6-6-25 | 13-6-25 నుంచి 18-6-25 | 23-6-25 నుంచి 28-6-25 |

# డీమ్డ్ వర్సిటీలపై సెక్షన్20 ఎడ్యుకేషన్ యాక్ట్

## వర్సిటీల నియంత్రణకు యాక్ట్‌ను ప్రయోగించనున్న ప్రభుత్వం

హైదరాబాద్, మే 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని డీమ్డ్ వర్సిటీలపై 'సెక్షన్ 20 ఎడ్యుకేషన్ యాక్ట్'ను రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించనున్నది. ఈ యాక్ట్ ప్రకారం విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. రాష్ట్రంలో నాలుగు డీమ్డ్ వర్సిటీలున్నాయి. యూజీసీ ఇష్టారీతిన పలు వర్సిటీలకు ప్రైవేట్, డీమ్డ్ హోదాను కల్పిస్తున్నది. ఈ వర్సిటీలపై మొదటినుంచీ సర్కారు తీవ్ర అసంతృప్తితో ఉన్నది. ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలు మంజూరుపై ఉన్నత విద్యామండలి, సర్కారు పలుమార్లు యూజీసీకి లేఖలు రాసింది. తాము ఎన్‌వోసీ ఇస్తేనే కొత్త వర్సిటీలను అనుమతులివ్వాలని కోరింది. ఇదిలా ఉండగా, ఇటీవలే ఇదే అంశం హైకోర్టుకు కూడా చేరింది. అయితే కోర్టు తుది ఉత్తర్వులివ్వలేదు. ఇటీవలే హైకోర్టు అటు డీమ్డ్ వర్సిటీలు, ఇటు ప్రభుత్వాన్ని జూన్‌లోపు అఫిడవిట్లు ఫైల్ చేయాలని ఆదేశించింది. జూలైలోపు తుది తీర్పు ఇస్తామని వెల్లడించింది.

ఆంధ్రజ్యోతి



# దోస్త్ నోటిఫికేషన్ జారీ

## నేటి నుంచి డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, మే 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని యూనివర్సిటీలు, వాటి అనుబంధ డిగ్రీ కాలేజీల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ అడ్మిషన్ల (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్- దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ ఎ.శ్రీదేవసేన శుక్రవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణ మండలి (టీఎస్‌బీటెట్), జేఎన్‌టీయూల్లోని కోర్సుల్లో చేరదలిచిన విద్యార్థులు.. జ్టిఇ://ఛీ౦ాట్టచిఙజజొ౦రి.జీ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తొలివిడత అడ్మిషన్ల కోసం రూ.200 చెల్లించి ఈ నెల 3-20 తేదీల మధ్య దరఖాస్తు చేసుకోవాలి. ఈ నెల 10 నుంచి 22 వరకూ సంబంధిత కాలేజీల్లో కోర్సుల కోసం వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలి. దివ్యాంగులకు 21న, ఎన్‌సీసీ/ స్పోర్ట్స్ కోటా విద్యార్థులకు 22న సర్టిఫికెట్ల ధ్రువీకరణ ఉంటుంది. 29న సీట్లు కేటాయిస్తారు. రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజుతో ఈ నెల 30 నుంచి జూన్ ఆరో తేదీ వరకూ రెండో విడత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకుంటే వచ్చే నెల 13న సీట్లు కేటాయిస్తారు. అదే రోజు మూడో విడత అడ్మిషన్లకు రూ.400 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. తొలి, రెండో, మూడో విడత సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 24-28 తేదీల మధ్య సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జూన్ 30వ తేదీ నుంచి డిగ్రీ తొలి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయి.

ఆంధ్రప్రభ
శనివారం 3 - 5 - 2025

# డిగ్రీ ప్రవేశాలకు పచ్చ జెండా

## 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల

- మూడు విడతల్లో ప్రక్రియ పూర్తి
- ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో :** ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో 2025-25 విద్యాసంవత్సరం ప్రవేశాలకు సంబంధించి 'దోస్త్' నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి డిగ్రీ ప్రవేశాల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 3 నుంచి జూన్ 23 వరకు మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగనుందని తెలిపారు. విద్యార్థులు మొదటి విడతలో రూ.200 చెల్లించాలి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రెండు, మూడో విడతల్లో రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి విద్యార్థులు తమతమ కోర్సులను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మొత్తం మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ చేపట్టనున్నామని చెప్పారు. డిగ్రీలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం హానర్స్, బీఎస్డబ్ల్యూ, బీబీఏ, బీబీఎం, బీసీఏతో పాటు ఇతర కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నామని బాలకిష్టారెడ్డి వెల్లడించారు.

ఉన్నత విద్యా మండలి ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. మే 3 నుంచి 21 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 10 నుంచి 22 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం ఇవ్వనున్నారు. విద్యార్థులకు మే 29న సీట్లను కేటాయించనున్నారు. అదేవిధంగా మే 30 నుంచి జూన్ 8 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. రెండో విడత సీట్లను జూన్ 13న కేటాయించ నున్నారు. ఇక చివరి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియను జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించి.. జూన్ 13 నుంచి 19 మధ్య వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. వీరికి జూన్ 23న సీట్లను కేటాయిం చనున్నారు.




ప్రవేశాల ప్రక్రియ పూర్తయిన తర్వాత జూన్ 30 నుంచి డిగ్రీ కాలేజీల్లో తరగతులు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్స రంలో ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గత విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల పరిధిలో రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో 1054 డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాన్ దోస్త్ కాలేజీలు 63 ఉన్నాయి. మిగిలినవి ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 3,86,544 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని విశ్వవిద్యా లయాల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ తదితర కోర్సుల్లోని సీట్లను దోస్త్ ద్వారా భర్తీ చేస్తారు.

### మొదటి దశ ప్రవేశాలు..

➡ మే 3 నుంచి 21 వరకు దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించనున్నారు.

➡ రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు.

➡ విద్యార్థులకు మే 29న మొదటి విడత డిగ్రీ సీట్లను కేటాయించనున్నారు.

### రెండో దశ ప్రవేశాలు..

➡ రెండో విడత దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మే 30 నుంచి జూన్ 8 వరకు కొనసాగనుంది.

➡ రెండో విడత వెబ్ ఆప్షన్లకు మే 30 నుంచి జూన్ 9 వరకు అవకాశం కల్పించనున్నారు.

➡ విద్యార్థులకు జూన్ 13న రెండో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.

### మూడో విడత ప్రవేశాలు..

➡ దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూన్ 13న ప్రారంభం కానుంది.

➡ విద్యార్థులు జూన్ 19 వరకు దరఖాస్తులు సమర్పించాలి.

➡ చివరి విడత వెబ్ ఆప్షన్లకు జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు.

➡ విద్యార్థులకు జూన్ 23న మూడో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.

➡ జూన్ 30 నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి.

నవతెలంగాణ శనివారం 3 మే 2025

# నేటినుంచి దోస్త్ రిజిస్ట్రేషన్

**21 వరకు తుదిగడువు | 10 నుంచి వెబ్ఆప్షన్ల నమోదు**

- 29న తొలివిడత సీట్ల కేటాయింపు
- మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాల కౌన్సెలింగ్
- జూన్ 30 నుంచి తరగతులు ప్రారంభం
- 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల
- 908 కాలేజీల్లో 3.93 లక్షల సీట్లు : ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన విడుదల చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం (ఓయూ), కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ), తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ), మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ), పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ), శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ), తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (టీడబ్ల్యూయూ) పరిధిలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు జరగనున్నాయి. శనివారం నుంచి డిగ్రీ ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు తుది గడువున్నది. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఈనెల 10 నుంచి 22వ తేదీ వరకు వెబ్ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశమున్నది. ప్రత్యేక కేటగిరీ విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈనెల 21, 22 తేదీల్లో విశ్వవిద్యాలయాల్లోని హెల్ప్‌లైన్ కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఈనెల 29వ తేదీన తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుంది. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, కళాశాల విద్యాశాఖ జేడీ డిఎస్‌ఆర్ రాజేందర్‌సింగ్, అకడమిక్ గైడెన్స్ అధికారి పి బాలభాస్కర్, దోస్త్ హెల్ప్‌డెస్క్ కోఆర్డినేటర్ విజయారెడ్డి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.



### 40 హెల్ప్‌లైన్ కేంద్రాలు

డిగ్రీ ప్రవేశాల కోసం మూడు విడతల్లో కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహిస్తారు. ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా 40 హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రస్థాయిలో ఒకటి, విశ్వవిద్యాలయాల పరిధిలో ఆరు, జిల్లా కేంద్రాల్లో 33 చొప్పున మొత్తం 40 హెల్ప్‌లైన్ కేంద్రాలున్నాయి. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ఆధారంగా విద్యార్థులు దోస్త్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రభుత్వ, విశ్వవిద్యాలయ కాలేజీల్లో సీట్లు పొంది ఈపాస్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న వారు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ కోసం ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రయివేటు కాలేజీల్లో సీట్లు పొంది ఈపాస్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ కోసం రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత లేని విద్యార్థులు రూ.వెయ్యి చెల్లించాలి. రిజర్వేషన్ల కింద సీట్ల కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీసేవా కులధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ (సీఎస్‌డీ నెంబర్, ఉపకులంతో)· నమోదు చేయడం తప్పనిసరి. 2024, ఏప్రిల్ ఒకటి తర్వాత తీసుకున్న ఆదాయ ధృవీకరణ పత్రం మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఎన్‌సీసీ, అదనపు కరిక్యులర్ యాక్టివిటీస్, వికలాంగులు, సీఏపీ ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. విద్యార్థులు సందేహాలుంటే 7901002200 వాట్సాప్ నెంబర్‌ను లేదా హెల్ప్‌లైన్ కేంద్రాలను సంప్రదించాలి.

### డిగ్రీలో 4.57 లక్షల సీట్లు : బాలకిష్టారెడ్డి

గత విద్యాసంవత్సరంలో 1057 డిగ్రీ కాలేజీల్లో 4,57,724 సీట్లుంటే, 2,60,904 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి చెప్పారు. ఇందులో దోస్త్ పరిధిలో 908 డిగ్రీ కాలేజీల్లో 3,93,467 సీట్లుంటే, 2,23,069 మంది విద్యార్థులు చేరారని అన్నారు. 79 గురుకుల డిగ్రీ కాలేజీల్లో 23,654 14,881 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని వివరించారు. దోస్త్ పరిధిలో లేకుండా 70 కాలేజీలున్నాయనీ వాటిలో 40,603 సీట్లుంటే, 22,954 మంది విద్యార్థులు చేరారని అన్నారు.

**దోస్త్ నోటిఫికేషన్ వివరాలు**

| వివరాలు | తేదీలు |
|---|---|
| తొలివిడత రిజిస్ట్రేషన్ (ఫీజు రూ.200) | 3.5.2025 నుంచి 21.5.2025 వరకు |
| వెబ్ఆప్షన్ల నమోదు | 10.5.2025 నుంచి 22.5.2025 వరకు |
| సీట్ల కేటాయింపు | 29.5.2025 |
| సెల్ఫ్‌రిపోర్టింగ్ | 30.5.2025 నుంచి 6.6.2025 వరకు |
| రెండో విడత రిజిస్ట్రేషన్ (రూ.400 ఫీజు) | 30.5.2025 నుంచి 8.6.2025 వరకు |
| వెబ్ఆప్షన్ల నమోదు | 30.5.2025 నుంచి 9.6.2025 వరకు |
| సీట్ల కేటాయింపు | 13.6.2025 |
| సెల్ఫ్‌రిపోర్టింగ్ | 13.6.2025 నుంచి 18.6.2025 వరకు |
| మూడో విడత రిజిస్ట్రేషన్ | 13.6.2025 నుంచి 19.6.2025 వరకు |
| వెబ్ఆప్షన్ల నమోదు | 13.6.2025 నుంచి 19.6.2025 వరకు |
| సీట్ల కేటాయింపు | 23.6.2025 |
| సెల్ఫ్‌రిపోర్టింగ్ | 23.6.2025 నుంచి 28.6.2025 వరకు |
| కాలేజీల్లో చేరే గడువు | 24.6.2025 నుంచి 28.6.2025 వరకు |
| ఓరియెంటేషన్ తరగతులు | 24.6.2025 నుంచి 28.6.2025 వరకు |
| డిగ్రీ తరగతులు ప్రారంభం | 30.6.2025 |

Telangana Today
Saturday
May 3, 2025
HYDERABAD

# DOST set for changes

## It will apply SC categorisation reservation for admissions into degree programmes

CITY BUREAU
Hyderabad

Degree admissions through the Degree Online Services, Telangana (DOST) 2025 will see three major changes. The Telangana Council of Higher Education (TGCHE) and Commissionerate of Collegiate Education have decided to implement Scheduled Castes categorisation reservation for admissions into various degree programmes from the academic year 2025-26.

As per the recent GO MS 10, the 56 SC communities, which have a total of 15 per cent reservation, have been divided into three groups - Group - I, II and III with Group - II having a nine per cent reservation, while the Group - I and III have one and five per cent reservation respectively. The same reservation policy will be implemented in the DOST admission counselling.

Another major change is implementation of the enhanced reservations for individuals with benchmark disabilities. Each category of disability — blindness and low vision, deaf and hard of hearing, locomotor disability, autism and intellectual disability, and multiple disabilities — will get a reservation of one per cent each. So far, only three percent of the seats were reserved for persons with benchmark disabilities.

Further, there will be no non-local admission quota. This decision comes as the 10-year common admissions between Andhra Pradesh and Telangana as laid down in the AP Reorganisation Act 2014 ended this academic year.

As per new rules, 85 percent of the seats will be reserved for Telangana locals (Osmania University area). The remaining 15 percent of seats will be unreserved and candidates declared as locals of OU area are eligible for unreserved category seats.

Children of parents, who resided in the State for 10 years, government employees and university staff, are also eligible for admissions under the unreserved category.

"This time, there will be no non-local quota admissions quota.

The SC categorisation reservation and enhanced reservation for those with benchmark disabilities will be implemented in the DOST admissions," said Prof V Balakista Reddy, Chairman TGCHE and Convener DOST 2025.

Registrations can be done on the website https://dost.cgg.gov.in/.

### Admissions through DOST

**FIRST PHASE REGISTRATION: MAY 3 TO 21**

- Registration fee: **Rs.200**
- Web options: **May 10 to 22**
- Verification of special category certificates at UHLCs
- PH/CAP: **May 21**
- NCC/Sports/Extra-Curricular Activities: **May 22**
- First phase seat allotment: **May 29**
- Online self-reporting: **May 30 to June 6**

**SECOND PHASE REGISTRATION: MAY 30 TO JUNE 8**

- Registration fee: **Rs.400**
- Web options: **May 30 to June 9**
- Verification of special category certificates: **June 9**
- Second phase seat allotment: **June 13**
- Online self-reporting: **June 13 to 18**

**THIRD PHASE REGISTRATION: JUNE 13 TO 19**

- Registration fee: **Rs.400**
- Web options: **June 13 to 19**
- Verification of special category certificates: **June 18**
- Third phase seat allotment: **June 23**
- Online self-reporting: **June 23 to 28**

- Reporting to colleges by students who confirmed their seats online in first, second and third phases: **June 24 to 28**
- Students orientation in colleges: **June 24 to 28**
- Commencement of first semester class work: **June 30**

THE HINDU
Hyderabad
Saturday, May 3, 2025
HYDERABAD

# Notification for degree college admissions released

The Hindu Bureau
HYDERABAD

The Telangana Council of Higher Education (TGCHE) on Friday released the notification for Degree Online Services, Telangana (DOST-2025) for admissions to undergraduate programmes in the various State universities.

TGCHE chairman and DOST convener V. Balakista Reddy and Commissioner, Collegiate Education A. Sridevasena participated in the release. DOST will be a single online window on the official website: https://dost.cgg.gov.in

All students who have passed the Intermediate are eligible to apply through DOST. The phase-I registrations with a fee of ₹200 will begin on May 3 and continue till May 21. The phase-I seat allotment will be done on May 29, following which the phase-II registrations with a fee of ₹400 will begin on May 30. The seat allotment will be done on June 13.

The phase-III registrations with a fee of ₹400 will continue from June 13 to 19, and seat allotment will be disclosed on June 23. As per the notification, classwork of all undergraduate programmes in semester-I will begin on June 30.

For admissions to D-Pharmacy, the schedule will be announced in the last week of May. TGCHE vice-chairman SK. Mahmood, Secretary Sriram Venkatesh and other officials were present.

TIMES CITY
THE TIMES OF INDIA, HYDERABAD | SATURDAY, MAY 3, 2025

# T's degree courses to get flexible with new UGC formula

Nirupa.Vatyam
@timesofindia.com

**Hyderabad:** Thanks to new University Grants Commission (UGC) rules, students opting for undergraduate courses in degree colleges across Telangana are likely to enjoy more flexibility this year. The state is considering adopting key practices from the National Education Policy (NEP) 2020, such as multiple entry and exit options.

The chairman of the Telangana Council of Higher Education (TGCHE), V Balakista Reddy, said the revised curriculum will integrate several key UGC frameworks. "This includes the National Credit Framework (NCrF), apprenticeship-linked degree programmes, short-term skill modules, multiple exit and entry options, and digital pedagogy," he added. Officials said the council had already initiated the comprehensive revision of the undergraduate (UG) curriculum as part of a proactive move to align with NEP and UGC directives.

"We started revising the syllabus two months ago. This forward-thinking exercise underscores our commitment to modern education in the 21st century through digital learning, skill enhancement, and holistic development," Balakista Reddy said.

He emphasised that the TGCHE is fully aligned with the UGC's vision for curriculum modernisation. The council has taken the lead in revising UG courses to incorporate emerging trends in skill development, multidisciplinary learning, and experiential education as outlined in NEP 2020. "Our efforts focus on reducing content overload while embedding critical thinking, creativity, and industry-relevant competencies," he added.

"This initiative aims to bridge the gap between academia and the dynamic needs of society, ensuring students are future-ready."

Balakista Reddy also mentioned that ongoing discussions with vice-chancellors, academia, industry partners, students, and various committees have been pivotal in shaping this initiative.

## NEW CURRICULUM UNDER UGC RULES

- Telangana is aligning with UGC norms to offer flexible undergraduate courses
- State will adopt features like multiple entry/exit options & skill-based modules
- Telangana Council of Higher Education already begun revising UG curriculum
- Emphasis on digital learning, holistic development and industry relevance
- Inputs taken from academia, industry, students, and vice-chancellors




Photo: G Ramesh

# TGCHE notifies DOST schedule for admission into degree courses

- **The first phase is scheduled till May 21**
- **First semester classes to commence from June 30**

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) has released the schedule for admission into various undergraduate degree courses in the State through the Degree Online System, Telangana (DOST).

The DOST schedule for the academic year 2025-26 was released here on Friday by TGCHE Chairman and DOST Convenor, Prof V Balakista Reddy, State Commissioner of Collegiate Education Sri Devasena and senior TGCHE officials.

Accordingly, students can join in the undergraduate courses of BA, B.Sc, B.Com general, vocational and honours, BSW, BBA, BBM, BCA in the affiliated colleges of the state universities of Osmania, Kakatiya, Telangana, Mahatma Gandhi, Palamuru, Satavahana, Veeranari Chakali Ilamma Women's University, JNTU and D-Pharmacy in Polytechnics affiliated to the TSBTET. The DOST Convenor said that the admission for D-Pharmacy will be scheduled in the last week of May 2025.

Students can apply online by visiting the website https://dost.cgg.gov.in for complete details for online registration.

The first phase of DOST registrations will start on May 3 and end on May 21. The web options for the first phases will be from May 10 to 22. The verification of certificates at the UHLCs for the PH/CAP category will be held on May 21 and for the NCC/Sports/Extra-Curricular Activities category on May 22. The first phase of seat allotment will be on May 29. The online self-reporting by the seats allotted to students will be from May 30 to June 6.

Similarly, phase-II registrations will be from May 30 to June 6 and the web options will be open from May 30 to June 9. The verification of certificates at the UHLCs for PH/CAP and for NCC/Sports/Extra-Curricular Activities categories will be held on June 9. The seat allotments will be done on June 13. The online self-reporting by the seats allocated to the students will be from June 13 to 18.

The phase-III registrations and web options will be from June 13 to 19. Certificate verifications at the UHLCs for PH/CAP and for NCC/Sports/Extra-Curricular Activities categories will be on June 18, and the seat allotments will be done on June 23.

All students allotted seats will have to report to the colleges from June 23 to 28. Similarly, the schedule for reporting to college by students who have already confirmed their seats online through self-reporting in Phases 1, 2 and 3 will be from June 24 to 28. The student orientation in the colleges will be held from June 24 to 28 and the first semester class work will commence from June 30, he added.

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • ఆదివారం 4 మే 2025

# టీజీఐసెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

హైదరాబాద్, మే 3 (ఆంధ్రజ్యోతి): ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన టీజీఐసెట్ దరఖాస్తు గడువును పొడిగించారు. ఎలాంటి అదనపు రుసుములేకుండా అభ్యర్థులు ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ అలువాల రవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 51,857 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.

ఈనాడు ఆదివారం మే 4, 2025

# ఐసెట్ దరఖాస్తు గడువు పెంపు

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: టీజీఐసెట్ దరఖాస్తు గడువును ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా మే 10వ తేదీ వరకు పొడిగించినట్లు ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ అల్వాల రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తొలుత ప్రకటించిన గడువు మే 3(శనివారం)తో ముగియగా.. మళ్లీ గడువును పెంచారు.

మన తెలంగాణ
ఆదివారం 4, మే 2025




# 10 వరకు ఐసెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజి ఐసెట్ దరఖాస్తు గడువును పొడిగించారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 10వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ అలువాల రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆదివారం । 4 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# టీజీ ఐసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

నల్లగొండ టూటౌన్: ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్-2025 దరఖాస్తుల గడువును.. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో ఈనెల 10 వరకు పొడిగించినట్లు ఐసెట్ కన్వీనర్, మహాత్మాగాంధీ వర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 51,857 మంది అభ్య ర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు.

నవతెలంగాణ ఆదివారం 4 మే 2025

# నేటితో ముగియనున్న ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలు

## రెండోరోజు ఉదయం 93.81 శాతం, మధ్యాహ్నం 93.86 శాతం హాజరు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించే ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు ఆదివారంతో ముగుస్తాయి. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం మొదటి విడతకు 36,892 మంది దరఖాస్తు చేయగా, 34,607 (93.81 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. 2,285 (6.19 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండో విడతకు 36,885 మంది దరఖాస్తు చేస్తే 34,620 (93.86 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని వివరించారు. 2,265 (6.14 శాతం) మంది పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. ఈ పరీక్షలను ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ టి కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షించారని వివరించారు.

# ఐసెట్ దరఖాస్తు గడువు 10 వరకు పొడిగింపు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసం వత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్ దరఖాస్తు గడువును ఈనెల పదో తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఐసెట్ కన్వీనర్ అలువాల రవి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తుల సమర్పణ గడువును ఈనెల పదో తేదీ వరకు పొడిగిం చామని తెలిపారు. ఇప్పటి వరకు 51,857 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు త్వరగా దరఖాస్తు చేయాలని సూచించారు. జూన్ ఎనిమిది, తొమ్మిది తేదీల్లో ఐసెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఇతర వివరాల కోసం మార్చి ఆరు నుంచి https://icet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.


# నేటితో ముగియనున్న ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలు

## రెండోరోజు ఉదయం 93.81 శాతం, మధ్యాహ్నం 93.86 శాతం హాజరు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసం వత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించే ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు ఆదివారంతో ముగుస్తాయి. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ విజయ్ కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం మొదటి విడతకు 36,892 మంది దరఖాస్తు చేయగా, 34,607 (93.81 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. 2,285 (6.19 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండో విడతకు 36,885 మంది దరఖాస్తు చేస్తే 34,620 (93.86 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని వివరించారు. 2,265 (6.14 శాతం) మంది పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. ఈ పరీక్షలను ఉన్నత విద్యా మండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ టి కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షించారని వివరించారు.

వార్త, హైదరాబాద్, ఆదివారం 4, మే 2025

# నేటితో ముగియనున్న ఎప్ సెట్ పరీక్షలు

## శనివారం పరీక్షలకు 93.8 శాతం హాజరు

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్(ఈఏపి) సెట్-2025 పరీక్షలు నేటి(ఆదివారం)తో ముగియనున్నాయి. ఏప్రిల్ 29, 30 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసి పరీక్షలు జరగగా.. మే 2 నుంచి ఇంజనీరింగ్ పరీక్షలు జరుగుతున్నాయి. నేటితో ఇంజనీరింగ్ పరీక్షలు కూడా ముగియనున్నాయి. రెండోరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎప్ సెట్- 2025 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం జరిగిన పరీక్షలకి 93.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2025కి 3,06,796 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులు వచ్చాయి. పరీక్షల నిర్వహణ కోసం 124 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. శనివారం ఇంజనీరింగ్ పరీక్షకి ఉదయం సెషన్‌లో 36,892 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 34,607 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 93.81 శాతం మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో 36,885 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 34,620 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 93.86 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

# ఐ సెట్-2025 దరఖాస్తు గడువు 10వ తేదీ వరకు పెంపు

## ఇప్పటి వరకు 51,857 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2025కి సంబంధించిన దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్లు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆలువాల రవి తెలిపారు. శనివారం(మే 3)తో దరఖాస్తు గడువు ముగియడంతో.. విద్యార్థులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తు గడువును ఈ నెల 10 వరకు పొడిగించినట్లు కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను మార్చి 10 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మార్చి 6న జారీ చేశారు. ఇప్పటి వరకు 51,857 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలను జూన్ 8, 9 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు రూ. 550 కాగా.. జనరల్ విద్యార్థులకు రూ. 750గా నిర్ణయించారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 8 కొత్త కోర్సులు

## 28 డిగ్రీ కాలేజీల్లో అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్

**హైదరాబాద్, మే 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరం నుంచి 8 కొత్త కోర్సులను ప్రారంభించనున్నారు. పరిశ్రమలకు అనుసంధానంగా ఉండేలాగా.. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉండే కొత్త కోర్సులను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 28 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరం నుండి అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఏఈడిపి)ని ప్రవేశపెట్టనున్నారు. ఈ వినూత్న, పరిశ్రమల అనుసంధాన కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. బి కామ్‌లో..బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ (బిఎఫ్ ఎస్ ఐ), బికామ్..ఈకామర్స్ ఆపరేషన్స్, బి. కామ్.. రిటైల్ ఆపరేషన్స్, బిఎస్‌సి.. టూరిజం హాస్పిటాలిటీ, బిఎస్‌సి.. డిజిటల్/ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, బిఎస్‌సి... మార్కెటింగ్ అండ్ సేల్స్, బిఎస్‌సి.. ఫార్మాస్యూటికల్ మాను ఫ్యాక్చ రింగ్ అండ్ క్వాలిటీ, బిబిఏ కంటెంట్ అండ్ క్రియేటివ్ రైటింగ్‌లో కోర్సులను ప్రారంభిం చనున్నారు. రాష్ట్రంలో 2019లో చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సిబిసిఎస్)ని ప్రవేశపెట్టడం ఒక కీలకమైన సంస్కరణ. దీంతోపాటు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ద్వారా 2018 నుంచి అడ్మిషన్లను చేపడుతున్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, ఆదివారం 4 మే 2025

# విద్యార్థుల చూపు.. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల వైపు

- ఫలితమిస్తున్న గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంస్కరణలు
- ఏటేటా గణనీయంగా పెరుగుతున్న విద్యార్థుల ప్రవేశాలు
- తాజాగా 28 కాలేజీల్లో ఏఈడీపీ ప్రారంభం



హైదరాబాద్, మే 3(నమస్తే తెలంగాణ): ఉన్నత విద్యలో తెలంగాణ ఆవిర్భావం అనంతరం ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు, సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఏటేటా డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నా యి. 'దోస్త్' ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రంలోని 136 కళాశాలల్లో గణనీయంగా పెరుగుదల కనిపిస్తున్నదని ఉన్నత విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. 2018-19లో 28,035 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోగా, 2023-24 విద్యాసంవత్సరానికి 50, 477కు పెరిగాయి. అంటే ఏడేండ్లలో 22,442 మంది(80% వృద్ధి) ప్రవేశాలు పొందడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు.

**సీబీసీఎస్‌తో భారీగా పెరిగిన సంఖ్య..**

2019లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్)ను అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో ఏకంగా ఒకే ఏడాదిలో 14,250 అడ్మిషన్లు పెరిగాయి. ఆ తర్వాత సైతం గణనీయ వృద్ధి నమోదవుతూ వస్తున్నది. తాజాగా 2024-25 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని 28 డిగ్రీ కాలేజీల్లో ఐటీఐల తరహాలో అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏబీఈడీ)ని అమలు చేయాలని నిర్ణయించారు. డిగ్రీ పూర్తిచేసిన వెంటనే ఉపా ధి అవకాశాలు మెరుగవుతాయని విద్యారంగ నిపుణులు భావిస్తున్నారు. మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చదివేందుకు ఆసక్తిచూపుతారని విశ్లేషిస్తున్నారు. విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ఉన్నతా ధికారుల ఆదేశాలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు చదువు కొనసాగిస్తున్న సమయంలోనే కోర్సులకు సంబంధించి నైపుణ్యాలపై సాంకేతిక శిక్షణ ఇస్తున్నారు. బీకాం(బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), బీఎస్సీ (టూరిజం అండ్ హాస్పిటాలిటీ ఆపరేషన్స్), బీఎస్సీ డిజిటల్/ఇండస్ట్రీయల్ ఎలాక్ట్రానిక్స్, బీఎస్సీ (మార్కెటింగ్ అండ్ సేల్స్), బీఎస్సీ(ఫార్మాస్యుటికల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ), బీబీఏ (కాంటెంట్ అండ్ క్రియేటివ్ రైటింగ్) కోర్సుల్లో ఈ అవకాశం కల్పించారు.

ఈనాడు సోమవారం మే 5, 2025

# ఎప్‌సెట్ ఇంజినీరింగ్‌కు 2,07,190 మంది హాజరు

- ముగిసిన పరీక్షలు.. అగ్రికల్చర్ విభాగం ప్రాథమిక కీ విడుదల
- నేటి సాయంత్రం 5 గంటలకు ఇంజినీరింగ్ విభాగం కీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో మూడు రోజులపాటు జరిగిన ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం ఆన్‌లైన్ పరీక్షలు ఆదివారం ముగిశాయి. ఇంజినీరింగ్ విభాగానికి 2,20,327 మంది దరఖాస్తు చేసుకోగా... వారిలో 2,07,190 మంది(94.04 శాతం) హాజరయ్యారు. చివరిరోజూ గణితం ప్రశ్నలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. 80 శాతానికిపైగా గణితంలో సగం ప్రశ్నలకు ఏదోక జవాబు రాసిన వారే ఉంటారని నిపుణులు చెబుతున్నారు.

■ అగ్రికల్చర్ విభాగం పరీక్షలు ఏప్రిల్ 30వ తేదీన ముగియగా 86,762 మందికిగాను 81,198 మంది(93.59 శాతం) హాజరయ్యారు. అగ్రికల్చర్ విభాగం ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్, మాస్టర్ ప్రశ్నపత్రాన్ని ఆదివారం విడుదల చేసి.. వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య డీన్‌కుమార్, కో కన్వీనర్ ఆచార్య విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వాటిపై అభ్యంతరాలుంటే ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు ఆన్‌లైన్‌లో పంపించాలన్నారు. ఇంజినీరింగ్ ప్రాథమిక కీని సోమవారం సాయంత్రం 5 గంటలకు విడుదల చేస్తామని తెలిపారు.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
05.05.2025
www.v6velugu.com

# ప్రశాంతంగా ముగిసిన టీజీ ఎప్ సెట్

- **అగ్రికల్చర్‌కు 93%..**
  **ఇంజనీరింగ్‌కు 94% హాజరు**



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో టీజీ ఎప్ సెట్ ఎగ్జామ్స్ ప్రశాంతంగా ముగిశాయి. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ కు 93.59% మంది, ఇంజనీరింగ్ స్ట్రీమ్ కు 94.04% మంది విద్యార్థులు అటెండ్ అయినట్టు ఎప్ సెట్ కన్వీనర్ దీన్ కుమార్, కో కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 29,30 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ కు ఎగ్జామ్స్ జరిగాయి. ఈ పరీక్షలకు మొత్తం 86,762 మంది అటెండ్ కావాల్సి ఉండగా, 81,198 మంది హాజరయ్యారు. మరో 5,564 మంది హాజరు కాలేదు. ఇంజనీరింగ్ స్ట్రీమ్ కు ఈ నెల 2,3,4 తేదీల్లో పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు 2,20,327 మంది అటెండ్ కావాల్సి ఉండగా, 2,07,190 మంది హాజరయ్యారు. వివిధ కారణాలతో 13,137 మంది గైర్హాజరయ్యారు. కాగా, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ ప్రిలిమినరీ కీతో పాటు రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్ ను https://eapcet.tgche.ac.in వెబ్ సైట్ లో అందుబాటులో పెట్టారు. విద్యార్థులకు ఏమైనా అభ్యంతరాలుంటే మే 6న మధ్యాహ్నం 12 గంటల వరకు సమర్పించాల్సి ఉంటుంది. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ప్రిలిమినరీ కీ, రెస్పాన్స్ షీట్లు సోమవారం సాయంత్రం రిలీజ్ చేయనున్నారు.

సోమవారం । 5 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# పదిరోజుల్లో ఈఏపీ సెట్ ఫలితాలు!

• ముగిసిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షల (టీజీఈఏపీసెట్) ఫలితాలు పది రోజుల్లో విడుదల కానున్నాయి. ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి ఈ నెల 4వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ సెట్ జరిగితే, మే 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకూ ఇంజనీరింగ్ సెట్ జరిగింది. ఆన్‌లైన్ విధానంలో జరిగిన ఈ ప్రవేశ పరీక్షల మూల్యాంకనం రెండు లేదా మూడు రోజుల్లో పూర్తవుతుంది. పరిశీలన అనంతరం ప్రభుత్వ అనుమతి తీసుకొని ఫలితాలు వెల్లడించనున్నట్టు అధికారులు తెలిపారు.

## పరీక్షలకు రిజిస్ట్రేషన్... హాజరైన విద్యార్థుల వివరాలు

| అగ్రి, ఫార్మసీ సెట్‌కు.. | | | |
|---|---|---|---|
| తేదీ | రిజిస్ట్రేషన్ | హాజరైనవారు | హాజరు శాతం |
| 29.4.25 (ఉదయం) | 28,834 | 26,741 | 92.74 |
| 29.4.25 (సాయంత్రం) | 28,830 | 26,964 | 93.53 |
| 30.4.25 (ఉదయం) | 29,098 | 27,493 | 94.48 |
| ఇంజనీరింగ్ | | | |
| 2.5.25 (ఉదయం) | 37,041 | 34,618 | 93.46 |
| 2.5.25 (సాయంత్రం) | 37,164 | 35,040 | 94.28 |
| 3.5.25(ఉదయం) | 36,892 | 34,607 | 92.81 |
| 3.5.25 (సాయంత్రం) | 36,885 | 34,620 | 93,86 |
| 4.5.25 (ఉదయం) | 36,172 | 34,116 | 94.32 |
| 4.5.25 (సాయంత్రం) | 36,173 | 34,189 | 94.52 |

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • సోమవారం 5 మే 2025

# ఎప్‌సెట్ ఇంజనీరింగ్‌కు 13,137 మంది గైర్హాజరు

## గతేడాదికన్నా తగ్గిన 33,427 మంది విద్యార్థులు

హైదరాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఎప్‌సెట్-2025 ముగిసింది. గత నెల 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగ ప్రవేశ పరీక్షలు జరగ్గా.. ఈ నెల 2, 3, 4 తేదీల్లో ఇంజనీరింగ్ విభాగ ప్రవేశ పరీక్ష జరిగింది. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 86,762 మంది రిజిస్టర్ చేసుకోగా.. పరీక్షలకు 81,198 మంది హాజరయ్యారు. 5,564 మంది (6.41 శాతం) గైర్హాజరయ్యారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా 16 జోన్ల పరిధిలో జరిగిన ఇంజనీరింగ్ పరీక్షకు గతేడాదితో పోలిస్తే ఈసారి గైర్హాజరైన విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఈసారి ఎప్‌సెట్ కోసం మొత్తం 3,06,796 దరఖాస్తులు రాగా ఇందులో ఇంజనీరింగ్ దరఖాస్తుదారులు 2,20,327 మందిలో 2,07,190 మంది హాజరయ్యారు. 13,137 మంది (6.34 శాతం) హాజరుకాలేదు. సాధారణంగా ప్రతి ఏటా గైర్హాజరు దాదాపు 5 శాతం వరకు ఉంటుండగా.. ఈసారి ఎక్కువగా నమోదైంది. గతేడాది ఇంజనీరింగ్ పరీక్షకు 2,40,617 మంది హాజరుకాగా ఈసారి 2,07,190 మందే రాశారు. గతేడాదితో పోలిస్తే ఇది 33,427 తక్కువ. ఈసారి పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య బాగా తగ్గడంతో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో సీట్లు కూడా గతేడాదితో పోలిస్తే చాలా మిగిలిపోతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 15న ఎప్‌సెట్ ఫలితాలు!

- అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక 'కీ' విడుదల
- రేపు ఇంజినీరింగ్ విభాగం 'కీ' విడుదల

**ముగిసిన ఎప్‌సెట్ పరీక్షలు • 94% విద్యార్థుల హాజరు**

హైదరాబాద్, మే 4 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ ఎప్‌సెట్ ఫలితాలు ఈ నెల 15న విడుదలకానున్నాయి. 15న ఉదయం ఫలితాలు విడుదల చేయాలని జేఎన్టీయూ అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. ఏప్రిల్ 29న ప్రారంభమైన పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. అగ్రికల్చర్ ఫార్మసీ విభాగం పరీక్షలకు 93.59% విద్యార్థులు హాజరు కాగా, ఇంజినీరింగ్ విభాగం పరీక్షలకు 94.04% విద్యార్థులు హాజరైనట్టు జేఎన్టీయూ అధికారుల ప్రకటించారు. అగ్రికల్చర్, ఫార్మసీకి 86,762 మందికి 81,198 మంది హాజరుకాగా, 5,564 మంది గైర్హాజరయ్యారు. ఇంజినీరింగ్ విభాగం పరీక్షలకు 2,20,327 మంది దరఖాస్తు చేయగా 2,07,190 మంది పరీక్షలు రాయగా, 13,137 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు తెలిపారు. ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదలయ్యింది. ప్రాథమిక 'కీ'తో పాటు మాస్టర్ ప్రశ్నపత్రం, విద్యార్థుల రెస్పాన్స్‌షీట్లను జేఎన్టీయూ అధికారులు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక్కో ప్రశ్నకు రూ. 500 చెల్లించి అభ్యంతరాలు వ్యక్తం చేయవచ్చు. అభ్యంతరం సరైనదిగా తేలితే ఫీజు వాపస్ చేస్తారు. లేదంటే రూ. 500 కోల్పోయినట్టే. ఇక ఇంజినీరింగ్ విభాగం ప్రాథమిక 'కీ', మాస్టర్ ప్రశ్నపత్రం, విద్యార్థుల రెస్పాన్స్‌షీట్లను సోమవారం సాయంత్రం 5 గంటలకు విడుదల చేస్తారు. విద్యార్థులు 7వ తేదీ సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు వ్యక్తంచేయవచ్చు.

**ఆ విద్యార్థి ఆరోపణలు అవాస్తవం: జేఎన్టీయూ**

మంచిర్యాల జిల్లాకు చెందిన విద్యార్థి అమార్త్య ఆరోపణలు అవాస్తవమని జేఎన్టీయూ ప్రకటనలో తెలిపింది. 'నా బదులు వాళ్లే పరీక్ష రాశారు' శీర్షికతో 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన వార్తపై ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ ప్రకటనలో వివరణ ఇచ్చారు. తాము క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకున్నామని, ఆయా విద్యార్థి ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని వెల్లడించారు. విదా... ఎలాంటి ఇబ్బంది లేకుండా 2 గంటల 56 నిమిషాలపాటు... రాశాడని ట్రినిటి కాలేజీ చీఫ్ సూపరింటెండెంట్ వివరణాత్మక... పేర్కొన్నట్టు డీన్‌కుమార్ తెలిపారు. సంబంధించిన సీసీటీవీ... సైతం తాము పరిశీలించామని పేర్కొన్నారు. ఎక్కడ... గలేదని ప్రకటనలో వెల్లడించారు.

వార్త, హైదరాబాద్, సోమవారం 5, మే 2025



# 12న ఎప్‌సెట్ ఫలితాలు!

## ప్రశాంతంగా ముగిసిన ఎప్ సెట్ పరీక్షలు

## వెబ్‌సైట్‌లో అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక కీ

## నేడు ఇంజినీరింగ్ ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్(ఈఏపి) సెట్-2025 పరీక్షలు ఆదివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఏప్రిల్ 29, 30 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మస పరీక్షలు జరగగా.. మే 2 నుంచి 4 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు జరిగాయి. ఇందుకు సంబంధించిన ఫలితాలను ఈ నెల 12న విడుదల చేసేందుకు ఎప్ సెట్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని ఇప్పటికే వెబ్‌సైట్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు ఎప్ సెట్-2025 అధికారులు తెలిపారు. ఇంజినీరింగ్ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని నేడు అప్‌లోడ్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించి సబ్జెక్టు నిపుణులతో పరిశీలించిన అనంతరం ఫైనల్ కీని విడుదల చేసి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ నెల 12న ఎప్‌సెట్ >>2

# ఎప్‌సెట్ ఫలితాలు!

>> ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఫలితాల విడుదలకు ప్రభుత్వ అనుమతి రాగానే ఈ నెల 12 లేదా 13న విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎప్ సెట్-2025 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎప్ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టియూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన పరీక్షలకి 94.4 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈఏపీ సెట్-2025కి 3,06,796 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఇంజనీరింగ్‌కి 2,20,049 దరఖాస్తులు వచ్చాయి. పరీక్షల నిర్వహణ కోసం 124 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను రెండు సెషన్‌లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఇంజనీరింగ్ పరీక్షకి ఉదయం సెషన్‌లో 36,172 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 34,116 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 94.32 శాతం మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో 36,173 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 34,189 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 94.52 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

TUESDAY 6 MAY 2025 | THE HANS INDIA | HYDERABAD

# DOST helpline centres to the fore

## TGCHE CHAIRMAN PROF V BALAKISTA REDDY ASKS ADMISSION COORDINATORS TO EXTEND FULL SUPPORT TO STUDENTS

HANS NEWS SERVICE
HYDERABAD

TELANGANA Council of Higher Education (TGCHE) Chairman and DOST Convenor, Prof V Balakista Reddy, emphasised the importance of extending complete support to students during admissions, ensuring the process is seamless and student-friendly.

He addressed a virtual meeting on Monday with the principals of Government Degree Colleges and the respective Admission Coordinators working at help line centres across the state. About 130 government college principals and admission coordinators attended the meeting.

During the meeting, the Convener addressed the participants and clarified various queries relating to the ongoing DOST admission process. He reiterated that help line centres have been established solely for the benefit of students, and therefore, services at these centres must continue efficiently until the admission process ends.

The Chairman requested



all coordinators and college teams to proactively create awareness among students and parents about the DOST admission process through newspapers, banners, and TV announcements to ensure that no eligible student is left out of admission into undergraduate courses.

As part of these efforts, the Convener, DOST, and Chairman, TGCHE, has personally requested S Krishna Aditya, Secretary, Telangana Board of Intermediate Education, to circulate key information related to DOST admissions to all students who have successfully passed their Intermediate Second Year.

In response, the TGBIE Secretary has assured that the necessary action will be taken. Prof Balakista Reddy said that students are encouraged to make full use of different platforms and resources meant to provide them guidance throughout the admission process.

Prof. Rajender Singh, Joint Director, Commissionerate of Collegiate Education; Prof. P. Balabhaskar, Joint Director (FAC), Commissionerate of Collegiate Education; P. Hemanth, Senior Project Manager, CGG; and the DOST Office team took part in the meeting.

### DOST guidance

- DOST Help Desk contact number: 040-23120416
- YouTube Channel (Help videos & FAQs): https://www.youtube.com/c/dost_telangana
- Twitter: https://twitter.com/dost_telangana
- Facebook: https://www.facebook.com/dost.telangana
- WhatsApp Helpline Number: 7901002200

మన తెలంగాణ
మంగళవారం 6, మే 2025

# ఎప్‌సెట్ ప్రాథమిక కీ విడుదల

- 7 వరకు అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం

TG EAPCET 2025

మన తెలంగాణ/ హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం ప్రిలిమినరీ కీ విడుదలైంది. ఆ దివారం ఎప్‌సెట్ అగ్రికల్చర్ ఫార్మసీ విభాగం ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఇంజినీరింగ్ స్ట్రీమ్‌కు సంబంధించిన ప్రాథమిక కీతో పాటు రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్‌ను డౌన్‌లోడ్‌కు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కీపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే మే 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తమ అధికారిక వెబ్‌సైట్ htt ps://eapcet.tgche.ac.in/ ద్వారా తెలపవచ్చని సూచించారు. మే 2 నుంచి 4వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో ఎప్‌సెట్ ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు జరగగా, 2,07,190 మంది విద్యార్థులు హాజరయ్యారు. మరోవైపు, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగం ఎప్‌సెట్ ఏప్రిల్ 29, 30 తేదీల్లో జరగగా, ఆ దివారం ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్‌ను విడుదల చేశారు.

ప్రాథమిక కీ పట్ల అభ్యంతరాలు తెలిపేందుకు మే 6 మధ్యాహ్నం 12 గంటల వరకు గడువు ఇచ్చారు. అగ్రికల్చర్ విభాగం పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 81,198మంది విద్యార్థులు హాజరైన విషయం తెలిసిందే. అయితే ఈసారి ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షలలో ప్రాథమిక కీ లపై విద్యార్థులు అభ్యంతరాలు తెలిపేందుకు ఫీజు చెల్లించే విధానం అమలు చేస్తున్నారు. ప్రశ్నకు రూ.500 చొప్పున ఫీజు చెల్లించి విద్యార్థులు ప్రాథమిక కీ పై ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు తెలియజేయాలి. అయితే ఇది పూర్తిగా రీఫండబుల్ ఫీజు. విద్యార్థి ఒక ప్రశ్నపై అభ్యంతరం సమర్పించిన అనంతరం ప్రాథమిక కీలో వెల్లడించిన సమాధానం తప్పు అని తేలితే ఫలితాలు వెలువడిన ఏడు రోజులలోపు విద్యార్థి చెల్లించిన ఫీజు మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తారు. ప్రాథమిక కీలో మార్పులేకపోతే మాత్రం ఫీజు తిరిగి ఇవ్వరు. ఈ విధానం ఇప్పటికే జెఇఇ, నీట్ పరీక్షలలో అమలవుతున్నది.

THE NEW INDIAN EXPRESS

TELANGANA

HYDERABAD

TUESDAY 06.05.2025

## TGCHE stresses smooth DOST admission process

Hyderabad: Telangana State Council of Higher Education (TGCHE) chairman Prof V Balakista Reddy convened a meeting with the principals of government degree colleges on Monday. During the meeting, he emphasised the importance of extending complete support to students during admissions. Students can use various platforms to seek help for the admission process. DOST help desk number: 040-23120416, YouTube channel (Help Videos & FAQs): https://www.youtube.com/c/dost_telangana, Twitter: https://twitter.com/dost_telangana and Facebook: https://www.facebook.com/dost.telangana.

మంగళవారం । 6 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# డిగ్రీ అడ్మిషన్లు పూర్తయ్యే వరకు హెల్ప్‌లైన్ సెంటర్లు

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ అడ్మిషన్లు పూర్తయ్యే వరకు దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్లు చురుకుగా పనిచేస్తాయని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన ప్రభుత్వ డిగ్రీ కాలేజీల ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించి పలుసూచనలు చేశారు. దోస్త్–2025 కౌన్సెలింగ్ ప్రక్రియ, తీసుకుంటున్న చర్యలపై విస్తృత ప్రచారం కల్పించాలని, నిర్దేశించిన కోర్సుల్లో నూరుశాతం అడ్మిషన్లు జరిగేలా పనిచేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన పిల్లలందరికీ దోస్త్–2025 సమాచారం పంపించాలని, ఇందుకు ఇంటర్మీడియట్ బోర్డు సహకారం తీసుకోవాలన్నారు. దోస్త్ హెల్ప్‌లైన్ డెస్క్ ఫోన్ నంబర్ 040–23120416కు ఫోన్ చేసి సమాచారాన్ని తెలుసుకోవచ్చని సూచించారు.

# ఇంజనీరింగ్ సెట్ ప్రాథమిక 'కీ' విడుదల

## 20 వేల మంది రెస్పాన్స్ షీట్స్ డౌన్‌లోడ్

సాక్షి, హైదరాబాద్: ఈనెల 2 నుంచి 4వ తేదీ వరకు జరిగిన ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీఈఏపీసెట్) ప్రాథమిక 'కీ'ని జేఎన్టీయూహెచ్ సోమవారం సాయంత్రం విడుదల చేసింది. ఈనెల 7వ తేదీ వరకు అభ్యంతరాలు నమోదు చేసేందుకు అవకాశం ఇచ్చారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెట్ 'కీ'ని ఆదివారం విడుదల చేశారు. ఇప్పటి వరకు అగ్రి, ఫార్మా సెట్‌కు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను 12 వేల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని, ఇంజనీరింగ్ సెట్‌కు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను 20 వేల మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్టు సెట్ కన్వీనర్ దీన్ కుమార్ తెలిపారు. ఈసారి ప్రతీ అభ్యంతరానికి రూ.500 చెల్లించాలనే నిబంధన విధించారు. లేవనెత్తిన అభ్యంతరం రుజువైతే ఈ మొత్తాన్ని తిరిగి ఇస్తారు. అభ్యంతరాల గడువు ముగిసిన తర్వాత ఫైనల్ 'కీ'ని నాలుగు రోజుల్లో విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • మంగళవారం 6 మే 2025

# ఎప్‌సెట్ ప్రాథమిక 'కీ' విడుదల

ఎప్‌సెట్ ఇంజనీరింగ్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీ విడుదలైంది. సమాధానాలు, రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్‌ను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఎప్‌సెట్ కన్వీనర్ తెలిపారు. అభ్యంతరాలుంటే ఈనెల 7వతేదీ సాయంత్రం 5 గంటల లోపు తెలియజేయాలని సోమవారం ఓ ప్రకటనలో కోరారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఫైనల్ కీ విడుదల చేసి ఫలితాలు ప్రకటిస్తారు.

# 'అవంతి' కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు






- **సాంకేతిక పరిజ్ఞానం మరింత వృద్ధి చెందాలి**
- **సాఫ్ట్వేర్ తో పాటు హార్డ్ వేర్ కూడా అవసరం**
- **వార్షికోత్సవ ప్రసంగంలో వక్తలు**

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

మండలంలోని గుంతపల్లి లోని అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవంతి విద్యా సంస్థల అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు శ్రీనివాసరావు హాజరై వార్సికోత్సవానికి విచ్చేసిన అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ అవంతి విద్యాసంస్థలు విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు చేరిందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు సాఫ్ట్వేర్ తో పాటు ఇతర రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. నేటి ప్రపంచీకరణలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని మరింత వృద్ధి చెందాల్సిన అవశ్యకత ఉందన్నారు. ప్రపంచీకరణలో శాస్త్ర సాంకేతిక రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అందుకు సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ చత్తాను చాటాలన్నారు. నవ తేజ టెక్నాలజీ డైరెక్టర్ పీ. కే సంగంకర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణిస్తున్నారని, సాఫ్ట్వేర్ వైపే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారని ఇకముందు హార్డ్ వేర్ కూడా అభివృద్ధి చెందుతుందని దానిపై కూడా దృష్టి సారించాలని అభిప్రాయ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథులను అవంతి విద్యాసంస్థల అధినేత, మాజీ మంత్రి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీవల జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో ఉగ్రమూకల దాడిలో అమరులైన 26 మంది అమరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ జయప్రద , ప్రిన్సిపాల్స్ డా. శేష తల్పసాయి, డా. రామచంద్రారెడ్డి, డా .బాలాజీ, డా . ఉమామహేశ్వరరావు, డా .అజ్మత్ హుస్సేన్, క్యాంపస్ ఇన్చార్జి బోసు బాబు, పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థిని , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఆంధ్రప్రభ బుధవారం 7-5-2025

# 15న ఈఏపీ సెట్ ఫలితాలు

## ఇంజనీరింగ్ ప్రాథమిక కీ విడుదల

## రేపటిలోగా ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు తెలపవచ్చు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి హైదరాబాద్ జేఎన్టీయూ నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్-2025) ప్రాథమిక 'కీ'ని మంగళవారం విడుదల చేసింది. ఈఏపీ సెట్ పరీక్షలు ఏప్రిల్ 28న ప్రారంభమై మే 4తో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక 'కీ' విడుదల చేయగా తాజాగా ఇంజనీరింగ్ విభాగం ప్రాథమిక 'కీ'ని కూడా జేఎన్టీయూ ప్రకటించింది. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో 'కీ'తోపాటు మాస్టర్ క్వశ్చన్ పేపర్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాలుంటే ఆన్‌లైన్ విధానంలో పంపించవచ్చని, ఇందుకు మే 7వ తేదీలోపు దరఖాస్తు చేయాలని కోరింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం మూడు రోజులపాటు ఈఏపీ సెట్ ఇంజినీరింగ్ విభాగం ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి.

ఇక మే 4న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ ప్రాథమిక 'కీ'ని అధికారులు విడుదల చేశారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగం ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాలను తెలపడానికి మే 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు గడువు ముగిసింది. ఈఏపీ సెట్ ఇంజినీరింగ్ విభాగానికి 2,20,327 మంది దరఖాస్తు చేసుకోగా.. 2,07,190 మంది అంటే 94.04 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. చివరి రోజు మ్యాథమెటిక్స్ విభాగం ప్రశ్నలు మాత్రం కాస్త కఠినంగా వచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. ముఖ్యంగా ఈ విభాగంలో సగం ప్రశ్నలకు 80 శాతానికిపైగా విద్యార్థులు ఏదొక జవాబు రాసి ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. అగ్రికల్చర్ విభాగం పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా 86,762 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 81,198 మంది అంటే 93.59 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఇక ఈఏపీ సెట్ ఫలితాలు మే 15వ తేదీ ఉదయం ఫలితాలు విడుదల కానున్నాయి.

ఈనాడు బుధవారం మే 7, 2025

# దోస్త్ పరిధిలోకి నితమ్ సీట్లు

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్(నితమ్)లోని బీబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ అనే నాలుగేళ్ల కోర్సుకు సంబంధించిన సీట్లను ఈసారి దోస్త్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ కోర్సులో మొత్తం 120 సీట్లున్నాయి. ఈ విద్యాసంస్థ కేంద్ర, రాష్ట్ర పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంది.

# Australian Consul General meets TGCHE chief

HANS NEWS SERVICE
HYDERABAD

ANDREW Collister, Consul at the Australian Consulate-General in Bengaluru, met with Prof V Balakista Reddy, Chairman of the Telangana Council of Higher Education (TGCHE), to discuss potential collaborations regarding the proposed Sports University and Earth Sciences University in Telangana.

Collister said the primary focus was on sports and digital public infrastructure within the consulate. During the meeting, he cited examples of the University of Queensland and Deakin University in Australia, both of which have specialised sports science departments. He also mentioned previous collaborations with We-Hub and other organisations through a CSR project in Telangana. He requested that TGCHE provide information on areas of interest in sports and related fields to help identify suitable partnerships with Australian institutions.

In response, Prof Balakista Reddy assured Collister that TGCHE would relay the relevant information through the appropriate department in the Government of Telangana and facilitate a connection with the Council during his next visit to Hyderabad. The discussion also covered important topics such as sports curriculum, the participation of women in sports, sports law, and sports for differently-abled individuals. Collister suggested exploring sports competitions between Australian universities and public universities in Telangana. Furthermore, TGCHE may consider identifying small joint projects between local universities and Australian entities in sports and elite sciences.



ఆంధ్రప్రభ శుక్రవారం 9 - 5 - 2025

# మూడేళ్ల డిగ్రీ ఇక నాలుగేళ్లు



• తొలి ఏడాది చదివి మానేస్తే సర్టిఫికెట్ కోర్సు • రెండేళ్లు చదివితే డిప్లమో • యూజీ, పీజీ విద్యలో భారీ మార్పులు • ఈ విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో** : జాతీయ స్థాయిలో ఉన్నత విద్యలో భారీ మార్పులకు విశ్వ విద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) శ్రీకారం చుట్టింది. దేశంలో ప్రస్తుతం అమల్లో ఉన్న మూడేళ్ళ వ్యవధి గల బ్యాచిలర్ డిగ్రీ కోర్సును నాలుగేళ్ళ కోర్సుగా చేయనుంది. పీజీ కోర్సుల్లోనూ సమూల మార్పులకు యూజీసీ నడుం బిగించింది. నాలుగేళ్ళ బ్యాచిలర్ డిగ్రీ తోనే పీహెచ్‌డీ చేసేలా విధి విధానాలను రూపొందించింది. యూజీసీ చేసిన మార్పులు ప్రస్తుత విద్యా సంవత్సరం(2025-26) నుంచే అమల్లోకి రానున్నాయి.

డిగ్రీ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థి ఎప్పుడైనా తన చదువును మధ్యలో మానేసి వెళ్ళవచ్చు. తిరిగి వచ్చి మానేసిన కోర్సును కొనసాగించేలా మార్గదర్శ కాలను యూజీసి గురువారం విడుదల చేసింది.నాలుగేళ్ల అండర్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం (ఎఫ్ఐయూపీ) అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ డిగ్రీ)ఇకపై 4 సంవత్సరాల పాటు కొనసాగుతాయి. విద్యాసంవత్సరం మధ్యలో మానేసి వెళ్ళే విద్యార్థులకు మల్టిపుల్ ఎగ్జిట్ ఆప్షన్ ఇవ్వనున్నారు. నాలుగేళ్ళ వ్యవధి గల బ్యాచిలర్ డిగ్రి కోర్సులో ప్రవేశం పొంది కేవలం తొలి ఏడాది చదివి మధ్యలో చదువును ఆపేస్తే సర్టిఫికెట్ కోర్సుగా భావించి అందుకు సంబందించిన ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. రెండో సంవత్సరం తర్వాత డిప్లొమాగా మూడవ సంవత్సరం పూర్తి చేసినవారికి యూజీ డిగ్రీ ఇస్తారు. నాలుగో సంవత్సరం పూర్తి చేసినవారికి యూజీ హానర్స్, హానర్స్ విత్ రిసెర్చ్‌గా పరిగణించి సర్టిఫికెట్ ఇవ్వనున్నారు. పరిశోధనతో (రిసర్చ్) హానర్స్ పూర్తి చేసిన విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్ అవసరం లేకుండానే నేరుగా పీహెచ్‌డీలో ప్రవేశం పొందవచ్చు.కొత్తగా రెండు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) ప్రోగ్రాంలను ప్రారంభించనున్నారు.

## పీజీకి రెండు రకాల వ్యవస్థలు కల్పించనున్నారు.

ఒక సంవత్సరం పీజీ నాలుగు సంవత్సరాల యూజీ హానర్స్ లేదా హానర్స్ విత్ రిసర్చ్ ఉన్నవారికి రెండు సంవత్సరాల పీజీ మూడు సంవత్సరాల యూజీ పూర్తి చేసినవారికి డిసెర్టేషన్/థీసిస్ తప్పనిసరి (ఇద్దరిపైనా వర్తిస్తుంది). ఫ్లెక్సిబిలిటీ క్రెడిట్ మొబిలిటీఅకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబీసీ)ద్వారా విద్యార్థులు తమ క్రెడిట్లను జమ చేయవచ్చు, బదిలీ చేసుకోవచ్చు విషయ మార్పులు లేదా ఇన్స్టిట్యూషన్ మార్పు సులభం. మల్టీడిసిప్లినరీ స్కిల్ ఆధారిత విద్యలో హెలిస్టిక్, ప్రాక్టికల్ మరియు స్కిల్ బేస్డ్ అభ్యాసంపై దృష్టిఇంటర్న్‌షిప్‌లు, ఫీల్డ్‌వర్క్, రిసెర్చ్ ప్రాజెక్టులు కలిపిరొజుగారి అవకాశాలు, డిజిటల్ స్కిల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుంది.

## అంచనా గ్రేడింగ్ విధానం

తరచూ మరియు సమగ్ర మదింపు విధానం చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్)ఆధారంగా గ్రేడింగ్,ఆన్‌లైన్, బ్లెండెడ్, డిస్టెన్స్ లెర్నింగ్ మోడ్‌లు కోర్సులు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, బ్లెండెడ్, డిస్టెన్స్ మోడ్‌లలో అందుబాటులో ఉంటాయి. యూజీసీ అనుమతి మరియు గుర్తింపు తప్పనిసరి. విలువల ఆధారిత విద్య భారత జ్ఞాన సంప్ర దాయాలు, నైతికత, పర్యావరణ విద్య, సమాజ సేవ అంశాలు తప్పనిసరి మల్టిపుల్ ఎంట్రీ ఎగ్జిట్ క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ విద్యార్థులు విద్య విరామం తర్వాత తిరిగి చేరవచ్చు, ఇప్పటికే పొందిన క్రెడిట్లతో కొనసాగించవచ్చు. జాతీయ అంతర్జాతీయ విద్యా మార్పిడి అవకాశాలు స్టూడెంట్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాములు, డ్యూయల్ డిగ్రీలు, విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ప్రోత్సహించ బడతాయి. ఈ కొత్త నిబంధనలు 2025 విద్యా సంవత్సరం నుండి అమల్లోకి రానున్నాయని యూజీసీ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శుక్రవారం 9 మే 2025

# సీట్ల పెంపు నిర్ణయాధికారం ప్రభుత్వానిదే

- ఇంజినీరింగ్, ఇతర కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు
- రాజకీయ వివక్షతో తిరస్కరించినట్టు ఆధారాల్లేవని వెల్లడి



హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): ప్రైవేట్ ఇంజినీరింగ్, ఇతర కాలేజీల్లో సీట్ల పెంపుదల, కోర్సుల విలీనానికి ఏఐసీటీఈ, జేఎన్టీయూ ఆమోదం తెలిపినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అనుమతించకపోవడాన్ని సవాల్ చేస్తూ పలు ఇంజినీరింగ్ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి సంబంధించి నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నదని స్పష్టంచేసింది. ఏఐసీటీఈ, జేఎన్టీయూ ఆమోదం మేరకు సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి ప్రభుత్వం అనుమతించకుండా వాటి దరఖాస్తులను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ ఎంజీఆర్, సీఎంఆర్, కేఎంఆర్, మల్లారెడ్డి, మర్రి ఎడ్యుకేషనల్ సొసైటీ, మారుతి తదితర కాలేజీల యాజమాన్యాలు దాదాపు పది పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ కే లక్ష్మణ్ విచారణ చేపట్టి ఇటీవల తీర్పు వెలువరించారు. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు ఎస్ నిరంజన్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి తదితరులు వాదనలు వినిపిస్తూ.. గత ప్రభుత్వంతో అనుబంధం ఉన్న కారణంగానే తమ కాలేజీల దరఖాస్తులను ప్రస్తుత ప్రభుత్వం తిరస్కరించిందని ఆరోపించారు. అదనపు సీట్ల వల్ల ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక ప్రభావం ఉండదని వివరించారు. దీనిపై ప్రభుత్వ తరపు న్యాయవాది సమాధానమిస్తూ.. ప్రైవేట్ విద్యాసంస్థల మధ్య సమానత్వాన్ని, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సుల అవసరాలు, స్థానిక పరిస్థితులు అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నదని చెప్పారు. సరైన సామర్థ్యం లేని ఇంజినీర్లు, అవసరానికి మించి విద్యార్థులు బయటికి వస్తున్నారని పేర్కొన్నారు. సిటీ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఇంజినీరింగ్ కాలేజీల్లో అదనపు సీట్ల భర్తీకి అనుమతిస్తే గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ కాలేజీలు మూతపడుతున్నాయని పేర్కొన్నారు. గతంలో సీట్ల పెంపునకు అవకాశం ఇచ్చిన కాలేజీలకు తిరిగి అదనంగా తీసుకోవడానికి అనుమతించడంలేదని, ఇందులో వివక్ష ఏమీ లేదని తెలిపారు. తిరస్కరణకు ఎలాంటి రాజకీయ కారణాలు లేవని కోర్టుకు విన్నవించారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ కండ్లకోయ, మేడ్చల్ మల్కాజిగిరి ప్రాంతాల్లోని ప్రైవేట్ కాలేజీల్లో ఖాళీలు, అడ్మిషన్లపై వివరాలను పరిశీలించిన తరువాతే ప్రభుత్వం దరఖాస్తులను తిరస్కరించిందని పేర్కొన్నారు. సీట్లు పెంపు, కోర్సుల విలీనం ఎందుకు అవసరమన్న దానికి కాలేజీలు ఆధారాలు చూపలేదని తెలిపారు. అంతేకాకుండా, ఏఐసీటీఈ ఒక్కరోజులోనే కాలేజీల తనిఖీ పూర్తి చేయగా, నిపుణుల కమిటీ సమగ్ర తనిఖీ నిర్వహించి, మౌలిక వసతులు, బోధన, బోధనేతర సిబ్బంది, సాంకేతిక, లైబ్రరీ, కంప్యూటర్లు, ఇతర వివరాలను సమర్పించిందని స్పష్టంచేశారు. ఆర్టికల్-226 కింద కోర్టుల న్యాయసమీక్ష పరిమితమని, ప్రభుత్వపరంగా విధాన నిర్ణయం తీసుకునే ప్రక్రియ సక్రమంగా జరిగిందో లేదో మాత్రమే కోర్టు పరిశీలిస్తుందని స్పష్టంచేశారు. వాస్తవాంశాలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల విషయంలో కోర్టు అప్పిలేట్ అథారిటీగా వ్యవహరించదని పేర్కొన్నారు. చట్టప్రకారం కాకుండా ఏకపక్షంగా నిర్ణయం ఉన్నప్పుడే కోర్టులు తమ విచక్షణాధికారాన్ని వినియోగించి జోక్యం చేసుకుంటాయని తెలిపారు.

## సెలవుల్లో తరగతుల నిర్వహణపై వివరణ ఇవ్వండి

**ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): వేసవి సెలవుల్లో ప్రైవేట్ కాలేజీలు తరగతులు నిర్వహించడంపై వివరాలు సమర్పించాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. వేసవి సెలవుల్లో ప్రైవేట్ కాలేజీలు తరగతులు నిర్వహించకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలంటూ న్యాయవాది టీ క్రాంతికుమార్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సూరేపల్లి నంద, జస్టిస్ జే శ్రీనివాసరావుతో కూడిన వెకేషన్ బెంచ్ విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తెలంగాణ ఇంటర్‌బోర్డు ప్రకటించిన విద్యా క్యాలెండర్‌కు విరుద్ధంగా కాలేజీలు భౌతిక, ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నాయని వివరించారు. నిరంతర విద్యాబోధనతో నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారని వివరించారు. అదనపు అడ్వొకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఏ ప్రైవేట్ జూనియర్ కళాశాల కూడా వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించడం లేదని చెప్పారు. దీంతో సెలవుల్లో తరగతుల నిర్వహణపై వివరణ ఇవ్వాలని విచారణను ఈనెల 14కు వాయిదా వేసింది.

# 14 నుంచి డిగ్రీ పరీక్షల బహిష్కరణ!

- ప్రభుత్వానికి టీపీడీఎంఏ అల్టిమేటం

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుంటే ఈనెల 14నుంచి నిర్వహించే డిగ్రీ పరీక్షలను బహిష్కరిస్తామని తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీపీడీఎంఏ) ప్రభుత్వానికి హెచ్చరికలు జారీచేసింది. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో అనేక ప్రైవేటు కాలేజీలు అచేతనస్థితిలో ఉన్నాయని.. 50శాతానికిపైగా డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని ఆ సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి వాపోయారు. రెండు, మూడురోజుల్లో ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలు జమ చేస్తేనే యూనివర్సిటీ షెడ్యూల్ ప్రకారం పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. లేకపోతే ఉద్యోగులు సహకరించక యాజమాన్యాలు చేతులెత్తేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్ శుక్రవారం 9 మే 2025

# బీటెక్‌లో 'కోర్' ఖేల్ ఖతం

- ఆరేండ్లలో 18వేల సీట్లు రద్దు
- బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్ ఫీవర్
- కోర్ కోర్సులను మింగేస్తున్న సీఎస్ఈ

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): బీటెక్‌లో కోర్ ఇంజినీరింగ్ కోర్సులకు కష్టకాలం వచ్చింది. ఒకప్పుడు హవా సాగిన కోర్సులిప్పుడు మూసివేత దిశగా సాగుతున్నాయి. మొత్తం సీట్లల్లో ఇప్పుడు కోర్ కోర్సులది 28శాతమే. సీఎస్ఈ కోర్ కోర్సులను చంపేస్తున్నది. సీట్లను మింగేస్తున్నది. ఫలితంగా ఆరేండ్ల కాలంలో 18 వేల కోర్ ఇంజినీరింగ్ సీట్లు రద్దయ్యాయి. ఉన్న సీట్లు కూడా పూర్తిస్థాయిలో భర్తీకావడంలేదు. 2024లో మొత్తం 33 వేల సీట్లుంటే, కేవలం 22వేల సీట్లు మాత్రమే భర్తీఅయ్యాయి. సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ కోర్సులను కోర్ కోర్సులుగా పరిగణిస్తారు. దేశంలో మౌలిక వసతుల కల్పన జరగాలంటే ఈ మూడు రంగాలే కీలకం.

### ఈ ఆరేండ్లల్లోనే తారుమారు..

రాష్ట్రంలో మొత్తం సీట్లల్లో 72 శాతం సీట్లు సీఎస్ఈ బ్రాంచిలవే ఉన్నాయి. ఆరేండ్ల కాలంలో సీఎస్ఈ సీట్లు, కోర్ కోర్సు సీట్ల సంఖ్య తారుమారైంది. 2019లో సీఎస్ఈ సీట్ల సంఖ్య 22 వేలు ఉంటే, 2024లో కోర్ కోర్సుల్లోని సీట్లు 25వేలయ్యాయి. ఇదే ఆరేండ్లల్లో సీఎస్ఈ సీట్ల సంఖ్య ఏకంగా 22వేల నుంచి 61వేలకు పెరిగింది. 2019లో సీఎస్ఈ సీట్లు 34శాతముంటే 2024కు వచ్చేసరికి 72శాతానికి పెరిగాయి. పెరుగుతున్న సీట్లన్నీ కోర్ బ్రాంచీలవే. కాలేజీలు కోర్ బ్రాంచీల సీట్లను తగ్గించుకుని, ఆయా సీట్ల స్థానంలో కంప్యూటర్ సైన్స్ సీట్లను పెంచుకుంటున్నాయి. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) సీట్ల పెంపుదల విషయంలో సీలింగ్‌ను ఎత్తివేసింది. ఇష్టారీతిన సీట్ల కన్వర్షన్‌కు అనుమతిస్తున్నది. గతంలో కోర్ బ్రాంచిల్లో 160-240 సీట్లున్న కాలేజీల్లో ఏఐసీటీఈ ఆదేశాలతో ఒక బ్రాంచిలో 30 సీట్లకే పరిమితమవుతున్నాయి.

### పరిస్థితులిలా..

- సివిల్ ఇంజినీరింగ్ కోర్సులో 2019లో 8,323 సీట్లుంటే 2024కు వచ్చేసరికి 3,385 సీట్లకు పడిపోయాయి. ఆరేండ్లలో ఐదువేల సీట్లు తగ్గాయి.
- ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో 4,104 సీట్లుంటే 3,121 సీట్లకు పడిపోయాయి.
- మెకానికల్ కోర్సుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఈ కోర్సులో 2019లో 9,115 సీట్లుంటే 2024కు వచ్చేసరికి 3,385 సీట్లకు పడిపోయాయి.
- ఎలక్ట్రానిక్స్‌లో 15,562 సీట్లుంటే, 2024లో ఈ కోర్సులో సీట్లు 11,485కు పడిపోయాయి.

# లెక్చరర్ల క్రమబద్ధీకరణ అసాధ్యం

### ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకుల క్రమబద్ధీకరణ అసాధ్యమని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి స్పష్టంచేశారు. 13రోజులుగా సమ్మె చేస్తున్న అధ్యాపకుల సంఘాల ప్రతినిధులతో జరిపిన చర్చల్లో ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. సాంకేతికంగా క్రమబద్ధీకరణ సాధ్యంకాదని, న్యాయస్థానాలలో నిలబడదని వెల్లడించారు. చర్చల అనంతరం సమ్మెను విరమిస్తున్నట్టు అధ్యాపక సంఘాల జేఏసీ నేత ధర్మతేజ ప్రకటించారు. కాంట్రాక్టు అధ్యాపకులను తొలగిస్తే ఏర్పడే సమస్యలు, వారికి ఉద్యోగ భద్రత కల్పన, 7వ వేతన సవరణ సంఘం ప్రకారం జీతాలు, డీఏ, ఇంక్రమెంట్ పెంపు ప్రతిపాదనలతో ప్రభుత్వానికి నివేదిక పంపించామని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. కానీ తుది నిర్ణయం ప్రభుత్వమే తీసుకుంటుందని చెప్పారు.

నవతెలంగాణ శుక్రవారం 9 మే 2025

# 12న ఈసెట్ పరీక్ష

- 19,672 మంది దరఖాస్తు
- 86 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులకు నో ఎంట్రీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్ రాతపరీక్ష ఈనెల 12న ఆన్‌లైన్‌లో జరగనుంది. ఈ మేరకు ఈసెట్ కన్వీనర్ పి చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈనెల 12న ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అదేరోజు ఉదయం 7.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తామని తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల వరకే అభ్యర్థులకు అనుమతి ఉంటుందని వివరించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్ను, హాల్‌టికెట్, ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డును తెచ్చుకోవాలని సూచించారు. క్యాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్/లాగ్ టేబుల్స్, పేజర్లు, సెల్‌ఫోన్లు, డిజిటల్ వాచ్‌లు, పెద్ద కళ్లద్దాలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, ఇతర పేపర్లను అనుమతించబోమని తెలిపారు. హైదరాబాద్ పరిధిలో 46, ఇతర జిల్లాల్లో 40 కలిపి మొత్తం 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈసెట్‌కు 19,672 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని పేర్కొన్నారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 9, మే 2025

# 12న ఇ సెట్ పరీక్ష

## 19,672 మంది దరఖాస్తు.. 86 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, మే 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరం(లేటరల్ ఎంట్రీ)లో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2025 ఈ నెల 12న నిర్వహించనున్నారు. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, ఈఈఈ, సివిల్, ఎంఈసీ, సీహెచ్ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలను తీసుకోనున్నారు. ఈ సెట్-2025కి సంబంధించి 19,672 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను ఈ నెల 12న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 25న జారీ చేయగా ..మార్చి 3 నుంచి ఏప్రిల్ 19 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుండగా.. ఉదయం 7.30 గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలోనికి అనుమతించనున్నారు. ఒక్క నిమిషం లేట్ అయినా అనుమతించరు. హైదరాబాద్ రీజియన్‌లో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా.. తెలంగాణ జిల్లాల్లో మరో 40 కేంద్రాలను కలిపి మొత్తం 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఈనాడు శుక్రవారం మే 9, 2025

# ఇంజినీరింగ్ ఫీజుల్లో కోత!

- భారీగా పెరిగిన కళాశాలల్లో తగ్గించే దిశగా సర్కారు యోచన
- టీఏఎఫ్ఆర్సీ అధికారులతో రెండు సార్లు విద్యాశాఖ ఉన్నతాధికారుల భేటీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం (2025-26) ఇంజినీరింగ్‌తోపాటు ఇతర వృత్తివిద్యా కళాశాలలకు భారీగా ఫీజులు పెంచరాదని సర్కారు భావిస్తోంది. కొన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో 35 నుంచి 65 శాతం వరకు కూడా పెరగనున్నాయి. వచ్చే మూడేళ్ల బ్లాక్ పీరియడ్ (2025-2028)కు కొత్త ఫీజులను ఖరారు చేసేందుకు తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) కళాశాలల యాజమాన్యాలతో గత మార్చిలో విచారణ (హియరింగ్) నిర్వహించిన సంగతి తెలిసిందే. ఒకట్రెండు ఇంజినీరింగ్ కళాశాలల ప్రతినిధులు తప్ప.. మిగిలిన కళాశాలలన్నీ కమిటీ ఖరారు చేసిన రుసుములకు అంగీకరిస్తూ సంతకాలు కూడా చేశాయి. అయితే అనేక ప్రైవేట్ పాఠశాలల ఫీజులతో పోల్చుకుంటే ఇంజినీరింగ్ కళాశాలలకు తక్కువ రుసుములున్నా.. ఒకేసారి పెంచడం వల్ల విమర్శలొస్తాయన్న భావనతో సర్కారు ఉంది. ఈ క్రమంలోనే విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఇటీవల టీఏఎఫ్ఆర్సీ ఛైర్మన్ జస్టిస్ గోపాల్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, ఇతర టీఏఎఫ్ఆర్సీ అధికారులతో సమావేశమై చర్చించారు. తాజాగా మంగళవారం శ్రీదేవసేన మరోసారి భేటీ అయ్యారు. 10, 20, 30, అంతకంటే ఎక్కువ శాతం ఫీజులు ఎన్ని కళాశాలల్లో పెరిగాయి.. దానివల్ల బోధనా రుసుముల పేరిట ఎంత ఆర్థికభారం పడుతుంది.. తదితర అంశాలపై అధికారులు గణాంకాల సహితంగా చర్చించినట్లు సమాచారం. ఇంజినీరింగ్‌తోపాటు న్యాయవిద్య కళాశాలలు కొన్నింటికి ఎక్కువ ఫీజులున్నాయని, వాటిని కొంత హేతుబద్ధీకరించాలని టీఏఎఫ్ఆర్సీ ఛైర్మన్‌కు విద్యాశాఖ అధికారులు సూచించినట్లు సమాచారం. ఈ క్రమంలో కొన్ని కళాశాలలకు కొంతశాతం మేర కోత పెట్టే దిశగా కమిటీ కసరత్తు చేస్తోంది. ఆ ప్రక్రియ పూర్తయితే తుది సమావేశం నిర్వహించనున్నారు. ఆ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపితే విద్యాశాఖ కార్యదర్శి కొత్త ఫీజులపై జీఓ జారీచేస్తారు. ఈ నెల 15 లోపు ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడించేందుకు జేఎన్‌టీయూహెచ్ సన్నద్ధమవుతోంది. ఆ తర్వాత కౌన్సెలింగ్ ప్రారంభించి కన్వీనర్ కోటా సీట్లు భర్తీ చేస్తారు. అప్పటికి కొత్త రుసుములపై జీఓ జారీచేయాల్సి ఉంది.

## ఈసెట్‌కు 19,672 మంది దరఖాస్తు

ఈనాడు, హైదరాబాద్: పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ గణితం విద్యార్థులు బీటెక్, బీఫార్మసీ రెండో ఏడాదిలో ప్రవేశం కోసం ఈ నెల 12న నిర్వహించనున్న ఈసెట్‌కు 19,672 మంది దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది కంటే సుమారు 3 వేలమంది తగ్గారని, ఈసారి ఏపీ విద్యార్థులకు ప్రవేశాలు పొందే అవకాశం లేకపోవడమే కారణమని ఈసెట్ కన్వీనర్ ఆచార్య పి.చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. పరీక్ష కోసం మొత్తం 86 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం । 9 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# సీట్ల పెంపు నిర్ణయం సర్కార్‌దే

- ఇంజనీరింగ్ కాలేజీలకు తేల్చిచెప్పిన హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల పెంపుపై నిర్ణయం తీసుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని హైకోర్టు తేల్చిచెప్పింది. సీట్లకు సంబంధించి గతంలో హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులను ఈ ఏడాదికి కూడా వర్తింపజేయాలన్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ప్రభుత్వ నిర్ణయంలో వివక్ష కనిపించట్లేదని.. అందువల్ల జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది.

**సీట్ల పెంపు, విలీనం కోరుతూ..:** బీటెక్, బీఈలో కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర కోర్సుల్లో సీట్ల పెంపునకు ప్రభుత్వం నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ పలు ఇంజనీరింగ్ కాలేజీలు గతేడాది హైకోర్టుకెక్కాయి. తమకు నిరాకరించి.. కొన్ని అన్‌ఎయిడెడ్ విద్యాసంస్థలకు మాత్రం అనుమతి మంజూరు చేయడాన్ని ప్రశ్నించాయి. ప్రభుత్వానిదే తుది నిర్ణయమంటూ సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేయడంతో కాలేజీలు అప్పీల్‌కు వెళ్లాయి. విచారణ చేపట్టిన ద్విసభ్య ధర్మాసనం పెంచిన సీట్లకు మాప్ అప్ కౌన్సెలింగ్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మాప్ అప్‌లో పెంచిన సీట్లను 2024–25 విద్యాసంవత్సరానికి కూడా వర్తింపజేయాలని, బీటెక్ (సీఎస్ఈ) సీట్లను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాలేజీలు అభ్యర్థించాయి. కానీ ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ సీఎంఆర్, మల్లారెడ్డి, ఎంఎల్ఆర్, మర్రి లక్ష్మారెడ్డి, సెయింట్ మార్టిన్స్ తదితర కళాశాలలు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్.. పిటిషనర్లు చేసిన వాదనలకు ఎలాంటి ఆధారాలు సమర్పించనందున పిటిషన్లను కొట్టేశారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
09.05.2025
www.v6velugu.com

## ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో

# సీట్ల పెంపు అధికారం ప్రభుత్వానిదే

- కాలేజీల వినతుల తిరస్కరణ కరెక్టే
- తీర్పును వెలువరించిన హైకోర్టు



**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల పెంపుదల, కోర్సుల విలీనం వంటి నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ విధంగా చేయడం రాజకీయ కక్ష సాధింపు అంటూ ప్రైవేట్ కాలేజీలు చేసిన వాదనను తోసిపుచ్చింది. రాష్ట్రంలోని అవసరాలకు అనుగుణంగా అధ్యయనం చేసి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పింది. సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి కాలేజీలు చేసుకున్న అభ్యర్థనను ప్రభుత్వం తోసిపుచ్చడం కరెక్టేనని చెప్పింది. గతేడాది నుంచి ప్రైవేటు కాలేజీలు ఇదే అంశంపై హైకోర్టులో సవాళ్లు చేస్తున్నాయి. మూడోసారి హైకోర్టులో ప్రైవేట్ కాలేజీలకు ఎదురుదెబ్బ తగిలింది. ఏఐసీటీఈ, జేఎన్టీయూ ఆమోదం తెలిపినప్పటికీ రాష్ట్రప్రభుత్వం సీట్ల పెంపు, కోర్సుల విలీనానికి అనుమతి నిరాకరించడం, తమ దరఖాస్తులను తిరస్కరించడం అన్యాయమని పేర్కొంటూ పలు ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేసింది. ప్రభుత్వం తమ దరఖాస్తులను తిరస్కరించడం చెల్లదంటూ ఎంజీఆర్, సీఎంఆర్, కేఎంఆర్, మల్లారెడ్డి, మర్రి ఎడ్యుకేషనల్ సొసైటీ, మారుతి తదితర కాలేజీలు పది పిటిషన్లు వేశాయి. వీటిని డిస్మిస్ చేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ ఇటీవల పైవిధంగా తీర్పు వెలువరించారు.

**మా పిటిషన్లను ప్రభుత్వం ఏకపక్షంగా తోసిపుచ్చింది: కాలేజీలు**

కాలేజీల వినతులను రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా, రాజకీయ కక్షతో తోసిపుచ్చిందని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు ఎస్.నిరంజన్‌రెడ్డి, దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి ఇతరులు వాదించారు. ప్రభుత్వం తమ అభ్యర్థనలను సరైన రీతిలో పరిశీలించలేదన్నారు. అన్యాయంగా అప్లికేషన్లను తిరస్కరించిందన్నారు. ఎడ్యుకేషన్ చట్టంలోని సెక్షన్ 20 కింద అధికారాన్ని సరిగా వినియోగించలేదన్నారు. ఈ వాదనలను ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రైవేటు విద్యాసంస్థల మధ్య సమానత్వాన్ని, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సుల అవసరాలు, స్థానిక పరిస్థితులు అన్నింటిని పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. తగిన సామర్థ్యం లేని ఇంజనీర్లు, అవసరానికి మించి విద్యార్థులు బయటికి వస్తున్నారని తెలిపింది. సిటీ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో అదనపు సీట్ల భర్తీకి అనుమతిస్తే గ్రామీణ ప్రాంతాల్లోని ఇంజనీరింగ్ కాలేజీలు మూతపడుతున్నాయని చెప్పింది. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ కండ్లకోయ, మేడ్చల్ మల్కాజిగిరి ప్రాంతంలోని ప్రైవేటు కాలేజీల్లో ఖాళీలు, అదేవిధంగా అడ్మిషన్‌లపై వివరాలను పరిశీలించాకే ప్రభుత్వం దరఖాస్తులను తిరస్కరించిందన్నారు. హైకోర్టు ఉత్తర్వులను ప్రభుత్వం సహేతుకంగానే ఎలాంటి వివక్ష లేకుండా అమలు చేసిందని, ప్రభుత్వ నిర్ణయంలో జోక్యం చేసుకోవడానికి కారణాల్లేవంటూ పిటిషన్‌లను కొట్టివేస్తూ 42 పేజీల తీర్పు వెలువరించారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శనివారం 10 మే 2025

# రేపు ఈఏపీసెట్ ఫలితాలు

హైదరాబాద్ సిటీ, మే 9 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ ఈఏపీసెట్-2025 ఫలితాలు ఈ నెల 11న వెల్లడికానున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను విడుదల చేయబోతున్నారని సెట్ కో కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఫలితాలకు సంబంధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను అభ్యర్థుల రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్లకు ఎస్ఎంఎస్ రూపంలో పంపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే సబ్జెక్టుల వారీగా మార్కులు, ఇతర వివరాలు కోరుకునే అభ్యర్థులు ఈఏపీసెట్ వెబ్‌సైట్ ద్వారా తెలునుకోవచ్చని సూచించారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ల

# భర్తీ ఇప్పట్లో లేనట్టే!

- కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కారమయ్యాకే నోటిఫికేషన్
- వారికి ఉద్యోగ భద్రత కల్పించడంపై సర్కారు దృష్టి
- 65 ఏండ్ల రిటైర్మెంట్ విధానం వర్తింపజేయాలని యోచన
- అదే జరిగితే నోటిఫికేషన్‌లో మిగిలేది 402 పోస్టులే

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీకి ఇప్పట్లో కొత్త నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఆయా వర్సిటీల్లో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కారమయ్యే ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ ఉండదని తెలుస్తున్నది. ఒకవేళ కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తే కొత్త నోటిఫికేషన్‌తో భర్తీచేసే అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఉన్నత విద్యామండలి అధికారులు లెక్కలు వేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 869 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. అదే జరిగితే 65 ఏండ్ల వయసు వచ్చేవరకు వారిని ఉద్యోగాల నుంచి తొలిగించే అవకాశం ఉండదు. ఆ లెక్కన ప్రస్తుతం 45 ఏండ్ల వయసున్న కాంట్రాక్టు అధ్యాపకులు రిటైర్ కావడానికి 20 ఏండ్లు, 50 ఏండ్ల వయసువారు రిటైర్ కావడానికి 15 సంవత్సరాలు, 55 ఏండ్ల వయసువారు రిటైర్ కావడానికి 10 ఏండ్లు పడుతుంది. ఈ విధంగా చూస్తే జీవో 21 ప్రకారం కొత్త నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ అందులో పోస్టులు తగ్గుతాయని ఉన్న విద్యామండలి అధికారులు నివేదిక రూపొందించి, ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపారు.



### కొత్త నోటిఫికేషన్‌లో 402 పోస్టులే గతి

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 1,588 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల్లో 1,121 ఖాళీగా ఉన్నాయి. వాటిని కొత్త నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాల్సి ఉన్నది. యూనివర్సిటీ వీసీలు కూడా ఇదే చెప్తున్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు అధ్యాపకులకు ఇచ్చిన హామీని నెరవేర్చితే కొత్త నోటిఫికేషన్‌లో 402 పోస్టులు మాత్రమే మిగులుతాయి. వాటినే క్లియర్ వెకెన్సీగా చూపిస్తారు. అందులో సింహభాగం ఓయూలోనే ఉంటాయి. ఈ పోస్టుల వల్ల తమకు పెద్దగా ఒరిగేది ఏమీ ఉండదని పీహెచ్‌డీ పూర్తిచేసిన నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇరకాటంలో పడిన ప్రభుత్వం.. ఇప్పట్లో నోటిఫికేషన్ విడుదల చేయకపోవమే ఉత్తమమని భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

# అటానమస్‌లోనే అడ్మిషన్లు అధికం

- 29 కాలేజీల్లో 25వేల మంది చేరిక
- 124 డిగ్రీ కాలేజీల్లో చేరింది 24వేల మందే
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అటానమస్ కాలేజీలదే హవా



హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో డిగ్రీ విద్యలో ప్రభుత్వ అటానమస్ కాలేజీలదే హవాగా సాగుతున్నది. ఈ కాలేజీల్లోనే అత్యధికంగా విద్యార్థులు చేరారు. సీట్లు కూడా ఈ కాలేజీల్లోనే అధికంగా నిండుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అటానమస్ కాలేజీల్లో 25,808 మంది విద్యార్థులు చేరారు. వీరు 29 డిగ్రీ కాలేజీల్లోనే చేరడం గమనార్హం. ఇక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు 124 ఉంటే వీటిల్లో చేరింది 24,794 మంది విద్యార్థులే. న్యాక్ గుర్తింపు ఆధారంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా కల్పిస్తున్నారు. అటానమస్ కాలేజీ అయిన సిటీ కాలేజీలోనే ప్రస్తుతం మూడు వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. బేగంపేట మహిళా డిగ్రీ కాలేజీలోనూ దాదాపు ఫస్టియర్‌లో 1,680 మంది విద్యార్థినులు చేరారు. రాష్ట్రంలో అత్యధికంగా ప్రభుత్వ యాజమాన్యంలోనే అటానమస్ కాలేజీలు ఉన్నాయి. 29 ప్రభుత్వ అటానమస్ కాలేజీలుంటే, 3 ఎయిడెడ్, 4 ప్రైవేట్ అటానమస్ డిగ్రీ కాలేజీలున్నాయి. మరో రెండు యూనివర్సిటీ అటానమస్ కాలేజీలు కూడా ఉన్నాయి. వీటిల్లోనూ అడ్మిషన్లు గణనీయంగానే ఉంటున్నాయి. ఈ ఏడాది ప్రవేశాలకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. నేటి నుంచి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభంకానుంది. ఈ ఏడాది కూడా విద్యార్థులు అటానమస్ కాలేజీల్లోనే చేరే అవకాశం కనిపిస్తున్నది.

### పరిస్థితులిలా..

- రాష్ట్రంలో 124 ప్రభుత్వ కాలేజీల్లో మొత్తం 50,100 సీట్లుండగా, 25,306 సీట్లు మాత్రమే మిగిలాయి.
- ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కాలేజీలు 29 ఉండగా, వీటిల్లో ఖాళీ సీట్లు 6,652 మాత్రమే.
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఒక కాలేజీలో సగటున 199 మంది విద్యార్థులే చేరగా, ఒక అటానమస్ కాలేజీలో సగటున 889 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు.
- సగటున ఒక ప్రైవేట్ డిగ్రీ కాలేజీలో 1,471 మంది విద్యార్థుల చొప్పున ప్రవేశాలు పొందారు.

# రేపే ఎప్‌సెట్ ఫలితాలు

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎప్‌సెట్-2025 ఫలితాలు ఈ నెల 11న విడుదల కానున్నాయి. ఆదివారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఫలితాలు విడుదల చేయనున్నారు. విభాగాలవారీగా టాప్ ర్యాంకర్ల వివరాలను కూడా విడుదలచేస్తారు. ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు పరీక్షలు నిర్వహించారు.

### అభ్యంతరాలు 42 మాత్రమే..

ఎప్‌సెట్ ప్రాథమిక 'కీ'పై ఈ సారి అభ్యంతరాలు అమాంతం తగ్గిపోయాయి. ఫార్మా అండ్ అగ్రికల్చర్ ప్రాథమిక 'కీ'పై ఒక్కటంటే ఒక్క అభ్యంతరం కూడా రాలేదు. ఇంజినీరింగ్ ప్రాథమిక 'కీ'పై 42 మాత్రమే వచ్చాయి. నిరుడు రెండు వేల ఆరు అభ్యంతరాలు వచ్చాయి. ఇష్టానుసారంగా అభ్యంతరాలు వ్యక్తంచేస్తుండటంతో ఈ ఏడాది ఒక ప్రశ్నపై అభ్యంతరానికి రూ. 500 ఫీజుగా విధించారు. దీంతో అభ్యంతరాలు భారీగా తగ్గిపోయాయి. నార్మలైజేషన్ ప్రక్రియ చేపట్టనుండటంతో కొన్ని సెషన్లవారికి మార్కులు కలవనున్నాయి.

ఈనాడు శనివారం మే 10, 2025

# ఎప్‌సెట్ ఫలితాలు రేపు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ విభాగం ఫలితాలు ఈనెల 11వ తేదీన విడుదల కానున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలను విడుదల చేయనున్నారని కన్వీనర్ ఆచార్య బి.డీన్‌కుమార్, కో కన్వీనర్ ఆచార్య కె.విజయ కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూ హెచ్‌లో శుక్రవారం సెట్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూ హెచ్ ఉపకులపతి ఆచార్య టి.కిషన్‌కుమార్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి అధికారులు హాజరయ్యారు. ఫలితాల విడుదలకు తాము సిద్ధంగా ఉన్నామని ఎప్‌సెట్ అధికారులు స్పష్టం చేయడంతో... బాలకిష్టారెడ్డి సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదించారు. వెంటనే ఫలితాల విడుదలకు విద్యాశాఖ మంత్రిగా సీఎం పచ్చజెండా ఊపారు. దాంతో పరీక్షలు ముగిసిన వారంలోపే ఫలితాలు విడుదల చేస్తున్నట్లయ్యింది.

## అగ్రికల్చర్‌కు 81 వేలు...
## ఇంజినీరింగ్‌కు 2.07 లక్షలు

ఏప్రిల్ 29, 30 తేదీల్లో మూడు విడతల్లో జరిగిన ఎప్‌సెట్ అగ్రికల్చర్ విభాగానికి 81,198 మంది, మే 2, 3, 4 తేదీల్లో ఆరు విడతల్లో నిర్వహించిన ఇంజినీరింగ్ విభాగానికి 2,07,190 మంది హాజరయ్యారు.

- ఫలితాలను https://eapcet.tgche.ac.in/, www.eenadu.net, www.eenadupratibha.net వెబ్‌సైట్ల ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
10.05.2025
www.v6velugu.com

# రేపు ఎప్‌సెట్ ఫలితాలు

- స్టూడెంట్ల ఫోన్లకే మార్కులు, ర్యాంకులు

**హైదరాబాద్, వెలుగు:** తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్టు (ఎప్‌సెట్) ఫలితాలు ఈ నెల 11న రిలీజ్ కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు సీఎం నివాసంలో రిజల్ట్ విడుదల చేస్తారని ఎప్‌సెట్ కన్వీనర్ దీన్ కుమార్, కో కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జేఎన్టీయూలో ఎప్‌సెట్ కమిటీ సమావేశం జరిగింది. ఫలితాల రిలీజ్ పై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. పరీక్షలు పూర్తయిన ఆరు రోజుల్లోనే ఫలితాలు ఇవ్వనుండటం అభినందనీయమని, దీనికి కృషి చేసిన సిబ్బందిని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి ప్రశంసించారు. ఎప్‌సెట్ ఫలితాలను ఈ ఏడాది స్టూడెంట్ల ఫోన్లకు వచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సీఎం రిజల్ట్ రిలీజ్ చేసిన కొద్ది సేపట్లోనే విద్యార్థులకు మార్కులు, ర్యాంకులు పంపించనున్నారు. అలాగే.. https://eapcet.tgche.ac.in వెబ్ సైట్లోనూ ఫలితాలు పెట్టనున్నారు.

మన తెలంగాణ
శనివారం 10, మే 2025



# రేపు ఎప్‌సెట్ ఫలితాలు

- ఉ.11 గంటలకు విడుదల చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజి ఎప్‌సెట్ 20 25 ఫలితాల విడుదల ముహూర్తం ఖరారైం ది. ఆదివారం(మే 11) ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఎప్‌సెట్ ఫ లితాలను విడుదల చేయనున్నారు. ఎప్‌సెట్ లో విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మా ర్కుల జాబితాను సిఎం తరువాయి 12లో

# ఎప్‌సెట్ ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించారు. ప్రాథమిక కీతో పాటు రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్‌ను డౌన్‌లోడ్‌కు అందుబాటులోకి ఉంచారు. ప్రాథమిక కీ లపై విద్యార్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించి తుది కీ ఖరారు చేయనున్నారు. ఆదివారం తుది కీ తో పాటు ఫలితాలు ప్రకటించనున్నారు. ఏప్రిల్ 29 నుంచి ఈ నెల 4వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో ఎప్‌సెట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ విభాగం పరీక్షలకు 2,07,190 మంది విద్యార్థులు హాజరుకాగా, అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 81,198 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఈనాడు శనివారం మే 10, 2025

# ఎప్‌సెట్ ఫలితాలు రేపు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ విభాగం ఫలితాలు ఈనెల 11వ తేదీన విడుదల కానున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలను విడుదల చేయనున్నారని కన్వీనర్ ఆచార్య బి.డీన్‌కుమార్, కో కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూహెచ్‌లో శుక్రవారం సెట్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ఆచార్య టి.కిషన్‌కుమార్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి అధికారులు హాజరయ్యారు. ఫలితాల విడుదలకు తాము సిద్ధంగా ఉన్నామని ఎప్‌సెట్ అధికారులు స్పష్టం చేయడంతో... బాలకిష్టారెడ్డి సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదించారు. వెంటనే ఫలితాల విడుదలకు విద్యాశాఖ మంత్రిగా సీఎం పచ్చజెండా ఊపారు. దాంతో పరీక్షలు ముగిసిన వారంలోపే ఫలితాలు విడుదల చేస్తున్నట్లయ్యింది.

## అగ్రికల్చర్‌కు 81 వేలు...

## ఇంజినీరింగ్‌కు 2.07 లక్షలు

ఏప్రిల్ 29, 30 తేదీల్లో మూడు విడతల్లో జరిగిన ఎప్‌సెట్ అగ్రికల్చర్ విభాగానికి 81,198 మంది, మే 2, 3, 4 తేదీల్లో ఆరు విడతల్లో నిర్వహించిన ఇంజినీరింగ్ విభాగానికి 2,07,190 మంది హాజరయ్యారు.

- ఫలితాలను https://eapcet.tgche.ac.in/, www.eenadu.net, www.eenadupratibha.net వెబ్‌సైట్ల ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, ఆదివారం 11 మే 2025

## నేడు ఎప్‌సెట్ ఫలితాలు

- రిజిస్టర్డ్ సెల్ నెంబర్‌కు స్కోర్, ర్యాంక్
- ఇలా ఇవ్వడం ఇదే తొలిసారి

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ ఫలితాలు ఆదివారం విడుదలకానున్నాయి. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి ఫలితాలు విడుదల చేస్తారు. ఫలితాల కోసం https://eapcet.tgche.ac.inవెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. 'నమస్తే తెలంగాణ' వెబ్‌సైట్‌లోనూ ఫలితాలు లభ్యమవుతాయి. ఫలితాల కోసం www.ntnews వెబ్‌సైట్‌ను విద్యార్థులు సంప్రదించవచ్చు. దరఖాస్తు సమయంలో రిజిస్టర్ చేసుకున్న మొబైల్ నంబర్‌కే ఎప్‌సెట్ ఫలితాలొచ్చేస్తాయి. పరీక్షలో సాధించిన మార్కులతోపాటు పొందిన ర్యాంకును ఎస్ఎంఎస్ రూపంలో సెల్‌ఫోన్‌కే పంపిస్తారు. తొలిసారిగా ఇలా విద్యార్థుల సెల్‌ఫోన్‌కు ఫలితాలు పంపించాలని జేఎన్టీయూ అధికారులు నిర్ణయించారు. సబ్జెక్టు వారీగా స్కోర్ తెలుసుకోవాలంటే మాత్రం వెబ్‌సైట్‌లో వెతకాల్సిందే.

## 15 వరకు ఐసెట్ దరఖాస్తు గడువు పెంపు

రామగిరి, మే 10: తెలంగాణ వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే 'ఐసెట్'-2025 దరఖాస్తు గడువును ఈనెల 15 వరకు పొడిగించినట్లు సెట్ కన్వీనర్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రవి తెలిపారు. అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో కోరారు.

మన తెలంగాణ
ఆదివారం 11, మే 2025

# నేడే ఎప్‌సెట్ ఫలితాలు

● ఉ.11 గంటలకు విడుదల చేయనున్న సిఎం రేవంత్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజి ఎప్‌సెట్ 2025 ఫలితాల విడుదల ముహూర్తం ఖరారైంది. ఆదివారం (మే 11) ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఎప్‌సెట్‌లో విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను సిఎం విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు ఫలితాలను http://eapcet.tgche.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించారు. ప్రాథమిక కీతో పాటు రెస్పాన్స్ షీట్, మాస్టర్ క్వశ్చన్ పేపర్‌ను డౌన్‌లోడ్‌కు అందుబాటులోకి ఉంచారు. ప్రాథమిక కీ లపై విద్యార్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించి తుది కీ ఖరారు చేయనున్నారు. ఆదివారం తుది కీ తో పాటు ఫలితాలు ప్రకటించనున్నారు. ఏప్రిల్ 29 నుంచి ఈ నెల 4వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో ఎప్‌సెట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ విభాగం పరీక్షలకు 2,07,190 మంది విద్యార్థులు హాజరుకాగా, అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 81,198మంది విద్యార్థులు హాజరయ్యారు.

నవతెలంగాణ ఆదివారం 11 మే 2025

# నేడే ఎప్‌సెట్ ఫలితాలు

## ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ పరీక్షల ఫలితాలను ఆదివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ జూబ్లి హిల్స్‌లో ఉన్న తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేయనున్నారు. ఎప్‌సెట్ ఫలితాలతోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం, ఇంజినీరింగ్ విభాగాల వారీగా అభ్యర్థులు సాధించిన మార్కులు, ర్యాంకులను ప్రకటిస్తారు. గతనెల 29,30 తేదీల్లో నిర్వహించిన ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలకు 86,762 మంది అభ్యర్థులు దరఖాస్తు చేస్తే 81,198 (93.59 శాతం) మంది హాజరయ్యారు. ఈనెల రెండు, మూడు, నాలుగు తేదీల్లో ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలను నిర్వహించారు. ఈ విభాగానికి 2,20,117 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 2,07,190 (94.04 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలు పూర్తయిన ఎనిమిది రోజుల్లోనే ఎప్‌సెట్ ఫలితాలు చేస్తుండడం గమనార్హం.

ఈనాడు
epaper.eenadu.net

# ఇంజినీరింగ్‌లో 73.26%

# అగ్రికల్చర్‌లో 87.82%

## ఉత్తీర్ణత నమోదు

- ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకులు అబ్బాయిలకే... అగ్రికల్చర్‌లోనూ 9 కైవసం
- ఉత్తీర్ణతలో అమ్మాయిలే మెరుగు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్- ఎప్‌సెట్) ఇంజినీరింగ్ విభాగంలో 73.26%... అగ్రికల్చర్-ఫార్మా విభాగంలో 87.82% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండు విభాగాల్లో అబ్బాయిలే టాప్ ర్యాంకు సాధించారు. ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకులు, అగ్రికల్చర్ విభాగంలో మొదటి పదిలో తొమ్మిది ర్యాంకులను అబ్బాయిలే కైవసం చేసుకున్నారు.

...మిగతా 13లో



ఫలితాల సీడీని ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో యోగితా రాణా, బాలకిష్టారెడ్డి, కిషన్‌కుమార్‌రెడ్డి

### ఇంజినీరింగ్ టాపర్లు వీరే..

1

పల్లా భరత్‌చంద్ర

2

రామచరణ్ రెడ్డి

3

హేమసాయి సూర్య కార్తీక్

# అర్హతలో బాలికలు.. ర్యాంకుల్లో బాలురు

▶ మొదటి పేజీ తరువాయి
కమిషనర్ దేవసేన, జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కిషన్‌రెడ్డి, సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ దీన్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

**టాపర్లంతా బాలురే**

ఈఏపీసెట్ పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి మే 4వ తేదీ వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ సెట్‌కు 2,20,326 మంది దరఖాస్తు చేసుకుంటే, 2,07,190 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 1,51,779 మంది (73.26 శాతం) అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 86,762 మంది దరఖాస్తు చేసుకుంటే, 81,198 మంది పరీక్ష రాశారు. వీరిలో 71,309 మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్ సెట్‌లో బాలికలు 73.88 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 72.79 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. అగ్రి, ఫార్మసీ సెట్‌లో బాలికలు 88.32 శాతం, బాలురు 86.29 శాతం అర్హత సాధించారు. అయితే, టాప్ ర్యాంకుల్లో ఎక్కువగా బాలురే కైవసం చేసుకున్నారు. ఇంజనీరింగ్‌లో మొదటి పది ర్యాంకులు బాలురకే దక్కాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురంకు చెందిన పల్లా భరత్‌చంద్ర మొదటి ర్యాంకు దక్కించుకుంటే, హైదరాబాద్‌కు చెందిన ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి రెండో ర్యాంకు దక్కించుకున్నారు. మూడో ర్యాంకు కూడా ఏపీకి చెందిన పమ్మిన హేమసాయి సూర్యకార్తీక్‌కు వచ్చింది. నాన్–లోకల్ కోటాను ఈ ఏడాది నుంచి ఎత్తివేయటంతో ఏపీకి చెందిన విద్యార్థులు సెట్ రాయడం వరకే అర్హులు. వారికి స్థానిక ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లు కేటాయించరు. అగ్రి, ఫార్మసీ విభాగంలో మొదటి పది ర్యాంకుల్లో 9 ర్యాంకులు బాలురకే దక్కాయి. హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి మొదటి స్థానం పొందారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన బ్రాహ్మిణి రెండ్ల ఐదవ ర్యాంకు సాధించారు.

**2022 నుంచి 2025 వరకు సెట్ రాసినవారు,అర్హులు**

| | ఇంజనీరింగ్ | అగ్రి, ఫార్మా |
|---|---|---|
| 2025 పరీక్ష రాసినవారు | 2,07,190 | 81,198 |
| అర్హులు | 1,51,779 | 71,309 |
| అర్హత శాతం | 73.26 | 87.82 |
| 2024 పరీక్ష రాసినవారు | 2,40,618 | 91,633 |
| అర్హులు | 1,80,424 | 82,163 |
| అర్హత శాతం | 74.98 | 89.67 |
| 2023 పరీక్ష రాసినవారు | 1,95,275 | 1,06,514 |
| అర్హులు | 1,56,879 | 91,935 |
| అర్హత శాతం | 80.34 | 86.31 |
| 2022 పరీక్ష రాసినవారు | 1,56,860 | 80,575 |
| అర్హులు | 1,26,140 | 71,180 |
| అర్హత శాతం | 80.42 | 88.34 |

**ఇంజనీరింగ్ టాపర్స్ వీరే (160 మార్కులకు వారు సాధించినవి)**

| పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|
| పల్లా భరత్ చంద్ర | పార్వతీపురం (ఏపీ) | 150.058 |
| ఉడగండ్ల రామచరణ్ రెడ్డి | శేర్‌లింగంపల్లి (రంగారెడ్డి జిల్లా) | 148.284 |
| పమ్మిన హేమసాయి సూర్య కార్తీక్ | విజయనగరం (ఏపీ) | 147.085 |
| లక్ష్మీ భార్గవ్ మెండె | నాచారం, హైదరాబాద్ | 146.150 |
| మంత్రిరెడ్డి వెంకట గణేష్ రాయల్ | శేర్‌లింగంపల్లి, హైదరాబాద్ | 144.053 |
| సుంకర సాయి రిషాంత్ రెడ్డి | శేర్‌లింగంపల్లి, హైదరాబాద్ | 143.723 |
| రుషిత్ బండారి | మాదాపూర్, హైదరాబాద్ | 142.579 |
| బానీ భాత్ర మాజీ | బడంగ్‌పేట, రంగారెడ్డి జిల్లా | 141.084 |
| కొత్త ధనుష్‌రెడ్డి | హైదరాబాద్ | 140.246 |
| కొమ్మ సాయి కార్తీక్ | మేడ్చల్, హైదరాబాద్ | 138.257 |


పల్లా భరత్ చంద్ర, ఉడగండ్ల రామ చరణ్ రెడ్డి, హేమసాయి సూర్య కార్తీక్, లక్ష్మీ భార్గవ్ మెండె, వెంకట గణేష్ రాయల్, సాయి రిషాంత్ రెడ్డి, రుషిత్ బండారి, బానీ భాత్ర మాజీ, కొత్త ధనుష్‌రెడ్డి, కొమ్మ సాయి కార్తీక్


సాకేత్ రెడ్డి పెద్దక్కగారి, సబ్బాని లలిత్ వరేణ్య, చాడా అక్షిత్, రచ్చాల సాయినంద్, బ్రాహ్మిణి రెండ్ల, గుమ్మడిదల తేజేష్, కొలాన్ అఖిరందన్‌రెడ్డి, భానుప్రకాశ్ రెడ్డి సాధు, శామ్యూల్ సాత్విక్, శశికిరణ్‌రెడ్డి ఏ

**అగ్రి, ఫార్మసీలో టాపర్స్ వీరే..**

| పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|
| సాకేత్ రెడ్డి పెద్దక్కగారి | మేడ్చల్, హైదరాబాద్ | 141.688 |
| సబ్బాని లలిత్ వరేణ్య | కరీంనగర్ | 140.477 |
| చాడా అక్షిత్ | వరంగల్ | 140.000 |
| పెద్దింటి రచ్చాల సాయినంద్ | కొత్తకోట, వనపర్తి | 138.823 |
| బ్రాహ్మిణి రెండ్ల | మాదాపూర్, హైదరాబాద్ | 138.710 |
| గుమ్మడిదల తేజేష్ | మేడ్చల్, హైదరాబాద్ | 137.823 |
| కొలాన్ అఖిరందన్‌రెడ్డి | నిజాంపేట, హైదరాబాద్ | 137.653 |
| భానుప్రకాశ్ రెడ్డి సాధు | సరూర్‌నగర్, హైదరాబాద్ | 136.702 |
| అర్జ శామ్యూల్ సాత్విక్ | రంగారెడ్డి, హైదరాబాద్ | 136.674 |
| శశికిరణ్‌రెడ్డి ఎ | బాలాపూర్, హైదరాబాద్ | 136.494 |

**ఇంజనీరింగ్ విభాగంలో అర్హత సాధించినవారు**

| విభాగం | దరఖాస్తులు | పరీక్ష రాసినవారు | అర్హత పొందినవారు | అర్హత శాతం |
|---|---|---|---|---|
| బాలికలు | 94,109 | 88,139 | 65,120 | 73.88 |
| బాలురు | 1,26,217 | 1,19,051 | 86,659 | 72.79 |
| మొత్తం | 2,20,326 | 2,07,190 | 1,51,779 | 73.26 |

**అగ్రి, ఫార్మసీ విభాగంలో అర్హత సాధించినవారు**

| విభాగం | దరఖాస్తు చేసినవారు | హాజరైనవారు | అర్హత సాధించినవారు | అర్హత శాతం |
|---|---|---|---|---|
| బాలికలు | 65,469 | 61,331 | 54,166 | 88.32 |
| బాలురు | 21,293 | 19,867 | 17,143 | 86.29 |
| మొత్తం | 86,762 | 81,198 | 71,309 | 87.82 |

**ఇంజనీరింగ్ విభాగంలో సామాజికవర్గాల వారీగా అర్హత సాధించినవారు**
**(ఎస్సీ, ఎస్టీ కేటగిరీకి సున్నా మార్కులు వచ్చినా అర్హత సాధించినట్టే. ఇతర విభాగాలకు 25 శాతం కనీస మార్కులు (40 మార్కులు రావాలి)**

| | బాలికలు | | | బాలురు | | | అర్హత శాతం |
|---|---|---|---|---|---|---|---|
| క్యాస్ట్ | దరఖాస్తులు | హాజరు | అర్హులు | దరఖాస్తులు | హాజరు | అర్హులు | (మొత్తం) |
| బీసీ–ఎ | 7,415 | 6,934 | 4,336 | 9,548 | 8,982 | 5,481 | 61.68 |
| బీసీ–బి | 20,873 | 19,875 | 13,341 | 25,937 | 24,902 | 16,475 | 66.59 |
| బీసీ–సి | 416 | 385 | 247 | 650 | 606 | 407 | 65.99 |
| బీసీ–డీ | 20,194 | 19,066 | 12,182 | 24,902 | 23,744 | 14,878 | 63.21 |
| బీసీ–ఈ | 3,765 | 3,560 | 2,279 | 8,849 | 8,503 | 5,262 | 62.51 |
| ఓసీ | 24,235 | 22,348 | 16,764 | 32,358 | 29,854 | 21,696 | 73.68 |
| ఎస్సీ | 11,636 | 10,819 | 10,819 | 14,316 | 13,369 | 13,369 | 100 |
| ఎస్టీ | 5,575 | 5,152 | 5,152 | 9,657 | 9,091 | 9,091 | 100 |
| మొత్తం | 94,109 | 88,139 | 65,120 | 1,26,217 | 1,19,051 | 86,659 | 73.26 |

## ఇంజనీరింగ్ ర్యాంకర్లు...

**ఐఐటీ బాంబేలో చదవాలని ఉంది**

ఐఐటీ బాంబేలో చదవాలని ఉంది. ఎంసెట్‌లో 2వ ర్యాంక్ రావడం చాలా సంతోషంగా ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల గైడెన్స్‌తో ర్యాంకు సాధించగలిగా.

– ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి, 2వ ర్యాంకర్

**సివిల్ సర్వీసెస్ టార్గెట్**

సివిల్ సర్వీసెస్ సాధించటం నా లక్ష్యం. ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ కోర్సు చేయాలని ఉంది. ఇటీవల జేఈఈ మెయిన్‌లో జనరల్ కేటగిరీ 75వ ర్యాంక్, ఓబీసీలో 10వ ర్యాంక్ సాధించా. ఇంజనీరింగ్ పూర్తి కాగానే సివిల్స్‌కు సిద్ధమవుతా.

– సూర్యకార్తీక్, 3వ ర్యాంకర్

**ఐఐటీ బాంబేలో ఇంజనీరింగ్ చదువుతా**

ఐఐటీ బాంబేలో సీటు సాధించడం లక్ష్యం. జేఈఈ మెయిన్‌లో 70వ ర్యాంకు వచ్చింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే మంచి ర్యాంక్ సాధించగలిగా. ఐఐటీ తర్వాత సివిల్ సర్వీసెస్‌కు సిద్ధం కావాలని ఉంది.

– లక్ష్మీ భార్గవ్, 4వ ర్యాంకర్

**ఐఐటీ బాంబేలో చేరటమే లక్ష్యం**

ఐఐటీ బాంబేలో ఇంజనీరింగ్ చదవటమే నా లక్ష్యం. ప్రస్తుతం ఈఏపీ సెట్‌లో 5వ ర్యాంక్ రావటం సంతోషంగా ఉంది. ఈ పరీక్ష కోసం ప్రణాళికాబద్ధంగా చదివాను.

– వెంకటగణేష్ రాయల్, 5వ ర్యాంకర్

**భవిష్యత్‌లో సివిల్స్‌కు ప్రిపేరవుతా**

ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంక్ రావటం సంతోషంగా ఉంది. నా అసలు లక్ష్యం సివిల్స్ సాధించటం. భవిష్యత్‌లో సివిల్స్‌కు ప్రిపేరవుతా. నా సోదరి కూడా సివిల్స్ సాధించింది. ఇటీవల జేఈఈ మెయిన్‌లో ఆలిండియా 31వ ర్యాంక్ సాధించా. ఓబీసీ కేటగిరీలో మూడో ర్యాంకు వచ్చింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సీరియస్‌గా చదువుతున్నాను.

–రుస్మిత్ బండారి, 7వ ర్యాంకర్

## అగ్రికల్చర్, ఫార్మసీ ర్యాంకర్లు....

**డాక్టర్‌గా పేద ప్రజలకు సేవ చేయాలని ఉంది**

డాక్టర్‌గా పేద ప్రజలు సేవ చేయాలని ఉంది. నీట్‌లో కూడా మంచి ర్యాంక్ ఆశిస్తున్నా. తల్లిదండ్రుల, అధ్యాపకులు, స్నేహితుల ప్రోత్సాహంతోనే టాప్ ర్యాంక్ సాధించగలిగా.

– సాకేత్‌రెడ్డి, 1వ ర్యాంకర్

**డాక్టర్ కావాలన్నదే లక్ష్యం**

కష్టపడి చదవటం వల్లే మూడో ర్యాంక్ సాధించగలిగాను. సంతోషంగా ఉంది. డాక్టర్ కావాలన్నదే నా లక్ష్యం. ఇంటర్మీడియెట్ బైపీసీలో 992 మార్కులు వచ్చాయి. ఇటీవల 'నీట్' పరీక్ష రాశాను. మంచి మార్కులు వస్తాయని భావిస్తున్నాను. నీట్ ఫలితాలు విడుదలయ్యాక ఎంబీబీఎస్‌లో చేరతాను.

– చాడా అక్షిత్, 3వ ర్యాంకర్

**గొప్ప డాక్టర్‌గా పేరు తెచ్చుకుంటా**

ఈఏపీ సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 4వ ర్యాంక్ రావడం సంతోషంగా ఉంది. నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, లెక్చరర్ల ప్రోత్సాహం వల్లే ఇది సాధ్యమైంది. నేను ప్రతి రోజూ 16 గంటలు చదివాను. ఇందులో మంచి ర్యాంక్ వచ్చినప్పటికీ నా దృష్టి మొత్తం నీట్‌పైనే ఉంది. గొప్ప డాక్టర్‌గా పేరు తెచ్చుకోవాలని ఉంది.

– సాయినంద్, 4వ ర్యాంకర్

**మెడిసిన్ చదివి ప్రజలకు సేవ చేస్తా**

మెడిసిన్ చేసి ప్రజలకు సేవ చేయాలని ఉంది. నీట్‌లో కూడా ర్యాంకు వస్తుందని ఆశిస్తున్నా. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంకు సాధించాను. అధ్యాపకులు కూడా మంచి సలహాలు, సూచనలు ఇచ్చారు.

–బ్రాహ్మిణి రెండ్ల, 5వ ర్యాంకర్,

**వైద్యవృత్తి పట్ల నాకు ఆసక్తి**

వైద్యవృత్తి పట్ల నాకు ఆసక్తి ఎక్కువ. ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంక్ రావడం సంతోషంగా ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల శిక్షణతో ర్యాంకు సాధించగలిగా. నీట్‌లో కూడా మంచి ర్యాంకు వస్తుందని ఆశిస్తున్నా.

– గుమ్మడిదల తేజస్, 6వ ర్యాంకర్

**డాక్టర్ కావడం నా కల**

డాక్టర్ కావడం నా కల. వైద్య వృత్తిలో చేరి పేద ప్రజలకు సేవ చేస్తా. నీట్‌లో సైతం మంచి ర్యాంక్ వస్తుందని ఆశిస్తున్నా. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రణాళికాబద్ధంగా చదవడంవల్లే మంచి ర్యాంక్ సాధించగలిగాను.

– కొలను అఖీరానంద్‌రెడ్డి, 7వ ర్యాంకర్

**పేదలకు వైద్య సేవలు అందిస్తా**

డాక్టర్‌గా మారి పేదలకు సేవ చేయాలని ఉంది. నీట్‌లో కూడా టాప్ టెన్ ర్యాంక్ ఆశిస్తున్నా. మొదటి నుంచి డాక్టర్ కావాలనేది నా లక్ష్యం. ఆ దిశలోనే పట్టుదలతో చదివా. ఆసక్తి లేకపోయినా కళాశాల అధ్యాపకుల సలహాతోనే టీజీ ఈఏపీసెట్ పరీక్ష రాశాను. నీట్ పరీక్ష అంతకంటే బాగా రాశాను. అధ్యాపకుల బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ర్యాంక్ సాధించగలిగాను.

– భానుప్రకాష్‌రెడ్డి, 8వ ర్యాంకర్

**తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంది**

ఈఏపీ సెట్‌లో ర్యాంక్ సాధించడానికి దేవుడి దయ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంది. మంచి ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉంది. కళాశాల ప్రిన్సిపాల్, డీన్ పూర్తి సహకారం అందించారు.

– అర్జా శామ్యూల్ సాత్విక్, 9 ర్యాంకర్

**డాక్టర్ కావటమే లక్ష్యం**

డాక్టర్ కావటమే నా లక్ష్యం. అందుకోసం కష్టపడి చదివాను. దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదివాను. నీట్ కోసం శిక్షణ తీసుకుంటూనే ఈఏపీ సెట్ రాశాను.

– శశికిరణ్, 10వ ర్యాంకర్

## భారత్‌కు వ్యతిరేకంగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు

**యువకుడిపై కేసు నమోదు**

శంషాబాద్ రూరల్: ఇన్‌స్టాగ్రామ్‌లో భారతదేశానికి వ్యతిరేకంగా పోస్టు చేసిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పాల్మాకులకు చెందిన సయ్యద్ ఇక్రముద్దీన్ (25)తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతూ మన దేశానికి వ్యతిరేకంగా పోస్టు చేశాడు. దీనిని గుర్తించిన స్థానికులు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న సదరు యువకుడి వర్గీయులు ఆదివారం శంషాబాద్ ఠాణాకు రావడంతో.. మరో వర్గం వారు కూడా అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. అతడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

సాక్షి

# అర్హతలో బాలికలు.. ర్యాంకుల్లో బాలురు




## ఇంజనీరింగ్‌లో పదికి పది బాలురకే

- అగ్రి, ఫార్మసీలో తొలి పదిలో 9 బాలురకు.. రెండు విభాగాల్లోనూ అర్హతలో బాలికలదే పైచేయి
- ఇంజనీరింగ్ టాపర్ విజయనగరం వాసి
- అగ్రి, ఫార్మసీలో మొదటి ర్యాంకు హైదరాబాద్‌కు
- ఈఏపీసెట్ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీఈఏపీసెట్)లో బాలికలే పైచేయి సాధించారు. అయితే, టాప్ ర్యాంకుల్లో మాత్రం బాలురే ముందు వరుసలో ఉన్నారు. ఇంజనీరింగ్, అగ్రి, ఫార్మా విభాగాల్లో టాప్ ర్యాంకులు అత్యధికంగా బాలురకే దక్కాయి. మొత్తంగా ఇంజనీరింగ్ విభాగంలో 73.26 శాతం అర్హత సాధిస్తే, అగ్రి, ఫార్మసీ సెట్‌లో 87.82 శాతం మంది అర్హత సాధించారు. ఈఏపీసెట్ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు తన నివాసంలో విడుదల చేశారు. అర్హత సాధించిన విద్యార్థులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్య

మిగతా 3వ పేజీలో ▶

ఈనాడు
epaper.eenadu.net

# అగ్రి, అనుబంధ కోర్సుల్లో ప్రవేశాలకు జూన్‌లో కౌన్సెలింగ్

- జులై ఆఖరు నుంచి తరగతులు
- ఈ వారంలోనే నోటిఫికేషన్

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఫలితాలు రావడంతో వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాల పరిధిలోని డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ వారంలోనే నోటిఫికేషన్ వెలువడనుంది. నోడల్ విశ్వవిద్యాలయమైన ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మేరకు నిర్ణయించింది. జూన్‌లో ప్రవేశాలను పూర్తిచేసి జులై నెలాఖరు నాటికి తరగతులు నిర్వహించాలని భావిస్తోంది. 2024-25లో వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో ఎన్ఆర్ఐ కోటా సీట్ల పెంపుదల వల్ల బీఎస్సీ వ్యవసాయ, కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్‌టెక్నాలజీ, వ్యవసాయ ఇంజినీరింగ్ డిగ్రీ కోర్సుల్లో మొత్తం సీట్ల సంఖ్య 1200కి పెరిగింది. ఈ ఏడాది సూర్యాపేట, నిజామాబాద్ జిల్లాల్లో కొత్త వ్యవసాయ కళాశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో మరో 120 సీట్ల మేరకు పెరిగే అవకాశం ఉంది. ఇదిగాక ఆస్ట్రేలియా వెస్టర్న్ విశ్వవిద్యాలయంతో కలిసి సంయుక్తంగా నిర్వహించే కోర్సు ద్వారా మరో 30 సీట్లు పెరిగే వీలుంది.

### ప్రభుత్వ పాఠశాలల్లో చదివితేనే 15% రిజర్వేషన్లు

2025-26 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని భూమిలేని వ్యవసాయ కూలీలకు 15% సీట్లు ఇవ్వాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకమండలి నిర్ణయించింది. మొదట్లో దీనికి ఉపాధి హామీ కూలీలు పొందే జాబ్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని భావించింది. దీని వల్ల సమస్యలు ఎదురవుతాయని గుర్తించి తాజాగా మరో నిబంధన అమలు చేయాలని నిర్ణయించింది. భూమిలేని వ్యవసాయ కూలీల పిల్లలు.. ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసంలో ఎప్పుడైనా వరుసగా నాలుగేళ్ల పాటు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివితేనే 15% రిజర్వేషన్లకు అర్హులుగా పరిగణించనున్నారు.

# జూన్ నెలాఖరులో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ జూన్ నెలాఖరు లేదా జులై మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వెల్లడవుతాయి. ఆ వెంటనే ఐఐటీలతోపాటు ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో సీట్ల భర్తీకి జోసా కౌన్సెలింగ్ మొదలవుతుంది. కనీసం నాలుగు విడతల జోసా కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో ఇక్కడ చేరిన వారందరూ మళ్లీ జోసా కౌన్సెలింగ్‌లోకి వెళ్లిపోతారు. ఈక్రమంలో జూన్ నెలాఖరులో లేదా జులై మొదటి వారంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించి.. . ఆగస్టు మొదటి వారంలో ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభించనున్నారు.

ప్రముఖ కళాశాలల్లో యాజమాన్య కోటా సీట్లపై గత నెల రోజుల నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడి కావడంతో... తమ ర్యాంకుకు తాము కోరుకున్న కళాశాలల్లో కన్వీనర్ కోటా సీటు రాదని భావించేవారు... యాజమాన్య కోటా సీట్ల కోసం పోటీ పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

Date : 12/05/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# ఇంజినీరింగ్‌లో 73.26% .. అగ్రికల్చర్‌లో 87.82% ఉత్తీర్ణత

(మొదటి పేజీ తరువాయి)

ఇంజినీరింగ్‌లో అబ్బాయిలు 72.79%, అమ్మాయిలు 73.88% మంది ఉత్తీర్ణులుకాగా... అగ్రికల్చర్‌లో అబ్బాయిలు 86.29%, అమ్మాయిలు 88.32% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండింటిలోనూ అమ్మాయిల అర్హత శాతం అధికంగా ఉండటం విశేషం. ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాల ర్యాంకులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో విడుదల చేశారు. ఉత్తీర్ణులైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఎప్‌సెట్ కన్వీనర్ బి.డీన్‌కుమార్, కోకన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

### వరుసగా రెండేళ్లు ఉత్తరాంధ్ర విద్యార్థులదే తొలి ర్యాంకు

ఇంజినీరింగ్‌లో ఏపీలోని పార్వతీపురం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్ర 160 మార్కులకు 150.058 సాధించి ప్రథమ ర్యాంకు పొందాడు. ఈ విద్యార్థి ఇంటర్‌మీడియట్‌ను హైదరాబాద్‌లోనే చదివాడు. ఈ విభాగంలో 138.25 మార్కులకు పదో ర్యాంకు దక్కింది. గత ఏడాది ఎప్‌సెట్‌లో కూడా శ్రీకాకుళం జిల్లా పాలకొండకు చెందిన సతివాడ జ్యోతిరాదిత్య 160కి 155.63 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. వరుసగా రెండేళ్లపాటు ఇంజినీరింగ్‌లో ఉత్తరాంధ్ర విద్యార్థులే తొలి ర్యాంకు సాధించడం విశేషం. అగ్రికల్చర్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి 141.68 మార్కులు సాధించి తొలి ర్యాంకు సొంతం చేసుకున్నాడు. ఈ విభాగంలో 136.49 మార్కులకు పదో ర్యాంకు దక్కింది. రెండు విభాగాల్లో టాప్ 10 ర్యాంకర్లలో ఒక్కరే అమ్మాయి ఉన్నారు. అగ్రికల్చర్ విభాగంలో మాదాపూర్‌లో చదివిన రెండ్ల బ్రాహ్మణి 138.71 మార్కులు సాధించి ఐదో ర్యాంకు సాధించింది.

### ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణత ఏటేటా కిందికి...

✦ ఇంజినీరింగ్‌లో గతేడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది. ఈ ఏడాది గణితం ప్రశ్నలను కఠినంగా ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. 2022తో పోలిస్తే ఈసారి 7 శాతానికిపైగా ఉత్తీర్ణత తగ్గడం విశేషం. ఎప్‌సెట్‌లో 160 ప్రశ్నలకు 180 నిమిషాల్లో సమాధానం ఇవ్వాలి. 40 మార్కులు వస్తే ఉత్తీర్ణులవుతారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కనీస మార్కుల నిబంధన వర్తించదు. మొత్తం 55,411 మంది అర్హత సాధించలేదు.

✦ అగ్రికల్చర్-ఫార్మా విభాగంలో ఈసారి ఉత్తీర్ణత దాదాపు 2 శాతం తగ్గింది ఈ విభాగంలో 9,889 మంది కనీస మార్కులు సాధించకపోవడంతో అర్హత పొందలేదు.

### ఎప్‌సెట్‌లో గురుకుల విద్యార్థుల సత్తా

సంక్షేమ గురుకుల సొసైటీ విద్యార్థులు ఎప్‌సెట్ ఫలితాల్లో సత్తా చాటారు. గిరిజన గురుకులాల విద్యార్థులు దాదాపు 170 మందికి వారి ర్యాంకుల ఆధారంగా జేఎన్‌టీయూ, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీతో పాటు ఇతర ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు లభిస్తాయని సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి తెలిపారు. ఇద్దరు విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు పొందారని చెప్పారు.

✦ బీసీ గురుకుల విద్యార్థులు ఇంజినీరింగ్ విభాగంలో 66 మంది, వ్యవసాయ-ఫార్మసీ విభాగంలో 35 మంది ప్రతిభ చూపించారని ఆ సొసైటీ కార్యదర్శి సైదులు పేర్కొన్నారు.

**ఇంజినీరింగ్ విభాగంలో తొలి 10 ర్యాంకర్లు..**

| ర్యాంకు | విద్యార్థి పేరు | సొంతూరు |
|---|---|---|
| 1 | పల్లా భరత్‌చంద్ర | పార్వతీపురం మన్యం, ఏపీ |
| 2 | ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి | మాదాపూర్, హైదరాబాద్ |
| 3 | పమ్మిన హేమసాయి సూర్యకార్తీక్ | విజయనగరం, ఏపీ |
| 4 | లక్ష్మీభార్గవ్ మెండె | నాచారం, హైదరాబాద్ |
| 5 | మంత్రిరెడ్డి వెంకటగణేశ్ రాయల్ | మాదాపూర్, హైదరాబాద్ |
| 6 | సుంకర సాయిరిశాంత్‌రెడ్డి | మాదాపూర్, హైదరాబాద్ |
| 7 | బండారి రష్మిత్ | మాదాపూర్, హైదరాబాద్ |
| 8 | బనిబ్రత మాజీ | బడంగ్‌పేట్, హైదరాబాద్ |
| 9 | కొత్త ధనుష్‌రెడ్డి | హైదరాబాద్ |
| 10 | కొమ్మ శ్రీకార్తీక్ | హైదరాబాద్ |

**అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో..**

| ర్యాంకు | విద్యార్థి పేరు | రాష్ట్రం/ సొంతూరు |
|---|---|---|
| 1 | పెద్దక్కగారి సాకేత్‌రెడ్డి | హైదరాబాద్ |
| 2 | సబ్బాని లలిత్‌వరేణ్య | కరీంనగర్ |
| 3 | చాడ అక్షిత్ | వరంగల్ |
| 4 | పెద్దింటి రాచర్ల సాయినంద్ | వనపర్తి |
| 5 | రెండ్ల బ్రాహ్మణి | మాదాపూర్ |
| 6 | గుమ్మడిదల తేజస్ | కూకట్‌పల్లి, హైదరాబాద్ |
| 7 | కొలను అఖిరానందన్‌రెడ్డి | నిజాంపేట, హైదరాబాద్ |
| 8 | సాధు భానుప్రకాశ్‌రెడ్డి | సరూర్‌నగర్, హైదరాబాద్ |
| 9 | ఆర్జా శామ్యూల్ సాత్విక్ | హైదరాబాద్ |
| 10 | అద్దుల శశికిరణ్‌రెడ్డి | బాలాపూర్, హైదరాబాద్ |

**ఎప్‌సెట్ గణాంకాలు ఇవీ...**

| | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ |
|---|---|---|
| దరఖాస్తు చేసిన వారు | 2,20,326 | 86,762 |
| పరీక్ష రాసినవారు | 2,07,190 | 81,198 |
| అర్హత సాధించిన వారు | 1,51,779 | 71,309 |
| ఉత్తీర్ణత శాతం | 73.26 | 87.82 |

**2022 నుంచి ఉత్తీర్ణత శాతాలు**

| సంవత్సరం | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ |
|---|---|---|
| 2022 | 80.42 | 88.34 |
| 2023 | 80.34 | 86.31 |
| 2024 | 74.98 | 89.67 |
| 2025 | 73.26 | 87.82 |

**సామాజికవర్గాల వారీగా అర్హత సాధించిన అభ్యర్థులు**

| కేటగిరీ | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ |
|---|---|---|
| బీసీ ఎ | 9,817 | 4,249 |
| బీసీ బి | 29,816 | 8,872 |
| బీసీ సి | 654 | 448 |
| బీసీ డి | 27,060 | 9,920 |
| బీసీ ఇ | 7,541 | 8,727 |
| ఓసీ | 38,460 | 7,633 |
| ఎస్సీ | 24,188 | 20,208 |
| ఎస్టీ | 14,243 | 11,252 |

ఈనాడు
epaper.eenadu.net

# టాప్ ర్యాంకర్లయినా.. స్థానికేతరులైతే సీట్లు రావు!

- పునర్విభజన చట్టం 'పదేళ్ల గడువు' పూర్తవడంతో ఏపీ విద్యార్థులకు 15% కోటా రద్దు
- ఏడేళ్లలో నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉంటేనే లోకల్ కోటా సీట్లు
- ఎప్‌సెట్‌లో ఈ ఏడాది నుంచే అమలులోకి..

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగంలో పలువురు ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారు. అయితే విభజన చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్యాసంవత్సరం నుంచి అమలులోకి వస్తున్న కొత్త ఉత్తర్వుల ప్రకారం.. వీరు తెలంగాణలో కన్వీనర్ కోటాలో 15% సీట్లు పొందే అవకాశం లేదు. కన్వీనర్ కోటాలో 85 శాతం సీట్లను యథాతథంగా స్థానికులకే కేటాయిస్తుండగా... మిగిలిన 15 శాతం స్థానికేతర కోటా సీట్లను కూడా తెలంగాణ మూలాలున్న కుటుంబాల్లోని విద్యార్థులకు మాత్రమే కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అంటే తెలంగాణకు చెంది ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉంటున్నవారు, ఇతర రాష్ట్రాల వారై ఉండి... తెలంగాణలో 'స్థానిక' అర్హత లేకపోయినా.. వారి తల్లి లేదా తండ్రి ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నట్లయితే.. ఆ విద్యార్థులు 15 శాతం నాన్ లోకల్ కోటా కింద సీట్లు పొందటానికి అర్హులు.

✦ గత పదేళ్లలో ఏటా 15 శాతం కోటాలో 3,500 నుంచి 4 వేల సీట్లలో ఏపీ విద్యార్థులు చేరేవారు. ఈసారి ఆ అవకాశం లేకపోవడంతో తెలంగాణ విద్యార్థులకు ఆ మేరకు ప్రయోజనం కలగనుంది. దానివల్ల ఈసారి ప్రముఖ కళాశాలల్లో కటాఫ్ ర్యాంకు కొంత పెరగవచ్చని భావిస్తున్నారు.

### హైదరాబాద్‌లో ఇంటర్ చదివినా.. చేరలేరు..

రాష్ట్రంలో స్థానిక కన్వీనర్ కోటాలో సీటు పొందాలంటే 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు... అంటే ఏడేళ్లలో నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలి. ఉదాహరణకు ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు (లేదా) 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివిన వారిని స్థానికులుగా పరిగణిస్తారు. అయితే హైదరాబాద్‌లో పలు కార్పొరేట్ కళాశాలలు ఉండటంతో అనేక మంది ఏపీ విద్యార్థులు సొంత రాష్ట్రంలో పదో తరగతి వరకూ చదివి... ఇంటర్‌మీడియట్‌ను నగరంలో చదువుతున్నారు. ఇక్కడ వారు రెండేళ్లు మాత్రమే చదివినందున వారిని స్థానికేతరులుగానే పరిగణిస్తారు. వారు టాప్ ర్యాంకులు సాధించినా తెలంగాణలో కన్వీనర్ కోటా సీటు పొందలేరని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. విజయవాడలోని కార్పొరేట్ కళాశాలల్లో చదువుతున్న వందల మంది విద్యార్థులు సైతం సమీపంలోని కోదాడ, సత్తుపల్లిలో తెలంగాణ ఎప్‌సెట్ రాశారు. ఇతర బోర్డుల నుంచి అని దరఖాస్తు చేసి... పరీక్ష రాశారు. వారిలో అనేక మందికి ఉత్తమ ర్యాంకులు దక్కాయి. అయినా వారు ప్రవేశాలు పొందటానికి అర్హులు కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి వీరంతా ప్రాక్టీస్ కోసమే ఈ పరీక్షలు రాస్తుంటారని నిపుణులు చెబుతున్నారు.

## గతంలోనూ టాప్ ర్యాంకర్లు.. ఇక్కడ చేరడం తక్కువే

ఎప్‌సెట్‌లోని ఉత్తమ ర్యాంకర్లు దాదాపు అందరూ జేఈఈ మెయిన్‌లోనూ మంచి ర్యాంకులు సాధించిన వారే కావడం గమనార్హం. ఉదాహరణకు ఇంజినీరింగ్‌లో 2వ ర్యాంకర్ రామచరణ్‌రెడ్డికి జేఈఈ మెయిన్‌లో 53వ ర్యాంకు దక్కింది. మూడో ర్యాంకర్ హేమసాయి సూర్యకార్తీక్ మెయిన్‌లో 75వ ర్యాంకు సాధించాడు. వారు ఈ నెల 18వ తేదీన జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సన్నద్ధమవుతున్నారు. దాన్ని బట్టి వారు ఐఐటీలు లేదా టాప్ ఎన్ఐటీల్లో ప్రవేశాలు పొందుతారు. ఏపీ విద్యార్థులే కాదు... ఎప్‌సెట్‌లో టాప్ ర్యాంకులు సాధించిన తెలంగాణ విద్యార్థుల్లో సైతం రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరేవాళ్లను వేళ్లపై లెక్కపెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు.

సాక్షి

## క్లుప్తంగా...

### డిగ్రీలో 142 క్రెడిట్స్

**వీసీల సమావేశంలో ఖరారు**

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరం (2025–26) నుంచి 142 క్రెడిట్స్‌ను అందుబాటులోకి తేవాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సూచనల మేరకు ఈ మార్పులు చేశారు. దీనివల్ల విద్యార్థులకు కొంత భాగం తగ్గుతుందని సమాచారం. మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో గురువారం వైస్ చాన్స్‌లర్ల సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా క్రెడిట్స్ ఖరారుపైనే చర్చించారు. మూడేళ్ల డిగ్రీ కోర్సులో గతంలో 150 క్రెడిట్స్ ఉండేవి. యూజీసీ వీటిని 124కు తగ్గించాలని సూచించింది. దీంతో వీటిని 130కి తగ్గించారు. లాంగ్వేజ్‌ని మొదటి ఏడాదికే పరిమితం చేశారు. ఈ నిర్ణయంపై లాంగ్వేజ్ అధ్యాపకుల నుంచి నిరసన వచ్చిన నేపథ్యంలో రెండేళ్ల డిగ్రీ కోర్సులోనూ లాంగ్వేజ్‌ను అమలు చేయాలని నిర్ణయించారు. వీటిని కలుపుకొని 142 క్రెడిట్స్‌ను ఫైనల్ చేశారు.

### బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల జాబితా విడుదల

సాక్షి, హైదరాబాద్: మహాత్మా జ్యోతిబాఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని గురుకుల డిగ్రీ కళాశాలల్లో.. మొదటి సంవత్సరం ప్రవేశాలకు అర్హత సాధించిన విద్యార్థుల జాబితాను సొసైటీ కార్యదర్శి బి.సైదులు

# కామర్సే మన దోస్త్

**డిగ్రీలో కామర్స్ వైపే విద్యార్థుల మొగ్గు**

- ఆర్ట్స్ కోర్సులకు స్పందన అంతంత మాత్రమే
- దోస్త్ తొలి దశ సీట్ల కేటాయింపు..
- వివిధ విభాగాల్లో 60,436 మందికి సీట్లు
- సీట్ల భర్తీలో నిజాం కాలేజీకి మొదటి స్థానం
- 74 కాలేజీల్లో సీట్ల కేటాయింపు సున్నా
- నేటి నుంచి రెండో దశ దోస్త్ ప్రక్రియ



పి. వసంత్‌కుమార్



ఆకునూరి మీనాక్షి



పెన్మత్స తేజస్విని



ఎం.అంకిత

సాక్షి, హైదరాబాద్: డిగ్రీలో కామర్స్ కోర్సులో చేరేందుకే ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపారు. ఆ తర్వాత ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్ కోర్సులను ఎంచుకున్నారు. ఆర్ట్స్ గ్రూపులో చేరేందుకు విద్యార్థులు పెద్దగా ముందుకు రాలేదు. డిగ్రీ ఆన్‌లైన్ సేవలు, తెలంగాణ (దోస్త్) ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు గురువారం సీట్లు కేటాయించారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో దోస్త్ పరిధిలో మొత్తం 805 డిగ్రీ కాలేజీలున్నాయి. వీటిల్లో మొత్తం 457 కోర్సులకు సంబంధించి 3,71,096 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తొలి దశలో 89,572 మంది దోస్త్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 65,191 మంది 3,34,960 వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సహా మొత్తం 74 కాలేజీల్లో సీట్ల కోసం ఒక్కరు కూడా ఆప్షన్లు ఇవ్వలేదు. మెరిట్ ప్రకారం వచ్చిన ఆప్షన్లకు అనుగుణంగా మొదటి దశలో 60,436 సీట్లు కేటాయించారు.

**తెలుగు మీడియంలో 1,552 మందే..**

డిగ్రీ కోర్సుల్లో సీట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నవారితో పాటు సీట్లు పొందిన టాప్ ర్యాంకర్లలో ఎక్కువ మంది బాలికలే ఉన్నారు. ఇంగ్లిష్ మీడియంలో 58,575 మందికి సీట్లు కేటాయిస్తే, తెలుగు మీడియం విద్యార్థులు 1,552 మంది మాత్రమే ఉన్నారు. ఉర్దూమీడియం విద్యార్థుల సంఖ్య 309. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6వ తేదీలోగా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. రెండో దశ దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారం నుంచి మొదలు పెడుతున్నామని, సీట్ల కేటాయింపు జూన్ 13న ఉంటుందని చెప్పారు. మీడియా సమావేశంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



టాపర్ల జాబితా విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి తదితరులు

**తొలి దశలో కోర్సుల వారీగా కేటాయించిన సీట్లు**

| కోర్సు | సీట్లు |
|---|---|
| ఆర్ట్స్ | 5,986 |
| కామర్స్ | 21,758 |
| లైఫ్ సైన్సెస్ | 11,005 |
| ఫిజికల్ సైన్సెస్ | 15,249 |
| ఇతర కోర్సులు | 6,438 |
| మొత్తం | 60,436 |

**దోస్త్ సీట్లు పొందిన టాపర్స్**

| విభాగం | పేరు | దోస్త్ ర్యాంకు | ఇంటర్‌లో మార్కులశాతం |
|---|---|---|---|
| కామర్స్ | పల్లెపంగు వసంత్‌కుమార్ | 1 | 99.60 |
| ఫిజికల్ సైన్స్ | పెన్మత్స తేజస్విని | 4 | 99.50 |
| లైఫ్ సైన్సెస్ | ఆకునూరి మీనాక్షి | 2 | 99.50 |
| ఆర్ట్స్ | ఎం.అంకిత | 56 | 99.20 |


దోస్త్ సీట్ల భర్తీలో టాప్ టెన్ కాలేజీలు | మేనేజ్‌మెంట్‌వారీగా సీట్ల కేటాయింపు

సాక్షి ప్లస్ ఈ పేపర్‌లో

ఈనాడు
epaper.eenadu.net

# 3 లక్షల మంది విద్యార్థులకు ఐటీ శిక్షణ

- మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నాస్కామ్, విద్యామండలి ఒప్పందం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థులతోపాటు అధ్యాపకులకు మార్కెట్లో డిమాండు ఉన్న సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలపై నైపుణ్యం పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని కోసం నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్(నాస్కామ్)తో శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి లక్ష మంది చొప్పున వచ్చే మూడేళ్లలో 3 లక్షల మంది యువతకు ఎమర్జింగ్ టెక్నాలజీలైన.. సైబర్ సెక్యూరిటీ, ఏఐ అండ్ ఎంఎల్, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఐఓటీ, డేటా సైన్స్ తదితర వాటిపై ఆన్‌లైన్ కోర్సులను ఉచితంగా అందజేసేందుకు సంకల్పించారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి సమక్షంలో నాస్కామ్ ఐటీ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ సీఈఓ అభిలాష గౌర్, విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్ ఎంఓయూ పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ. . ప్రతి విద్యార్థి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సాధించి విద్యాసంస్థల నుంచి బయటకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. అందుకే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా మారుస్తున్నామని, పాలిటెక్నిక్ కళాశాలలను ఉన్నతీకరిస్తామని పేర్కొన్నారు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఏడాది క్రితమే బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ)తో ఎంఓయూ కుదుర్చుకున్నామని గుర్తుచేశారు. అభిలాష గౌర్ మాట్లాడుతూ.. ఐటీ పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులను రూపొందించామన్నారు. ఇవి పూర్తి చేసిన వారికి చదువులో క్రెడిట్లు కలిసేలా రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్లు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షులు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, ఉపకులపతులు కిషన్‌కుమార్‌రెడ్డి(జేఎన్‌టీయూ హెచ్), ఖాజా అల్తాఫ్ హుస్సేన్(మహాత్మాగాంధీ), ప్రతాప్ రెడ్డి(కేయూ), గోవర్ధన్(ఆర్‌జీయూకేటీ), నాస్కామ్ స్కిల్ సెక్టార్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్య చింతల తదితరులు పాల్గొన్నారు.




శ్రీధర్‌బాబు, బాలకిష్టారెడ్డి సమక్షంలో ఎంఓయూ పత్రాలను మార్చుకుంటున్న అభిలాష గౌర్, శ్రీరాం వెంకటేశ్. చిత్రంలో సంధ్య, పురుషోత్తం, మహమూద్ తదితరులు

సాక్షి

# డిగ్రీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

## మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా బోధన ప్రణాళిక

- ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
- ఎమర్జింగ్ స్కిల్స్‌పై నాస్కామ్–ఉన్నత విద్యామండలి మధ్య ఎంఓయూ




ఎంఓయూ పత్రాలు చూపుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, నాస్కామ్ సీఈఓ అభిలాషా గౌర్, బాలకిష్టారెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ పూర్తి చేసిన ప్రతీ విద్యార్థి ఉపాధి పొందేలా నైపుణ్య శిక్షణ ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఓ విజన్ ఉందన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా నైపుణ్య శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. రాష్ట్రాన్ని ఐటీ నైపుణ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉన్నత విద్యలో ఎమర్జింగ్ టెక్నాలజీలకు సంబంధించిన నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు వీలుగా నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీలు (నాస్కామ్), రాష్ట్ర ఉన్నత విద్యామండలి మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నాస్కామ్ సీఈవో డాక్టర్ అభిలాష గౌర్, మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉన్నతవిద్య బోధన ప్రణాళికలో మార్పులు అవసరమని.. ఆ దిశగా కసరత్తు జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని 250 కాలేజీల్లో డిగ్రీలు తీసుకున్న ప్రతి విద్యార్థి సైతం ఉపాధి పొందేలా నైపుణ్యంతో కూడిన బోధన ఉండాలన్నారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కేంద్రాలుగా మార్చి 100 శాతం ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**ఉన్నత విద్యలో గుణాత్మక మార్పు: ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి**

నాస్కామ్ తోడ్పాడుతో చేపట్టిన నైపుణ్య శిక్షణ ఉన్నత విద్యలో గుణాత్మక మార్పు తెస్తుందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఆకాంక్షించారు. డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, ఏఐ వంటి ఎమర్జింగ్ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతుందన్నారు. ఇప్పటికే బోధన ప్రణాళికలో మార్పులకు శ్రీకారం చుట్టామని.. అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నత విద్యను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. పారిశ్రామిక భాగస్వామ్యంతో అత్యున్నత నైపుణ్యాన్ని విద్యార్థులకు అందించడమే ఎంఓయూ ముఖ్య ఉద్దేశమన్నారు.

**ఎమర్జింగ్ స్కిల్ ఎంతో అవసరం: డాక్టర్ అభిలాష గౌర్**

ఎమర్జింగ్ కోర్సులు చేస్తున్న విద్యార్థులకు మార్కెట్ అవసరాలకు తగ్గట్లుగా నైపుణ్యం ఎంతో అవసరమని నాస్కామ్ సీఈవో డాక్టర్ అభిలాష చెప్పారు. ఐటీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూనివర్సిటీలతో కలిసి విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వివిధ వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

# మూడురోజుల పాటు కెఎబి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో



**మన తెలంగాణ / మహబూబ్ నగర్ టౌన్ :** టివి9, కెఎబి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో 2025 ఆధ్వర్యంలో ఈనెల 23, 24, 25వ తేదిలలో హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ పి క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ రాష్ట్రంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యను, వివిధ విభాగాలను గురించి, వాటికి సంబంధించి శిక్షణ, ఉద్యోగ అవకాశాల గురించి ఇంజనీరింగ్ చేరబోయే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ విద్య సంస్థల స్టాల్ జెపిఎన్‌సిఈ/జెపిఎన్ హెచ్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ, బాలక్రిష్ణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన బ్రోచర్‌ను విడుదల చేశారు. కళాశాల చైర్మన్ కెఎస్ రవి కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో 1997 సం. రంలో స్థాపించబడిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల అని, తన విద్యా పరిధిని హైదరాబాద్‌కు విస్తరించే భాగంగా జయప్రకాష్ ఇంజనీరింగ్ కళాశాల పేరుతో బండ్లగూడ ప్రాంతంలో ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి క్రిష్ణమూర్తి, పరీక్ష విభాగాధిపతి కె సందీప్ కుమార్, కళాశాల అధ్యాపకులు వెంకటేష్, సంపత్ పటేల్ పాల్గొన్నారు.

Hans India




# TGCHE signs MoU with NASSOM's IT-ITeS Sector Skills Council

- IT Minister Sridhar Babu reiterates CM's vision to empower every graduate with industry-relevant skills
- NASSCOM will facilitate the upskilling of one lakh learners annually over next three years in Telangana

HANS NEWS SERVICE
HYDERABAD

MINISTER for IT, D Sridhar Babu emphasised the crucial role of the Government of Telangana in the growth and development of the Information Technology and Communications (IT&C) sector.

During an event on Friday marking the signing of a Memorandum of Understanding (MoU) between the Telangana Council of Higher Education (TGCHE) and NASSCOM's IT-ITeS Sector Skills Council, he reiterated the Chief Minister's vision to empower every graduate with industry-relevant skills.

He praised the collaborative efforts of TGCHE and NASSCOM in advancing this important mission. He highlighted the transformation of ITIs into Advanced Training Centres (ATCs), which will ensure job placement for all students. He further aimed to establish Hyderabad as the skilled capital of India.

Additionally, he stressed the significance of industry-academia collaboration by focusing on imparting skills that meet market demand and providing suitable industry internships for students in Telangana.

Dr Abhilasha Gaur, CEO of the IT-ITeS Sector Skills Council, NASSCOM, highlighted the substantial contributions made by NASSCOM for the development of the IT industry in India. She also outlined various initiatives by the IT-ITeS Sector Skills Council aimed at strengthening skill development across the sector.

Prof V Balakista Reddy, Chairman of TGCHE, showcased recent initiatives to align higher education with industry demands. He elaborated on comprehensive curriculum reforms at the undergraduate level, ensuring that all students are exposed to technology-driven courses in emerging domains such as Digital Marketing, Cybersecurity, Fintech, Artificial Intelligence, and Sustainable Sciences. These transformative changes aim to significantly enhance the employability and industry readiness of graduates in Telangana.

The collaboration will offer micro-learning content, foundation and deep-skilling courses (both free and paid), and a specialised offline course in "Embedded Software Development and Testing" to build essential digital capabilities. NASSCOM will facilitate the upskilling of one lakh learners annually over the next three years in Telangana.

TGCHE will encourage universities and colleges to develop internal talent pools by motivating students to complete certifications that align academic learning with industry demands. Completion certificates will be awarded to eligible learners upon successful course completion.

Certified learners will be linked to potential employers via the Skill Sector Council (SSC) NASSCOM's Talent Connect- an employment-enabling platform- that supports their transition from learning to earning.

R.N.I. No. 52731/90 Regd. No. A7/RNP/H-HD-GPO/032/2022/2025

Press Media

ENGLISH DAILY

www.pressmediaenglishdaily.com

# TV9 & KAB Education Expo 2025 Kicks Off at HITEX; JPNCE Expands Presence to Hyderabad



Mahabubnagar May 23 (Press Media) The TV9 & KAB Education Expo 2025 is being held on May 23, 24, and 25 at the HITEX Exhibition Center in Hyderabad. Several prominent engineering colleges from across the state are participating in the event, providing valuable insights to aspiring engineering students and their parents about engineering education, various academic streams, related training, and job opportunities. As part of the event, the Jayaprakash Narayan Engineering Colleges (JPNCE/JPNH) set up a dedicated stall, which was formally inaugurated by Telangana State IT Minister Sri D. Sridhar Babu and Chairman of the Telangana State Council of Higher Education, Prof. Balakista Reddy. On this occasion, they also released the official brochure of the institutions. Chairman of the institutions, K.S. Ravi Kumar, expressed his gratitude to the dignitaries for their support. He stated that Jayaprakash Narayan Engineering College, established in 1997, was the first engineering college in Mahabubnagar district. As part of their expansion plans, a new engineering college under the same brand is being launched this academic year in Bandlaguda, Hyderabad. College Principal Dr. P. Krishnamurthy, Head of Examinations Sri K. Sandeep Kumar, and faculty members Mr. Venkatesh and Mr. Sampath Patel attended the event.

# మూడురోజుల పాటు కెఎబి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో



**మన తెలంగాణ / మహబూబ్ నగర్ టౌన్ :** టివి9, కెఎబి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో 2025 ఆధ్వర్యంలో ఈనెల 23, 24, 25వ తేదిలలో హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ పి క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ రాష్ట్రంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యను, వివిధ విభాగాలను గురించి, వాటికి సంబంధించి శిక్షణ, ఉద్యోగ అవకాశాల గురించి ఇంజనీరింగ్ చేరబోయే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ విద్య సంస్థల స్టాల్ జెపిఎన్‌సిఈ/జెపిఎన్‌హెచ్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ, బాలక్రిష్ణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన బ్రోచర్‌ను విడుదల చేశారు. కళాశాల చైర్మన్ కెఎస్ రవి కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో 1997 సం. రంలో స్థాపించబడిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల అని, తన విద్యా పరిధిని హైదరాబాద్‌కు విస్తరించే భాగంగా జయప్రకాష్ ఇంజనీరింగ్ కళాశాల పేరుతో బండ్లగూడ ప్రాంతంలో ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి క్రిష్ణమూర్తి, పరీక్ష విభాగాధిపతి కె సందీప్ కుమార్, కళాశాల అధ్యాపకులు వెంకటేష్, సంపత్ పటేల్ పాల్గొన్నారు.

# డిగ్రీలో 60,436 మందికి సీట్లు

- దోస్త్ ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్మెంట్
- కామర్స్‌లోనే 21,758 మంది
- 74 కాలేజీల్లో ఒక్కరూ చేరలె
- దోస్త్ టాపర్‌కు 'నిజాం'లో సీటు

**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ఫస్ట్ ఫేజ్ సీట్లు అలాట్ మెంట్ అయ్యాయి. దోస్త్ ద్వారా డిగ్రీలో చేరేందుకు 89,572 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వారిలో 65,191 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 60,436 మందికి సీట్లు కేటాయించారు. దీంట్లో అమ్మాయిలు 38,041 మంది, అబ్బాయిలు 22,395 మంది ఉన్నారు. గురువారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌లో టీజీసీహెచ్ ఈ చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సీట్ల అలాట్మెంట్ వివరాలను వెల్లడించారు. ఫస్ట్ ఆప్షన్ తోనే 42,014 మందికి సీట్లు అలాట్ అయ్యాయి. ఈ ఏడాది కూడా కామర్స్ కోర్సు వైపే విద్యార్థులు ఆసక్తి చూపించారు. మొత్తం 30436 మంది సీట్లు పొందగా.. వారిలో 21,758 మంది కామర్స్ స్టూడెంట్లు, 15,249 మంది ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్సెస్‌లో 11,005 మంది, ఆర్ట్స్ గ్రూపుల్లో 5,986 మంది, ఇతర కోర్సుల్లో 6,438 మంది సీట్లు పొందారు. వీరిలో ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 58,575 మంది ఉండగా, తెలుగు మీడియం 1,552 మంది, ఉర్దూ మీడియం 309 మంది ఉన్నారు.

**దోస్త్ టాపర్ వసంత్ కుమార్**

ఇంటర్ మార్కుల ఆధారంగా దోస్త్ టాపర్లను ప్రకటించారు. ఇంటర్‌లో 99.60% మార్కులు పొందిన వసంత్ కుమార్ టాపర్‌గా నిలవగా, నిజాం కాలేజీలో కామర్స్ గ్రూపులో సీటు అలాట్ అయింది. రెండో టాపర్ ఆకుసూరి మీనాక్షికి కరీంనగర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో లైఫ్ సైన్సెస్ కోర్సులో, మూడో టాపర్ వి.అక్షరకు ఉమెన్స్ వర్సిటీలో సీటు దక్కింది.

**6వ తేదీ వరకు రిపోర్టు చేయాలె**

దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6 వరకూ ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టు చేయాలని బాలకిష్టారెడ్డి తెలిపారు. అంతకు ముందు విద్యార్థులు దోస్త్ లాగిన్ లో రూ.500/రూ.వెయ్యి చెల్లించాలని సూచించారు. ఒకవేళ ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయకపోతే సీటు రద్దవుతుందని చెప్పారు. సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 30న ప్రారంభమై, వచ్చే నెల 9 వరకూ ఉంటుందన్నారు.




## సీట్లు 3.71 లక్షలు.. అలాట్‌మెంట్ 60 వేలు

రాష్ట్రవ్యాప్తంగా 805 డిగ్రీ కాలేజీలు ఉండగా, వాటిలో 3,71,096 సీట్లున్నాయి. దీంట్లో ఫస్ట్ ఫేజ్‌లో కేవలం 60,436 మందికి మాత్రమే సీట్లు అలాట్ అయ్యాయి. ఏకంగా 74 కాలేజీల్లో ఒక్క విద్యార్థి చేరలేదు. దీంట్లో సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట డిగ్రీ కాలేజీ ఉండగా, మిగిలినవన్నీ ప్రైవేటు కాలేజీలే. డిగ్రీలో ఏకంగా 457 కోర్సులున్నాయి. రాష్ట్రంలో 117 సర్కారు డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 49,110 సీట్లలో 8,091 మందికి అలాట్ అయ్యాయి. గవర్నమెంట్ అటానమస్ 35 కాలేజీల్లో 38,580 సీట్లకు 18,096 మందికి, 617 ప్రైవేటు డిగ్రీ కాలేజీలో 2,59,640 సీట్లుండగా, కేవలం 23,018 సీట్లు మాత్రమే విద్యార్థులకు అలాట్ అయ్యాయి. వర్సిటీ అటానమస్ కాలేజీలు రెండు ఉండగా, వాటిలో 2,967 సీట్లకు 2,340 మందికి, వర్సిటీ కాలేజీలు నాలుగు ఉండగా, వాటిలో 3,300 సీట్లకు 3,174 మందికి సీట్లు కేటాయించారు. ప్రైవేటు ఎయిడెడ్ 24 కాలేజీల్లో 11,130 సీట్లకు 3,438 మందికి అలాట్ అయ్యాయి.

# డిగ్రీలో మూడేండ్లకు 142 క్రెడిట్స్

**ఫైనల్ చేసిన హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్**

**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్స్ సంఖ్యను మళ్లీ పెంచారు. పది రోజుల క్రితం 150 క్రెడిట్స్ నుంచి 124కు కుదిస్తున్నట్టు ఉన్నత విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. తాజాగా ఆ సంఖ్యను మళ్లీ 142కు పెంచారు. ఈ మేరకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్నది. గురువారం హైదరాబాద్ లో టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన యూనివర్సిటీ వీసీల సమావేశం జరిగింది. దీంట్లో డిగ్రీలో క్రెడిట్స్, సిలబస్ తగ్గింపుపై చర్చించారు. అయితే, గతంలో నిర్ణయించినట్టు లాంగ్వేజీల్లో క్రెడిట్స్ తగ్గిస్తే.. పీజీ కోర్సుల్లో ఆయా లాంగ్వేజీల్లో చేరాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వీసీలు సమావేశంలో వివరించారు. దీంతో పాత విధానంలోనే లాంగ్వేజీలకు 20 క్రెడిట్స్ అమలు చేయాలని నిర్ణయించారు. చిన్నచిన్న మార్పులతో 2025-26 విద్యాసంవత్సరం నుంచి 142 క్రెడిట్స్ విధానం అమలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. మరోపక్క డిగ్రీ ఫస్టియర్ సిలబస్‌లోనూ వివిధ సబ్జెక్టుల్లో 15శాతం నుంచి 20శాతం తగ్గించాలని డిసైడ్ అయ్యారు. ఈ సిలబస్ డేటాను అన్ని వర్సిటీలకు పంపించనున్నారు. ఇక నుంచి ఒకే సిలబస్‌ను అమలు చేయాలని డిసైడ్ అయ్యారు.

# Over 20 credits allotted to skill-based degree courses

## Move To Ease Academic Load On Students

Nirupa.Vatyam
@timesofindia.com

### 'MORE EXPOSURE TO PRACTICAL KNOWLEDGE'

- TGCHE decided to reduce number of credits from 150 to 142
- According to the council, 30 credits each will be allotted for two majors, 40 credits for languages, 22 credits for skill-based courses and 20 for minor subjects
- Managements said it is refreshing to see more weightage being given to practical education



The main problem we face is a lack of exposure to practical knowledge and the latest technology. If colleges here implement this, it will be beneficial for us – **N Deepthi,** WHO COMPLETED INTERMEDIATE STUDIES

**Hyderabad:** The University Grants Commission's (UGC) new framework for undergraduate programmes which assigns over 20 credits to skill-based and value-added courses, has found support among managements and students in Telangana.

As per the new arrangement, these credits will be allotted to courses such as AI tools and technologies, cybersecurity, and soft skills.

The new regulation will kick in from the 2025-26 academic year.

According to officials of the Telangana Council of Higher Education (TGCHE), the move will help in alleviating academic pressure on students. The TGCHE which recently met with vice chancellors of state universities has decided to reduce number of credits from 150 to 142.

"In tune with UGC, we are reducing the number of credits for a degree course. We will have 30 credits each for two majors, 40 credits for languages, and 20 for minor subjects. The rest will be allotted to skill-based and value-added courses," V Balakista Reddy, chairman of TGCHE, told TOI.

**Refreshing move: Faculty**

He said these changes will not just reduce academic pressure but also enhance practical knowledge of students.

Managements said it is refreshing to see more weightage being given to practical education. "Until now, there were no credits allotted to skill-based and value-added courses. It is good to see the higher education council pushing for more practical education," said Y Ramakrishna, secretary, Telangana Degree College Managements Association. He, however, pointed out that there is a need to revise the syllabus as well.

"Right now, the syllabus is vast for degree courses. It needs to be reduced first so students are not overburdened in a semester," he added.

Even students looking at joining degree courses said that learning emerging tech courses along with their subject will give them an edge over others.

"The main problem we face is lack of exposure to practical knowledge and the latest technology. If colleges here implement this, it will be beneficial for us," said N Deepthi, who completed her intermediate.

This year, a total of 3,71,096 courses are available in 457 courses across degree colleges in Telangana through Degree Online Services, Telangana (DOST). A total of 89,572 candidates registered for the first phase counselling, and 60,436 of them got a seat allotted.

ప్రభాత
వెలుగు
మంగళవారం | హైదరాబాద్
13.05.2025
www.v6velugu.com

# టీజీఈసెట్‌కు 18,928 మంది హాజరు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో బీఈ, బీటెక్, బీఫార్మసీ తదితర కోర్సుల్లో లాటరల్ ఎంట్రీ ద్వారా సెకండియర్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీఈసెట్ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 86 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు ఎగ్జామ్ జరిగింది. ఈ ఆన్ లైన్ ఎగ్జామ్ పాస్ వర్డ్‌ను హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్, ఈసెట్ కన్వీనర్ చంద్రశేఖర్ తదితరులు ఓయూలో రిలీజ్ చేశారు. ఈ ఎగ్జామ్‌కు మొత్తం19,672 మంది అటెండ్ కావాల్సి ఉండగా, 18,928 (96.22%) మంది హాజరయ్యారు.

# త్వరలోనే ఫీజు బకాయిలు చెల్లిస్తం

○ ప్రైవేటు కాలేజీలకు సర్కారు హామీ

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను రిలీజ్ చేస్తమని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ టీజీసీహెచ్ఈ ఆఫీసులో ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల మేనేజ్మెంట్ల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఫీజు బకాయిల కోసం కొన్ని రోజుల నుంచి మేనేజ్మెంట్లు ఆందోళన చేస్తున్నారు. అయితే, ఈ ఫీజుల బకాయిల సమస్యను సీఎం దృష్టికి తీసుకుపోయినట్టు బాలకిష్టారెడ్డి మేనేజ్మెంట్లకు వివరించారు. బకాయిలు విడుదల చేయించే బాధ్యత తనదేనని వారికి ఆయన హామీ ఇచ్చారు. దీంతో కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రైవేటు కాలేజీలు హర్షం వ్యక్తం చేశాయి. పలు వర్సిటీల్లో జరిగే సెమిస్టర్ పరీక్షల నిర్వహణకు సహకరిస్తామని స్పష్టం చేశాయి.

మన తెలంగాణ
మంగళవారం 13, మే 2025



# ఇసెట్ పరీక్షకు 96.12 శాతం హాజరు

- పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**మన తెలంగాణ**/హైదరాబాద్: రాష్ట్రంలో పాలిటెక్నిక్ డిప్లొమా, బిఎస్‌సి(మ్యాథమెటిక్స్) అభ్యర్థులకు బి.టెక్, బి.ఫార్మసీ కోర్సుల్లో రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టిజి ఇసెట్)కు 96.22 శాతం హాజరు నమోదయ్యింది. సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో ఇసెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు మొత్తం 19,672 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 18,928 మంది హాజరయ్యారు. తెలంగాణ జిల్లాల్లో 46, హైదరాబాద్ రిజీయన్‌లో 40, పరీక్షా కేంద్రాలలో ఇసెట్ పరీక్ష నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగరం సందర్శించి పరిశీలించారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 13 మే 2025

# వారంలో ఈసెట్ ఫలితాలు

## సజావుగా పరీక్ష .. 96% విద్యార్థుల హాజరు

హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ) : పాలిటెక్నిక్ కోర్సు పూర్తిచేసిన వారికి బీటెక్ సెకండియర్‌లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే టీజీ ఈసెట్ పరీక్ష ఫలితాలు వారం రోజుల్లో విడుదలకానున్నాయి. ఈ నెల 20లోపు ఫలితాలు విడుదల చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు భావిస్తున్నారు. ఈసెట్ పరీక్షను సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. 86 పరీక్ష కేంద్రాల్లో 19,672 మందికి 18,928 మంది (96.22%) విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఉస్మానియా వీసీ ప్రొఫెసర్ కుమార్, ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. తొలుత ప్రాథమిక కీ, విద్యార్థుల రెస్పాన్స్ షీట్లను విడుదల చేసి, అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఆ తర్వాత ఫైనల్ 'కీ'ని విడుదల చేసి ఫలితాలు ప్రకటిస్తారు.

# డిగ్రీ ఎగ్జామ్స్ సస్పెన్స్‌కు తెర

- సమ్మె విరమించిన కాలేజీల యాజమాన్యాలు
- 40 రోజుల సందిగ్ధతకు ముగింపు

హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయా..? లేదా..? అన్న సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరపడింది. కాలేజీల యాజమాన్యాలతో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చర్చలు జరపడం, ఇవి ఫలప్రదం కావడంతో పరీక్షలకు మార్గం సుగమమయ్యింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ కాలేజీల యాజమాన్యాలు 40రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నాయి. ఈ నెల 14 నుంచి శాతవాహన, మహాత్మాగాంధీ, కాకతీయ వర్సిటీల్లో డిగ్రీ పరీక్షలు జరగాల్సి ఉంది. 15 నుంచి పాలమూరు, 16 నుంచి తెలంగాణ వర్సిటీలో పరీక్షలు జరగాల్సి ఉంది. ఒకవైపు కాలేజీ యాజమాన్యాలు సమ్మెకు దిగడం, బుధవారం నుంచి పలు వర్సిటీల్లో పరీక్షలు జరగాల్సి ఉండటంతో ఈ పరీక్షలు జరిగేనా..? అన్న అనుమానాలు తలెత్తాయి. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సోమవారం తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీపీడీపీఎంఏ) నేతలతో చర్చలు జరిపారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి డిగ్రీ కాలేజీ యాజమాన్యాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు అసోసియేషన్ నేతలకు తెలిపారు. రూ. 250-300 కోట్ల బకాయిల విడుదలకు సీఎం హామీ ఇచ్చినట్టు బాలకిష్టారెడ్డి వివరించారు. సమ్మెను విరమించాలని కోరారు. దీంతో కాలేజీల యాజమాన్యాలు సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటించాయి.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్

# త్వరలో ఫీజు రీయింబర్స్‌మెంట్

- వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు
- తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి
- డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సమ్మె విరమణ

హైదరాబాద్, మే 12 (ఆంధ్రజ్యోతి) : పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలంటూ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం గత 40 రోజులుగా చేస్తున్న సమ్మెకు తెర పడింది. బకాయిలు చెల్లించకుంటే త్వరలో జరగనున్న పరీక్షలను బహిష్కరిస్తామని యాజమాన్యాలు స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. డిగ్రీ, పీజీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, వెంటనే బకాయిలు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని ఆయన సోమవారం తన కార్యాలయంలో కళాశాలల యాజమాన్యాల సంఘం సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో సమ్మె విరమిస్తున్నామని సంఘం తెలిపింది. త్వరలో జరగనున్న అన్ని విశ్వవిద్యాలయాల పరీక్షల నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తామని తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

ఈనాడు మంగళవారం మే 13, 2025

# వారంలోనే ఎప్‌సెట్ ఫలితాలతో రికార్డు

ఈనాడు, హైదరాబాద్, కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ ప్రవేశ పరీక్ష(ఎప్‌సెట్) ఫలితాల వెల్లడిలో రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇంజినీరింగ్ ఫలితాలను వారంరోజుల్లో విడుదల చేయించి అరుదైన ఘనతను సాధించింది. ఏప్రిల్ 29, 30న అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు, ఈనెల 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు కొనసాగాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,07,190 మంది ఇంజినీరింగ్ పరీక్ష రాయగా 1,51,779 మంది అర్హత సాధించారు. 2.07లక్షల మంది సమాధాన పత్రాలను టీసీఎస్ అధికారులు సమకూర్చిన సాఫ్ట్‌వేర్ సాయంతో ఐదురోజుల్లోనే దిద్దేశారు. రెండురోజులపాటు అభ్యర్థుల పేర్లు, మార్కులు, ర్యాంకులను సమగ్రంగా పరిశీలించాక ఫలితాల విడుదలపై నిర్ణయం తీసుకున్నారు. కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, సహాయ కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి వివిధ దశల్లో సమీక్షించారు. తుది కీ విడుదలైన సమయానికే ఫలితాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, తప్పులు దొర్లితే ఇబ్బందులొస్తాయన్న ఉద్దేశంతో అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ తెలిపారు.

మంగళవారం । 13 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# నేడు ఇంజనీరింగ్ ఫీజుల ఖరారు!

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కోర్సుల వార్షిక ఫీజులు భారీగా పెరగబోతున్నాయి. కొన్ని కాలేజీల్లో ఫీజులను ఏకంగా వందశాతం పెంచనున్నారు. ఇందుకు సంబంధించి మంగళవారం కీలక నిర్ణయం తీసుకోబోతున్నారు. తెలంగాణ ఫీజులు, నియంత్రణ మండలి (ఎఫ్ఆర్సీ) నేతృత్వంలో ఉదయం 11 గంటలకు ఫీజులపై తుది దశ సమావేశం జరగనుంది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇప్పటికే ఇంజనీరింగ్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. సీట్ల కేటాయింపునకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంది. అంతకుముందు ఫీజులపై స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. ఎఫ్ఆర్సీ నిర్వహించే తుది భేటీలో ఫీజులను ఖరారు చేసి, ప్రభుత్వానికి పంపుతారు. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత కొత్త ఫీజులను ఎఫ్ఆర్సీ వెల్లడిస్తుంది.

## ఫీజుల పెంపుపై నేడు ఎఫ్ఆర్సీ తుది భేటీ

- అనంతరం ప్రభుత్వానికి నివేదిక
- కొన్ని కాలేజీలకు వందశాతం ఫీజులు పెరిగే అవకాశం
- గరిష్టంగా రూ.2.23 లక్షలకు ఇంజనీరింగ్ ఫీజు.. కాలేజీల ఆడిట్ నివేదికలపై అనుమానాలు
- చాలావరకు కాలేజీలు, ఎఫ్ఆర్సీ ఆడిటర్లు ఒక్కరేనని ఆరోపణలు




### వచ్చే మూడేళ్లకు ఇదే ఫీజు

ఎఫ్ఆర్సీ మూడేళ్లకోసారి ఫీజులను సవరిస్తుంది. 2022లో కొత్త ఫీజులను ఖరారు చేశారు. ఇప్పటివరకు అవే అమలులో ఉన్నాయి. 2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల్లో కాలేజీల్లో చేరినవారికి ఇవి వర్తిస్తాయి. ఆయా సంవత్సరాల్లో బీటెక్ తొలి ఏడాదిలో చేరినవారికి కోర్సు పూర్తయ్యే నాలుగేళ్లూ పాత రుసుములే ఉంటాయి. వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి కొత్త ఫీజులు అమలులోకి వస్తాయి. ఇవి 2025-26, 2026-27, 2027-28 వరకు వర్తిస్తాయి. 2022లో కొన్ని కాలేజీల వార్షిక నివేదికలు సరిగా లేకపోవడంతో ప్రతిపాదిత ఫీజులను ఎఫ్ఆర్సీ ఆమోదించలేదు. కొన్ని కాలేజీలు కోర్టు ఆదేశాల మేరకు ఫీజులు పెంచుకున్నాయి. ఆరు నెలలుగా ఫీజులపై ఎఫ్ఆర్సీ కసరత్తు చేస్తోంది. కాలేజీల నుంచి ప్రతిపాదనలు తీసుకుని పలు దఫాలు చర్చలు జరిపింది. ఉన్నతాధికారులు ఇప్పటికే రెండుసార్లు భేటీ అయ్యారు.

### ఇష్టానుసారం ఆడిట్..

కొత్త ఫీజుల కోసం 157 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఎఫ్ఆర్సీకి దరఖాస్తు చేసుకున్నాయి. రెండు కాలేజీలు ఏకంగా రూ. 2.90 లక్షల వార్షిక ఫీజును ప్రతిపాదించాయి. వీటికి రూ.2.23 లక్షల మేర ఖరారయ్యే అవకాశం కన్పిస్తోంది. 60కి పైగా కాలేజీలు ప్రస్తుతం ఉన్న రూ.లక్ష వార్షిక ఫీజును రూ.2.5 లక్షలకు పెంచాలని ప్రతిపాదించాయి. 33 కాలేజీలు ప్రస్తుతం ఉన్న రూ.లక్ష ఫీజును రెట్టింపు చేయాలని కోరాయి. ఈ ఫీజులు దాదాపు ఖరారైనట్టేనని అధికార వర్గాలు అంటున్నాయి. దాదాపు 45 కాలేజీల్లో ఈసారి రూ.2 లక్షలకుపైగా ఫీజును ఖరారుచేసే వీలుంది. వాస్తవానికి 2021-22, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో కాలేజీల ఆదాయ, వ్యయాల ఆడిట్ నివేదికల ఆధారంగా ఎఫ్ఆర్సీ ఫీజులను నిర్ణయిస్తుంది. దీన్ని ప్రైవేటు కాలేజీలు అవకాశంగా తీసుకున్నట్టు తెలుస్తోంది. పలు కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం, వాటికి లైబ్రరీ, లేబొరేటరీ, అత్యధిక వేతనాలతో ఫ్యాకల్టీని పెట్టడం వల్ల ఖర్చులు భారీగా పెరిగాయని ఆడిట్ నివేదికల్లో పేర్కొన్నాయి. ఈ నివేదికలను ఎఫ్ఆర్సీ ఆడిట్ బృందాలు క్షుణ్ణంగా పరిశీలిస్తాయి. దీనికోసం నిపుణులైన ఆడిటర్లను ఎఫ్ఆర్సీ తాత్కాలిక పద్ధతిలో నియమించుకుంటుంది. అయితే, కాలేజీలకు ఆడిట్ నివేదికలు ఇచ్చిన ఆడిటర్లే ఎఫ్ఆర్సీలోనూ పనిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని కాలేజీలతో సంబంధిత ఆడిటర్లు మిలాఖత్ అయినట్టు విమర్శలు వస్తున్నాయి. ఈ కారణంగానే ఆడిట్ నివేదికలో వాస్తవాలు పరిశీలించకుండానే ఫీజుల పెంపునకు సిఫార్సు చేసినట్టు తెలుస్తోంది.

**విశ్వసనీయ సమాచారం మేరకు ఇప్పటి వరకు దాదాపు ఖరారైన కొన్ని కాలేజీల ఫీజుల వివరాలు (రూ.లక్షల్లో)**

| కళాశాల పేరు | పాత ఫీజు | కొత్త ఫీజు |
|---|---|---|
| సీబీఐటీ | 1.65 | 2.23 |
| ఎంజీఐటీ | 1.60 | 2.45 |
| గీతాంజలి | 1.20 | 1.55 |
| గోకరాజు రంగరాజు | 1.30 | 1.80 |
| వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి | 1.35 | 2.20 |
| వాసవి | 1.40 | 2.15 |
| నారాయణమ్మ | 1.00 | 1.95 |
| ఎస్ఆర్ | 1.30 | 2.00 |
| సీవీఆర్ | 1.50 | 1.98 |
| వర్ధమాన్ | 1.40 | 1.90 |
| కిట్స్ (వరంగల్) | 1.25 | 1.90 |
| శ్రీనిధి | 1.30 | 1.80 |
| సెయింట్ మార్టిన్స్ | 1.00 | 1.75 |
| బీవీఆర్ఐటీ (నర్సాపూర్) | 1.20 | 1.80 |
| బీవీఆర్ఐటీ (మహిళ) | 1.10 | 1.75 |
| కేఎంఐటీ | 1.00 | 1.70 |

## ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల సమ్మె విరమణ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యం తలపెట్టిన ఆందోళనను విరమించేందుకు అంగీకరించారని ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని డిగ్రీ, పీజీ పరీక్షలను బహిష్కరిస్తామని యాజమాన్యాలు ప్రకటించిన విషయం తెలిసిందే. బుధవారం నుంచి పరీక్షలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశం మేరకు బాలకిష్టారెడ్డి యాజమాన్య ప్రతినిధులతో సోమవారం చర్చలు జరిపారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలిచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. మొత్తం రూ.7 వేల కోట్లకుపైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇందులో తక్షణం రూ.300 కోట్లు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం తెలిపిందని బాలకిష్టారెడ్డి వెల్లడించారు.

## ఈసెట్‌కు 96.22 శాతం హాజరు

సాక్షి, హైదరాబాద్: డిప్లొమా ద్వారా బీటెక్, బీఫార్మసీ రెండో ఏడాదిలో చేరేందుకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీఈసెట్) సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ నేతృత్వంలో జరిగిన ఈ పరీక్షకు 86 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 19,672 మంది పరీక్షకు దరఖాస్తు చేస్తే, 18,928 (96.22 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు.

ఈనాడు మంగళవారం మే 13, 2025

# సగం మార్కులు దాటినవారు 4 వేల మందిలోపే

- ఎప్‌సెట్‌లో అభ్యర్థుల తీరిది
- 64.08 మార్కులకు ఇంజినీరింగ్‌లో 10 వేల ర్యాంకు
- అటుఇటుగా అగ్రికల్చర్‌లోనూ అదే పరిస్థితి

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగంతోపాటు అగ్రికల్చర్‌లోనూ సగం మార్కులు (160కి 80) దాటిన వారు 4 వేల మందిలోపే ఉంటున్నారు. ఎప్‌సెట్ తాజా ఫలితాలను విశ్లేషిస్తే.. ఇంజినీరింగ్ విభాగంలో 64.08 మార్కులకు, అగ్రికల్చర్‌లో 65.73 మార్కులకు 10 వేల ర్యాంకు వచ్చింది. ఇంజినీరింగ్‌లో 73.33, అగ్రికల్చర్‌లో 74.21 మార్కులకు 5 వేల ర్యాంకులు రావడం విశేషం. దీన్ని బట్టి సగం (80) మార్కులు తెచ్చుకున్నవారు ఒక్కో దాంట్లో 4 వేల మందిలోపే ఉన్నారని ఎప్‌సెట్ వర్గాలు చెబుతున్నాయి.

## ఎందుకీ పరిస్థితి?

160 ప్రశ్నలుండే ఎప్‌సెట్‌కు 3 గంటల సమయం ఉంటుంది. అంటే ప్రశ్నకు ఒక్క నిమిషం మాత్రమే సమయం ఉన్నట్లు లెక్క. ఇంటర్‌లో బ్లూప్రింట్ ప్రకారం ప్రశ్నలిస్తారు. ఛాయిస్ ఉన్నందున కొన్ని అధ్యాయాలు చదువుకున్నా 90 శాతానికిపైగా మార్కులొస్తాయి. ఎప్‌సెట్‌లో ఛాయిస్ ఉండదు. జేఈఈ మెయిన్‌లో గణితం, భౌతిక, రసాయనశాస్త్రాలకు సమాన ప్రశ్నలు, సమాన మార్కులు ఉంటాయి. ఎప్‌సెట్‌లో మాత్రం గణితం ప్రశ్నలు సగం, మిగిలిన రెండు సబ్జెక్టుల నుంచి సగం ఇస్తారు. 'గణితానికి సమయం ఎక్కువ పడుతుందని అనుకున్నా.. భౌతిక, రసాయనశాస్త్రాల్లోనూ పెద్దగా మార్కులు రావడం లేదు. అంటే అప్లికేషన్ తరహా చదువులో విద్యార్థులు వెనకబడుతున్నారు. పాఠ్యపుస్తకాల్లో ఉన్న దాన్ని కొంచెం మెలిక పెట్టి ఇచ్చినా పరిష్కరించలేకపోతున్నారు' అని నానో అకాడమీ డైరెక్టర్ కృష్ణచైతన్య అభిప్రాయపడ్డారు. జేఈఈ మెయిన్‌ను రెండుసార్లు నిర్వహించినట్లుగా... ఎప్‌సెట్‌ను కూడా ప్రథమ సంవత్సరం పరీక్షలు పూర్తయిన తర్వాత ఆ సిలబస్‌తో ఒకసారి... రెండో ఏడాది తర్వాత అందులోని సిలబస్‌తో ఒకసారి జరపడం మంచిదని, దానివల్ల విద్యార్థులు తొలి ఏడాది తర్వాత ఒక అంచనాకు వచ్చి అప్రమత్తం అవుతారని ఆయన సూచించారు.

## అధ్యయనం చేయించాలి

ఇంటర్‌లో 900-950 మార్కులు సాధించిన వారు సైతం.. ఎప్‌సెట్‌లో 50% మార్కులు తెచ్చుకోవడం ఎందుకు గగనంగా మారుతోంది? ఈ పరిస్థితిలో మార్పునకు ఏం చేయాలి? అనే దానిపై కమిటీని నియమించి.. అధ్యయనం చేయించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏటా ర్యాంకులు విడుదల చేసి చేతులు దులుపుకోకుండా.. విశ్లేషణతో నివేదిక విడుదల చేస్తే కొంత అవగాహన పెరుగుతుందని భావిస్తున్నారు. 'గతంలో ఇచ్చిన ప్రశ్నలు వస్తే విమర్శలు వస్తాయి... ఏటా పాత ప్రశ్నలు, పాత భావనలు కాకుండా కొత్త తరహాలో ప్రశ్నలిచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. దానివల్ల ప్రశ్నలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులు ఏటా భావిస్తున్నారు' అని ఎప్‌సెట్ నిర్వహణ అధికారి ఒకరు తెలిపారు.

### ర్యాంకులు.. మార్కులు ఇలా...

| ర్యాంకు | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ |
|---|---|---|
| 100 | 119.37 | 118.14 |
| వెయ్యి | 90.92 | 88.72 |
| 5 వేలు | 72.33 | 74.21 |
| 10 వేలు | 64.08 | 65.73 |
| 20 వేలు | 56.72 | 56.06 |
| 50 వేలు | 49.05 | 43.91 |
| లక్ష | 43.38 | - |

# డిగ్రీ కళాశాలల బంద్ విరమణ

- బకాయిల చెల్లింపునకు సీఎం ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా గత 40 రోజులుగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు పాటిస్తున్న బంద్‌ను యాజమాన్యాలు సోమవారం విరమించాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో పరీక్షలను బహిష్కరించాలని కోరుతూ... పరీక్షల ఫీజులు యాజమాన్యాలు ఆయా వర్సిటీలకు చెల్లించడం లేదు. ఫలితంగా పరీక్షలు వాయిదాపడుతూ వస్తున్నాయి. తాజాగా ఎప్‌సెట్ ఫలితాల విడుదల సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో డిగ్రీ కళాశాలల సమస్యల గురించి చర్చించారు. దీంతో స్పందించిన సీఎం వచ్చే మూడు రోజుల్లో బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈక్రమంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తన కార్యాలయంలో డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం నేతలతో సోమవారం చర్చించారు. బకాయిలను చెల్లించేందుకు సీఎం అంగీకరించారని, బంద్‌ను విరమించాలని కోరారు. ఈనెల 14 నుంచి కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ వర్సిటీలు, 15 నుంచి పాలమూరు, 16 నుంచి తెలంగాణ వర్సిటీల పరిధిలో డిగ్రీ పరీక్షలు జరగనున్నాయి.

# ఏపీలోని స్థానికేతర కోటా ఇక పూర్తిగా స్థానికులకే

## తెలంగాణ అభ్యర్థులు పోటీ పడటానికి అవకాశం లేదు

ఈనాడు, అమరావతి: వృత్తి విద్య, డిగ్రీ, ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాలకు ఇప్పటి వరకు అమలవుతున్న 15% స్థానికేతర (నాన్ లోకల్), జనరల్ కోటా సీట్లను ఇక నుంచి పూర్తిగా ఏపీ వారికే కేటాయించనున్నారు. ఫలితంగా 2025-26 విద్యా సంవత్సరంలో స్థానికేతర కోటా 15% సీట్లనూ రాష్ట్ర విద్యార్థులే పొందనున్నారు. ఇప్పటి వరకు ఈ సీట్లలో తెలంగాణకు చెందిన వారికి అవకాశం కల్పిస్తుండగా.. ఇక నుంచి ఈ సీట్లకు పోటీ పడటానికి తెలంగాణ, ఇతర రాష్ట్రాల వారికి అవకాశం ఉండదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్య, వృత్తి విద్య కోర్సుల్లో ప్రవేశాలు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనల్లో స్థానిక, స్థానికేతరను స్పష్టం చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సోమవారం వేర్వేరుగా మూడు ఉత్తర్వుల (జీవో-20, 21, 22)ను జారీ చేశారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం అక్కడి వర్సిటీల్లోని 15% కోటాలో ఏపీ వారికి అవకాశం లేకుండా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం సైతం ఇక్కడి వర్సిటీల్లో తెలంగాణ వారికి అవకాశం లేకుండా ఉత్తర్వులు జారీ చేసింది. కన్వీనర్ కోటా సీట్లు 70%లో 85% సీట్లను స్థానికులకు కేటాయిస్తారు. స్థానికత ఏపీలో రెండు రీజియన్‌లుగా ఉంటుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రీజియన్‌లుగా దీన్ని నిర్ణయిస్తారు. ఉమ్మడి ఏపీ, విభజన అనంతరం 10 ఏళ్ల పాటు ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర, ఉస్మానియా రీజియన్లుగా సీట్ల భర్తీ చేపట్టగా.. ఇప్పుడు ఉస్మానియా రీజియన్‌ను తొలగించారు. ఇక నుంచి ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర రీజియన్‌ల వారీగా మాత్రమే సీట్లను భర్తీ చేయనున్నారు.

# ఈసెట్‌కు 18,928 మంది హాజరు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగిన ఈసెట్‌కు 96.22 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 19,672 మంది దరఖాస్తు చేయగా.. వారిలో 18,928 మంది పరీక్ష రాశారని కన్వీనర్ ఆచార్య పి.చంద్రశేఖర్ తెలిపారు. లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీఫార్మసీ కోర్సుల్లో రెండో ఏడాదిలో చేరేందుకు పాలిటెక్నిక్, బీఎస్సీ గణితం విద్యార్థులు ఈ పరీక్ష రాస్తారు.

బుధవారం | హైదరాబాద్
14.05.2025
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

# ఎడ్ సెట్ దరఖాస్తు గడువు 20 వరకు పెంపు

**హైదరాబాద్, వెలుగు:** బీఈడీ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే తెలంగాణ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్టు (టీజీ ఎడ్ సెట్) దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకూ పొడగిస్తున్నట్టు సెట్ కన్వీనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఫైన్ లేకుండా దరఖాస్తు గడువు మంగళవారంతో ముగియనుండగా, అభ్యర్థుల విజ్ఞప్తితో మరో వారం పాటు గడువు పెంచారు. ఎడ్ సెట్ కు ఇప్పటిదాకా 32,794 మంది అప్లై చేశారు. జూన్ 1న రెండు సెషన్లలో ఎడ్ సెట్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. కాగా.. ఇంటర్మీడియేట్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ కు అటెండ్ కాబోయే విద్యార్థులు కూడా రూ.2500 ఫైన్‌తో ఈ నెల 14 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని ఇంటర్ బోర్డు సెక్రటరీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, బుధవారం 14 మే 2025

## 20 వరకు ఎడ్‌సెట్ దరఖాస్తుల గడువు

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ) : రెండేండ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎడ్‌సెట్ దరఖాస్తుల గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్టు కన్వీనర్ ప్రొఫెసర్ బీ వెంకట్రామ్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఆలస్య రుసుము లేకుండా అభ్యర్థులు ఈ నెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జూన్ 1న ఎడ్‌సెట్ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## బీటెక్ ఫీజుల పెంపుపై అభ్యంతరం

- ఏ ప్రాతిపదికన ఇంత ఫీజు పెంచారు ?
- టీఏఎఫ్ఆర్సీని నిలదీసిన సర్కారు

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో బీటెక్ కన్వీనర్ కోటా ట్యూషన్ ఫీజుల పెంపు ప్రతిపాదనలపై సర్కారు అభ్యంతరం వ్యక్తంచేసింది. ఏ ప్రతిపాదికన ఇంత మొత్తంలో ఫీజులు పెంచారని.. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్సీ) వర్గాలపై ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. బీటెక్ ఫీజుల పెంపు ప్రతిపాదనలపై సర్కారు మంగళవారం సమీక్షించింది. మాసాబ్‌ట్యాంక్‌లోని టీఏఎఫ్ఆర్సీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, టీఏఎఫ్ఆర్సీ చైర్మన్ జస్టిస్ గోపాల్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి హాజరయ్యారు. ఒకేసారి అసాధారణంగా రూ. 50-60వేలు ఫీజులు పెంచడం.. కొన్ని కాలేజీల్లో ఏడాది ఫీజు రెండు లక్షలుండటంపై కారణాలను ఆరా తీసింది. సెయింట్ మేరిస్ సహా మరో రెండు కాలేజీల్లో ఫీజులను ఏ ప్రతిపాదికన పెంచారని, పెంచేందుకు దారితీసిన పరిస్థితులపై వివరణ అడిగింది. సర్కారు ప్రశ్నలకు టీఏఎఫ్ఆర్సీ అధికారుల నుంచి సరైన సమాధానాలు రాకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. మళ్లీ సమావేశం నిర్వహించేలోగా ఎంత వీలైతే అంత ఫీజులు తగ్గించాలని ఆదేశించినట్టు విశ్వసనీయవర్గాలు వెల్లడించాయి.

బుధవారం । 14 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఎడ్‌సెట్ గడువు 20 వరకు పొడిగింపు

## కన్వీనర్ వెంకట్రామ్‌రెడ్డి వెల్లడి

కేయూ క్యాంపస్: బీఈడీ కోర్సులో 2025–2026 విద్యాసంవత్సరం ప్రవేశాలకు గాను ఎడ్‌సెట్–2025 రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 20వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు ఆ సెట్ కన్వీనర్, కేయూ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ బి.వెంకట్రామ్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈనెల 13 వరకు ఉన్న గడువు ముగియడంతో మరోమారు పొడిగించినట్లు పేర్కొన్నారు. రూ.500 అపరాధ రుసుముతో ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాగా, మంగళవారం వరకు ఎడ్‌సెట్‌కు 32 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. కరెక్షన్స్ చేసుకునేందుకు అభ్యర్థులకు ఈనెల 25న అవకాశం ఉంటుందని చెప్పారు. 26 నుంచి వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్://ఎడ్‌సెట్.టీజీసీహెచ్ఈ.ఏసీ.ఇన్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వెంకట్రామ్‌రెడ్డి సూచించారు. జూన్ 1న నిర్వహించనున్న ఎడ్‌సెట్ ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. 1న మొదటి సెషన్ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రిలిమినరీ 'కీ'ని జూన్ 5న వెల్లడిస్తామన్నారు. ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాలను జూన్ 9న స్వీకరిస్తారని తెలిపారు. ప్రతీ అభ్యంతరానికి రూ.500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, అభ్యర్థి అభ్యంతరం వాస్తవమైతే ఆ రూ.500 తిరిగి చెల్లిస్తామని వివరించారు. జూన్ 21న ఫైనల్ 'కీ'ని, అలాగే ఫలితాలు వెల్లడిస్తామని వెంకట్రామ్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈనాడు బుధవారం మే 14, 2025

# అనుమతుల్లేకుండా డ్యూయల్ డిగ్రీ కోర్సులు

- పన్నెండేళ్లుగా జేఎన్టీయూ అధికారుల నిర్వాకం
- విచారణకు ఆదేశించిన ఉపకులపతి



ఈనాడు, హైదరాబాద్, కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలకు అనుమతులిస్తున్న జేఎన్టీయూ అధికారులు తాము నిర్వహిస్తున్న డ్యూయల్ డిగ్రీ కోర్సులకు (ఐదేళ్ల ఎంటెక్) మాత్రం అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) నుంచి అనుమతులు తీసుకోలేదు. పైగా ఈ తతంగం పన్నెండేళ్లుగా కొనసాగిస్తుండటం గమనార్హం. వాస్తవానికి డ్యూయల్ డిగ్రీ ఎంటెక్‌లో మెకానికల్ కోర్సుకు మాత్రమే ఏఐసీటీఈ అనుమతివ్వగా జేఎన్టీయూ అధికారులు... సివిల్, ఈఈఈ, ఈసీఈ, సీఎస్ఈ కోర్సులను సైతం నిర్వహిస్తున్నారు. ఐదేళ్ల డ్యూయల్ డిగ్రీ కోర్సులకు ఎలాంటి ఆదరణ ఉందో చెప్పాలంటూ ఇటీవల వర్సిటీ ఉపకులపతి టి. కిషన్‌కుమార్‌రెడ్డి ఆయా విభాగాల ఆచార్యులను ఆరా తీయడంతో అసలు విషయం వెల్లడైంది. "ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేసి, నివేదిక ఇవ్వండి. ఏఐసీటీఈకి ఇద్దరు ఉన్నతాధికారులు వెళ్లి విషయం వివరించి, అనుమతులు తీసుకోండి. వారు అంగీకరించకుంటే కోర్సులను నిర్వహించాలో... వద్దో... చర్చించి, నిర్ణయం తీసుకోండి" అని ఉపకులపతి ఆదేశించారు. దాంతో సంబంధిత ఐదు విభాగాల అధిపతులతో ప్రిన్సిపల్ నరసింహారెడ్డి సమావేశమై లోటుపాట్లను తెలుసుకున్నారు. మెకానికల్ తప్ప మిగిలిన నాలుగు కోర్సులను బోధించేందుకు ఆచార్యులు లేనట్లు గుర్తించారు. ఒప్పంద సహాయ ఆచార్యులున్నా వారు విద్యార్థి, ఆచార్యుల నిష్పత్తి అంశంలో లెక్కలోకి రారని గుర్తించారు. ఇప్పటివరకు డ్యూయల్ డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులకు జేఎన్టీయూ ధ్రువపత్రం ఇస్తుండడంతో ఇతర వర్సిటీలు అభ్యంతరాలు చెప్పడం లేదని, విదేశాలకు వెళ్తున్నవారికి అభ్యంతరాలు ఎదురు కాలేదని ఆచార్యులు తెలిపారు. ఇదే విషయమై జేఎన్టీయూ ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా... కోర్సుల నిర్వహణ నిజమేనని, మరోసారి విభాగాధిపతులతో సమావేశమై, అన్ని అంశాలతో వీసీకి నివేదిక అందిస్తామన్నారు.

## మెకానికల్ కోర్సుతో ప్రారంభం

ఇంజినీరింగ్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులు బీటెక్ ప్లస్ ఎంటెక్‌ను ఆరేళ్లలో కాకుండా ఐదేళ్లలోనే పూర్తి చేసేందుకు డ్యూయల్ డిగ్రీ కోర్సును తీసుకురావాలని జేఎన్టీయూ అధికారులు పదిహేడేళ్ల క్రితం నిర్ణయించారు. ఈమేరకు 2008లో ఎంటెక్ మెకానికల్ కోర్సును ప్రవేశపెడుతూ ప్రకటన జారీచేశారు. అయితే ఏఐసీటీఈ అనుమతి నిరాకరించింది. ఐఐటీ తరహాలో కోర్సులుంటాయని జేఎన్టీయూ అధికారులు వివరించగా ఒక కళాశాలకు ఒక్క కోర్సుకే అనుమతిచ్చింది. దీంతో అదే ఏడాది ఎంటెక్ మెకానికల్ డ్యూయల్ డిగ్రీ కోర్సును ప్రారంభించారు. మూడున్నరేళ్లపాటు బీటెక్, ఏడాదిన్నరపాటు ఎంటెక్ తరగతులను బోధించడం మొదలుపెట్టారు. ఈ కోర్సులో చేరడానికి విద్యార్థులు ఆసక్తి ప్రదర్శించడంతో సివిల్, ఈఈఈ, సీఎస్‌సీ, ఈసీఈ డ్యూయల్ డిగ్రీ కోర్సులను సైతం ప్రవేశపెట్టారు. తొలుత ఒక్కో విభాగంలో 30 మందిని చేర్చుకున్నారు. మూడేళ్ల తర్వాత నుంచి 60 మందికి ప్రవేశాలు కల్పిస్తున్నారు.

ఈనాడు గురువారం మే 15, 2025

# డ్యూయల్ డిగ్రీ కోర్సుల అనుమతికి యత్నం: జేఎన్‌టీయూ

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ డ్యూయల్ డిగ్రీ కోర్సుల(ఐడీపీ) అనుమతి కోసం అధ్యాపకులను దిల్లీకి పంపాలని అధికారులు నిర్ణయించారు. బుధవారం 'అనుమతుల్లేకుండా డ్యూయల్ డిగ్రీ కోర్సులు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వర్సిటీ అధికారులు స్పందించారు. మెకానికల్, సివిల్, ఈసీఈ, ఈఈఈ, సీఎస్‌ఈ కోర్సులకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్(ఐడీపీ)ను 2008లో ప్రారంభించారు. ఒక కళాశాలకు ఒక అనుమతి నిబంధన ప్రకారం మెకానికల్ కోర్సుకు మాత్రమే ఏఐసీటీఈ నుంచి అనుమతి ఉంది. మిగతా నాలుగు కోర్సులను అనుమతి లేకుండానే నిర్వహిస్తున్నారు. దీనిపై వీసీ ప్రొ.టి.కిషన్‌కుమార్‌రెడ్డి ఇటీవల నివేదిక కోరారు. ఆయా విభాగాల అధిపతులు నివేదిక రూపొందించారు. అందులో సీఎస్‌ఈ, ఈసీఈ, మెకానికల్ కోర్సులు కొనసాగించాలని.. సివిల్, ఈఈఈ కోర్సులు తొలగించాలని అభిప్రాయాలు వచ్చాయని ప్రిన్సిపల్ నరసింహారెడ్డి చెప్పారు. అధ్యాపకులను దిల్లీకి పంపి ఏఐసీటీఈ అధికారులతో మాట్లాడి నాలుగు కోర్సులకు అనుమతి పొందాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

గురువారం । 15 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు 'దోస్త్'

**తెలంగాణలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం ● టీజీ దోస్త్ 2025 నోటిఫికేషన్ విడుదల ● మూడు విడతల్లో కౌన్సెలింగ్**

తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు 'డిగ్రీ ఆన్‌లైన్ సేవలు, తెలంగాణ' (దోస్త్-2025) నోటిఫికేషన్ విడుదలైంది. దీనిద్వారా రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు అందించే డిగ్రీ కోర్సుల్లో సీట్లను సింగిల్ విండో విధానంలో భర్తీ చేస్తారు. చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్)తో సెమిస్టర్ విధానం, నూతన సిలబస్, సబ్జెక్టులను ఎంచుకునేందుకు బకెట్ విధానం, టెక్నాలజీ సబ్జెక్టులను ప్రవేశం పెట్టడం తదితరాల ద్వారా కొన్నేళ్లుగా రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల రూపురేఖలను మార్చే ప్రయత్నం జరుగుతోంది. ఈ నేపథ్యంలో.. దోస్త్-2025 ద్వారా ప్రవేశాలు లభించే కోర్సులు, యూనివర్సిటీలు, కౌన్సెలింగ్ ప్రక్రియ, రిజిస్ట్రేషన్ విధానం తదితర వివరాలు..

## కోర్సులు ఇవే..

దోస్త్ ద్వారా బీఏ, బీఎస్సీ లైఫ్ సైన్సెస్, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్, బీకామ్, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీఎస్‌డబ్ల్యూ(బ్యాచిలర్ ఆఫ్ సోషల్ వర్క్), బీ ఒకేషనల్, రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి అందించే పాలిటెక్నిక్ కాలేజీల్లోని డి.ఫార్మసీ(డిప్లొమా ఇన్ ఫార్మసీ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్(నిథమ్) అందించే డిప్లొమా ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆయా డిగ్రీ కోర్సుల వ్యవధి మూడేళ్లుగా ఉంది. అదేవిధంగా నాలుగేళ్ల హానర్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

## ప్రవేశం కల్పించే విశ్వవిద్యాలయాలు

6 ప్రధాన యూనివర్సిటీలకు సంబంధించిన దాదాపు వెయ్యి కాలేజీల్లో వివిధ విభాగాల్లో 4 వందలకుపైగా యూజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ హైదరాబాద్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర సాంకేతికవిద్యా మరియు శిక్షణ మండలి(టీఎస్-బీటీఈటీ),నిథమ్‌ల్లో టీజీదోస్త్-2025 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

## బకెట్ విధానం

ఆయా డిగ్రీ కోర్సు(చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్)లకు సంబంధించిన విభిన్న సబ్జెక్టులను నాలుగు గ్రూప్‌లు(బకెట్1, బకెట్2, బకెట్ 3, బకెట్ 4)గా విభజించారు. ఉదాహరణకు బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. బకెట్1లో మ్యాథమెటిక్స్; బకెట్ 2లో ఫిజిక్స్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్; బకెట్ 3లో కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, జియాలజీ; బకెట్ 4లో నెట్‌వర్క్ అండ్ హార్డ్‌వేర్, జాగ్రఫీ, ఎకనామిక్స్, కంప్యూటర్ సైన్స్ ఉన్నాయి. ప్రతి బకెట్‌నుంచి ఒక కోర్సును ఎంచుకోవాల్సి ఉంటుంది. ఇదే విధానం బీఏ, బీఎస్సీ లైఫ్‌సైన్సెస్‌కు కూడా ఉంది. ఇలా ఆయా కోర్సుల్లో చేరిన విద్యార్థులు తమ ఆసక్తి మేరకు ఒక్కో బకెట్ నుంచి ఒక్కో సబ్జెక్టు చొప్పున ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.

## స్పష్టత ముఖ్యం

దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు ముందుగా తమకు ఇష్టమైన కోర్సులు, చేరాలనుకుంటున్న కాలేజీలపై కసరత్తు చేయాలి. తమ ఆసక్తులు, జాబ్ మార్కెట్‌లో ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలు, కెరీర్ స్కోప్‌ను పరిగణనలోకి తీసుకొని వెబ్ ఆప్షన్లు ఇవ్వడం మేలు చేస్తుంది.

## రిజిస్ట్రేషన్ ఇలా..

- దోస్త్ ప్రవేశ ప్రక్రియ ఎంతో సులభం. విద్యార్థులు స్వయంగా ఆన్‌లైన్ విధానంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు.
- ప్రవేశ ప్రక్రియ ప్రారంభించేందుకు దోస్త్ వెబ్‌సైట్‌లో క్యాండిడేట్ ప్రీ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవాలి. ఇందుకోసం విద్యార్థి ఇంటర్ హాల్ టికెట్ నంబర్, డేట్ ఆఫ్ బర్త్, మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ తదితర వివరాలు నమోదు చేయాలి.
- ఇలా ప్రీ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వారికి దోస్త్ ఐడీ లభిస్తుంది. ఈ దోస్త్ ఐడీ పొందిన తర్వాత దరఖాస్తు ఫీజు చెల్లించి పిన్ పొందాలి. ఈ పిన్‌ను ప్రవేశ ప్రక్రియ ముగిసే వరకూ భద్రంగా ఉంచుకోవాలి. దోస్త్ యాప్‌లో రిజిస్ట్రేషన్ ద్వారా కూడా ఐడీని పొందే అవకాశముంది.
- దోస్త్ ఐడీ, పిన్‌ను పొందిన తర్వాత వీటిని ఉపయోగించి తదుపరి దశల కోసం లాగిన్ అయి.. ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంను నింపాలి. దరఖాస్తులో అవసరమైన అన్ని వివరాలు నింపాలి. ఒకసారి డేటా సబ్మిట్ చేసిన తర్వాత దాన్ని మార్చడానికి వీలుండదు.
- దరఖాస్తు ఫారం పూర్తిచేసి.. సబ్మిట్ చేసిన తర్వాత విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నింపాలి. తమకు ఇష్టమైన కోర్సులు, కళాశాలల ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేయాలి. సీటు కేటాయింపు విద్యార్థి ఇచ్చిన ఈ ప్రాధాన్యతల ఆధారంగానే జరుగుతుంది. కాబట్టి ప్రతి ప్రాధాన్యతను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి.

## సీటు కేటాయింపు, సెల్ఫ్ రిపోర్టింగ్

- వెబ్ ఆప్షన్లు పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రమే సీటు కేటాయింపు చేస్తారు.
- ఇందుకోసం విద్యార్థి మెరిట్‌తోపాటు రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకుంటారు.
- లభించిన సీటుతో విద్యార్థి సంతృప్తి చెందితే ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ (ధ్రువీకరణ) చేసి సంబంధిత ఫీజు చెల్లించాలి.
- పొందిన సీటుతో సంతృప్తి చెందని వారు రిజర్వేషన్ ఫీజు చెల్లించి.. రెండవ, మూడవ విడత కౌన్సెలింగ్‌ల్లో మెరుగైన సీటు కోసం వెబ్ ఆప్షన్ల ప్రక్రియలో పాల్గొనవచ్చు.

### తుది ధ్రువీకరణ

ఏ దశలోనైనా సీటు పొందిన విద్యార్థులు 24.06.2025 నుంచి 28.06.2025లోపు తమకు కేటాయించిన కళాశాలకు వ్యక్తిగతంగా హాజరై, అవసరమైన సర్టిఫికెట్లు సమర్పించి ఫీజు చెల్లించాలి. అప్పుడే సీటు అధికారికంగా లభించినట్లవుతుంది. లేకుంటే సీటు రద్దు అవుతుంది.

### అవసరమైన సర్టిఫికెట్లు

రిజర్వేషన్ ద్వారా సీటు పొందాలనుకుంటే.. తెలంగాణ ప్రభుత్వం మీ సేవా కేంద్రం ద్వారా జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలి. అదేవిధంగా 01.04.2025 తర్వాత జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.

**తరగతుల ప్రారంభం: 30.06.2025**

పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://dost.cgg.gov.in

### మూడు విడతల దోస్త్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఇలా...

- ఫేజ్ 1 రిజిస్ట్రేషన్ : 03.05.2025 నుంచి 21.05.2025
- ఫేజ్ 1 వెబ్ ఆప్షన్లు : 10.05.2025 నుంచి 22.05.2025
- ఫేజ్ 1 సీట్ అలాట్‌మెంట్ : 29.05.2025
- ఫేజ్ 1 ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ : 30.05.2025 నుంచి 06.06.2025

- ఫేజ్ 2 రిజిస్ట్రేషన్ : 30.05.2025 నుంచి 08.06.2025
- ఫేజ్ 2 వెబ్ ఆప్షన్లు : 30.05.2025 నుంచి 09.06.2025
- ఫేజ్ 2 సీట్ అలాట్‌మెంట్ : 13.06.2025
- ఫేజ్ 2 ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ : 13.06.2025 నుంచి 18.06.2025

- ఫేజ్ 3 రిజిస్ట్రేషన్ : 13.06.2025 నుంచి 19.06.2025
- ఫేజ్ 3 వెబ్ ఆప్షన్లు : 13.06.2025 నుంచి 19.06.2025
- ఫేజ్ 3 సీట్ అలాట్‌మెంట్ : 23.06.2025
- ఫేజ్ 3 ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ : 23.06.2025 నుంచి 28.06.2025

గురువారం । 15 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

రౌండప్ సాక్షి

# దోస్త్ నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వలేం

## ఎస్సీ వర్గీకరణపై కౌంటర్ వేయాలని సర్కార్‌కు హైకోర్టు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణపై స్పష్టత లేనందున డిగ్రీ సీట్ల భర్తీ కోసం నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలన్న విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చింది. అడ్మిషన్ల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఎస్సీ వర్గీకరణపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 10కి వాయిదా వేసింది. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను సవాల్ చేస్తూ హైకోర్టులో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా వన్ మ్యాన్ కమిషన్ ఇచ్చిన గణాంకాల మేరకు ఉప కులాల వర్గీకరణ చేశారని, తాజా లెక్కలను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ప్రస్తుత ఎస్సీ కులాల గణాంకాల మేరకు వర్గీకరణ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పుల్ల కార్తీక్, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జరగలేదన్నారు. గత నెల పిటిషన్ దాఖలు చేయగా, కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదని చెప్పారు. ఇటీవల విడుదలైన దోస్త్ నోటిఫికేషన్‌లో చట్టబద్ధంగా ఎస్సీ రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం లేనందున, సీట్ల భర్తీని నిలిపివేయాలని కోరారు. చట్టాలను సవాల్ చేసినప్పుడు కోర్టులు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం సాధ్యం కాదని అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదించారు. అడ్మిషన్ల ప్రక్రియ యూనివర్సిటీ పరిధిలో ఉంటుందని, విద్యా సంవత్సరం ప్రకారం సీట్ల భర్తీ కొనసాగుతుందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. దోస్త్‌లో జోక్యం చేసుకునేందుకు నిరాకరిస్తూ, విచారణ వాయిదా వేసింది.

ఈనాడు మంగళవారం మే 20, 2025

# విద్యార్థులు లేరు అధ్యాపకులు రారు

## ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, ఫార్మసీ కళాశాలల్లో దుస్థితి

- రాష్ట్ర ఉన్నత విద్యామండలి తనిఖీల్లో వెలుగులోకి..

ఈనాడు, హైదరాబాద్: ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్యను అందించే పలు కళాశాలలను మండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇటికాల పురుషోత్తం ఇటీవల తనిఖీ చేశారు. రెండు రోజులపాటు ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, ఫార్మసీ కళాశాలలను స్వయంగా పరిశీలించారు. కళాశాలల్లో గుర్తించిన లోపాలపై నివేదికను ఆయన కొద్ది రోజుల క్రితం ఛైర్మన్‌కు సమర్పించారు. విశ్వవిద్యాలయాలు సైతం తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించి..

...మిగతా 3లో

రాష్ట్రంలోని పలు ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, ఫార్మసీ కళాశాలలు కేవలం పేరుకు మాత్రమే ఉన్నాయి. తరగతులు జరగడం లేదు.. హాజరు రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేదు. కొన్ని చోట్ల తరగతి గదులకు తాళం తీసిన దాఖలాలే లేక దుమ్ముతో నిండిపోయాయి. అవసరమైనంత మంది అధ్యాపకులు లేరు. మరికొన్ని చోట్ల ఉన్నా విశ్వవిద్యాలయాల ద్వారా ఆమోదం పొందలేదు.. బోధనాసిబ్బంది హాజరు రిజిస్టర్లు మచ్చుకైనా కనిపించలేదు..

– రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారుల తనిఖీల్లో వెలుగుచూసిన వాస్తవాలివి.

# విద్యార్థులు లేరు అధ్యాపకులు రారు

(మొదటి పేజీ తరువాయి)

అనుబంధ గుర్తింపు ఇస్తున్నాయని ఆయన నివేదికలో పేర్కొన్నారు. నిబంధనలు పాటించని సంస్థలకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని.. మళ్లీ తనిఖీలు నిర్వహించాలని, అధ్యాపక నియామకాలు, మౌలిక వసతుల నియమావళిని కఠినంగా అమలు చేయాలని, నకిలీ పత్రాలు సమర్పించిన సంస్థలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని నివేదికలో సిఫార్సు చేశారు.

### తాళాలు తీయని గదులు..

■ కీసర ప్రాంతంలోని ఓ ఎంబీఏ కళాశాలను తనిఖీ చేసేందుకు వెళ్లగా. . తరగతి గదులన్నింటికీ తాళం వేసి ఉంది. గదులు దుమ్ముతో నిండిపోయి ఉండటాన్ని చూస్తే విద్యార్థులు రావడం లేదని స్పష్టమైంది. అదే ప్రాంతంలోని ఇంజినీరింగ్ కళాశాలలో నడిచే ఎంబీఏ తరగతులను తనిఖీ చేయగా. . నిబంధనల ప్రకారం నడుస్తున్నట్లు గుర్తించారు. విద్యార్థులు సైతం తరగతులకు వచ్చారని నివేదికలో పేర్కొన్నారు.

■ కీసర ప్రాంతంలోని బీఈడీ కళాశాలకు సైతం తాళం వేసి కనిపించింది. తనిఖీకి సంబంధించి ముందుగానే సమాచారం అందడంతో ఆ సంస్థ ఛైర్మన్ గేటు వద్ద వేచిచూస్తూ ఉన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు లేరని ప్రశ్నించగా సమాధానం లేదు. సిబ్బంది హాజరు రిజిస్టర్ గురించి అడిగితే మరో విద్యాసంస్థలో ఉందని సమాధానమిచ్చారు. అక్కడ ప్రిన్సిపాల్‌తోపాటు ఏడుగురికి ఏడుగురు అధ్యాపకులు లేరు. అదే సంస్థకు చెందిన మరో కళాశాలకు వెళ్లి పరిశీలిస్తే అక్కడా హాజరు రిజిస్టర్ లేదు.

■ ఘట్‌కేసర్ ప్రాంతంలోని ఓ ఎంబీఏ-ఎంసీఏ కళాశాల బోధనా సిబ్బందికి సంబంధించి ప్రామాణిక పత్రాలను సమర్పించలేదని గుర్తించారు. సహాయ ఆచార్యులు 20 మందికి 11 మందే ఉన్నారు. ముగ్గురు ఆచార్యులు ఉండాల్సినచోట ఒక్కరే ఉన్నారు.

■ హైదరాబాద్ కుషాయిగూడలోని ఓ ఎంబీఏ-ఎంసీఏ కళాశాలలో ప్రిన్సిపాల్, ఒక ఆచార్యుడు, నలుగురు సహ ఆచార్యులు కొరత ఉంది. 24 మంది సహాయ ఆచార్యులు ఉండాల్సిన చోట కేవలం ఎనిమిది మందే ఉన్నారు.

■ ఘట్‌కేసర్ ప్రాంతంలోని ఓ ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లుగా అధ్యాపకులు లేరు. ప్రిన్సిపాల్ లేరు. 12 మంది ఆచార్యులకు నలుగురే ఉన్నారు. అధ్యాపకుల హాజరు వివరాలు అందజేయలేకపోయారు. రికార్డులకు సంబంధించి లోపాలు ఉన్నాయని గుర్తించారు.

### ఇవీ గుర్తించిన మరికొన్ని లోపాలు..

■ కళాశాలల్లో ఆచార్యులు, సహ ఆచార్యులు, సహాయ ఆచార్యులు కావాల్సినంత మంది లేరు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులను నియమించినా వర్సిటీలతో ర్యాటిఫికేషన్ చేయించలేదు.

■ హాజరు రిజిస్టర్లను నిర్వహించడం లేదు. కొన్ని సంస్థలు అధ్యాపకులకు సంబంధించి తప్పుడు రికార్డులతో అనుమతులు తెచ్చుకున్నాయి.

■ సెమినార్ హాళ్లు, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్స్ వంటి కీలక మౌలిక వసతులు లేని పరిస్థితుల్లోనే కొన్ని విద్యాసంస్థలు నడుస్తున్నాయి.

# డిగ్రీలో ఈ సారి 124 క్రెడిట్లే!

ఈనాడు, హైదరాబాద్: మూడేళ్ల డిగ్రీ కోర్సుకు ఈ సారి 124 క్రెడిట్లు మాత్రమే కేటాయించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయానికి వచ్చింది. ఇప్పటివరకు 150 క్రెడిట్లు ఉండగా..వాటిని కుదించనున్నారు. దీంతో విద్యార్థులకు కొంత సిలబస్ భారం తగ్గుతుందని, టెక్నాలజీ, వ్యాల్యూ యాడెడ్ కోర్సులకు పెద్దపీట వేయనున్నట్లు తెలిసింది. మేజర్ కోర్సులకు 60 క్రెడిట్లు ఉండగా..దాన్ని 56కు తగ్గించనున్నారు. ఆంగ్లం సబ్జెక్టుకు 20 క్రెడిట్లకు బదులు 12కు, తెలుగు, హిందీ తదితర ద్వితీయ భాషా సబ్జెక్టులకు 20 నుంచి 12కు తగ్గనున్నాయి. ఇప్పటివరకు డిగ్రీ మూడో ఏడాదిలో కూడా భాషా సబ్జెక్టులు చదవాల్సి ఉండగా.. ఈసారి నుంచి చివరి సంవత్సరంలో అవి ఉండవు. వచ్చే కొత్త విద్యా సంవత్సరం(2025-26)నుంచి డిగ్రీ ప్రథమ సంవత్సరంతో కొత్త సిలబస్ మొదలవుతుందని, దానిపై వర్సిటీల బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ల అభిప్రాయాలను తీసుకున్నామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు.

### ఐఐటీ మద్రాస్‌లో కొత్తగా రెండు బీటెక్ కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఐఐటీ మద్రాస్ కొత్తగా రెండు బీటెక్ కోర్సులను ప్రవేశపెట్టనుంది. బీటెక్ కంప్యూటేషనల్ ఇంజినీరింగ్ అండ్ మెకానిక్స్ (సీఈఎం), బీటెక్ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ బయోమెడికల్ ఇంజినీరింగ్ అనే రెండు కోర్సులను అందుబాటులోకి తేనుంది. ఒక్కో దాంట్లో 40 సీట్లుంటాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించిన వారు జోసా కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు పొందొచ్చు.

### 'ఎంపీహెచ్ఏ' పరీక్ష ఫలితాల విడుదల

మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం ఎంపీహెచ్ఏ(ఫిమేల్) పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. 1931 పోస్టులకు 20,600 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని తెలిపింది. బోర్డు వెబ్‌సైట్‌లో మార్కుల జాబితా అందుబాటులో ఉందని, మార్కులు సరిచూసుకోవాలని సూచించింది. పది రోజుల్లోనే 732 ఫార్మసిస్ట్ (గ్రేడ్-2), 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల ఫలితాలను సైతం బోర్డు విడుదల చేసింది.

ప్రభాత
వెలుగు
మంగళవా[ర]
20.05.2[025]
www.v6ve[lugu.com]

# డిగ్రీలో క్రెడిట్స్ తగ్గుతున్నయ్

- మూడేండ్లలో 150 నుంచి 124కు కుదింపు
- సిలబస్ కూడా తగ్గించనున్న వర్సిటీలు
- లాంగ్వేజెస్‌లోనే క్రెడిట్స్‌కు భారీ కోత
- ఈ ఏడాది డిగ్రీ ఫస్టియర్‌లో కొత్త క్రెడిట్స్ విధానం అమలు



**యూజీసీ ఆదేశాలతోనే..**

యూజీసీ ఆదేశాల మేరకు కొత్త క్రెడిట్స్ విధానాన్ని అమలు చేయబోతున్నాం. గతంలో 150 క్రెడిట్స్ ఉంటే.. దానిని 124 నుంచి 130కి కుదించబోతున్నాం. కొత్తగా చేరే డిగ్రీ ఫస్టియర్ స్టూడెంట్లకు నూతన క్రెడిట్స్ విధానం అమలు కాబోతుంది. సిలబస్ కూడా తగ్గించబోతున్నాం. కొత్త విధానంలో కోర్ సబ్జెక్టులకు ప్రయారిటీ ఇచ్చాం.

- బాలకిష్టారెడ్డి, టీజీసీహెచ్ఈ చైర్మన్

**హైదరాబాద్, వెలుగు:** వచ్చే కొత్త విద్యాసంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్స్ సంఖ్యను తగ్గించేందుకు తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) నిర్ణయించింది. ప్రస్తుతం 150 క్రెడిట్స్ ఉన్న సిస్టమ్‌ను 124కు కుదించనున్నారు. ఈ మార్పుల్లో భాగంగా సిలబస్‌లోనూ కొన్ని మార్పులు చేయనున్నారు. ప్రధానంగా లాంగ్వేజీ సబ్జెక్టుల్లో క్రిడిట్స్‌ను తగ్గిస్తున్నారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. దేశవ్యాప్తంగా మూడు, నాలుగేండ్ల యూజీ కోర్సుల్లో మార్పుల కోసం 'కరికులమ్ అండ్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ ఫర్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్'ను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇటీవల రిలీజ్ చేసింది. దీన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని ఆదేశించింది. యూజీసీ ఆదేశాలకు అనుగుణంగా టీజీసీహెచ్ఈ ఈ కొత్త క్రెడిట్స్ విధానానికి శ్రీకారం చుట్టింది. 2019-20 విద్యాసంవత్సరం నుంచి మూడేండ్ల డిగ్రీ కోర్సులు బీఏ, బీకామ్, బీఎస్సీలో 150 క్రెడిట్స్ ఉండగా, దాన్ని వచ్చే కొత్తసంవత్సరం నుంచి 124కు తగ్గించాలని నిర్ణయించారు. దీనికోసం టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో వివిధ సబ్జెక్టు నిపుణులు, పలు వర్సిటీల బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీఓఎస్) ప్రతినిధులు, వర్సిటీ రిజిస్ట్రార్లతో సమావేశాలు నిర్వహించింది. వారి నుంచి తీసుకున్న సలహాలు, సూచనలకు అనుగుణంగా పలు సబ్జెక్టుల్లో క్రెడిట్స్‌పై నిర్ణయం తీసుకున్నారు.

**తొలి రెండేండ్లే లాంగ్వేజీ సబ్జెక్టులు..**

డిగ్రీలో ఆరు సెమిస్టర్లకు గాను రెండు కోర్ సబ్జెక్టులకు 60 క్రెడిట్స్ కొనసాగించనున్నారు. ప్రతి సెమిస్టర్‌కు ఐదు క్రెడిట్స్ ఉంటాయి. మైనర్ కోర్సులో 22 క్రెడిట్స్, ఫస్ట్ లాంగ్వేజీ, సెకండ్ లాంగ్వేజీల్లో 12 చొప్పున క్రెడిట్స్ పెట్టనున్నారు. అయితే, గతంలో లాంగ్వేజీలకు 20 క్రెడిట్స్ చొప్పున ఉండగా, దానిని 12కు కుదించారు. గతంలో మూడేండ్ల పాటు లాంగ్వేజీ సబ్జెక్టులు ఉండగా, వచ్చే ఏడాది నుంచి తొలి రెండేండ్లు మాత్రమే ఉంటాయి. చివరి ఏడాది మల్టీ డిసిప్లినరీ కోర్సులు (ఎండీసీ), వాల్యు యాడెడ్ కోర్సు (వీఏసీ)లు పెట్టారు. ఇక నుంచి ఐదు, ఆరు సెమిస్టర్లలో ఇంటర్న్‌షిప్‌లు కొనసాగించనున్నారు. ఒక్కో ఇంటర్న్‌షిప్‌కు రెండు క్రెడిట్స్ ఇవ్వనున్నారు. వీటితో పాటు నాన్ సీజీపీఏ కేటగిరీలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, సమ్మర్ ఇంటర్న్‌షిప్‌లకు క్రెడిట్స్ ఇవ్వనున్నారు. క్రెడిట్స్ విధానానికి అనుగుణంగా సిలబస్‌నూ తగ్గించనున్నారు.

# దోస్త్‌కు 64 వేల మంది రిజిస్ట్రేషన్

**రేపటితో ముగియనున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియ**



**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిదానంగా సాగుతోంది. సోమవారం వరకు 64 వేల మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇందులో 53 వేల మంది పేమెంట్స్ చేయగా, 43 వేల మంది మాత్రమే అప్లై చేసుకున్నారు. ఈనెల 3న ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు 21తో ముగియనున్నది. మరోవైపు, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కూడా ఈనెల 10న ప్రారంభం కాగా, ఇప్పటికీ 32 వేల మంది ఆప్షన్స్ ఇచ్చుకున్నారు. 22వ తేదీతో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కూడా ముగియనుండగా, 29న ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్మెంట్ కానున్నది. చివరి రెండు మూడ్రోజుల్లో దరఖాస్తులు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ
మంగళవారం 20, మే 2025

# డిగ్రీ సిలబస్‌లో సమూల మార్పులు

**● క్రెడిట్లను 150 నుంచి 124కు పరిమితం చేయాలని నిర్ణయం ● త్వరలో వర్సిటీ బిఒఎస్‌లతో భేటీ**

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో డిగ్రీ సిలబస్, క్రెడిట్ విధానంలో సమూలంగా మార్పులు తీసుకురావాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. మూస పద్ధతికి స్వస్తి చెప్పి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించాలని భావిస్తోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించే విధంగా డిగ్రీ సిలబస్‌ను రూపొందించడంతోపాటు ఆచరణాత్మక విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఉండేలా విధానంపై ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి కసరత్తు చేస్తున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పు చేర్పులు చేస్తూ ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా సిలబస్‌ను రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించడం,అనంతరం ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా పరీక్షల విధానంలో మార్పులు చేయాలని భావిస్తున్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) నిబంధనలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులతోపాటు క్రెడిట్ విధానంలో మార్పులను తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని యూనివర్సిటీల పరిధిలో డిగ్రీలో బి.ఎస్‌సి, బి.కాం, బి.ఎ కోర్సుల్లో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.



### డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్లకు కోత

డిగ్రీ కో ర్సుల క్రెడిట్లకు ఉన్నత విద్యామండలి కోత పెట్టనుంది. ఇప్పటివరకు బిఎస్‌సి, బి.కాం, బి.ఎ కోర్సుల్లో 150 క్రెడిట్లు ఉండగా వీటిని 124కు పరిమితం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇదే అంశంపై సబ్జెక్టు నిపుణులు, యూనివర్సిటీ విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్(బిఒఎస్) చైర్మన్లతో ఉన్నత విద్యామండలి త్వరలోనే సంప్రదింపులు జరిపి క్రె డిట్ విధానంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నా రు. డిగ్రీ కోర్సుల్లో లాంగ్వేజ్‌లతో పాటు ప్రధాన సబ్జెక్టులకు క్రెడిట్లు తగ్గించనున్నారు. కోర్ కోర్సుల కు 60 క్రెడిట్లు ఉండగా, వాటిని 156కు, ఇంగ్లీష్‌తో పాటు సెకండ్ లాంగ్వేజ్‌కు 20 చొప్పున క్రెడిట్లు ఉండగా, వాటిని 12కు పరిమితం చేయాలని ప్రతిపాదించారు. ఇంటర్న్‌షిప్‌కు 4 క్రెడిట్లు, వాల్యూ ఆడెడ్ కోర్సు(విఎసి) 4 క్రెడిట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి అన్ని వర్సిటీల్లో కామన్ క్రెడిట్ విధానాన్ని అమలు చేసేందుకు ఉన్నత విద్యామండలి చర్యలు చేపడుతోంది.

### సిలబస్‌లో సమూల మార్పులు

రాష్ట్రంలో ఆరేళ్ల తర్వాత డిగ్రీ కోర్సులను సిలబస్‌ను సమీక్షించి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఉన్నత విద్యామండలి మార్పులు చేస్తోంది. ఇంజినీరింగ్‌లో విశ్వవిద్యాలయాలు మూడేళ్లకోసారి సిలబస్ మారుతుండగా, సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో సిలబస్ ఏ మాత్రం మార్పులు చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలో ఏటా ఇంజినీరింగ్‌లో దాదాపు లక్ష మంది ప్రవేశాలు పొందుతుండగా... బి.ఎ, బి.కాం, బిఎస్‌సితో పాటు ఇతర డిగ్రీ కోర్సుల్లో 2 లక్షల మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. అటానమస్ కాలేజీలకు 20 నుంచి 30 శాతం సిలబస్ మార్చుకునే అవకాశం ఉండడంతో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. మిగిలినచోట్ల దాదాపు ఆరేళ్ల క్రితం నిర్ణయించిందే సిలబస్‌గా ఉంది. ప్రస్తుతం నైపుణ్యం ఉన్న విద్యార్థులకే ఉద్యోగావకాశాలు దక్కుతున్న నేపథ్యంలో ప్రస్తుత అవసరాలను అనుగుణంగా సిలబస్‌ను రూపొందించారు. ఈ అంశంపై ఆయా యూనివర్సిటీ విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్(బిఒఎస్) చైర్మన్లతో ఉన్నత విద్యామండలి త్వరలో సమావేశం నిర్వహించి డిగ్రీ సిలబస్ మార్పుపై నిర్ణయం తీసుకోనున్నారు.

### కొనసాగుతున్న డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ

రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) నోటిఫికేషన్ విడుదల కాగా, ప్రస్తుతం రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఈనెల 21 వరకు రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉన్నది. ఈనెల 29న తొలి విడత డిగ్రీ సీట్లు కేటాయించనున్నారు.

### జూన్ 16 నుంచి తొలి సెమిస్టర్ తరగతులు

రాష్ట్రంలో డిగ్రీ తరగతులు జూన్ 16 నుంచి ప్రారంభం కానున్నాయి. డిగ్రీలోని ఆరు సెమిస్టర్ల షెడ్యూళ్లను ఉన్నత విద్యామండలి ఇప్పటికే నిర్ణయించింది. తొలి సెమిస్టర్ తరగతులు జూన్ 16 నుంచి, పరీక్షలు నవంబరు 6 నుంచి మొదలవుతాయి. మూడు, ఐదు సెమిస్టర్ల తరగతులు జూన్ 2 నుంచి, రెండు, నాలుగు, ఆరు సెమిస్టర్ల తరగతులు నవంబరు 20 నుంచి ప్రారంభమవుతాయి.

నవతెలంగాణ
మంగళవారం 20 మే 2025

# తగ్గనున్న డిగ్రీ సిలబస్!

## 150 నుంచి 125 క్రెడిట్లకు కుదింపు

- వర్సిటీల బీవోఎస్, రిజిస్ట్రార్ల అభిప్రాయాలు సేకరణ
- త్వరలో వీసీలతో ఉన్నత విద్యామండలి సమావేశం
- యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా కసరత్తు
- వచ్చే విద్యాసంవత్సరంలో అమలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలో 2025-26 విద్యాసంవత్సరంలో డిగ్రీ సిలబస్‌లో మార్పులు చేయాలని ఉన్నత విద్యామండలి కసరత్తు ప్రారంభించింది. అయితే విద్యార్థులపై భారం ఉండకుండా సిలబస్ తగ్గే అవకాశమున్నది. ఈ దిశగా ఉన్నత విద్యామండలి చర్యలు చేపడుతున్నది. ఇప్పటి వరకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం (సీబీసీఎస్)లో భాగంగా డిగ్రీ విద్యార్థులకు 150 క్రెడిట్లు ఉన్నాయి. గతనెల 29న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. దాని ప్రకారం మూడేండ్ల డిగ్రీ కోర్సుకైతే కనీసం 120 క్రెడిట్లు, నాలుగేండ్ల కోర్సుకైతే 160 క్రెడిట్లు ఉండాలి. యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా క్రెడిట్లను కుదించే పనిలో ఉన్నత విద్యామండలి నిమగ్నమైంది, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సీఎఫ్)లో భాగంగా 125 నుంచి 130 క్రెడిట్లు ఉండేలా సిలబస్‌ను రూపకల్పన చేస్తున్నది. ఇప్పటికే ముసాయిదా క్రెడిట్ విధానాన్ని తయారు చేసింది. దీనిపై విశ్వవిద్యాలయాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) చైర్మెన్లు, రిజిస్ట్రార్లతో ఉన్నత విద్యామండలి సంప్రదింపులు జరుపుతున్నది. ఆన్‌లైన్‌లో వారి అభిప్రాయాలను సేకరించింది. త్వరలోనే విశ్వవిద్యాలయాల ఉపకులపతుల (వీసీ) సమావేశం నిర్వహించి క్రెడిట్లపై తుది నిర్ణయం తీసుకునే అవకాశమున్నది.

### 4 సెమిస్టర్లకే భాషాసబ్జెక్టుల పరీక్షలు

భాషా సబ్జెక్టులకు సంబంధించి ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం తెలుగు, ఇంగ్లీష్‌తోపాటు ఇతర మాధ్యమాలకు సంబంధించి ఆరు సెమిస్టర్లకు పరీక్షలు జరుగుతున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి నాలుగు సెమిస్టర్ల పరీక్షలే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. 2024-25 విద్యాసంవత్సరం వరకు తెలుగు సబ్జెక్టుకు 20 క్రెడిట్లు ఉంటే వచ్చే విద్యాసంవత్సరంలో 12 క్రెడిట్లకు తగ్గించే అవకాశమున్నది. ఇంగ్లీష్‌కు సంబంధించి 20 క్రెడిట్ల నుంచి 16 క్రెడిట్లకు కుదించనున్నారు. డిసిప్లిన్ స్పెసిఫిక్ ఎలెక్టివ్ (డీఎస్ఈ)కి సంబంధించి ఇప్పటి వరకు 30 క్రెడిట్లు కొనసాగుతున్నాయి. అవి 22 క్రెడిట్లకు తగ్గే అవకాశమున్నది. అయితే మారుస్తున్న డిగ్రీ సిలబస్‌లో 20 శాతం వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, పరిశోధనకు సంబంధించిన అంశాలుండేలా చర్యలు తీసుకుంటున్నారు. మార్పు చేసిన సిలబస్‌ను వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి తెస్తామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి తనను కలిసిన విలేకర్లతో చెప్పారు. విద్యార్థులే కేంద్రంగా డిగ్రీ విద్యలో సంస్కరణలను తెస్తున్నామని వివరించారు. పరిశ్రమలు, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఉపాధి అవకాశాలను పెంచేలా సిలబస్‌ను రూపకల్పన చేస్తున్నామని అన్నారు.

వార్త, హైదరాబాద్, మంగళవారం 20, మె 2025

# దోస్త్‌లో 63,305 మంది రిజిస్ట్రేషన్

## 42,934 మంది దరఖాస్తులు అప్‌లోడ్

## 30 నుంచి జూన్ 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025లో సోమవారం సాయంత్రం వరకు 42,934 మంది దరఖాస్తు చేసుకున్నారు. దోస్త్‌లో ఇప్పటి వరకు 63,305 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో 53,161 మంది పేమెంట్ చేశారు. వారిలో తమ పూర్తి వివరాలతో 42,934 మంది దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. ఇప్పటి వరకు 31,577 మంది తమకు ఏ కాలేజీలో సీటు కావాలని కోరుతూ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రేపటి(బుధవారం-మే 21) వరకు మొదటి విడతలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 22 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 29న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 30 నుంచి జూన్ 6 వరకు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని దోస్త్ అధికారులు ఇప్పటికే షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 1066 కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉండగా.. ఈ ఏడాది అదికాస్త 1057 కాలేజీల్లో 4,57,724 సీట్లకు పెరిగింది. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1057 డిగ్రీ కాలేజీలు ఉండగా.. వాటిలో 143 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. విద్యార్థి ఫోన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్‌తో ఫోన్ నంబర్ లింకు కాకుంటే తల్లి లేదా తండ్రి ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి టీ యాప్ ఫోలియో మొబైల్ యాప్ ద్వారా ఫోటో అథెంటికేషన్‌ను చేసుకోవడానికి వీలవుతుంది. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తోపాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా చూడవచ్చు. రెండో విడత రిజిస్ట్రేషన (రూ.400తో) మే 30 నుంచి జూన్ 8వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు మే 30 నుంచి జూన్ 9 వరకు.. జూన్ 13న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 13 నుంచి జూన్ 18 వరకు చేయాల్సి ఉంటుంది. ఇక మూడో విడత రిజిస్ట్రేషన్ (రూ.400తో) జూన్ 13 నుంచి జూన్ 19 వరకు అవకాశం కల్పించగా.. జూన్ 13 నుంచి జూన్ 19 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. వారికి సీట్ల కేటాయింపు జూన్ 23న చేయనున్నారు. సీటు పొందిన వారు జూన్ 23 నుంచి జూన్ 28 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జూన్ 30 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభించడానికి అధికారులు అకడమిక్ క్యాలెండర్‌ను సిద్ధం చేశారు.

# పక్కా భవనం లేని ఉన్నత విద్యామండలి

## ఏళ్లుగా అద్దె భవనంలోనే కొనసాగుతున్న వైనం




అద్దె భవనంలో కొనసాగుతున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయం

గన్‌పార్క్, మే 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (రాష్ట్ర ఉన్నత విద్యామండలి) ఏళ్లు గడుస్తున్నా పక్కా భవనానికి నోచుకోవడం లేదు. 1988లో స్థాపించిన విద్యామండలి మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన భవనంలో అద్దె ప్రాతిపదికన కొనసాగుతున్నది. అయితే, గత ఐదు నెలలుగా నిధుల కొరతతో విద్యామండలి అద్దెను చెల్లించలేదని తెలుస్తోంది. స్వరాష్ట్రంలోనూ సొంత భవనం ఏర్పాటుకు ప్రభుత్వాలు తగిన స్థలం, నిధులు కేటాయించలేక పోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. ఎన్నికల వేళ ప్రభుత్వ రంగ సంస్థలను బాగు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇకనైనా సర్కారు చొరవ తీసుకుని తగిన నిధులు కేటాయించి ఉన్నత విద్యామండలికి అన్ని వసతులను సమకూర్చాలని మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఎన్నో ఉన్నత విద్యాసంస్థలకు ప్రాతినిథ్యం

ఉన్నత విద్యామండలి పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా 175 ఇంజినీరింగ్ కళాశాలలు, 212 బీఈడీ, 25 ఎల్ఎల్‌బీ, 240 ఎంబీఏ, 56 ఎంసీఏ, 190 బీఫార్మసీ, 80 ఎంఫార్మసీ, 20 ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆర్కిటెక్చర్, 110ఎంటెక్, 1,050 డిగ్రీ కళాశాలలు, 12 ప్రైవేట్ యూనిర్సిటీలు ఉన్నత విద్యామండలి పరిధిలో కొనసాగుతున్నాయి.

### ఎంఏయూడీకి విన్నవించినా స్పందన కరువు

గత నాలుగు నెలల క్రితం హాకా భవన్ సమీపంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్‌కు చెందిన హెర్మిటేజ్ మూడోఫ్లోర్‌ను తమకు కేటాయించాలని ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇంత వరకు ఎలాంటి స్పందన లేదు.

నమస్తే తెలంగాణ | బుధవారం 21 మే 2025
WEDNESDAY, MAY 21, 2025

# దేశానికే ఆదర్శంగా దోస్త్

- ఆన్‌లైన్ పోర్టల్‌తో డిగ్రీ కోర్సులకు కొత్త కళ
- ఒక్క క్లిక్‌తో రాష్ట్రంలో ఎక్కడైనా అడ్మిషన్
- కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ
- ఈనెల 20న మొదటి విడత సీట్ల కేటాయింపు
- ఐదు రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఆన్‌లైన్ విధానం

### యాజమాన్యం వారీగా సీట్లు

| యాజమాన్యం | కాలేజీలు | సీట్లు |
|---|---|---|
| ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు | 124 | 50,100 |
| ప్రభుత్వ అటానమస్ | 29 | 32,460 |
| ఎయిడెడ్ | 27 | 11,310 |
| ప్రైవేట్ | 714 | 2,85,750 |
| గురుకులాలు | 79 | 23,654 |

హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ): డిగ్రీలో కోర్సుల్లో చేరాలంటే గతంలో ఒక విద్యార్థి మూడు, నాలుగు కాలేజీలకు తిరిగి దరఖాస్తు చేసుకోవడం. ముందుగా కాలేజీలకెళ్లడం, దరఖాస్తులు కొనుగోలుచేయడం, జిరాక్స్ కాపీలను జతపర్చడం జరిగేది. మొదటి లిస్ట్, రెండు, మూడో డు లిస్ట్ తర్వాత స్పాట్ సెలెక్షన్స్.. ఇలా ప్రతీసారి కాలేజీకి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ కష్టాలకు చెక్‌పెడుతూ.. వన్ స్టాప్ సొల్యూషన్స్ చూపిస్తోంది డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్లాట్‌ఫాం. రాష్ట్రంలోని అన్ని వర్సిటీలు, అన్ని డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ ప్రవేశాల కోసం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వ్యవస్థ ఇది. ఒకే ఒక్క బటన్‌తో ఇంట్లో నుంచే దరఖాస్తు చేసుకోవడం, సీట్లు పొందడం వంటి ప్రత్యేకతలు దీని సొంతం. అన్నింటిని ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి రాష్ట్రంలోని ఎక్కడి విద్యార్థి అయినా ఎక్కడైనా చదువుకునే అద్భుత అవకాశాన్ని దోస్త్ కల్పించింది. విప్లవాత్మక మార్పుగా ప్రవేశపెట్టిన దోస్త్ 2025 అడ్మిషన్ల నోటిఫికేషన్ ఇటీవలే విడుదలయ్యింది. ఈసారి మూడు విడుతల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలో మొత్తంగా 1,057 డిగ్రీ కాలేజీలుండగా 4,57,724 సీట్లున్నాయి.

### ప్రభుత్వ కాలేజీల్లో పెరుగుతున్న విద్యార్థులు..

దోస్త్ ఆన్‌లైన్ ప్రవేశాల కారణంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో సీట్లు పెరుగుతున్నాయి. 2018లో అటానమస్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కేవలం 28వేల మంది మాత్రమే చేరగా, 2024కు వచ్చేసరికి 50,477 మంది విద్యార్థులు చేరారు. తాజాగా ఏర్పడ్డ చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలోని సీట్లను సైతం దోస్త్ ద్వారానే భర్తీచేస్తున్నారు. మొదటి విడుత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ బుధవారంతో ముగియనుంది. ఈనెల 29న మొదటి విడుత సీట్లను కేటాయిస్తారు. అయితే కామర్స్ కోర్సు పట్లనే అత్యధికంగా విద్యార్థులు ఆసక్తిచూపిస్తున్నారు.

### సెల్ఫీతో దరఖాస్తు..

సులభంగా దరఖాస్తుచేయడం, విద్యార్థులు ఎక్కడికీ వెళ్లకుండా ఇంట్లో నుంచే మొబైల్ ద్వారా దరఖాస్తు చేసేందుకు దోస్త్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతున్నారు. కేవలం సెల్ఫీ తీసి ఫొటోను దోస్త్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తే విద్యార్థి వివరాలు ప్రత్యక్షమయ్యేలా సాంకేతిక ఏర్పాట్లు చేశారు. ఇంటర్‌బోర్డు ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ సేవలను వినియోగించుకోవచ్చు. టీయాప్ ఫొలియో రియల్ టైం ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా విద్యార్థి వివరాలు ప్రత్యక్షమవుతాయి. ఇదేకాకుండా ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్, తల్లిదండ్రుల మొబైల్ నెంబర్, మీసేవా కేంద్రాల ద్వారా సైతం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

### 2020-21 నుంచి బకెట్ సిస్టం..

దోస్త్‌లో భాగంగా 2020-21 సంవత్సరం నుంచి బకెట్ సిస్టంను ప్రవేశపెట్టారు. దీంతో కోర్సుల స్వరూపమే మారిపోయింది. దీంతో ఇదివరకు బీఎస్సీ బాటనీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్ వంటి సబ్జెక్టులు చదివినవారు.. కొత్తగా సైకాలజీ చదివే అవకాశం వచ్చింది. అంతేకాకుండా గణితం, స్టాటిస్టిక్స్ విద్యార్థులు ఎకనామిక్స్‌ను చదవొచ్చు. ఇలా వినూత్న కాంబినేషన్లు బకెట్ సిస్టం ద్వారా అందుబాటులోకి వచ్చాయి. ఈ విధానంలో ఒక్క బేగంపేట మహిళా కాలేజీలో 56రకాల కాంబినేషన్లు అందుబాటులోకి వచ్చాయి. సిటీ కాలేజీలోను 50కి పైగా సబ్జెక్టు కాంబినేషన్లు అందుబాటులో ఉన్నాయి.

### మారనున్న సిలబస్..

రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల సిలబస్ మారనుంది. ఇప్పుడున్న సిలబస్‌లో 10-15శాతం సిలబస్‌ను మార్చనున్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ అన్న తేడాల్లేకుండా అన్ని కోర్సుల సిలబస్‌ను మార్చేందుకు కసరత్తు జరుగుతోంది. ముఖ్యంగా స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగాల కల్పన, పరిశ్రమలతో అనుసంధానం, ఇంటర్న్‌షిప్‌లు వంటి వాటిని ప్రాధాన్యతాంశాలుగా తీసుకుంటున్నారు. ఈ ఏడాది 28 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అప్రెంటిస్‌షిప్ ఎంబీడెడ్ డిగ్రీ కోర్సులను ప్రవేశపెడుతున్నారు. బీకాం బీఎఫ్ఎస్ఐ, బీకాం ఈకామర్స్ ఆపరేషన్స్, బీకాం రిటైల్ ఆపరేషన్స్, బీఎస్సీ టూరిజం హాస్పిటాలిటీ, బీఎస్సీ డిజిటల్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, బీఎస్సీ మార్కెటింగ్ అండ్ సేల్స్, బీఎస్సీ ఫార్మాస్యూటికల్ మ్యాన్యుఫాక్చరింగ్ అండ్ క్వాలిటీ, బీబీఏ కంటెంట్ అండ్ క్రియేటివ్ రైటింగ్ కోర్సులను ఈ 28 డిగ్రీ కాలేజీల్లో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కోర్సులన్ని పరిశ్రమ ఆధారితమైనవే. ఈ కోర్సుల్లో చేరిన వారు సంబంధిత పరిశ్రమల్లో అప్రెంటిస్‌పిష్ చేయాల్సి ఉంటుంది.

### దోస్త్ బాటలో ఐదు రాష్ట్రాలు..

తెలంగాణలో అమలు చేస్తున్న దోస్త్ ప్రయోగం యావత్తు దేశాన్ని ఆకర్షిస్తున్నది. ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ తరహా ఆన్‌లైన్ ప్రవేశాలను అమలుచేస్తుండగా, మరికొన్ని రాష్ట్రాలు సైతం ముందుకొస్తున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు దోస్త్ తరహాలోనే అడ్మిషన్లు చేపడుతున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు తెలంగాణలోని దోస్త్‌ను అధ్యయనం చేస్తున్నాయి. కాగా ఈ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

## దోస్త్ ప్రత్యేకతలు..

- కాలేజీలు ఎక్కడున్నాయో ముందుగానే విద్యార్థులు తెలుసుకునేందుకు వీలుగా కాలేజీల జీపీఎస్ మ్యాపింగ్‌ను దోస్త్ వెబ్‌సైట్‌తో అనుసంధానించారు. దీని ద్వారా దూరంగా ఉన్న కాలేజీలను ముందుగానే తెలుసుకోవచ్చు. న్యాక్ గుర్తింపు గల కాలేజీల వివరాలను సైతం వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.
- దోస్త్ సంబంధిత వివరాల కోసం దోస్త్ యూట్యూబ్‌చానల్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో దోస్త్ ఖాతాను సంప్రదించవచ్చు. ఇటీవలే దోస్త్ యాప్‌ను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారు.
- డిగ్రీ ప్రవేశాల్లో ఈడబ్ల్యూఎస్ కోటాను అమలుచేస్తున్నారు. ఈ కోటా ద్వారా డిగ్రీ కోర్సుల్లోని సీట్లను 10శాతం సూపర్‌న్యూమరీ కోటా పెంచారు.
- సీబీఎస్ఈ, సాంకేతిక విద్యామండలి, ఓపెన్ స్కూల్ నుంచి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ సంవత్సరం సర్టిఫికెట్ల పరిశీలనను ఆన్‌లైన్‌లో చేయించుకోవచ్చు. గతంలో మాన్యువల్‌గా పరిశీలన చేపట్టగా ఇప్పుడు ఆన్‌లైన్‌లోకి మార్చారు.
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. కేవలం ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పిస్తే సరిపోతుంది.

బుధవారం । 21 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# బీటెక్‌లో ప్రమోషన్‌కు 20 క్రెడిట్స్..!

## త్వరలో అన్ని వర్సిటీలకు ఒకే విధానం

- సెకెండియర్‌లో ఫస్టియర్ బ్యాక్‌లాగ్స్ లేకుండా చూసుకోవాలి
- అధికారుల నివేదికకు కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం.. ఈ ఏడాది నుంచే అమల్లోకి వచ్చే అవకాశం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఏకీకృత ప్రమోషన్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. కనీసం 20 క్రెడిట్స్ ఉంటే ప్రమోట్ చేయనున్నారు. సాంకేతిక విద్య అధికారులతో కూడిన కమిటీ ఈ మేరకు తాజాగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీన్ని కేబినెట్ ఉప కమిటీ ఆమోదించినట్టు, 2025–26 విద్యా సంవత్సరం నుంచే ఇది అమల్లోకి రానుందని విశ్వసనీయంగా తెలిసింది. కొన్ని రోజుల క్రితం అన్ని విశ్వవిద్యాలయాల వీసీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏకీకృత విధానం అమలుపై ఇందులో ఏకాభిప్రాయం కుదిరింది. ఇంజనీరింగ్‌లో ఒక ఏడాది తర్వాత మరో ఏడాదికి వెళ్లేందుకు (ప్రమోట్ అయ్యేందుకు) ఒక్కో యూనివర్సిటీలో ఒక్కో విధానం ఉంది. దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వర్సిటీల అధికారులు చెబుతున్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కొంతమంది సభ్యులు సైతం ఈ అంశం సభ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం.. ఏకీకృత విధానం అమలుపై అధికారుల నుంచి నివేదిక కోరింది. ప్రస్తుతం హైదరాబాద్ జేఎన్‌టీయూహెచ్‌లో అనుసరిస్తున్న విధానాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని వర్సిటీల ఉపకులపతులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉస్మానియా, మహాత్మాగాంధీ, జేఎన్‌టీయూహెచ్, కాకతీయ యూనివర్సిటీల పరిధుల్లో ఇంజనీరింగ్ విద్య కొనసాగుతోంది.

### ఒక్కో చోట ఒక్కో విధానం

ఉస్మానియా, మహాత్మాగాంధీ వర్సిటీల్లో బీటెక్ మొదటి ఏడాది నుంచి రెండో ఏడాదికి వెళ్లాలంటే విద్యార్థి ఫస్టియర్‌లో 50 శాతం క్రెడిట్స్ సాధించాలి. కానీ జేఎన్‌టీయూహెచ్, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో 25 శాతం క్రెడిట్స్ పొందితే సరిపోతుంది. ఆ తదుపరి సంవత్సరాల్లో ప్రమోట్ కావాలన్నా ఒక్కో వర్సిటీలో ఒక్కో క్రెడిట్ విధానం ఉంది. ఒక్కో సెమిస్టర్‌కు 20 చొప్పున ఏడాదికి 40 క్రెడిట్స్, నాలుగేళ్ళకు కలిపి మొత్తం 160 క్రెడిట్స్ ఉంటాయి. ఒక్కో వర్సిటీకి ఒక్కో విభిన్నమైన సిలబస్ ఉండటం వల్ల కూడా క్రెడిట్ విధానంలో తేడా ఉంటోంది. సిలబస్, పీరియడ్స్‌ను బట్టి 3 లేదా 4 చొప్పున క్రెడిట్స్ ఉంటాయి. జేఎన్‌టీయూహెచ్‌లో ఫస్టియర్ ఇంజనీరింగ్‌లో ఐదు థియరీ సబ్జెక్టులు, 3 ల్యాబ్‌లు ఉంటాయి. ఒక సబ్జెక్టు పాసయితే దానికి సంబంధించిన క్రెడిట్స్ విద్యార్థి ఖాతాలో పడతాయి. అయితే ఎక్కడ తేలికగా ప్రమోట్ అవుతారో ఆ యూనివర్సిటీలను విద్యార్థులు ఎంచుకుంటున్నారు. జేఎన్‌టీయూహెచ్ కన్నా ఉస్మానియా యూనివర్సిటీలో ప్రమోట్ కావడం కష్టమని విద్యార్థులు భావిస్తున్నారు.

### 20 క్రెడిట్స్ ఉంటే ప్రమోట్

ప్రస్తుతం కనీసం 20 క్రెడిట్స్ ఉంటే తర్వాత సంవత్సరానికి ప్రమోట్ చేసే విధానంతెచ్చే యోచనలో ఉన్నారు. అంటే ఏటా ఆ ఏడాదికి సంబంధించిన సగం క్రెడిట్స్ విద్యార్థి సాధించాల్సి ఉంటుంది. దీంతోపాటే క్రెడిట్స్ విధానాన్ని మార్చాలని భావిస్తున్నారు. తొలి ఏడాది ఇంజనీరింగ్‌లో చేరిన విద్యార్థికి రెండో సంవత్సరంలో సబ్జెక్టుపై కాస్త అవగాహన ఉంటుంది. కాబట్టి రెండో సంవత్సరంలో ఫస్టియర్ బ్యాక్‌లాగ్స్ లేకుండా చూసుకోవాలి. మూడో సంవత్సరం నుంచి 40% క్రెడిట్స్ సాధించాలి. ఇక ఆఖరి ఏడాదిలో పూర్తి క్రెడిట్స్ పొంది ఉండాలనే విధానం ఖరారు చేసినట్టు సమాచారం. నాలుగు వర్సిటీల అధికారులు ఇప్పటికే ఈ విధానంపై కసరత్తు పూర్తి చేశారు. త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. విద్యాశాఖ అంగీకారం పొందాక దీన్ని అమల్లోకి తెస్తారని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

మన తెలంగాణ
బుధవారం 21, మే 2025

# నేటితో ముగియనున్న దోస్త్ రిజిస్ట్రేషన్ గడువు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలలో భాగంగా మొదటి దోస్త్ రిజిస్ట్రేషన్ గడువు బుధవారం(మే 21)తో ముగియనున్నది. ఈనెల 22 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించగా,ఈనెల 29వ తేదీన మొదటి విడత డిగ్రీ సీట్లు కేటాయించనున్నారు. రాష్ట్రంలో దోస్త్ పరిధిలో 1025 డిగ్రీ కాలేజీల్లో 4,57,724 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

గురువారం । 22 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఉన్న బోధకులకే 'కొత్త' శిక్షణ

**ఆధునిక కోర్సులకు ఫ్యాకల్టీ కొరత**

**ఇప్పటికిప్పుడు అర్హులు దొరకని పరిస్థితి**

**ఉన్నవారికే శిక్షణ ఇవ్వాలని ఏఐసీటీఈ సూచన**

**ఐఐటీ, ఎన్ఐటీలతో సమన్వయం**

**సాఫ్ట్‌వేర్ నిపుణులతోనూ వీకెండ్ క్లాసులు**

**రాష్ట్రాలకు ఏఐసీటీఈ మార్గదర్శకాలు**

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ ఎమర్జింగ్ కోర్సుల బోధనకు ఆధునిక మెళకువలు అవసరమని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) సూచించింది. ప్రస్తుతం ఉన్న ఫ్యాకల్టీకే శిక్షణ ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చని తెలిపింది. ఈ మేరకు పలు మార్గదర్శకాలను జారీచేసింది. ఇంజనీరింగ్‌లో కొన్నేళ్లుగా కోర్ గ్రూపుల కన్నా కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్ వంటి బ్రాంచీలకు డిమాండ్ ఎక్కువైంది. అయితే, ఈ కోర్సుల బోధనకు సరైన ఫ్యాకల్టీ ఉండటం లేదనే విమర్శలు పెరుగుతున్నాయి. ఇవి కొత్తగా వచ్చిన కోర్సులు కావడంతో ఇందులో మాస్టర్స్ డిగ్రీ చేసినవారు ఉండటం లేదు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ బోధించే వారితోనే కొత్త కోర్సులూ చెప్పిస్తున్నారు. ఇంకో మూడేళ్లపాటు ఇదే పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న బోధకులకే శిక్షణ ఇచ్చి కొత్త కోర్సులు చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని ఏఐసీటీఈ సూచించింది.

## శిక్షణ తప్పనిసరి

రాష్ట్రంలో 1.16 లక్షల ఇంజనీరింగ్ సీట్లు ఉంటే, ఇందులో సగానికిపైగా కంప్యూటర్ సైన్స్ కోర్సులే ఉన్నాయి. సీఎస్ఈ కోర్ కాకుండా ఏఐ, ఏఐఎంఎల్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి సీట్లు 15 వేల వరకు ఉన్నాయి. ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక నిపుణుడైన బోధకుడు ఉండాలి. దీంతో ఫ్యాకల్టీ



కొరత ఏర్పడింది. వాస్తవానికి కొత్త కోర్సులకు అదనంగా ఆరు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. ఇందులో కూడా బేసిక్ చాప్టర్లు సీఎస్ఈ కోర్సులో ఉన్నవే. అదనపు చాప్టర్లు కొత్తగా వస్తున్న ఏఐ, డేటా అనాలిసిస్, సైబర్ లాంగ్వేజ్ సిస్టమ్‌కు సంబంధించినవి. ఐఐటీలు, ఎన్ఐటీల్లో కొత్త కోర్సుల తోపాటు, ఆధునిక సాంకేతికతపై ఎప్పటికప్పుడు అంతర్జాతీయ సంస్థలతో ఓరియంటేషన్ నిర్వహిస్తున్నారు. దీంతో అక్కడి ఫ్యాకల్టీ అప్‌డేట్ అయ్యింది. రాష్ట్ర ఇంజనీరింగ్ కాలేజీల్లో సీఎస్ఈతోపాటు ఎలక్ట్రానిక్స్ బోధిస్తున్న అధ్యాపకులను ఎన్ఐటీ, ఐఐటీల్లో కొంతకాలం శిక్షణకు పంపడం లేదా ఆన్‌లైన్ శిక్షణ ఇప్పించాలని ఏఐసీటీఈ సూచించింది.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతోనూ శిక్షణ

ఇంజనీరింగ్ నేపథ్యం ఉన్న ఐటీ ఉద్యోగులు కంపెనీల శిక్షణతో వృత్తిపరమైన ఉన్నతి పొందుతున్నారు. నాలుగేళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులకు సబ్జెక్టుపై మంచి అవగాహన ఉంటోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఐటీ ఉద్యోగులతో ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకులకు శిక్షణ ఇప్పించాలని ఏఐసీటీఈ సూచించింది. ఐటీ ఉద్యోగులకు సాధారణంగా శని, ఆదివారాల్లో సెలవులు ఉంటాయి. ఈ రెండు రోజులు అధ్యాపకులకు క్లాసులు నిర్వహించవచ్చని తెలిపింది. దీంతోపాటు ఆన్‌లైన్‌లో నిర్వహించే ఏఐ కోర్సుల ద్వారా కూడా ఫ్యాకల్టీని అప్‌గ్రేడ్ చేయవచ్చని పేర్కొంది. ఇలా శిక్షణ పొందిన ఫ్యాకల్టీకి ప్రతి సంవత్సరం ఏఐసీటీఈ నేతృత్వంలో పరీక్ష నిర్వహించే ఆలోచనపై కూడా కసరత్తు జరుగుతోంది. దీంతో అధ్యాపకుడు ఆయా రంగంలో నిష్ణాతుడన్న ధ్రువీకరణ జరుగుతుంది. ఫ్యాకల్టీ లేని కారణంగా సీట్ల పెంపు ఆపేకన్నా, ఉన్నవారిని మెరుగుపర్చుకోవడం సులభమన్న విధానాన్ని ఏఐసీటీఈ రాష్ట్రాల ముందు ఉంచింది.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 23, మే 2025

# ముగిసిన దోస్త్ వెబ్ఆప్షన్ల ప్రక్రియ

## 89,572 మంది రిజిస్ట్రేషన్..72,543 మంది దరఖాస్తులు అప్‌లోడ్

### 30 నుంచి రూ. 400తో రెండో విడత రిజిస్ట్రేషన్ ప్రారంభం

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025లో వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి గురు వారం(మే22)తో గడువు ముగిసింది. బుధవారం(మే 21)తోనే రిజిస్ట్రేషన్‌కి అవకాశం ముగియగా.. గురువారంతో వెబ్ ఆప్షన్ల గడువు కూడా ముగిసింది. ఈ నెల 30 నుంచి రూ. 400తో రెండో విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. గురువారం సాయంత్రం వరకు దోస్త్‌లో 89,572 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో 80,701 మంది పేమెంట్ చేశారని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. ఫీజు చెల్లించిన వారిలో తమ పూర్తి వివరాలతో 72,543 మంది దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. ఇప్పటి వరకు 63,613 మంది తమకు ఏ కాలేజీలో సీటు కావాలో కోరుతూ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 29న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 30 నుంచి జూన్ 6 వరకు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని దోస్త్ అధికారులు ఇప్పటికే షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 1066 కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉండగా.. ఈ ఏడాది అదికాస్త 1057 కాలేజీలు ఉండగా.. అందులో 143 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. మొత్తం కాలేజీల్లో 4,57,724 సీట్లు అందుబాటులో ఉన్నాయి. రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) మే 30 నుంచి జూన్ 8వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు మే 30 నుంచి జూన్ 9 వరకు.. జూన్ 13న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 13 నుంచి జూన్ 18 వరకు చేయాల్సి ఉంటుంది.

ఆంధ్రప్రభ శుక్రవారం 23 - 5 - 2025

# దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం వేగంగా దోస్త్ కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. దీనికోసం మొదటి విడత రిజిస్ట్రేషన్లు గురువారంతో పూర్తయ్యాయి. ఈ ప్రక్రియ మే 3 న ప్రారంభమై 21 తో ముగిసింది. ఈ ప్రవేశాలకు మొత్తం 89,572 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 80,701 మంది అభ్యర్థులు తమ దరఖాస్తు ఫీజు చెల్లించారు. వీరిలో 72,543 మంది ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ నెల 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్ల ప్రక్రియ పూరవటంతో ఇప్పటి వరకు 63,613 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లన్ చేసుకున్నారు.

ఈ నెల 29న మొదటి విడత సీట్ల కేటాయింపు జరగనుంది. దీనిలో కళాశాలల్లో సీటు పొందిన విద్యార్థులు మే 30 నుంచి జూన్ 6 మధ్యలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇందులో దాదాపు 17 వేల మంది ఇంకా వెబ్ ఆప్షన్లు చేసుకోలేదు వారికి ఉన్నత విద్యామండలి అవకాశం కల్పించనుందా వేచిచూడాలి.

మన తెలంగాణ
శుక్రవారం 23, మే 2025

# ముగిసిన దోస్త్ వెబ్ ఆప్షన్లు..

- 29న సీట్ల కేటాయింపు

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలలో భాగంగా మొదటి దోస్త్ వెబ్ ఆప్షన్ల గడువు గురువారం ముగిసింది. మొదటి విడతలో దోస్త్ కౌన్సెలింగ్‌లో భాగంగా 89,572 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 80,701 మంది ఫీజు చెల్లించారు. గురువారం సాయంత్రం వరకు 63,613 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. ఈనెల 29వ తేదీన మొదటి విడత డిగ్రీ సీట్లు కేటాయించనున్నారు. రాష్ట్రంలో దోస్త్ పరిధిలో 1025 డిగ్రీ కాలేజీల్లో 4,57,724 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

FRIDAY 23 MAY 2025 | THE HANS INDIA | HYDERABAD

# TGCHE to ink MoU with NASSCOM today on skill training

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) and the NASSCOM / IT-ITeS Sector Skills Council will sign a Memorandum of Understanding (MoU) for skill development initiatives in emerging technologies.

The TGCHE said on Thursday that it will ink the MoU on Friday. The objective of this MoU is to implement training programs aimed at upgrading relevant skills in emerging technologies for students and faculty from universities, colleges, and institutions under the aegis of TGCHE. Prof V Balakista Reddy, Chairman, TGCHE; Prof E Purushotham, Vice-Chairman-I; Prof SK Mahmood, Vice-Chairman II; along with the Vice-Chancellors of Osmania University, Kakatiya University, Mahatma Gandhi University, JNTU Hyderabad, and RGUKT will participate on behalf of TGCHE with the representatives from the NASSCOM / IT-ITeS Sector Skills Council.

నవతెలంగాణ శుక్రవారం 23 మే 2025

### దోస్త్‌కు 63,613 మంది

# వెబ్‌ఆప్షన్ల నమోదు

## ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు 89,572 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాల కిష్టారెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారిలో 80,701 మంది ఫీజు చెల్లించారనీ, 72,543 మంది దరఖాస్తులను నింపారని వివరించారు. 63,613 మంది విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని పేర్కొన్నారు. గురువారంతో వెబ్‌ఆప్షన్ల నమోదు గడువు ముగిసిందని తెలిపారు. ఈనెల 29వ తేదీన తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.




# TGCHE signs MoU with NASSCOM's IT-ITeS Sector Skills Council

- **IT Minister Sridhar Babu reiterates CM's vision to empower every graduate with industry-relevant skills**
- **NASSCOM will facilitate the upskilling of one lakh learners annually over next three years in Telangana**

HANS NEWS SERVICE
HYDERABAD

MINISTER for IT, D Sridhar Babu emphasised the crucial role of the Government of Telangana in the growth and development of the Information Technology and Communications (IT&C) sector.

During an event on Friday marking the signing of a Memorandum of Understanding (MoU) between the Telangana Council of Higher Education (TGCHE) and NASSCOM's IT-ITeS Sector Skills Council, he reiterated the Chief Minister's vision to empower every graduate with industry-relevant skills.

He praised the collaborative efforts of TGCHE and NASSCOM in advancing this important mission. He highlighted the transformation of ITIs into Advanced Training Centres (ATCs), which will ensure job placement for all students. He further aimed to establish Hyderabad as the skilled capital of India.

Additionally, he stressed the significance of industry-academia collaboration by focusing on imparting skills that meet market demand and providing suitable industry internships for students in Telangana.

Dr Abhilasha Gaur, CEO of the IT-ITeS Sector Skills Council, NASSCOM, highlighted the substantial contributions made by NASSCOM for the development of the IT industry in India. She also outlined various initiatives by the IT-ITeS Sector Skills Council aimed at strengthening skill development across the sector.

Prof V Balakista Reddy, Chairman of TGCHE, showcased recent initiatives to align higher education with industry demands. He elaborated on comprehensive curriculum reforms at the undergraduate level, ensuring that all students are exposed to technology-driven courses in emerging domains such as Digital Marketing, Cyber-security, Fintech, Artificial Intelligence, and Sustainable Sciences. These transformative changes aim to significantly enhance the employability and industry readiness of graduates in Telangana.

The collaboration will offer micro-learning content, foundation and deep-skilling courses (both free and paid), and a specialised offline course in "Embedded Software Development and Testing" to build essential digital capabilities. NASSCOM will facilitate the upskilling of one lakh learners annually over the next three years in Telangana.

TGCHE will encourage universities and colleges to develop internal talent pools by motivating students to complete certifications that align academic learning with industry demands. Completion certificates will be awarded to eligible learners upon successful course completion.

Certified learners will be linked to potential employers via the Skill Sector Council (SSC) NASSCOM's Talent Connect- an employment-enabling platform- that supports their transition from learning to earning.

THE NEW INDIAN EXPRESS
HYDERABAD
HYDERABAD SATURDAY 24.05.2025

EXPRESS READ

## TGCHE, NASSCOM ink MoU to upskill 1L learners

Hyderabad: The Telangana Council of Higher Education (TGCHE) signed an MoU with the National Association of Software and Service Companies (NASSCOM)/IT-ITeS Sector Skills Council on Friday. The MoU was signed in the presence of IT Minister D. Sridhar Babu. The objective of the MoU is to implement training programmes aimed at upgrading relevant skills in emerging technologies for engineering and non-engineering students and faculty from universities, colleges, and institutions under TGCHE. It also aims to offer micro-learning content, foundation and deep-skilling courses, and a specialised offline course in "Embedded Software Development and Testing" to build critical digital capability.

నవతెలంగాణ శనివారం 24 మే 2025

# నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

## ఎడ్యుకేషన్ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం హైదరాబాద్‌లో టీవీ9, క్యాబ్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ విద్యా,వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. దాన్ని తిరిగి గాడిలో పెట్టి అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని వివరించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తూనే ప్రయివేటు విద్యాసంస్థలను ఏర్పాటును ప్రోత్సహించామన్నారు. రాష్ట్రంలో ఏటా 2.5 లక్షల మంది విద్యార్థులు పట్టా తీసుకుంటున్నారని అన్నారు. వారిలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం ఉండడం లేదని చెప్పారు. వారికి నైపుణ్యం అందించడం కోసమే స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించామనీ, అందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లోనూ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, ప్రయివేటు విద్యాసంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శనివారం । 24 । మే । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# డిగ్రీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

## మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా బోధన ప్రణాళిక

- ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
- ఎమర్జింగ్ స్కిల్స్‌పై నాస్కామ్–ఉన్నత విద్యామండలి మధ్య ఎంఓయూ




ఎంఓయూ పత్రాలు చూపుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, నాస్కామ్ సీఈఓ అభిలాషా గౌర్, బాలకిష్టారెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ పూర్తి చేసిన ప్రతీ విద్యార్థి ఉపాధి పొందేలా నైపుణ్య శిక్షణ ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఓ విజన్ ఉందన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా నైపుణ్య శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. రాష్ట్రాన్ని ఐటీ నైపుణ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉన్నత విద్యలో ఎమర్జింగ్ టెక్నాలజీలకు సంబంధించిన నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు వీలుగా నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీలు (నాస్కామ్), రాష్ట్ర ఉన్నత విద్యామండలి మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నాస్కామ్ సీఈవో డాక్టర్ అభిలాషా గౌర్, మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉన్నతవిద్య బోధన ప్రణాళికలో మార్పులు అవసరమని.. ఆ దిశగా కసరత్తు జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని 250 కాలేజీల్లో డిగ్రీలు తీసుకున్న ప్రతి విద్యార్థి సైతం ఉపాధి పొందేలా నైపుణ్యంతో కూడిన బోధన ఉండాలన్నారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కేంద్రాలుగా మార్చి 100 శాతం ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**ఉన్నత విద్యలో గుణాత్మక మార్పు: ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి**

నాస్కామ్ తోడ్పాటుతో చేపట్టిన నైపుణ్య శిక్షణ ఉన్నత విద్యలో గుణాత్మక మార్పు తెస్తుందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఆకాంక్షించారు. డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, ఏఐ వంటి ఎమర్జింగ్ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతుందన్నారు. ఇప్పటికే బోధన ప్రణాళికలో మార్పులకు శ్రీకారం చుట్టామని.. అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నత విద్యను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. పారిశ్రామిక భాగస్వామ్యంతో అత్యున్నత నైపుణ్యాన్ని విద్యార్థులకు అందించడమే ఎంఓయూ ముఖ్య ఉద్దేశమన్నారు.

**ఎమర్జింగ్ స్కిల్ ఎంతో అవసరం: డాక్టర్ అభిలాష గౌర్**

ఎమర్జింగ్ కోర్సులు చేస్తున్న విద్యార్థులకు మార్కెట్ అవసరాలకు తగ్గట్లుగా నైపుణ్యం ఎంతో అవసరమని నాస్కామ్ సీఈవో డాక్టర్ అభిలాష చెప్పారు. ఐటీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూనివర్సిటీలతో కలిసి విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వివిధ వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • శనివారం 24 మే 2025

# నాస్కామ్‌తో ఉన్నత విద్యా మండలి ఒప్పందం

హైదరాబాద్, మే23(ఆంధ్రజ్యోతి):తెలంగాణ ఉన్నత విద్యామండలి పరిధిలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే విధంగా నాస్కామ్ (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్)తో మంత్రి శ్రీధర్‌బాబు శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. నాస్కామ్ స్కిల్ సెక్టార్ కౌన్సిల్ శిక్షణతో వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన వివరించారు.

# డిప్లొమా కోర్సులతో డిగ్రీలంటూ మాయాజాలం

- హైదరాబాద్‌లోని ఫ్యాషన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌ల ప్రచారం
- రూ.లక్షల్లో ఫీజుల వసూలు

ఫ్యాషన్ టెక్నాలజీలో డిగ్రీ, పీజీ కోర్సుల పేరిట పలు సంస్థలు మాయాజాలం చేస్తున్నాయి. విద్యార్థుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఏడాది వ్యవధి డిప్లొమాకు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షలు, పీజీ డిప్లొమాకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు తీసుకుంటున్నాయి. ఫీజులు భారమైనా ఈ కోర్సులు చేస్తే మెరుగైన ఉపాధి అవకాశాలుంటాయన్న ఆశతో పలువురు విద్యార్థులు చేరుతున్నారు.. నష్టపోతున్నారు. హైదరాబాద్ నగరంలోని యాభైకిపైగా ఇన్‌స్టిట్యూట్లు.. డిప్లొమా ఇన్ ఫ్యాషన్ టెక్నాలజీ, పీజీ డిప్లొమా ఇన్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులకు అనుబంధ గుర్తింపు తెచ్చుకుని.. పీజీ కోర్సులంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నాయి. కొన్ని సంస్థలు డిగ్రీ కోర్సుకు మాత్రమే అనుమతులు తీసుకుంటున్నాయి. హైదరాబాద్‌లో పలు శాఖలున్న ఒక సంస్థ... 'డిప్లొమా ఇన్ ఫ్యాషన్ టెక్నాలజీ' పూర్తి చేస్తే డిగ్రీ సర్టిఫికెట్ ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలతో హోరెత్తిస్తోంది. వాస్తవానికి ఇంటర్, డిగ్రీ పూర్తి చేసినవారు డిప్లొమా కోర్సు చేస్తే అది సాంకేతిక అర్హతగా ఉపయోగపడుతుంది తప్ప డిగ్రీ కాదు. డిగ్రీ అర్హతగా ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వీలుండదు. డిగ్రీ పాసైన విద్యార్థులు పీజీ డిప్లొమా పూర్తి చేసినా సాంకేతిక అర్హతే.

**వీటిలోనే డిగ్రీ, పీజీ కోర్సులకు అనుమతులు**



కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(మాదాపూర్), ఫుట్‌వేర్ డిజైన్, డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(గచ్చిబౌలి), వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో మాత్రమే ఫ్యాషన్ టెక్నాలజీ డిగ్రీ, పీజీ కోర్సులున్నాయి. 10 ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లు బీఏ ఆనర్స్ కోర్సుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం, రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి, మరో 14 సంస్థలు డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులకు జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి అనుమతులు పొందాయి.

**అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం, ఓయూల నుంచి అనుమతి పొందిన ప్రైవేటు సంస్థలివే.**

**బీఏ ఆనర్స్:** 1.తపస్య డిగ్రీ కాలేజ్ ఫర్ విజువల్ ఆర్ట్స్, శాలివాహన నగర్, దిల్‌సుఖ్‌నగర్, 2.హామ్‌స్టెక్ కాలేజ్ ఆఫ్ డిజైన్, పంజాగుట్ట, 3.జాగృతి డిగ్రీ కళాశాల, రామ్‌కోఠి, 4.జాహ్నవి కాలేజ్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్, డిజైన్, పీర్జాదిగూడ, 5.జాహ్నవి కాలేజ్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్, నల్లకుంట, 6.తపస్య డిగ్రీ కాలేజ్ ఫర్ విజువల్ ఆర్ట్స్, లక్డీకాపుల్, 7.ధ్రువ ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజ్, మాదాపూర్.

**ఈ కాలేజీలు అందించేవి డిప్లొమా కోర్సులే:** 1.అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా, బంజారాహిల్స్, 2.బ్యాక్‌స్టేజ్ పాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గేమింగ్, మాదాపూర్, 3.బోన్‌ఫైర్ కాలేజ్ ఆఫ్ క్రియేటివ్ ఆర్ట్స్ అండ్ డిజైన్, బషీర్‌బాగ్, 4.క్రియేటివ్ మల్టీమీడియా కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, దిల్‌సుఖ్‌నగర్, 5.డిజిక్వెస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ ఆర్ట్స్ అండ్ డిజైన్, సోమాజిగూడ, 6.హామ్‌స్టెక్ కాలేజ్ ఆఫ్ డిజైన్, పంజాగుట్ట, 7.ఐఏసీజీ మల్టీమీడియా కాలేజ్, దిల్‌సుఖ్‌నగర్, 8.ఐక్యాట్ డిజైన్, మీడియా కాలేజ్, ఎల్బీనగర్, 9.లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్, బంజారాహిల్స్, 10.న్యూ బోన్‌ఫైర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, నిజాంపేట్ క్రాస్‌రోడ్స్, కూకట్‌పల్లి, 11.రూట్స్ కాలేజ్ ఆఫ్ డిజైన్, ఫిల్మ్ అండ్ మీడియా, రోడ్ నంబర్ 36, జూబ్లీహిల్స్.

- ఈనాడు, హైదరాబాద్

ఈనాడు శనివారం మే 24, 2025

# 3 లక్షల మంది విద్యార్థులకు ఐటీ శిక్షణ

- మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నాస్కామ్, విద్యామండలి ఒప్పందం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థులతోపాటు అధ్యాపకులకు మార్కెట్లో డిమాండు ఉన్న సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలపై నైపుణ్యం పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని కోసం నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్(నాస్కామ్)తో శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి లక్ష మంది చొప్పున వచ్చే మూడేళ్లలో 3 లక్షల మంది యువతకు ఎమర్జింగ్ టెక్నాలజీలైన.. సైబర్ సెక్యూరిటీ, ఏఐ అండ్ ఎంఎల్, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఐఓటీ, డేటా సైన్స్ తదితర వాటిపై ఆన్‌లైన్ కోర్సులను ఉచితంగా అందజేసేందుకు సంకల్పించారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి సమక్షంలో నాస్కామ్ ఐటీ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ సీఈఓ అభిలాష గౌర్, విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్ ఎంఓయూ పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ. . ప్రతి విద్యార్థి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సాధించి విద్యాసంస్థల నుంచి బయటకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. అందుకే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా మారుస్తున్నామని, పాలిటెక్నిక్ కళాశాలలను ఉన్నతీకరిస్తామని పేర్కొన్నారు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఏడాది క్రితమే బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ)తో ఎంఓయూ కుదుర్చుకున్నామని గుర్తుచేశారు. అభిలాష గౌర్ మాట్లాడుతూ.. ఐటీ పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులను రూపొందించామన్నారు. ఇవి పూర్తి చేసిన వారికి చదువులో క్రెడిట్లు కలిసేలా రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్లు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షులు ఇటికాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, ఉపకులపతులు కిషన్‌కుమార్‌రెడ్డి(జేఎన్‌టీయూ హెచ్), ఖాజా అల్తాఫ్ హుస్సేన్(మహాత్మాగాంధీ), ప్రతాప్‌రెడ్డి(కేయూ), గోవర్ధన్(ఆర్‌జీయూకేటీ), నాస్కామ్ స్కిల్ సెక్టార్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్య చింతల తదితరులు పాల్గొన్నారు.




శ్రీధర్‌బాబు, బాలకిష్టారెడ్డి సమక్షంలో ఎంఓయూ పత్రాలను మార్చుకుంటున్న అభిలాష గౌర్, శ్రీరాం వెంకటేశ్. చిత్రంలో సంధ్య, పురుషోత్తం, మహమూద్ తదితరులు

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
24.05.2025
www.v6velugu.com

# డిగ్రీ పూర్తికాగానే ఉద్యోగం వచ్చేలా ట్రైనింగ్

- హైదరాబాద్‌ను నైపుణ్య రాజధానిగా తీర్చిదిద్దుతం: మంత్రి శ్రీధర్ బాబు
- ఎమర్జింగ్ స్కిల్‌పై నాస్కామ్, కౌన్సిల్ మధ్య ఎంవోయూ

**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ పూర్తిచేసిన ప్రతి స్టూడెంట్‌కు ఉద్యోగం లభించేలా స్కిల్ ట్రైనింగ్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌ను భారతదేశ నైపుణ్య రాజధానిగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. శుక్రవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ), నాస్కామ్/ ఐటీఐటీఈఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ మధ్య హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీ స్కిల్స్ అందించేందుకుగానూ ఎంవోయూ కుదిరింది. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో నాస్కామ్ సీఈవో డాక్టర్ అభిలాషా గౌర్, కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. వర్సిటీలు కూడా నైపుణ్య శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ఏటీసీ) మార్చామని, వాటిల్లో చదివే ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యాసంస్థల సహకారంతో తగిన నైపుణ్యాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలను విద్యార్థులకు అందించడంపై దృష్టి సారించామని వివరించారు. దీనికి అనుగుణంగా టీచింగ్‌లోనూ మార్పులు చేస్తున్నట్టు తెలిపారు. టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో కొత్త కరికులం ద్వారా విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్నట్టు వివరించారు. నాస్కామ్‌తో ఒప్పందం ద్వారా ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఫ్యాకల్టీకి డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ సైన్సెస్ వంటి ఎమర్జింగ్ కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్టు చెప్పారు. నాస్కామ్ సీఈఓ డాక్టర్ అభిలాషా గౌర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యం అవసరమని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ ఇస్తామని, వర్సిటీలు క్రెడిట్స్ కూడా ఇచ్చే యోచనలో ఉన్నాయని వివరించారు. ఐటీ సెక్టార్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలే లక్ష్యంగా శిక్షణ ఇవ్వబోతున్నట్టు చెప్పారు.

మన తెలంగాణ
శనివారం 24, మే 2025

# నాస్కామ్‌తో ఉన్నత విద్యామండలి ఎంఒయు

## ■ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో అవగాహన ఒప్పందం

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో సాంకేతిక రంగంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్(నాస్కామ్)తో రాష్ట్ర ఉన్నత విద్యామండలి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి సమక్షంలో శుక్రారం నాక్‌కామ్ సిఇఒ అభిలాష గౌర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ ఎంఒయుపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా నాక్‌కామ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్య చింతల మాట్లాడుతూ, తాము అందిస్తున్న కోర్సులు విద్యార్థుల కెరీర్‌ను మెరుగుపరచుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తమ



శిక్షణతో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా విశ్లేషణ, వంటి అంశాలలో నైపుణ్యాలను పెంచుకోవచ్చని తెలిపారు.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
26.05.2025
www.v6velugu.com



# ఈసెట్‌లో 93.87% మంది క్వాలిఫై

**ఫలితాలు విడుదల చేసిన టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి**

హైదరాబాద్/ఓయూ, వెలుగు: రాష్ట్రంలో బీఈ, బీటెక్, బీఫార్మసీ తదితర కోర్సుల్లో లాటరల్ ఎంట్రీ ద్వారా సెకండియర్‌లో అడ్మిషన్ కోసం నిర్వహించిన టీజీఈసెట్–2025 ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 93.87 శాతం మంది క్వాలిఫై అయ్యారు. ఆదివారం ఓయూలో టీజీఈసెట్ ఫలితాలను ఓయూ వీసీ కుమార్‌తో కలిసి హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి రిలీజ్ చేశారు. ఈ నెల 12న నిర్వహించిన ఈసెట్‌కు 19,672 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 18,928 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 17,768 మంది క్వాలిఫై అయ్యారు. కాగా, మొత్తం 11 స్ట్రీమ్‌ల్లో పరీక్షలు నిర్వహించారు. దీనిలో సీఎస్ఈలో 4,728 మందికి గాను 4,522 మంది, ఈసీఈలో 5,138 మందికి గాను 4,774 మంది, ఈఈఈలో 4,053 మందికి 3,719 మంది, సివిల్ ఇంజనీరింగ్‌లో 2,477 మందికి గాను 2,389 మంది అర్హత సాధించారు. సివిల్ ఇంజనీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్‌లో శ్రీకాంత్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో కట్లే రేవతి, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో కాసుల శ్రావణి, మెకానికల్ ఇంజనీరింగ్‌లో పోతుగంటి కార్తీక్, మైనింగ్ ఇంజనీరింగ్‌లో కూర్మా అక్షయ, ఫార్మసీలో ఐలి చందన టాపర్లుగా నిలిచారు.

ఈనాడు సోమవారం మే 26, 2025



సీడీలను విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, కుమార్. చిత్రంలో శ్రీనివాస్, వెంకటేశ్, పురుషోత్తం, నరేశ్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు

# ఈసెట్‌లో 96.22 శాతం పాస్

## జూన్ 15 నుంచి కౌన్సెలింగ్: బాలకిష్టారెడ్డి

ఈనాడు, హైదరాబాద్: ఈసెట్‌లో 96.22 శాతం మంది అభ్యర్థులు కనీస మార్కులు సాధించి అర్హత సాధించారు. మొత్తం 11 బ్రాంచీలకు సంబంధించి 18,928 మంది పరీక్ష రాయగా.. వారిలో 17,768 మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, ఓయూ ఉపకులపతి ఎం.కుమార్, విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, కన్వీనర్ చంద్రశేఖర్ తదితరులు ఆదివారం ఓయూలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఈసెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ 7,093 మంది అమ్మాయిలు, 11,835 మంది అబ్బాయిలు పాసయ్యారని చెప్పారు. అమ్మాయిల ఉత్తీర్ణత శాతం 95.81, అబ్బాయిల ఉత్తీర్ణత శాతం 92.71గా ఉన్నారు. ఏపీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినా వారికి ఈసారి ప్రవేశాలు పొందేందుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. జూన్ 15 నుంచి ప్రవేశాల కౌన్సెలింగ్ జరుపుతామని, త్వరలో షెడ్యూల్‌ను వెల్లడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షుడు ఇటికాల పురుషోత్తం, రాష్ట్ర సాంకేతికవిద్య, శిక్షణ మండలి(ఎస్‌బీటెట్) కార్యదర్శి బి.శ్రీనివాస్, ఓయూ రిజిస్ట్రార్ నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బ్రాంచీల వారీగా ఉత్తీర్ణులు**

| బ్రాంచీ | ప్రథమ ర్యాంకు | ఉత్తీర్ణులు |
|---|---|---|
| సీఎస్ఈ | కె.శ్రీకాంత్(నారాయణపేట) | 4522 |
| ఈసీఈ | కె.రేవతి(సిద్దిపేట) | 4774 |
| ఈఈఈ | కె.శ్రావణి(హనుమకొండ) | 3719 |
| మెకానికల్ | పి.కార్తీక్(పెద్దపల్లి) | 1813 |
| సివిల్ | జి.నిఖిల్‌కౌశిక్(భూపాలపల్లి) | 2389 |
| కెమికల్ | ఎల్.తేజసాయి(ఏపీ) | 85 |
| ఇన్‌స్ట్రుమెంటేషన్ | ఆర్.చందన(జగిత్యాల) | 117 |
| మెటలర్జికల్ | టి.సుబ్రమణ్యం(ఏపీ) | 27 |
| మైనింగ్ | కె.అక్షయ(పెద్దపల్లి) | 232 |
| బీఎస్సీ-గణితం | బి.సంతోష్‌కుమార్(మేడ్చల్) | 10 |
| ఫార్మసీ | ఎ.చందన(హనుమకొండ) | 80 |

మన తెలంగాణ
సోమవారం 26, మే 2025

# ఇసెట్‌లో 93.87శాతం ఉత్తీర్ణత



## ఫలితాలు విడుదల చేసిన చైర్మన్ బాలకిష్టారెడ్డి

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన టిజిఇసెట్ 2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ నెల 12వ తేదీన జరిగిన ఇసెట్ పరీక్షకు మొత్తం 19,672 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 18,928 మంది హాజరయ్యారు. అందులో 17,768 మంది(93.87 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

టిజిఇసెట్ ఫలితాలను ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగరం, ఇసెట్ కన్వీనర్ పి.చంద్రశేఖర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌లు, ఒయు రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాలిటెక్నిక్, బిఎస్‌సి (గణితం) పూర్తిచేసిన విద్యార్థులకు ఇసెట్ ర్యాంకుల ఆధారంగా బి.టెక్ కోర్సుల్లో ల్యాటరల్ ఎంట్రీ (రెండో సంవత్సరంలో) ప్రవేశాలు కల్పిస్తారు. ఇసెట్‌లో అత్యధికంగా ఇసిఇలో 4774 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ఇఇఇలో 4889, సిఎస్‌ఇలో 4522, సివిల్ ఇంజనీరింగ్‌లో 2389, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 1813 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, ఇసెట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో ఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఇసెట్‌లో ఏపి విద్యార్థులు ర్యాంకులు సాధించినప్పటికీ ఈ విద్యాసంవత్సరం నుంచి వారు సీట్లు పొందే అవకాశం ఉండదని స్పష్టం చేవారు.

### ట్యాప్ ర్యాంకర్లు వీరే

టిజిఇసెట్ 2025లో బిఎస్‌సి (గణితం)లో బి.సంతోష్‌కుమార్, కెమికల్ ఇంజనీరింగ్‌లో లెంక తేజసాయి ప్రథమ ర్యాంకు సాధించారు. సివిల్ ఇంజనీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్,సిఎస్‌ఇలో కె.శ్రీకాంత్, ఇసిఇలో కట్లె రేవతి, ఇఇఇలో కాసుల శ్రావణి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటల్ ఇంజనీరింగ్‌లో రాపర్తి చందన, మెకానికల్ ఇంజనీరింగ్‌లో పోతుగంటి కార్తీక్, మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో తోట సుబ్రహ్మణ్యం, మైనింగ్ ఇంజనీరింగ్‌లో కుర్మ అక్షయ, ఫార్మసీలో అయిలి చందన ప్రథమ ర్యాంకు పొందారు.

ఆంధ్రప్రభ సోమవారం 26- 5-2025

# ఈసెట్‌లో ఉల్టా పల్టా

**25 వేల సీట్లు**

**18 వేల మంది అర్హులు**

- ఇదీ ఈసెట్ ఇంజనీరింగ్ సీట్ల భర్తీ పరిస్థితి
- ఇంజనీరింగ్ యాజమాన్య కోటా సీట్లకు లక్షల్లో డిమాండ్



**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** ఇంజనీరింగ్ యాజమాన్య కోటా సీట్ల కోసం విద్యార్థులు లక్షలకు లక్షలు డొనేషన్లు, ఫీజులు చెల్లించి ప్రవేశాలు పొందుతున్న సంగతి తెలిసిందే. పాలిటెక్నిక్ డిప్లమో కోర్సు పూర్తి చేసి నేరుగా రెండో సంవత్సరం ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థుల కోసం నిర్వహించిన ఈసెట్ ఫలితాలు వెలవెలబోయాయి. తెలంగాణ వ్యాప్తంగా ఈసెట్ ద్వారా ఇంజనీరింగ్‌లో చేరేందుకు 25 వేల సీట్లు అందుబాటులో ఉండగా ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు 18 వేల మంది మాత్రమే ఉండడం గమనార్హం. అర్హత పొందిన విద్యార్థుల్లో మూడు వేల మంది వివిధ కారణాల రీత్యా ప్రవేశాలు తీసుకునే అవకాశం లేదని, దీంతో 10 వేల సీట్లు మిగిలిపోయే పరిస్థితి ఉందని అధికారులు చెబుతున్నారు. ఈసెట్ నిర్వహణ బాధ్యతను ఉన్నత విద్యామండలి ఈ ఏడాది ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అప్పగించింది. ఈసెట్ ఫలితాలను ఆదివారం ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి, ఉస్మానియా వర్సిటీ ఉపకులపతి కుమార్ విడుదల చేశారు. ఈ ఏడాది అందుబాటులో ఉన్న 25 వేల సీట్ల కన్నా తక్కువ మంది అభ్యర్థులు అర్హత సాధించారని, ఇంజినీరింగ్ కాలేజీల్లో డిప్లొమో విద్యార్థులకు 25 వేల సీట్లు ఉంటే 18 వేల మంది కూడా అర్హత సాధించలేదని తెలిపారు. అర్హత సాధించిన వారందరికీ సీట్లు వస్తాయని పరీక్ష నిర్వహించిన ఉస్మానియా వర్సిటీ అధికారులు తెలిపారు. సీట్ల భర్తీకి త్వరలోనే కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పాలిటెక్నిక్, బీఎస్‌సీ గణితం విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీఫార్మసీ కోర్సుల్లో చేరేందుకు మే 12న పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు మొత్తం 18,998 మంది విద్యార్థులు హాజరుకాగా మొత్తం 96.22శాతం మంది అర్హత సాధించారు.

కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రవేశాలకు 93 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా 85 మంది అర్హత పొందారు. సివిల్ ఇంజనీరింగ్‌లో 2,477 మందికి 2,389 మంది, కంప్యూటర్ సైన్స్‌లో 4,728 మందికి 4,522, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో 5,138కు 4,774, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో 4,053 మంది పరీక్ష రాయగా 3,719 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్టుమెంటేషన్‌లో 129 మందికి గానూ 117, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 1,949 మంది రాయగా 1,813, మెటలర్జికల్‌లో 27 మంది విద్యార్థులు హాజరుకాగా అందరూ అర్హత పొందారు. మైనింగ్‌లో 244కు 232 మంది, బీఎస్సీ మేథమేటిక్స్ పది మందికి మొత్తం పది మంది అర్హత పొందారు. ఫార్మసీ విభాగంలో 80 మంది పరీక్ష రాయగా అంతా అర్హత సాధించారు. ఈసెట్‌కు అన్ని విభాగాలు కలిపి 18,928 మంది విద్యార్థులు హాజరుకాగా 17,768 మంది మాత్రమే అర్హత సాధించారు.

వార్త, సోమవారం 26 మే 2025



ఆదివారం హైదరాబాద్‌లో ఈసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

# ఈసెట్‌లో ఉత్తీర్ణత 93.87%

## జూన్ 15 నుంచి కౌన్సెలింగ్ షెడ్యూల్

## తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, మే 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ఇంజనీరింగ్ కోర్సు ల్లో చేరడం కోసం నిర్వహించిన టిజి ఈ సెట్-2025 ఫలితాలను విడుదల చేశారు. ఈ సెట్‌లో 93.87 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలిపారు. కౌన్సెలింగ్‌ను జూన్15 నుంచి ప్రారంభించడానికి షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఈ సెట్-2025 ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలోలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, ఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ పి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈసెట్ ఫలితా ల్లో 93.87 శాతం ఉత్తీర్ణత సాధించగా.. మెటలార్జికల్ ఇంజినీ రింగ్, బీఎస్సీ మ్యాథ్స్, ఫార్మసీలో100% >>2

# ఉత్తీర్ణత 93.87%

>

> ఉత్తీర్ణత సాధించారు. బిఎస్‌సి మ్యాథ్స్‌లో సంతోష్ కుమార్, కెమికల్ ఇంజినీరింగ్‌లో లెంక తేజ సాయి, సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో శ్రీకాంత్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కట్లే రేవతి, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో కాసుల శ్రావణి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో రాపర్తి చందన, మెకానికల్ ఇంజినీరింగ్‌లో పోతుగంటి కార్తిక్, మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో తోట సుబ్రహ్మణ్యం, మైనింగ్ ఇంజినీరింగ్‌లో కుర్మా అక్షయ, ఫార్మసీలో ఐలి చందన మొదటి ర్యాంకు సాధించారు. ఈ సెట్-2025కి 19,672 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 18,928 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 17,768 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సెట్‌కి బాలురు 12,326 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 11,835 మంది హాజరైతే అందులో 10,972 మంది అర్హత సాధించారు. బాలురలో 92.71 శాతం అర్హత సాధించారు. ఇక బాలికల విషయానికొస్తే 7346 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 7093 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 6796 మంది అర్హత సాధించారు.

బాలికల్లో 95.81 శాతం అర్హత సాధించారు. ఈ సెట్ ఫలితాల సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు విసి ప్రొఫెసర్ ఎం కుమార్ సమాధాన మిచ్చారు. యూనివర్సిటీకి చెందిన అధ్యాపకుల క్వార్టర్స్‌ను ప్రైవేటు ట్రస్ట్ వారికి అద్దెకివ్వడం తన హయాంలో జరగ లేదని.. దానిపై ఆలోచిస్తామని తెలిపారు.

హైదరాబాద్ సోమవారం 26 మే 2025 నమస్తే తెలంగాణ

# ఈసెట్‌లో 93.87% పాస్

- ఈసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల
- 95.81శాతంతో సత్తాచాటిన అమ్మాయిలు
- జూన్ 15 తర్వాత సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ) : పాలిటెక్నిక్, బీఎస్సీ గణితం వంటి కోర్సులు పూర్తి చేసిన వారికి, బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన టీజీ ఈసెట్-2025 ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ఈ ఏడాది మొత్తంగా 93.87% విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఈ నెల 12న ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించగా.. 18వేలకు పైగా విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 17వేలకు పైగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 11 విభాగాలకు పరీక్షలు నిర్వహించారు.

**ప్రధాన బ్రాంచీల్లో టాపర్లు వీరే..**

| బ్రాంచి | పేరు | మార్కులు | జిల్లా |
|---|---|---|---|
| సీఎస్ఈ | కే శ్రీకాంత్ | 163 | నారాయణపేట |
| ఈసీఈ | కే రేవతి | 164 | సిద్దిపేట |
| ఈఈఈ | కే శ్రావణి | 128 | హనుమకొండ |
| మెకానికల్ | పీ కార్తీక్ | 163 | పెద్దపల్లి |
| సివిల్ ఇంజినీరింగ్ | జీ నిఖిల్ కౌశిక్ | 156 | జయశంకర్ భూపాలపల్లి |
| కెమికల్ ఇంజినీరింగ్ | ఎల్ తేజసాయి | 124 | విశాఖపట్నం, ఏపీ |
| బీఎస్సీ గణితం | బీ సంతోష్‌కుమార్ | 94 | మేడ్చల్ మల్కాజిగిరి |
| ఫార్మసీ | ఏ చందన | 123 | హనుమకొండ |
| మైనింగ్ | కే లక్షయ | 124 | పెద్దపల్లి |

### సత్తాచాటిన అమ్మాయిలు..

ఈ ఫలితాల్లో ఎప్పటిలాగే అమ్మాయిలు సత్తాచాటారు. అమ్మాయిలు 95.81%, అబ్బాయిలు 92.71% క్వాలిఫై అయ్యారు. పాలిటెక్నిక్, బీఎస్సీ (గణితం) కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ఈసెట్ ర్యాంకు ఆధారంగా బీటెక్ సెకండియర్‌లో (ల్యాట్రల్ ఎంట్రీ) ప్రవేశాలు కల్పిస్తారు. ఈ కౌన్సెలింగ్ జూన్ 15 తర్వాత ప్రారంభంకానున్నది. ఇంజినీరింగ్ కాలేజీల్లో పలు బ్రాంచీల్లో మొత్తం 25 వేల సీట్లున్నాయి. ఇవేకాకుండా ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ తర్వాత బీటెక్ ఫస్టియర్‌లో సీట్లు మిగిలితే, అవి సెకండియర్‌లో ఖాళీగా ఉంటాయి. మిగిలిన సీట్లను సైతం ఈసెట్ ద్వారానే భర్తీచేస్తారు. క్వాలిఫై అయిన అందరికీ సీట్లు దక్కనున్నాయి.

# సివిల్స్ ప్రిలిమ్స్ కటాఫ్ 79!

- మధ్యస్తం నుంచి కాస్త కఠినంగా ప్రశ్నలు
- 20 వేల మంది గైర్హాజరు
- జూన్ 10న ఫలితాల విడుదల

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ) : యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ జనరల్ స్టడీస్ (పేపర్-1) కటాఫ్‌పై రకరకాల ఊహాగానాలు వెలువడుతున్నాయి. అయితే ఓవరాల్ కటాఫ్ తగ్గొచ్చని బ్రెయిన్ ట్రీ అకాడమీ డైరెక్టర్ గోపాలకృష్ణ విశ్లేషించారు. జనరల్ క్యాటగిరీలో 79, ఈడబ్ల్యూఎస్ 75, ఓబీసీ 77.50, ఎస్సీ 71.50, ఎస్టీ 68 మార్కులు కటాఫ్‌గా ఉండొచ్చని విశ్లేషించారు. నిరుడు జనరల్ క్యాటగిరీ కటాఫ్ 89 మార్కులుండగా, ఈ సారి తగ్గే అవకాశమున్నట్టు అంచనా వేశారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షను ఆదివారం నిర్వహించారు. జాతీయంగా నిర్వహించిన ఈ పరీక్షలో ఇచ్చిన ప్రశ్నలు మధ్యస్తం నుంచి కాస్త కఠినంగా ఉన్నట్టు అభ్యర్థులు తెలిపారు. ముఖ్యంగా చరిత్ర నుంచి అత్యధికంగా ప్రశ్నలిచ్చినట్టు అనలాగ్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ విన్నకోట శ్రీకాంత్ విశ్లేషించారు. చరిత్ర ప్రశ్నలు సులభంగానే ఉండటంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నట్టు తెలిపారు. కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు కఠినంగా ఉన్నట్టు విశ్లేషించారు. ప్రశ్నలు పెద్దవిగా, కాస్త కఠినంగా ఇచ్చినట్టు అభ్యర్థులు తెలిపారు. ఇచ్చిన ఆప్షన్ల నుంచి ఎలిమినేషన్ చేయలేని సందిగ్ధ స్థితిని ఎదుర్కొన్నట్టు అభ్యర్థి శశాంక్ తెలిపారు. ఎకానమీ, సోషల్ డెవలప్‌మెంట్ నుంచి 15, చరిత్ర, సంస్కృతి నుంచి 16, జనరల్ సైన్స్ నుంచి 9, ఇండియన్ పాలిటీ, గవర్నెన్స్ నుంచి 16, ఎన్విరాన్‌మెంట్ ఎకాలజీ నుంచి 13, జాగ్రఫీ 14, జనరల్ నాలెడ్జ్ 5, కరెంట్ అఫైర్స్ విభాగం నుంచి 12 ప్రశ్నలు ఇచ్చినట్టు నిపుణులు తెలిపారు.

### ఒక్క గ్రేటర్‌లోనే భారీగా గైర్హాజరు

రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్ పట్టణాల్లో పరీక్షలు నిర్వహించారు. సివిల్స్ పరీక్షలకు ఈ సారి భారీగా 20వేల మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఒక్క గ్రేటర్‌లోనే 17,889 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరీక్షలు రాసేందుకు 43,676 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 26,676 మంది పేపర్‌కు-1కు, 25,787 మంది పేపర్-2కు హాజరయ్యారు. పేపర్-1 రాసిన వారిలో 245 మంది పేపర్-2 పరీక్షకు గైర్హాజరయ్యారు. జూన్ 10న ఫలితాలు విడుదలకానున్నాయి.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • గురువారం 29 మే 2025

# ఆర్జీయూకేటీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 31వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ
- ఈ ఏడాది మహబూబ్‌నగర్‌లో కొత్త క్యాంపస్

బాసర / హైదరాబాద్ మే 28 (ఆంధ్రజ్యోతి): రాజీవ్‌గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) ఆధ్వర్యంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు బుధవారం బాసర క్యాంపస్ వైస్ చాన్సలర్ గోవర్ధన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. గ్రామీణ విద్యార్థులు పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా బాసర క్యాంపస్‌లో 1500 మందికి, మహబూబ్‌నగర్ క్యాంపస్‌లో 180 మంది విద్యార్థులకు అధికారులు ప్రవేశం కల్పిస్తారు. ఈ నెల 31 నుంచి జూన్ 21 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. మరిన్ని వివరాల కోసం తమ అధికారిక వెబ్‌సైట్ www.rgukt.ac.in ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.

## మహబూబ్‌నగర్‌లో ఆర్జీయూకేటీ కొత్త క్యాంపస్

బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ)ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీ రెండో క్యాంపస్ మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు కానుంది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాత్కాలిక భవనంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. బాసర క్యాంపస్‌లో ఏడు ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉండగా.. ఈ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి అమూడు కోర్సులను బోధించనున్నారు.

ఈనాడు గురువారం మే 29, 2025




# మహబూబ్‌నగర్‌లోనూ ఆర్జీయూకేటీ

## ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రవేశాలు

ముథోల్, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం మహబూబ్‌నగర్‌లో కొత్తగా ఆర్జీయూకేటీని ఏర్పాటు చేసింది. ఆ మేరకు 180 సీట్లను కేటాయిస్తూ జీఓ జారీచేసింది. బాసర ఆర్జీయూకేటీలో 1500 సీట్లు, నూతనంగా ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ ఆర్జీయూకేటీలో 180 సీట్లకు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. గతంలో ఇందులో 15 శాతం సీట్లకు తెలంగాణతో పాటు ఏపీ విద్యార్థులు దరఖాస్తు చేసుకునేవారు. ప్రస్తుతం మొత్తం సీట్లకు తెలంగాణ విద్యార్థులే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

ఆర్జీయూకేటీ బీటెక్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల 6లో

# ఆర్జీయూకేటీ బీటెక్ ప్రవేశాలకు నోటిఫికేషన్

ముథోల్, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) బాసర, మహబూబ్‌నగర్(కొత్తగా ఏర్పాటైన)లలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 1,680 సీట్లకు అభ్యర్థులు మే 31 నుంచి జూన్ 21 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. దివ్యాంగ విద్యార్థులకు జూన్ 25 వరకు అవకాశం ఉంటుంది. ఈ మేరకు బాసర విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి గోవర్ధన్ బుధవారం వివరాలను వెల్లడించారు.

## దరఖాస్తుల సమర్పణ ఇలా

◆ మే 31 నుంచి జూన్ 21 వరకు ◆ ప్రత్యేక కేటగిరి, దివ్యాంగ విద్యార్థులకు జూన్ 25 వరకు ◆ ఎంపిక చేసిన విద్యార్థుల జాబితా విడుదల : జులై 04 ◆ మొదటి విడత కౌన్సెలింగ్ : జులై 07

రుసుముల వివరాలు: ◆ తెలంగాణలోని ఓసీ, బీసీ వారికి రూ. 500 ◆ ఎస్సీ, ఎస్టీ వారికి రూ. 450 ◆ ఇతర రాష్ట్రాల వారికి(గ్లోబల్) రూ. 1500 ◆ తెలంగాణలోని గ్లోబల్ సీట్ల కోసం రూ. 1500 ◆ ఎన్ఆర్ఐలు, విదేశీ విద్యార్థులకు 100 డాలర్లు

ఎంపిక విధానం: పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. ప్రతి సబ్జెక్టులో వచ్చిన మార్కులను పరిశీలిస్తారు. వచ్చిన మార్కులకు జిల్లా పరిషత్తు, ఆదర్శ పాఠశాలలు, వసతిగృహాలలో ఉండకుండా బయట చదువుకున్న విద్యార్థులకు వెనుకబాటు సూచీ కింద 4 శాతం మార్కులను కలిపి మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

# వ్యవసాయ డిగ్రీ కోర్సుల్లో ప్రకృతి సేద్యం

ఈనాడు, హైదరాబాద్: ప్రకృతిసేద్యాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల డిగ్రీ కోర్సుల్లో దాన్ని చేర్చాలని అగ్రి వర్సిటీల డీన్‌ల జాతీయ సదస్సు తీర్మానించింది. హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ(నార్మ్)లో డీన్‌ల సదస్సు జరిగింది. వ్యవసాయ విద్యా విధానాలు, సవాళ్లు, పురోగమనం అంశాలపై ఇందులో చర్చించారు. 45 రాష్ట్ర, కేంద్ర డీమ్డ్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు చెందిన 56 మంది డీన్‌లు, డైరెక్టర్లు హాజరయ్యారు. నార్మ్ డైరెక్టర్ జనరల్ ఆర్‌సీ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలో 2025-26 విద్యాసంవత్సరానికి ఆదిలాబాద్, పెద్దపల్లి జిల్లా రామగిరి ఖిల్లా, నాగర్‌కర్నూల్ జిల్లా మోజెర్ల (కొల్లాపూర్), సూర్యాపేట జిల్లా గడ్డిపల్లి(గుర్తింపు పొందిన) పాలిటెక్నిక్‌లలో ఉద్యాన డిప్లొమా కోర్సుల ప్రవేశాలకు బుధవారం నోటిఫికేషన్ జారీ అయింది. గురువారం ఉదయం పది గంటల నుంచి వచ్చే నెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ భగవాన్ సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించే ఈ కోర్సుల్లో 60 శాతం గ్రామీణ, 40 శాతం పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సీట్లు కేటాయించామన్నారు. విద్యార్హతలు, ఫీజు, ఇతర వివరాల కోసం తమ వెబ్‌సైట్ (www.skltghu.ac.in)ను సందర్శించాలని వర్సిటీ సూచించింది.

# ఈ సారి 6 విడతల్లో జోసా కౌన్సెలింగ్

● జూన్ 3 నుంచి ప్రక్రియ ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యాసంస్థల్లో సీట్ల భర్తీకి ఈసారి ఆరు విడతల జోసా కౌన్సెలింగ్ జరగనుంది. ఈ మేరకు ఐఐటీ కాన్పూర్ బుధవారం కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా)-2025 వెబ్‌సైట్లో ఉంచింది. గత ఏడాది ఐదు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. జూన్ 2న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు రానున్నాయి. మరుసటి రోజు సాయంత్రం నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలవుతుంది. జూన్ 3 నుంచి 11వ తేదీ వరకు ఆప్షన్లు పెట్టుకోవచ్చు. ఆ సందర్భంగా రెండు సార్లు మాక్ సీట్ ఎలాట్‌మెంట్ నిర్వహిస్తారు. దాన్ని బట్టి తమకు ఎక్కడ సీటు వస్తుందో విద్యార్థులు ఒక అంచనాకు రావడానికి వీలవుతుంది. మొత్తం 127 విద్యా సంస్థలు జోసా కౌన్సెలింగ్‌లో పాల్గొననున్నాయి. గత ఏడాది కంటే ఈసారి నాలుగు సంస్థలు అధికంగా ఉన్నాయి. అవి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థలే.

## సీట్ల కేటాయింపు తేదీలివే...

1వ విడత: జూన్ 14; 2వ విడత: జూన్ 21
3వ విడత: జూన్ 28; 4వ విడత: జులై 4
5వ విడత: జులై 10; 6వ విడత: జులై 16

ప్రభాత
వెలుగు
గురువారం | హైదరాబాద్
29.05.2025
www.v6velugu.com

# మహబూబ్ నగర్‌లో ఆర్జీయూకేటీ క్యాంపస్

○ మూడు కంప్యూటర్ సైన్స్ కోర్సులకు అనుమతి

○ ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

**హైదరాబాద్, వెలుగు:** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ బాసర) కు అనుబంధంగా మహబూబ్ నగర్‌లో కొత్తగా క్యాంపస్ పెట్టేందుకు సర్కారు ఆమోద ముద్ర వేసింది. ఈ విద్యాసంవత్సరం(2025-26) నుంచే మహబూబ్ నగర్‌లో అడ్మిషన్లు ప్రారంభించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా జీవో రిలీజ్ చేశారు. ఈ క్యాంపస్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (సీఎస్ఈ-ఏఐఎంఎల్), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) కోర్సులకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ ఏడాది పీయూసీలో 180 మందికి అడ్మిషన్లు కల్పించనున్నారు. దీనికి అనుగుణంగా ఆర్జీయూకేటీ అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, ఈ నెల మొదటి వారంలో ఆర్జీయూకేటీ క్యాంపస్ కోసం ప్రస్తుతం ఆ వర్సిటీ వీసీ గోవర్ధన్, జేఎన్టీయూ మాజీ రిజిస్ట్రార్ మంజూరు హుస్సేన్ తదితరులు మహబూబ్ నగర్ లో పర్యటించి, స్థలాన్ని పరిశీలించారు. 43 ఎకరాల స్థలాన్ని గుర్తించి, అక్కడ ఏర్పాటు చేసేందుకు కమిటీ సుముఖం వ్యక్తం చేస్తూ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌కు రిపోర్టు ఇచ్చారు. దీనికి ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం భవనాల నిర్మాణం జరగకపోవడంతో, అద్దె భవనంలో ఈ ఏడాది క్లాసులు ప్రారంభించాలని వర్సిటీ అధికారులు నిర్ణయించారు.






# ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులు పెంచొద్దు

○ టీజీసీహెచ్ఈ చైర్మన్‌కు డీవైఎఫ్ఐ వినతి

**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులు పెంచాలనే ఆలోచన విరమించుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ ఐ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలేజీల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేకపోయినా, టీఏఎఫ్ఆర్సీ ఫీజులు పెంచాలనే ప్రతిపాదనలు ఇవ్వాలనే ఆలోచన సరికాదని చెప్పారు. బుధవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తంను కలిసి వారు వినతిపత్రం అందించారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల మేనేజ్మెంట్లు వ్యాపార ధోరణితో కాలేజీలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. కాలేజీలు తప్పుడు లెక్కలు ఇచ్చి, టీఏఎఫ్ఆర్సీని కూడా మోసం చేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులపై భారం వేయొద్దని ప్రభుత్వం ఫీజులు పెంచొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జావిద్, రాష్ట్ర నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • గురువారం 29 మే 2025

# 'కోర్'కున్న ఉద్యోగాలు!

## సివిల్, మెకానికల్ వంటి కోర్ కోర్సులు.. పూర్తి చేసిన వారికి పెరుగుతున్న అవకాశాలు

- 'మైనర్ డిగ్రీ'తో ఇతర రంగాలకూ వెళ్లే చాన్స్
- ఈ ఏడాది అన్ని సీట్లూ భర్తీ అయ్యేలా ప్రణాళికలు
- ఉన్నత విద్యా మండలి కసరత్తు

హైదరాబాద్, మే 28(ఆంధ్రజ్యోతి): ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలో ఈసీఈ పూర్తిచేసిన ఓ విద్యార్థి క్యాంపస్ ఇంటర్వ్యూలో రూ.32లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యాడు. ఆ కాలేజీలోని మొత్తం 120 సీట్లలో 33 మంది ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు పొందగా.. మిగిలిన వారు సైతం ఆ తర్వాత వివిధ కంపెనీల్లో కొలువులు పొందారు. మరో కాలేజీలో మెకానికల్‌లో 30 సీట్లు ఉండగా.. 11 మంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లోనే కొలువులు దక్కించుకోగా.. మిగతా వారు సైతం ఉద్యోగాలు పొందారు. కొవిడ్ తర్వాత మారిన పరిస్థితుల నేపథ్యంలో ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గుతుండగా.. కోర్ ఇంజినీరింగ్‌గా పేర్కొనే సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కెమికల్, ఎలక్ట్రికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. కానీ మారుతున్న పరిణామాలను గుర్తించి తదనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవడంలో విద్యార్థులు విఫలమవుతున్నారని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో కోర్ ఇంజినీరింగ్ కోర్సుల ప్రాధాన్యం, భవిష్యత్తు అవకాశాలపై ప్రచారం చేపట్టేందుకు తెలంగాణ ఉన్నత విద్యామండలి సిద్ధమవుతోంది.

### ఇంజినీరింగ్ అంటే 'సీఎస్ఈ'నేనా?

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 174 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా.. 1,12,069 సీట్లు ఉన్నాయి. ఇందులో 90శాతం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్(సీఎస్ఈ), అనుబంధ కోర్సులే. ఐదారేళ్లుగా ఈ కోర్సులకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో చాలా కాలేజీలు కోర్ ఇంజినీరింగ్ కోర్సులను పక్కనబెట్టి సీఎస్ఈకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో సివిల్, మెకానికల్, ట్రిపుల్ ఈ, కెమికల్ ఇంజినీరింగ్ సీట్లు తగ్గిపోతున్నాయి. 2020-21లో మొత్తం 27,445 సీట్లు ఉండగా.. అందులో 44శాతం మాత్రమే భర్తీ అయ్యాయి. 2024-25(గత విద్యాసంవత్సరం)లో కోర్ ఇంజినీరింగ్ సీట్ల సంఖ్య 11,710కే పరిమితం కాగా.. అందులోనూ 80శాతమే భర్తీ అయ్యాయి. టెక్స్‌టైల్, మ్యానుఫ్యాక్చరింగ్, డిజైన్, వీఎల్ఎస్ఐ(వెరీ లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్) రంగాలకు చెదిన అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో ఆయా కోర్సులు పూర్తి చేసిన వారికి డిమాండ్ ఉంది. వీఎల్ఎస్ఐ రంగంలో ఇంటెల్‌తోపాటు అనేక ప్రముఖ అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు సెమీకండక్టర్ల తయారీ కేంద్రాలు నెలకొల్పాయి. ఆయా సంస్థలు చాలా మంది ఉద్యోగులను తీసుకుంటున్నాయి. కోర్ బ్రాంచ్‌ల్లో కీలకమైన సివిల్ ఇంజినీరింగ్‌లో కొత్త ఉద్యోగాలు పెరుగుతున్నాయి. కాగా బీటెక్‌లో ఓ బ్రాంచ్‌లో చేరిన విద్యార్థి.. తన ఆసక్తిని బట్టి మరో కోర్సును చదివే అవకాశాన్ని ఏఐసీటీఈ కల్పించింది. 2020-21 నుంచి దేశవ్యాప్తంగా ఈ విధానం అమలవుతోంది. ఉదాహరణకు సివిల్ ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థి... తనకు ఆసక్తి ఉన్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను మైనర్ డిగ్రీ సబ్జెక్టుగా తీసుకోవచ్చు. మెషీన్ లెర్నింగ్(ఎంఎల్), డేటా సైన్స్, ఐవోటీ, రోబోటిక్స్ వంటి కోర్సులూ పూర్తి చేయవచ్చు. ఈ విధానం ముఖ్యంగా కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు రెట్టింపు లబ్ధి చేకూరుస్తోంది. ఒక కోర్సుతోనే రెండు విభాగాల్లో ఉద్యోగాలు పొందే అవకాశాలు లభిస్తున్నాయి. ఇన్ని విశేషతల నేపథ్యంలో ఈసారి కోర్ ఇంజినీరింగ్ కోర్సులు, వాటి ప్రయోజనాలు, ఉద్యోగ అవకాశాల గురించి తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రత్యేకంగా ప్రచారం చేపట్టనుంది. కోర్ ఇంజినీరింగ్‌లో సీట్లన్నీ భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### అవగాహన కల్పించబోతున్నాం



సీఎస్ఈతో సమానంగా సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, కెమికల్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వీటిని రాష్ట్ర యువత అందిపుచ్చుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. కోర్ ఇంజినీరింగ్ కోర్సులపై విద్యార్థులకున్న అపోహలను దూరం చేసేలా త్వరలో ప్రచారం ఉండబోతుంది.

- ఆచార్య బాలకిష్టారెడ్డి,
ఉన్నత విద్యామండలి చైర్మన్

ఈనాడు శుక్రవారం మే 30, 2025

# 75 శాతం హాజరు లేకుంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ కట్!

## ఉపకులపతుల సమావేశంలో నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీలో కనీసం 75 శాతం హాజరు లేకుంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేందుకు అర్హత ఉండదని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఏడు సంప్రదాయ వర్సిటీల వీసీల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో..డిగ్రీలో కనీసం 75 శాతం హాజరు లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత లేదని గతంలోనే ప్రభుత్వ ఆదేశాలున్నాయని, కానీ అది అమలు కావడం లేదని వీసీలు ప్రస్తావించారు. ఈసారి హాజరును ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ముడిపెట్టి తప్పనిసరిగా ఈ ఆదేశాలను అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో కొంత వరకు విద్యానాణ్యత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు మూడేళ్ల డిగ్రీకి 150 క్రెడిట్లు ఉండగా వాటిని 142కు కుదించాలని నిర్ణయించారు.

# అమ్మాయిలకే డిగ్రీ 'దోస్త్'

- 20 టాపర్లలో 19 మంది వారే
- సీట్లు పొందిన వారిలోనూ 63 శాతం విద్యార్థినులే
- ప్రభుత్వ అటానమస్ కళాశాలలకు అత్యధిక ఆదరణ

| 'దోస్త్' తొలి విడత వివరాలు | |
|---|---|
| మొత్తం కళాశాలలు | 805 |
| మొత్తం సీట్లు | 3,71,096 |
| సీట్లు పొందిన వారు | 60,436 |
| తగినన్ని ఐచ్ఛికాలు ఇవ్వక సీట్లు పొందని వారు | 4,755 |




దోస్త్ టాపర్ల వివరాలను విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, చిత్రంలో వెంకటేశ్, రాజేందర్‌సింగ్, మహమూద్, పురుషోత్తం, బాలభాస్కర్

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) మొదటి విడతలో 60,436 మందికి డిగ్రీ సీట్లు దక్కాయి. వారిలో అత్యధికంగా 21,758 మంది(36 శాతం) బీకాంలో సీట్లు పొందారు. తొలి విడత సీట్లను గురువారం కేటాయించారు. సీట్లు పొందిన వారిలో 63 శాతం అమ్మాయిలే ఉన్నారు. నాలుగు ప్రధాన విభాగాల్లోని 20 మంది టాపర్లలో 19 మంది యువతులే కావడం విశేషం. వారందరూ ఇంటర్‌లో 99 శాతానికి పైగా మార్కులు సాధించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి గురువారం వివరాలు వెల్లడించారు. మొత్తం సీట్లు పొందిన వారిలో అమ్మాయిలు 38,041 మంది(62.94 శాతం)...అబ్బాయిలు 22,395 మంది(37.06 శాతం) ఉన్నారని చెప్పారు. "ఇంటర్‌లో 99.60 శాతం మార్కులు సాధించి దోస్త్ ప్రథమ ర్యాంకర్ అయిన వసంత్‌కుమార్ నిజాం కళాశాలలో బీకాంలో ప్రవేశం పొందారు. రెండో ర్యాంకర్ ఆకునూరి మీనాక్షి కరీంనగర్ మహిళా ప్రభుత్వ కళాశాలలో, మూడో ర్యాంకర్ వొడ్నాల అక్షర వీరనారి ఐలమ్మ మహిళా వర్సిటీలో బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో సీట్లు పొందారు. నాలుగో ర్యాంకర్ పెన్మత్స తేజస్వి బేగంపేట మహిళా కళాశాల, ఐదో ర్యాంకర్ డీకొండ రచన మహిళా వర్సిటీలో ఫిజికల్ సైన్స్‌లో చేరారు" అని వివరించారు. మొత్తం 35 ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాలల్లో 38,580 సీట్లుండగా... 10,882 భర్తీ అయ్యాయని, ఇతర కళాశాలలతో పోల్చుకుంటే వాటికి విద్యార్థుల ఆదరణ అధికంగా ఉందని చెప్పారు. గత మూడేళ్లగా ఒక్కరూ చేరని కళాశాలలకు ఆయా వర్సిటీలు అనుమతి ఇవ్వలేదన్నారు.

### సీట్ల భర్తీలో నిజాం కళాశాలదే అగ్రస్థానం

"అత్యధిక సీట్ల భర్తీలో నిజాం కళాశాల అగ్రస్థానంలో నిలిచింది. అందులో 1,197 సీట్లకు 1,170...అంటే 97.74 శాతం సీట్లు నిండాయి. వీరనారి మహిళా వర్సిటీలో 1,850 సీట్లకు... 1,724(93.19 శాతం), ప్రభుత్వ సిటీ కళాశాలలో 1,800 సీట్లకు 1,600(88.89 శాతం) సీట్లు భర్తీ అయి అవి రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

### 74 కళాశాలల్లో ఒక్కరూ చేరలేదు

రాష్ట్రవ్యాప్తంగా 74 కళాశాలల్లో ఒక్కరూ చేరలేదు. గత ఏడాది ఆ సంఖ్య 70 మాత్రమే. సీట్లు పొందిన వారు ఈనెల 30 నుంచి జూన్ 6 లోపు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వ్ చేసుకోవాలి. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయకుంటే సీటుతోపాటు రిజిస్ట్రేషన్ కూడా రద్దవుతుంది. ఒకవేళ సీట్లు పొందినవారు మెరుగైన కళాశాల, బ్రాంచి కోసం చూస్తున్నట్లయితే తదుపరి దశలో వెబ్ ఆప్షన్లు, స్లైడింగ్ ద్వారా మారవచ్చు" అని బాలకిష్టారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు ఆచార్య ఇటికాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి ఆచార్య వెంకటేశ్, కళాశాల విద్యాశాఖ జేడీలు ఆచార్య రాజేందర్‌సింగ్, ఆచార్య బాలభాస్కర్ పాల్గొన్నారు.

**కోర్సుల వారీగా పరిస్థితి ఇదీ..**

| కోర్సు | చేరిన వారు |
|---|---|
| బీకాం | 21,758 |
| ఫిజికల్ సైన్సెస్ | 15,249 |
| లైఫ్ సైన్సెస్ | 11,005 |
| ఆర్ట్స్ | 5,986 |
| ఇతర | 6,438 |
| మొత్తం | 60,436 |

**మాధ్యమం వారీగా సీట్ల కేటాయింపు**

| మాధ్యమం | విద్యార్థులు |
|---|---|
| ఆంగ్లం | 58,575 |
| తెలుగు | 1,552 |
| ఉర్దూ | 309 |
| మొత్తం | 60,436 |

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • శుక్రవారం 30 మే 2025

# పదోవంతు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలు సున్నా

## ఒక్కరూ చేరని కాలేజీలు 74 .. 60,436 మందికి ప్రవేశాలు ఖరారు..దోస్త్ తొలి విడత జాబితా విడుదల

హైదరాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పదోవంతు డిగ్రీ కాలేజీల్లో ఒక్క విద్యార్థి కూడా అడ్మిషన్ తీసుకోలేదు. ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26)లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశానికి ఉద్దేశించిన దోస్త్-2025 తొలి విడత అడ్మిషన్లలో రాష్ట్రంలోని 805 కాలేజీల్లో 74 కాలేజీల్లో ఒక్కరూ అడ్మిషన్‌కు వెబ్ ఆప్షన్ ఇవ్వలేదు. అందులో రాజన్న-సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా ఉంది. గతేడాది మాదిరే ఈసారి యూజీ డిగ్రీలో 36శాతం (21,758 మంది) కామర్స్ కోర్సులు ఎంచుకోగా, తర్వాతి స్థానాల్లో ఫిజికల్ సైన్సెస్ 15,249 మంది, లైఫ్ సైన్సెస్ 11,005 మంది, ఆర్ట్స్ 5,986 మంది, ఇతర కోర్సులు 6,438 మంది ఎంచుకున్నారు. 58,575 మంది ఇంగ్లీష్ మాధ్యమం, 1,552 మంది తెలుగు, 309 మంది హిందీ మాధ్యమం ఎంచుకున్నారు. తొలి జాబితాలో సీట్లు విద్యార్థినులే అధికసీట్లు పొందారు. ఈ నెల మూడో తేదీ నుంచి ప్రారంభమైన దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో 89,572 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోగా 65,191 మంది వెబ్ ఆప్షన్లు సమర్పించారు. వారిలో 60,436 మంది సీట్లు లభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా 805 డిగ్రీ కాలేజీల్లో 3,71,096 సీట్లు ఉన్నాయి. దోస్త్ తొలి విడత అడ్మిషన్ల జాబితాను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, ఉపాధ్యక్షులు ఈ.పురుషోత్తం, ఎస్‌కె. మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు గురువారం విడుదల చేశారు. తొలి జాబితాలో సీట్లు లభించిన వారు ఈ నెల 30 నుంచి జూన్ ఆరో తేదీ వరకూ నిర్దిష్ట ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, లేకపోతే సీటు రద్దవుతుందని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 30 నుంచి జూన్ 9వరకూ దోస్త్ రెండో విడత దరఖాస్తులను స్వీకరిస్తామని, 13న సీట్లు కేటాయిస్తామన్నారు.



దోస్త్ వివరాలు ప్రకటిస్తున్న ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి, తదితరులు

### సీట్ల భర్తీలో నిజాం కాలేజీ టాప్

హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ 1,197 సీట్లకు 1,170 (97.74%) సీట్ల భర్తీతో మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో కోఠి మహిళా కాలేజీ (వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం)లో 93.19%, మూడో స్థానంలో ఉన్న సిటీ కాలేజీలో 88.89, బేగంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 82.69, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 80.98, నారాయణగూడలోని బాబు జగ్జీవన్‌రాం డిగ్రీ కాలేజీలో 80.29, కరీంనగర్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ కాలేజీలో 73.01, నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కాలేజీలో 68.56, హన్మకొండలోని యునివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో 66.1, నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీలో 65.75% సీట్లు భర్తీ అయ్యాయి. ఈసారి దోస్త్‌లో 10 మంది టాప్ ర్యాంకర్లలో నలుగురు కోఠి మహిళా కాలేజీని ఎంచుకున్నారు. వారిలో ముగ్గురు ఫిజికల్ సైన్సెస్, ఒకరు లైఫ్ సైన్స్ సబ్జెక్ట్ ఆప్ట్ చేసుకున్నారు. ఇంటర్‌లో 99.60% మార్కులతో దోస్త్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు పొందిన వసంత్ కుమార్, 99.40% మార్కులతో ఎనిమిదో ర్యాంకు పొందిన బెక్కరి అక్షిత కూడా నిజాం కాలేజీలో కామర్స్ విభాగంలో సీటు పొందారు.

### 75% హాజరుతోనే ఫీజు రీయింబర్స్‌మెంట్

డిగ్రీ కోర్సుల్లో కనీసం 75% తరగతులకు హాజరైన విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని గురువారం జరిగిన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ల సమావేశంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. మరోవైపు, మూడేళ్ల డిగ్రీ కోర్సులో ఆరు సెమిస్టర్లలో ప్రతి సెమిస్టర్‌కు 25 క్రెడిట్స్ చొప్పున 150 క్రెడిట్స్ ఉండగా, వాటిని 142కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చివరి సంవత్సరం రెండు సెమిస్టర్లలో ఒక మైనర్ సబ్జెక్ట్, ప్రథమ/ద్వితీయభాషలకు కలిపి 15 చొప్పున 30 క్రెడిట్స్ తొలగించారు. ఐదో సెమిస్టర్‌లో మల్టీ డిసిప్లినరీ కోర్సు 4, అదనంగా నేర్చుకునే ఇతర కోర్సులకు 7 క్రెడిట్స్, చివరి సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్‌కు 4, ఇతర అదనపు కోర్సులకు 7 క్రెడిట్స్ కేటాయించారు. చివరి రెండు సెమిస్టర్లలో విద్యార్థులు రెండు ప్రధాన సబ్జెక్టులపై దృష్టి సారించాలని, ఇంటర్న్‌షిప్‌తోపాటు అదనపు కోర్సులు నేర్చుకోవాలన్న లక్ష్యంతో కొత్త క్రెడిట్స్ విధానం రూపొందించామని బాలకిష్టారెడ్డి తెలిపారు.

వార్త, శుక్రవారం 30, మే2025

# దోస్త్-2025 మొదటి విడతలో 60,436 మందికి సీట్లు

## 74 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు.. జూన్ 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

## రూ.400తో నేటి నుంచి రెండో విడత దరఖాస్తుల స్వీకరణ

## ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 మొదటి విడతలో 60,436 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో రాష్ట్రంలోని 74 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల కేటాయింపు చేయలేదు. దోస్త్ మొదటి విడతలో 91 శాతానికి పైగా మంది ఇంగ్లీష్ మీడియంలో చేరగా.. తెలుగు మీడియంలో 1552 మంది మాత్రమే చేరారు. దోస్త్-2025లో రెండో విడతలో రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోడానికి నేటి(మే 30) నుంచి జూన్ 9 వరకు అవకాశం కల్పించారు. దోస్త్ మొదటి విడత సీట్ల కేటాయింపును గురువారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, మహమూద్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, కళాశాల విద్య జేడి ప్రొఫెసర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ పి బాలభాస్కర్, దోస్త్ అధికారులు వసుంధర, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 89,572 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 65,191 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 60,436 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 4755 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రాష్ట్రంలోని 74 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క సీటు కూడా కేటాయించలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 42,014 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 18,422 మందికి మొదటి విడతలోనే సీట్ల కేటాయింపు చేసినట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 21,758 మందికి కేటాయించారు. తరువాత స్థానంలో లైఫ్ సైన్సెస్ 11,005 మందికి, ఫిజికల్ సైన్స్‌లో 15,249 మంది ఉన్నారు. రాష్ట్రంలో 805 కాలేజీల్లోన 3,71,096 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాదిలో కోర్సుల కాంబినేషన్స్ 457 వరకు ఉన్నాయి. మొదటి విడతలో సీటు పొందిన వారు రూ. 500 ..రూ. 1000 ఫీజు చెల్లించి జూన్ 6 లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది. రెండో విడతలో రిజిస్ట్రేషన్లు నేటి(మే 30) నుంచి జూన్ 9 వరకు కొనసాగనున్నాయి. మొదటి విడతలో ఇంగ్లీష్ మీడియంలో 58,575 మందికి, తెలుగు మీడియంలో 1552 మందికి, ఉర్దూ మీడియంలో 309 మందికి సీట్ల కేటాయింపు చేశారు. బాలురు 22,395 మంది.. బాలికలు 38,041 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రెండో విడత రిజిస్ట్రేషన్లను మే 30 నుంచి జూన్ 9 వరకు దరఖాస్తుతోపాటు, వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసి వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి జూన్ 13న సీట్లు కేటాయింపు చేయనున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలిపారు.

ఆంధ్రప్రభ
శుక్రవారం 30-5-2025

# డిగ్రీ కోర్సుల్లో కామర్స్‌కు జైకొట్టిన విద్యార్థులు

**• దోస్త్ తొలివిడత కౌన్సెలింగ్‌లో 60 వేల సీట్లు భర్తీ • కామర్స్ ఎంచుకున్నది 22 వేల మంది • 74 కళాశాలల్లో నో అడ్మిషన్స్**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి:** డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) తొలి విడత కౌన్సెలింగ్‌లో అరవై వేల సీట్లు భర్తీ అయ్యాయి. మొత్తం 89,572 మంది విద్యార్థులు ప్రవేశాలకు తమ పేర్లను నమోదు చేసుకోగా 65,191 మంది విద్యార్థులు ఆప్షన్లు ఇచ్చారని, అందులో 60,436 మంది సీట్లు పొందారని ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి చెప్పారు. డిగ్రీ తొలివిడత ప్రవేశాల జాబితాను గురువారం సాయంత్రం మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈసారి కూడా కామర్స్‌నే అత్యధిక మంది ఎంపిక చేసుకున్నారు. మొత్తం 60 వేల ప్రవేశాల్లో కామర్స్ విభాగంలోనే 21,758 సీట్లు భర్తీ కావడం విశేషం. లైఫ్‌సైన్సెస్‌లో 11,005, ఫిజికల్‌సైన్సెస్‌లో 15,249, ఆర్ట్స్‌లో 5,986 మంది ప్రవేశాలు పొందారు. కాగా దోస్త్‌లో 805 కాలేజీలు, 457 కోర్సులు అందులో 3,71,096 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అందులో 74 కాలేజీల్లో తొలివిడత కౌన్సెలింగ్‌లో ఒక విద్యార్థి కూడా ప్రవేశం తీసుకోకపోవడం గమనార్హం. రెండో విడత దోస్త్ కౌన్సెలింగ్ ఈ నెల 30న ప్రారంభమవుతుందని, 13న సీట్ల కేటయింపు జరుగుతుందని బాలకిష్టారెడ్డి చెప్పారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
30.05.2025
www.v6velugu.com

# డిగ్రీలో 60,436 మందికి సీట్లు

- దోస్త్ ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్మెంట్
- కామర్స్‌లోనే 21,758 మంది
- 74 కాలేజీల్లో ఒక్కరూ చేరలె
- దోస్త్ టాపర్‌కు 'నిజాం'లో సీటు




**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ఫస్ట్ ఫేజ్ సీట్లు అలాట్ మెంట్ అయ్యాయి. దోస్త్ ద్వారా డిగ్రీలో చేరేందుకు 89,572 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వారిలో 65,191 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 60,436 మందికి సీట్లు కేటాయించారు. దీంట్లో అమ్మాయిలు 38,041 మంది, అబ్బాయిలు 22,395 మంది ఉన్నారు. గురువారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌లో టీజీసీహెచ్ ఈ చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సీట్ల అలాట్మెంట్ వివరాలను వెల్లడించారు. ఫస్ట్ ఆప్షన్ తోనే 42,014 మందికి సీట్లు అలాట్ అయ్యాయి. ఈ ఏడాది కూడా కామర్స్ కోర్సు వైపే విద్యార్థులు ఆసక్తి చూపించారు. మొత్తం 30436 మంది సీట్లు పొందగా.. వారిలో 21,758 మంది కామర్స్ స్టూడెంట్లు, 15,249 మంది ఫిజికల్స్ సైన్స్, లైఫ్ సైన్సెస్‌లో 11,005 మంది, ఆర్ట్స్ గ్రూపుల్లో 5,986 మంది, ఇతర కోర్సుల్లో 6,438 మంది సీట్లు పొందారు. వీరిలో ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 58,575 మంది ఉండగా, తెలుగు మీడియం 1,552 మంది, ఉర్దూ మీడియం 309 మంది ఉన్నారు.

**దోస్త్ టాపర్ వసంత్ కుమార్**

ఇంటర్ మార్కుల ఆధారంగా దోస్త్ టాపర్లను ప్రకటించారు. ఇంటర్‌లో 99.60% మార్కులు పొందిన వసంత్ కుమార్ టాపర్‌గా నిలవగా, నిజాం కాలేజీలో కామర్స్ గ్రూపులో సీటు అలాట్ అయింది. రెండో టాపర్ ఆకునూరి మీనాక్షికి కరీంనగర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో లైఫ్ సైన్సెస్ కోర్సులో, మూడో టాపర్ వి.అక్షరకు ఉమెన్స్ వర్సిటీలో సీటు దక్కింది.

**6వ తేదీ వరకు రిపోర్టు చేయాలె**

దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6 వరకూ ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టు చేయాలని బాలకిష్టారెడ్డి తెలిపారు. అంతకు ముందు విద్యార్థులు దోస్త్ లాగిన్ లో రూ.500/రూ.వెం [illegible] ల్లించాలని సూచించారు. ఒకవేళ ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయకపోతే సీటు రద్దవుతుందని చెప్పారు. సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 30న ప్రారంభమై, వచ్చే నెల 9 వరకూ ఉంటుందన్నారు.

## సీట్లు 3.71 లక్షలు.. అలాట్‌మెంట్ 60 వేలు

రాష్ట్రవ్యాప్తంగా 805 డిగ్రీ కాలేజీలు ఉండగా, వాటిలో 3,71,096 సీట్లున్నాయి. దీంట్లో ఫస్ట్ ఫేజ్‌లో కేవలం 60,436 మందికి మాత్రమే సీట్లు అలాట్ అయ్యాయి. ఏకంగా 74 కాలేజీల్లో ఒక్క విద్యార్థి చేయలేదు. దీంట్లో సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట డిగ్రీ కాలేజీ ఉండగా, మిగిలినవన్నీ ప్రైవేటు కాలేజీలే. డిగ్రీలో ఏకంగా 457 కోర్సులున్నాయి. రాష్ట్రంలో 117 సర్కారు డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 49,110 సీట్లలో 8,091 మందికి అలాట్‌అయ్యాయి.

గవర్నమెంట్ అటానమస్ 35 కాలేజీల్లో 38,580 సీట్లకు 18,096 మందికి, 617 ప్రైవేటు డిగ్రీ కాలేజీలో 2,59,640 సీట్లుండగా, కేవలం 23,018 సీట్లు మాత్రమే విద్యార్థులకు అలాట్ అయ్యాయి. వర్సిటీ అటానమస్ కాలేజీలు రెండు ఉండగా, వాటిలో 2,967 సీట్లకు 2,340 మందికి, వర్సిటీ కాలేజీలు నాలుగు ఉండగా, వాటిలో 3,300 సీట్లకు 3,174 మందికి సీట్లు కేటాయించారు. ప్రైవేటు ఎయిడెడ్ 24 కాలేజీల్లో 11,130 సీట్లకు 3,438 మందికి అలాట్ అయ్యాయి.

# డిగ్రీలో మూడేండ్లకు 142 క్రెడిట్స్

**ఫైనల్ చేసిన హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్**

**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్స్ సంఖ్యను మళ్లీ పెంచారు. పది రోజుల క్రితం 150 క్రెడిట్స్ నుంచి 124కు కుదిస్తున్నట్టు ఉన్నత విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. తాజాగా ఆ సంఖ్యను మళ్లీ 142కు పెంచారు. ఈ మేరకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్నది. గురువారం హైదరాబాద్ లో టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన యూనివర్సిటీ వీసీల సమావేశం జరిగింది. దీంట్లో డిగ్రీలో క్రెడిట్స్, సిలబస్ తగ్గింపు పై చర్చించారు. అయితే, గతంలో నిర్ణయించినట్టు లాంగ్వేజీల్లో క్రెడిట్స్ తగ్గిస్తే.. పీజీ కోర్సుల్లో ఆయా లాంగ్వేజీల్లో చేరాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వీసీలు సమావేశంలో వివరించారు. దీంతో పాత విధానంలోనే లాంగ్వేజీలకు 20 క్రెడిట్స్ అమలు చేయాలని నిర్ణయించారు. చిన్నచిన్న మార్పులతో 2025-26 విద్యాసంవత్సరం నుంచి 142 క్రెడిట్స్ విధానం అమలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. మరోపక్క డిగ్రీ ఫస్టియర్ సిలబస్ లోనూ వివిధ సబ్జెక్టుల్లో 15శాతం నుంచి 20శాతం తగ్గించాలని డిసైడ్ అయ్యారు. ఈ సిలబస్ డేటాను అన్ని వర్సిటీలకు పంపించనున్నారు. ఇక నుంచి ఒకే సిలబస్ ను అమలు చేయాలని డిసైడ్ అయ్యారు.

# కామర్స్‌కే జై

## ఆ కోర్సులో చేరేందుకే ఎక్కువ మంది విద్యార్థుల మొగ్గు

## దోస్త్ మొదటి విడతలో 60,436 మందికి సీట్ల కేటాయింపు

### డిగ్రీ కాలేజీల్లో నిజాం టాప్

### ఇప్పటికే 97.7 శాతం సీట్ల భర్తీ : ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మొదటి విడత సీట్లను కేటాయించారు. డిగ్రీలో కామర్స్ కోర్సుకే విద్యార్థులు జై కొట్టారు. ఆ కోర్సులో చేరేందుకే ఎక్కువ మంది విద్యార్థులు మొగ్గు చూపారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ దోస్త్ మొదటి విడతకు 89,572 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు. వారిలో 65,191 మంది విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని పేర్కొన్నారు. మొదటి విడతలో 60,436 మందికి సీట్లు కేటాయించామని చెప్పారు. సరిపోయినన్ని వెబ్‌ఆప్షన్లను నమోదు చేయకపోవడం వల్ల 4,755 మందికి సీట్లు కేటాయించలేదని వివరించారు. మొదటి ప్రాధాన్యతకు అనుగుణంగా 42,014 మందికి సీట్లు కేటాయించామని అన్నారు. రెండు, ఇతర ప్రాధాన్యతల ఆధారంగా 18,422 మందికి సీట్లు కేటాయించామని చెప్పారు. కామర్స్‌లో 21,758 మంది, ఫిజికల్ సైన్సెస్‌లో 15,249 మంది, లైఫ్ సైన్సెస్ (జీవ శాస్త్రాలు)లో 11,005 మంది, ఆర్ట్స్‌లో 5,986 మంది, ఇతర కోర్సుల్లో 6,438 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని వివరించారు. ఇంగ్లీష్ మీడియంలో 58,575 మంది, తెలుగు మీడియంలో 1,552 మంది, ఉర్దూ మీడియంలో 309 మందికి సీట్లు కేటాయించామన్నారు. సీట్లు పొందిన వారిలో 22,395 మంది అబ్బాయిలు, 38,041 మంది అమ్మాయిలున్నారని అన్నారు.

#### 74 కాలేజీల్లో సున్నా ప్రవేశాలు

రాష్ట్రంలో దోస్త్ పరిధిలో 805 డిగ్రీ కాలేజీల్లో 3,71,096 సీట్లున్నాయని బాలకిష్టారెడ్డి చెప్పారు. 74 కాలేజీల్లో సున్నా ప్రవేశాలు నమోదయ్యాయని అన్నారు. రెండు, మూడో విడతలో ఆ కాలేజీల్లో విద్యార్థులు చేరొచ్చని చెప్పారు. ఎస్ఎంఎస్ ద్వారా విద్యార్థుల మొబైల్ నెంబర్లకు సీట్ల కేటాయింపు సమాచారం అందిస్తామని వివరించారు. దోస్త్ వెబ్‌సైట్ ద్వారా లాగిన్‌లో రూ.500 లేదా రూ.వెయ్యి చెల్లించి ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్‌ను ఈనెల 30 నుంచి వచ్చేనెల ఆరో తేదీ వరకు చేయాలని సూచించారు. సీటును రిజర్వు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ, విశ్వవిద్యాలయ కాలేజీల్లో కేటాయించిన విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణకు లోబడి ఈపాస్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు తాత్కాలికంగా అర్హులుగా ఉన్నవారు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీటును రిజర్వు చేయకుంటే వారి సీటుతోపాటు రిజిస్ట్రేషన్ కూడా రద్దవుతుందని అన్నారు. మూడో విడత సీట్ల కేటాయింపు తర్వాత ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా పొందిన సీట్లను సంబంధిత కాలేజీల్లో జూన్ 24 నుంచి 28 వరకు రిపోర్టు చేయాలని సూచించారు.

#### నేటినుంచి దోస్త్ రెండోవిడత రిజిస్ట్రేషన్

దోస్త్ రెండో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని బాలకిష్టారెడ్డి అన్నారు. రిజిస్ట్రేషన్ గడువు వచ్చేనెల తొమ్మిదో తేదీ వరకు ఉంటుందని వివరించారు. సీట్ల కేటాయింపు వచ్చేనెల 13న ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలోనే డిగ్రీ కాలేజీల్లో నిజాం అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. మొదటి విడతలోనే 97.7 శాతం సీట్లు కేటాయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, కళాశాల విద్యాశాఖ జేడీలు డీఎస్ఆర్ రాజేందర్‌సింగ్, పి బాలభాస్కర్, ఉన్నత విద్యామండలి ప్రవేశాల కోఆర్డినేటర్ డి వసుంధర, సాంకేతిక సహాయకుడు సిహెచ్ కిశోర్‌కుమార్, దోస్త్ రాష్ట్ర టెక్నికల్ కోఆర్డినేటర్ ఎ ఇన్నారెడ్డి, సీజీజీ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ పి హేమంత్, సీనియర్ బిజినెస్ అనలిస్టు మతీన్‌బైగ్ తదితరులు పాల్గొన్నారు. సీట్ల కేటాయింపు, ఇతర వివరాల కోసం https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

### డిగ్రీలో సీట్లు పొందిన టాపర్లు

| విద్యార్థి పేరు | ఇంటర్‌లో మార్కులు | ర్యాంకు | కేటాయించిన కాలేజీ | కోర్సు |
|---|---|---|---|---|
| 1. పల్లెపంగు వసంత్‌కుమార్ | 99.60 శాతం | 1 | నిజాం, హైదరాబాద్ | బీకాం |
| 2. ఆకునూరి మీనాక్షి | 99.50 శాతం | 2 | ప్రభుత్వ మహిళా కాలేజీ, కరీంనగర్ | లైఫ్‌సైన్సెస్ |
| 3. వి అక్షర | 99.50 శాతం | 3 | కోఠి మహిళా వర్సిటీ, హైదరాబాద్ | లైఫ్‌సైన్సెస్ |
| 4. పెన్మత్స తేజస్వి | 99.50 శాతం | 4 | ప్రభుత్వ మహిళా కాలేజీ, బేగంపేట | ఫిజికల్‌సైన్సెస్ |
| 5. డీకొండ రచన | 99.40 శాతం | 5 | కోఠి మహిళా వర్సిటీ, హైదరాబాద్ | ఫిజికల్‌సైన్సెస్ |

### డిగ్రీలో టాప్ కాలేజీల వివరాలు

| కాలేజీ | మొత్తం సీట్లు | నిండినవి | శాతం | మిగిలిన సీట్లు |
|---|---|---|---|---|
| 1. నిజాం | 1,197 | 1,170 | 97.74 | 27 |
| 2. కోఠి మహిళా వర్సిటీ | 1,850 | 1,724 | 93.19 | 126 |
| 3. ప్రభుత్వ సిటీ కాలేజీ | 1,800 | 1,600 | 88.89 | 200 |
| 4. ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, బేగంపేట | 1,860 | 1,538 | 82.69 | 322 |
| 5. జీడీసీ, ఖైరతాబాద్ | 1,740 | 1,409 | 80.98 | 331 |
| 6. బీజేఆర్ జీడీసీ | 1,380 | 1,108 | 80.29 | 272 |
| 7. ఎస్ఆర్ఆర్ జీడీసీ, కరీంనగర్ | 1,560 | 1,139 | 73 | 421 |
| 8. ఇందిరా ప్రియదర్శిని కాలేజీ | 1,740 | 1,193 | 68.56 | 547 |
| 9. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ సుబేదారి, హన్మకొండ | 1,770 | 1,170 | 66.10 | 600 |
| 10. గిరిరాజ్ జీడీసీ, నిజామాబాద్ | 1,860 | 1,223 | 65.75 | 637 |

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-ఓయూ



మినిమం టైం స్కేల్ గూరించి మరొకసారి ముఖ్యమంత్రి దష్టికి తీసుకు వెళ్లాలని కోరుతూ గురువారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్.వి.బాలకిష్టారెడ్డికి తెలంగాణా విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మెన్‌కు కతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ సూర్యచందర్, అధ్యక్షుడు కట్టా.వెంకటేష్, వైస్ చైర్మెన్ ఎం.మన్మోహన్, జనరల్ సెక్రెటరీ తక్కళ్ళ. చేతన్, వైస్ ప్రెసిడెంట్ కట్కూరి నాయకులు శ్రీకాంత్, నరేందర్, రాము,సతీష్, అరవింద్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, జ్యోతి,వంశీ, ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# Commerce students lead in TGCHE's Phase I of DOST-2025 allotments

- 60,436 candidates allocated seats against 89,572 registered
- Commerce students top in the overall allotments, followed by physical sciences
- Phase-II registrations and web options will be from May 30 to June 9
- Phase II seat allotments will be on June 13

Photo: Srinivas Setty




HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) announced the first phase of Degree Online Service, Telangana (DOST) admission allotments for undergraduate courses on Thursday. TGCHE Chairman and DOST Convenor, Prof V Balakista Reddy, shared details about the allotment, noting that 60,436 students were allotted seats in the first phase. He congratulated the selected students and said that the total number of candidates registered for Phase I stood at 89,572. The registration methods included Aadhaar Mobile-linked OTP authentication (84,820 candidates), DOST App authentication (2,030 candidates), and Mee Seva biometric authentication (2,722 candidates). Out of the total registered for Phase I, 65,191 candidates exercised their web options, and from this group, 60,436 were allocated seats.

That apart, 4,755 students exercised web options but did not receive seat allotments, as the candidates were given limited choices during the web options process. Of the students who received seats, 42,014 were allotted based on their first priority. About 18,422 received seats based on their second priority. In faculty-wise allotments, the commerce stream led with 21,758 allotments, followed by physical sciences (15,249), life sciences (11,005), arts (5,986), and others (6,438), making the total allotments in the first phase 60,436. Regarding medium-wise allotments, 58,575 candidates were from the English medium, followed by 1,552 from the Telugu medium, none from the Hindi medium, and 309 from the Urdu medium. Gender-wise, 38,041 girls and 22,395 boys were allotted seats. A total of 805 colleges participated in DOST for the 2025 admissions, offering 457 courses. The total seats available under DOST-2025 stood at 371,096, with candidates exercising 334,960 web options. Additionally, 74 colleges were not allocated any students.

All candidates who secure a seat are required to reserve it through Online Self-Reporting from May 30 to June 6, by paying either Rs 500 or Rs 1,000, depending on the case, via the DOST Candidate Login. Candidates allotted seats in Government Degree Colleges/ University Colleges who are provisionally eligible for the ePASS fee reimbursement (subject to verification of caste and income certificates) are not required to pay any amount for seat reservation during Online Self-Reporting.

# డిగ్రీలో 3.10 లక్షల సీట్లు ఖాళీ

- ఫస్టియర్‌లో 16% సీట్లే భర్తీ
- 74 కళాశాలల్లో సున్నా అడ్మిషన్లు
- దోస్త్ తొలి విడత సీట్ల కేటాయింపు
- కామర్సే కింగ్.. అత్యధికుల చేరిక
- ప్రభుత్వ కాలేజీలకే విద్యార్థులు జై
- 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్
- నేటినుంచి దోస్త్ రెండో విడత రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, మే 29 (నమస్తే తెలంగాణ): డిగ్రీ మొదటి సంవత్సరంలో మొత్తం 3,71,096 సీట్లుంటే దోస్త్ మొదటి విడతలో కేవలం 60,436 సీట్లే భర్తీ అయ్యాయి. అంటే 3,10,660 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈసారి డిగ్రీ ఫస్టియర్‌లో కేవలం 16% సీట్లు మాత్రమే భర్తీకాగా, 84% సీట్లు ఖాళీగా ఉన్నాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మొదటి విడత సీట్లను గురువారం కేటాయించారు. హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మీడియా సమావేశంలో దోస్త్ సీట్ల కేటాయింపు సమాచారాన్ని మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి వెల్లడించారు. ఈసారి 65,191 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకోగా, తొలి విడుత 60,436 మంది సీట్లు పొందగా, 4,755 మంది పొందలేకపోయారు. సీట్లు పొందిన వారిలో అత్యధికులు అమ్మాయిలే ఉన్నారు. 38,041 మంది అమ్మాయిలు సీట్లు దక్కించుకోగా, 22,395 మంది అబ్బాయిలు సీట్లు కైవసం చేసుకున్నారు.

## కామర్సే కింగ్

ఈ సారి కూడా బీకాం కోర్సుదే హవా సాగింది. ఈ కోర్సులోనే అత్యధికులు చేరారు. 21 వేల మందికి పైగా సీట్లు పొందారు. ఆ తర్వాత వరుసగా బీఎస్సీ భౌతికశాస్త్రంలో 15 వేలు, బీఎస్సీ జీవశాస్త్రం కోర్సులో 11వేల మంది చొప్పున విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఆర్ట్స్ కోర్సుల పట్ల విద్యార్థులు అంతగా ఆసక్తి చూపించలేదు. తొలి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయనిపక్షంలో సీటు కోల్పోతారు. దోస్త్ రెండో విడుత రిజిస్ట్రేషన్ శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నది. జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. జూన్ 13న రెండో విడుత సీట్లను కేటాయిస్తామని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, కళాశాల విద్య ఆర్జేడీలు రాజేంద్రసింగ్, బాలభాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంగ్లిష్ మీడియంలోనే అత్యధిక ప్రవేశాలు

ఇంగ్లిష్ మీడియంలోనే అత్యధిక మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. 60,436 మందిలో 58,575 మంది ఇంగ్లిష్ మీడియం వారే. తెలుగు మీడియంలో 1,552 మంది, ఉర్దూ మీడియంలో కేవలం 309 మంది చొప్పున ప్రవేశాలు పొందారు. హిందీ మీడియంలో ఒక్కరంటే ఒక్కరు కూడా చేరలేదు. గురుకులాలు మినహా మొత్తంగా 805 కాలేజీలు ఉండగా, ఈసారి 74 డిగ్రీ కాలేజీల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా చేరలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఒక్కరు చేరకపోగా, మిగతా 73 ప్రైవేట్ కాలేజీల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. గత మూడేండ్ల కాలంలో 15 మంది లోపు విద్యార్థులు చేరిన ప్రైవేట్ కాలేజీలను బ్లాక్ చేశారు. ఆయా కాలేజీల్లో సీట్లు కేటాయించలేదు. సీట్లు పొందిన వారిలో 42,014 మంది మొదటి ప్రాధాన్యంగా ఎంచుకున్న కాలేజీల్లో సీట్లు పొందగా, 18,422 మంది రెండో ప్రాధాన్యంగా ఎంచుకున్న కాలేజీల్లో సీట్లు పొందారు.

## టాపర్లంతా అమ్మాయిలే

ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా దోస్త్‌కు దరఖాస్తు చేసిన విద్యార్థుల ర్యాంకులను కేటాయించారు. ఈ ర్యాంకు, విద్యార్థులిచ్చిన ఆప్షన్లను బట్టి తొలి విడుత సీట్లు కేటాయించారు. అన్నిరకాల కోర్సుల్లో టాప్-5 ర్యాంకర్లల్లో దాదాపు అమ్మాయిలే ఉన్నారు. ఒక్క కామర్స్ -మేనేజ్‌మెంట్ టాపర్‌గా అబ్బాయి నిలిచారు. పెన్మత్స తేజస్వి ఫిజికల్ సైన్స్ టాపర్‌గా నిలువగా, ఆకునూరి మీనాక్షి లైఫ్‌సైన్స్, పీ వసంత్ కుమార్ కామర్స్-మేనేజ్‌మెంట్, ఎం అంకిత ఆర్ట్స్ విభాగం టాపర్లుగా నిలిచారు. ఈ నాలుగు కోర్సుల్లో ఒక్కో కోర్సులో టాప్-5 టాపర్ల వివరాలను పరిశీలిస్తే ఒక్క వసంత్‌కుమార్ మినహా మిగతా 19 మంది అమ్మాయిలే ఉండటం గమనార్హం. మొత్తం 20 మందిలో 8 మంది వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీలోనే ప్రవేశాలు పొందారు.

### కోర్సుల వారీగా సీట్లు పొందిన విద్యార్థులు

| కోర్సు | విద్యార్థుల సంఖ్య |
|---|---|
| కామర్స్ | 21,758 |
| భౌతికశాస్త్రం | 15,249 |
| జీవశాస్త్రం | 11,005 |
| ఆర్ట్స | 5,986 |
| ఇతర కోర్సులు | 6,438 |
| మొత్తం | 60,436 |

## ప్రభుత్వ కాలేజీల్లోనే ప్రవేశాలు అధికం

డిగ్రీ ఫస్టియర్‌లో చేరిన వారిలో అత్యధికులు ఈసారి ప్రభుత్వ కాలేజీల్లోనే ప్రవేశాలు పొందారు. అత్యధికంగా సీట్లు భర్తీ అయిన కాలేజీల్లో ప్రభుత్వ కాలేజీలే ఉన్నాయి. ఈసారి నిజాం కాలేజీలో 93.74% సీట్లు భర్తీ అయ్యాయి. ఈ కాలేజీలోనే అత్యధికంగా సీట్లు నిండాయి. ఈ కాలేజీలో ఖాళీ సీట్ల సంఖ్య 23 మాత్రమే. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో 93.19%, సిటీ కాలేజీ (హైదరాబాద్)లో 88.89, బేగంపేట మహిళా డిగ్రీ కాలేజీలో 82.69, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 80.98, బాబూ జగ్జీవన్‌రాంకాలేజీ (నారాయణగూడ)లో 80.29, ఎస్ఆర్ఆర్ కాలేజీలో (కరీంనగర్) 73.01, ఇందిరాప్రియదర్శిని (నాంపల్లి)లో 68.56, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ (సుబేదారి) 66.01, గిరిరాజ్ కాలేజీ (నిజామాబాద్)లో 65.75% చొప్పున సీట్లు నిండాయి.

ఈనాడు
epaper.eenadu.net

# ఇంజినీరింగ్‌లో 73.26%
# అగ్రికల్చర్‌లో 87.82%

## ఉత్తీర్ణత నమోదు

- ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకులు అబ్బాయిలకే... అగ్రికల్చర్‌లోనూ 9 కైవసం
- ఉత్తీర్ణతలో అమ్మాయిలే మెరుగు




ఫలితాల సీడీని ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో యోగితా రాణా, బాలకిష్టారెడ్డి, కిషన్‌కుమార్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్- ఎప్‌సెట్) ఇంజినీరింగ్ విభాగంలో 73.26%... అగ్రికల్చర్-ఫార్మా విభాగంలో 87.82% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండు విభాగాల్లో అబ్బాయిలే టాప్ ర్యాంకు సాధించారు. ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకులు, అగ్రికల్చర్ విభాగంలో మొదటి పదిలో తొమ్మిది ర్యాంకులను అబ్బాయిలే కైవసం చేసుకున్నారు.

...మిగతా 13లో

### ఇంజినీరింగ్ టాపర్లు వీరే..

1

పల్లా భరత్‌చంద్ర

2

రామచరణ్ రెడ్డి

3

హేమసాయి సూర్య కార్తీక్

Date : 12/05/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

# అర్హతలో బాలికలు.. ర్యాంకుల్లో బాలురు

▶ మొదటి పేజీ తరువాయి

కమిషనర్ దేవసేన, జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కిషన్‌రెడ్డి, సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ దీన్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

**టాపర్లంతా బాలురే**

ఈఏపీసెట్ పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి మే 4వ తేదీ వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ సెట్‌కు 2,20,326 మంది దరఖాస్తు చేసుకుంటే, 2,07,190 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 1,51,779 మంది (73.26 శాతం) అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 86,762 మంది దరఖాస్తు చేసుకుంటే, 81,198 మంది పరీక్ష రాశారు. వీరిలో 71,309 మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్ సెట్‌లో బాలికలు 73.88 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 72.79 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. అగ్రి, ఫార్మసీ సెట్‌లో బాలికలు 88.32 శాతం, బాలురు 86.29 శాతం అర్హత సాధించారు. అయితే, టాప్ ర్యాంకుల్లో ఎక్కువగా బాలురే కైవసం చేసుకున్నారు. ఇంజనీరింగ్‌లో మొదటి పది ర్యాంకులు బాలురకే దక్కాయి. ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురంకు చెందిన పల్లా భరత్‌చంద్ర మొదటి ర్యాంకు దక్కించుకుంటే, హైదరాబాద్‌కు చెందిన ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి రెండో ర్యాంకు దక్కించుకున్నారు. మూడో ర్యాంకు కూడా ఏపీకి చెందిన పమ్మిన హేమసాయి సూర్యకార్తీక్‌కు వచ్చింది. నాన్–లోకల్ కోటాను ఈ ఏడాది నుంచి ఎత్తివేయటంతో ఏపీకి చెందిన విద్యార్థులు సెట్ రాయడం వరకే అర్హులు. వారికి స్థానిక ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లు కేటాయించరు. అగ్రి, ఫార్మసీ విభాగంలో మొదటి పది ర్యాంకుల్లో 9 ర్యాంకులు బాలురకే దక్కాయి. హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి మొదటి స్థానం పొందారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన బ్రాహ్మిణి రెండ్ల ఐదవ ర్యాంకు సాధించారు.

**2022 నుంచి 2025 వరకు సెట్ రాసినవారు, అర్హులు**

| | ఇంజనీరింగ్ | అగ్రి, ఫార్మా |
|---|---|---|
| **2025** పరీక్ష రాసినవారు | 2,07,190 | 81,198 |
| అర్హులు | 1,51,779 | 71,309 |
| అర్హత శాతం | 73.26 | 87.82 |
| **2024** పరీక్ష రాసినవారు | 2,40,618 | 91,633 |
| అర్హులు | 1,80,424 | 82,163 |
| అర్హత శాతం | 74.98 | 89.67 |
| **2023** పరీక్ష రాసినవారు | 1,95,275 | 1,06,514 |
| అర్హులు | 1,56,879 | 91,935 |
| అర్హత శాతం | 80.34 | 86.31 |
| **2022** పరీక్ష రాసినవారు | 1,56,860 | 80,575 |
| అర్హులు | 1,26,140 | 71,180 |
| అర్హత శాతం | 80.42 | 88.34 |

**ఇంజనీరింగ్ విభాగంలో అర్హత సాధించినవారు**

| విభాగం | దరఖాస్తులు | పరీక్ష రాసినవారు | అర్హత పొందినవారు | అర్హత శాతం |
|---|---|---|---|---|
| బాలికలు | 94,109 | 88,139 | 65,120 | 73.88 |
| బాలురు | 1,26,217 | 1,19,051 | 86,659 | 72.79 |
| మొత్తం | 2,20,326 | 2,07,190 | 1,51,779 | 73.26 |

**అగ్రి, ఫార్మసీ విభాగంలో అర్హత సాధించినవారు**

| విభాగం | దరఖాస్తు చేసినవారు | హాజరైనవారు | అర్హత సాధించినవారు | అర్హత శాతం |
|---|---|---|---|---|
| బాలికలు | 65,469 | 61,331 | 54,166 | 88.32 |
| బాలురు | 21,293 | 19,867 | 17,143 | 86.29 |
| మొత్తం | 86,762 | 81,198 | 71,309 | 87.82 |

**ఇంజనీరింగ్ విభాగంలో సామాజికవర్గాల వారీగా అర్హత సాధించినవారు**
(ఎస్సీ, ఎస్టీ కేటగిరీకి సున్నా మార్కులు వచ్చినా అర్హత సాధించినట్టే. ఇతర విభాగాలకు 25 శాతం కనీస మార్కులు (40 మార్కులు రావాలి)

| | బాలికలు | | | బాలురు | | | అర్హత శాతం |
|---|---|---|---|---|---|---|---|
| క్యాస్ట్ | దరఖాస్తులు | హాజరు | అర్హులు | దరఖాస్తులు | హాజరు | అర్హులు | (మొత్తం) |
| బీసీ-ఎ | 7,415 | 6,934 | 4,336 | 9,548 | 8,982 | 5,481 | 61.68 |
| బీసీ-బి | 20,873 | 19,875 | 13,341 | 25,937 | 24,902 | 16,475 | 66.59 |
| బీసీ-సి | 416 | 385 | 247 | 650 | 606 | 407 | 65.99 |
| బీసీ-డీ | 20,194 | 19,066 | 12,182 | 24,902 | 23,744 | 14,878 | 63.21 |
| బీసీ-ఈ | 3,765 | 3,560 | 2,279 | 8,849 | 8,503 | 5,262 | 62.51 |
| ఓసీ | 24,235 | 22,348 | 16,764 | 32,358 | 29,854 | 21,696 | 73.68 |
| ఎస్సీ | 11,636 | 10,819 | 10,819 | 14,316 | 13,369 | 13,369 | 100 |
| ఎస్టీ | 5,575 | 5,152 | 5,152 | 9,657 | 9,091 | 9,091 | 100 |
| మొత్తం | 94,109 | 88,139 | 65,120 | 1,26,217 | 1,19,051 | 86,659 | 73.26 |

**ఇంజనీరింగ్ టాపర్స్ వీరే (160 మార్కులకు వారు సాధించినవి)**

| పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|
| పల్లా భరత్ చంద్ర | పార్వతీపురం (ఏపీ) | 150.058 |
| ఉడగండ్ల రామచరణ్ రెడ్డి | శేర్‌లింగంపల్లి (రంగారెడ్డి జిల్లా) | 148.284 |
| పమ్మిన హేమసాయి సూర్య కార్తీక్ | విజయనగరం (ఏపీ) | 147.085 |
| లక్ష్మీ భార్గవ్ మెండె | నాచారం, హైదరాబాద్ | 146.150 |
| మంత్రిరెడ్డి వెంకట గణేష్ రాయల్ | శేర్‌లింగంపల్లి, హైదరాబాద్ | 144.053 |
| సుంకర సాయి రిషాంత్ రెడ్డి | శేర్‌లింగంపల్లి, హైదరాబాద్ | 143.723 |
| రుషిత్ బండారి | మాదాపూర్, హైదరాబాద్ | 142.579 |
| బానీ భాత్ర మాజీ | బడంగ్‌పేట, రంగారెడ్డి జిల్లా | 141.084 |
| కొత్త ధనుష్‌రెడ్డి | హైదరాబాద్ | 140.246 |
| కొమ్మ సాయి కార్తీక్ | మేడ్చల్, హైదరాబాద్ | 138.257 |



పల్లా భరత్ చంద్ర | ఉడగండ్ల రామ చరణ్ రెడ్డి | హేమసాయి సూర్య కార్తీక్ | లక్ష్మీ భార్గవ్ మెండె | వెంకట గణేష్ రాయల్
సాయి రిషాంత్ రెడ్డి | రుషిత్ బండారి | బానీ భాత్ర మాజీ | కొత్త ధనుష్‌రెడ్డి | కొమ్మ సాయి కార్తీక్

**అగ్రి, ఫార్మసీలో టాపర్స్ వీరే..**



సాకేత్ రెడ్డి పెద్దక్కగారి | సబ్బాని లలిత్ వరేణ్య | చాడా అక్షిత్ | రచ్చాల సాయినంద్ | బ్రాహ్మిణి రెండ్ల
గుమ్మడిదల తేజేష్ | కొలాన్ అభిరందన్‌రెడ్డి | భానుప్రకాశ్ రెడ్డి సాధు | శామ్యూల్ సాత్విక్ | శశికిరణ్‌రెడ్డి ఏ

| పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|
| సాకేత్ రెడ్డి పెద్దక్కగారి | మేడ్చల్, హైదరాబాద్ | 141.688 |
| సబ్బాని లలిత్ వరేణ్య | కరీంనగర్ | 140.477 |
| చాడా అక్షిత్ | వరంగల్ | 140.000 |
| పెద్దింటి రచ్చాల సాయినంద్ | కొత్తకోట, వనపర్తి | 138.823 |
| బ్రాహ్మిణి రెండ్ల | మాదాపూర్, హైదరాబాద్ | 138.710 |
| గుమ్మడిదల తేజేష్ | మేడ్చల్, హైదరాబాద్ | 137.823 |
| కొలాన్ అభిరందన్‌రెడ్డి | నిజాంపేట, హైదరాబాద్ | 137.653 |
| భానుప్రకాశ్ రెడ్డి సాధు | సరూర్‌నగర్, హైదరాబాద్ | 136.702 |
| అర్ష శామ్యూల్ సాత్విక్ | రంగారెడ్డి, హైదరాబాద్ | 136.674 |
| శశికిరణ్‌రెడ్డి ఎ | బాలాపూర్, హైదరాబాద్ | 136.494 |

## ఇంజనీరింగ్ ర్యాంకర్లు...

**ఐఐటీ బాంబేలో చదవాలని ఉంది**

ఐఐటీ బాంబేలో చదవాలని ఉంది. ఎంసెట్‌లో 2వ ర్యాంక్ రావడం చాలా సంతోషంగా ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల గైడెన్స్‌తో ర్యాంకు సాధించగలిగా.

– ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి, 2వ ర్యాంకర్

**సివిల్ సర్వీసెస్ టార్గెట్**

సివిల్ సర్వీసెస్ సాధించటం నా లక్ష్యం. ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ కోర్సు చేయాలని ఉంది. ఇటీవల జేఈఈ మెయిన్‌లో జనరల్ కేటగిరీ 75వ ర్యాంక్, ఓబీసీలో 10వ ర్యాంక్ సాధించా. ఇంజనీరింగ్ పూర్తి కాగానే సివిల్స్‌కు సిద్ధమవుతా.

– సూర్యకార్తీక్, 3వ ర్యాంకర్

**ఐఐటీ బాంబేలో ఇంజనీరింగ్ చదువుతా**

ఐఐటీ బాంబేలో సీటు సాధించడం లక్ష్యం. జేఈఈ మెయిన్‌లో 70వ ర్యాంకు వచ్చింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే మంచి ర్యాంక్ సాధించగలిగా. ఐఐటీ తర్వాత సివిల్ సర్వీసెస్‌కు సిద్ధం కావాలని ఉంది.

– లక్ష్మీ భార్గవ్, 4వ ర్యాంకర్

**ఐఐటీ బాంబేలో చేరటమే లక్ష్యం**

ఐఐటీ బాంబేలో ఇంజనీరింగ్ చదవటమే నా లక్ష్యం. ప్రస్తుతం ఈఏపీ సెట్‌లో 5వ ర్యాంక్ రావటం సంతోషంగా ఉంది. ఈ పరీక్ష కోసం ప్రణాళికాబద్ధంగా చదివాను.

– వెంకటగణేష్ రాయల్, 5వ ర్యాంకర్

**భవిష్యత్‌లో సివిల్స్‌కు ప్రిపేరవుతా**

ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంక్ రావటం సంతోషంగా ఉంది. నా అసలు లక్ష్యం సివిల్స్ సాధించటం. భవిష్యత్‌లో సివిల్స్‌కు ప్రిపేరవుతా. నా సోదరి కూడా సివిల్స్ సాధించింది. ఇటీవల జేఈఈ మెయిన్‌లో ఆలిండియా 31వ ర్యాంక్ సాధించా. ఓబీసీ కేటగిరీలో మూడో ర్యాంకు వచ్చింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సీరియస్‌గా చదువుతున్నాను.

-రుస్మిత్ బండారి, 7వ ర్యాంకర్

## అగ్రికల్చర్, ఫార్మసీ ర్యాంకర్లు....

**డాక్టర్‌గా పేద ప్రజలకు సేవ చేయాలని ఉంది**

డాక్టర్‌గా పేద ప్రజలు సేవ చేయాలని ఉంది. నీట్‌లో కూడా మంచి ర్యాంక్ ఆశిస్తున్నా. తల్లిదండ్రుల, అధ్యాపకులు, స్నేహితుల ప్రోత్సాహంతోనే టాప్ ర్యాంక్ సాధించగలిగా.

– సాకేత్‌రెడ్డి, 1వ ర్యాంకర్

**డాక్టర్ కావాలన్నదే లక్ష్యం**

కష్టపడి చదవటం వల్లే మూడో ర్యాంక్ సాధించగలిగాను. సంతోషంగా ఉంది. డాక్టర్ కావాలన్నదే నా లక్ష్యం. ఇంటర్మీడియెట్ బైపీసీలో 992 మార్కులు వచ్చాయి. ఇటీవల 'నీట్' పరీక్ష రాశాను. మంచి మార్కులు వస్తాయని భావిస్తున్నాను. నీట్ ఫలితాలు విడుదలయ్యాక ఎంబీబీఎస్‌లో చేరతాను.

– చాడా అక్షిత్, 3వ ర్యాంకర్

**గొప్ప డాక్టర్‌గా పేరు తెచ్చుకుంటా**

ఈఏపీ సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 4వ ర్యాంక్ రావడం సంతోషంగా ఉంది. నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, లెక్చరర్ల ప్రోత్సాహం వల్లే ఇది సాధ్యమైంది. నేను ప్రతి రోజూ 16 గంటలు చదివాను. ఇందులో మంచి ర్యాంక్ వచ్చినప్పటికీ నా దృష్టి మొత్తం నీట్‌పైనే ఉంది. గొప్ప డాక్టర్‌గా పేరు తెచ్చుకోవాలని ఉంది.

– సాయినంద్, 4వ ర్యాంకర్

**మెడిసిన్ చదివి ప్రజలకు సేవ చేస్తా**

మెడిసిన్ చేసి ప్రజలకు సేవ చేయాలని ఉంది. నీట్‌లో కూడా ర్యాంకు వస్తుందని ఆశిస్తున్నా. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంకు సాధించాను. అధ్యాపకులు కూడా మంచి సలహాలు, సూచనలు ఇచ్చారు.

–బ్రాహ్మిణి రెండ్ల, 5వ ర్యాంకర్,

**వైద్యవృత్తి పట్ల నాకు ఆసక్తి**

వైద్యవృత్తి పట్ల నాకు ఆసక్తి ఎక్కువ. ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంక్ రావడం సంతోషంగా ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల శిక్షణతో ర్యాంకు సాధించగలిగా. నీట్‌లో కూడా మంచి ర్యాంకు వస్తుందని ఆశిస్తున్నా.

– గుమ్మడిదల తేజస్, 6వ ర్యాంకర్

**డాక్టర్ కావడం నా కల**

డాక్టర్ కావడం నా కల. వైద్య వృత్తిలో చేరి పేద ప్రజలకు సేవ చేస్తా. నీట్‌లో సైతం మంచి ర్యాంక్ వస్తుందని ఆశిస్తున్నా. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, ప్రణాళికాబద్ధంగా చదవడంవల్లే మంచి ర్యాంక్ సాధించగలిగాను.

– కొలను అభీరానంద్‌రెడ్డి, 7వ ర్యాంకర్

**పేదలకు వైద్య సేవలు అందిస్తా**

డాక్టర్‌గా మారి పేదలకు సేవ చేయాలని ఉంది. నీట్‌లో కూడా టాప్ టెన్త్ ర్యాంక్ ఆశిస్తున్నా. మెదటి నుంచి డాక్టర్ కావాలనేది నా లక్ష్యం. ఆ దిశలోనే పట్టుదలతో చదివా. ఆసక్తి లేకపోయినా కళాశాల అధ్యాపకుల సలహాతోనే టీజీ ఈఏపీసెట్ పరీక్ష రాశాను. నీట్ పరీక్ష అంతకంటే బాగా రాశాను. అధ్యాపకుల బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ర్యాంక్ సాధించగలిగాను.

– భానుప్రకాష్‌రెడ్డి, 8వ ర్యాంకర్

**తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంది**

ఈఏపీ సెట్‌లో ర్యాంక్ సాధించడానికి దేవుడి దయ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంది. మంచి ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉంది. కళాశాల ప్రిన్సిపాల్, డీన్ పూర్తి సహకారం అందించారు.

– అర్షా శామ్యూల్ సాత్విక్, 9 ర్యాంకర్

**డాక్టర్ కావటమే లక్ష్యం**

డాక్టర్ కావటమే నా లక్ష్యం. అందుకోసం కష్టపడి చదివాను. దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదివాను. నీట్ కోసం శిక్షణ తీసుకుంటూనే ఈఏపీ సెట్ రాశాను.

– శశికిరణ్, 10వ ర్యాంకర్

# భారత్‌కు వ్యతిరేకంగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు

**యువకుడిపై కేసు నమోదు**

శంషాబాద్ రూరల్: ఇన్‌స్టాగ్రామ్‌లో భారతదేశానికి వ్యతిరేకంగా పోస్టు చేసిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పాల్మాకులకు చెందిన సయ్యద్ ఇక్రముద్దీన్ (25)తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతూ మన దేశానికి వ్యతిరేకంగా పోస్టు చేశాడు. దీనిని గుర్తించిన స్థానికులు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న సదరు యువకుడి వర్గీయులు ఆదివారం శంషాబాద్ ఠాణాకు రావడంతో.. మరో వర్గం వారు కూడా అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. అతడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

సాక్షి

# అర్హతలో బాలికలు.. ర్యాంకుల్లో బాలురు




## ఇంజనీరింగ్‌లో పదికి పది బాలురకే

- అగ్రి, ఫార్మసీలో తొలి పదిలో 9 బాలురకు.. రెండు విభాగాల్లోనూ అర్హతలో బాలికలదే పైచేయి
- ఇంజనీరింగ్ టాపర్ విజయనగరం వాసి
- అగ్రి, ఫార్మసీలో మొదటి ర్యాంకు హైదరాబాద్‌కు
- ఈఏపీసెట్ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీఈఏపీసెట్)లో బాలికలే పైచేయి సాధించారు. అయితే, టాప్ ర్యాంకుల్లో మాత్రం బాలురే ముందు వరుసలో ఉన్నారు. ఇంజనీరింగ్, అగ్రి, ఫార్మా విభాగాల్లో టాప్ ర్యాంకులు అత్యధికంగా బాలురకే దక్కాయి. మొత్తంగా ఇంజనీరింగ్ విభాగంలో 73.26 శాతం అర్హత సాధిస్తే, అగ్రి, ఫార్మసీ సెట్‌లో 87.82 శాతం మంది అర్హత సాధించారు. ఈఏపీసెట్ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు తన నివాసంలో విడుదల చేశారు. అర్హత సాధించిన విద్యార్థులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్య

మిగతా 3వ పేజీలో ▶

ఈనాడు
epaper.eenadu.net

# అగ్రి, అనుబంధ కోర్సుల్లో ప్రవేశాలకు జూన్‌లో కౌన్సెలింగ్

- జులై ఆఖరు నుంచి తరగతులు
- ఈ వారంలోనే నోటిఫికేషన్

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఫలితాలు రావడంతో వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాల పరిధిలోని డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ వారంలోనే నోటిఫికేషన్ వెలువడనుంది. నోడల్ విశ్వవిద్యాలయమైన ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మేరకు నిర్ణయించింది. జూన్‌లో ప్రవేశాలను పూర్తిచేసి జులై నెలాఖరు నాటికి తరగతులు నిర్వహించాలని భావిస్తోంది. 2024-25లో వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో ఎన్ఆర్ఐ కోటా సీట్ల పెంపుదల వల్ల బీఎస్సీ వ్యవసాయ, కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్‌టెక్నాలజీ, వ్యవసాయ ఇంజినీరింగ్ డిగ్రీ కోర్సుల్లో మొత్తం సీట్ల సంఖ్య 1200కి పెరిగింది. ఈ ఏడాది సూర్యాపేట, నిజామాబాద్ జిల్లాల్లో కొత్త వ్యవసాయ కళాశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో మరో 120 సీట్ల మేరకు పెరిగే అవకాశం ఉంది. ఇదిగాక ఆస్ట్రేలియా వెస్టర్న్ విశ్వవిద్యాలయంతో కలిసి సంయుక్తంగా నిర్వహించే కోర్సు ద్వారా మరో 30 సీట్లు పెరిగే వీలుంది.

### ప్రభుత్వ పాఠశాలల్లో చదివితేనే 15% రిజర్వేషన్లు

2025-26 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని భూమిలేని వ్యవసాయ కూలీలకు 15% సీట్లు ఇవ్వాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకమండలి నిర్ణయించింది. మొదట్లో దీనికి ఉపాధి హామీ కూలీలు పొందే జాబ్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని భావించింది. దీని వల్ల సమస్యలు ఎదురవుతాయని గుర్తించి తాజాగా మరో నిబంధన అమలు చేయాలని నిర్ణయించింది. భూమిలేని వ్యవసాయ కూలీల పిల్లలు.. ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసంలో ఎప్పుడైనా వరుసగా నాలుగేళ్ల పాటు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివితేనే 15% రిజర్వేషన్లకు అర్హులుగా పరిగణించనున్నారు.

## జూన్ నెలాఖరులో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ జూన్ నెలాఖరు లేదా జులై మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వెల్లడవుతాయి. ఆ వెంటనే ఐఐటీలతోపాటు ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో సీట్ల భర్తీకి జోసా కౌన్సెలింగ్ మొదలవుతుంది. కనీసం నాలుగు విడతల జోసా కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో ఇక్కడ చేరిన వారందరూ మళ్లీ జోసా కౌన్సెలింగ్‌లోకి వెళ్లిపోతారు. ఈక్రమంలో జూన్ నెలాఖరులో లేదా జులై మొదటి వారంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించి.. . ఆగస్టు మొదటి వారంలో ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభించనున్నారు.

ప్రముఖ కళాశాలల్లో యాజమాన్య కోటా సీట్లపై గత నెల రోజుల నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడి కావడంతో... తమ ర్యాంకుకు తాము కోరుకున్న కళాశాలల్లో కన్వీనర్ కోటా సీటు రాదని భావించేవారు... యాజమాన్య కోటా సీట్ల కోసం పోటీ పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

Date : 12/05/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# ఇంజినీరింగ్‌లో 73.26% .. అగ్రికల్చర్‌లో 87.82% ఉత్తీర్ణత

(మొదటి పేజీ తరువాయి)

ఇంజినీరింగ్‌లో అబ్బాయిలు 72.79%, అమ్మాయిలు 73.88% మంది ఉత్తీర్ణులుకాగా... అగ్రికల్చర్‌లో అబ్బాయిలు 86.29%, అమ్మాయిలు 88.32% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండింటిలోనూ అమ్మాయిల అర్హత శాతం అధికంగా ఉండటం విశేషం. ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాల ర్యాంకులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో విడుదల చేశారు. ఉత్తీర్ణులైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి టి.కిషన్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఎప్‌సెట్ కన్వీనర్ బి.డీన్‌కుమార్, కోకన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి, జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

### వరుసగా రెండేళ్లు ఉత్తరాంధ్ర విద్యార్థులదే తొలి ర్యాంకు

ఇంజినీరింగ్‌లో ఏపీలోని పార్వతీపురం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్ర 160 మార్కులకు 150.058 సాధించి ప్రథమ ర్యాంకు పొందాడు. ఈ విద్యార్థి ఇంటర్‌మీడియట్‌ను హైదరాబాద్‌లోనే చదివాడు. ఈ విభాగంలో 138.25 మార్కులకు పదో ర్యాంకు దక్కింది. గత ఏడాది ఎప్‌సెట్‌లో కూడా శ్రీకాకుళం జిల్లా పాలకొండకు చెందిన సతివాడ జ్యోతిరాదిత్య 160కి 155.63 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. వరుసగా రెండేళ్లపాటు ఇంజినీరింగ్‌లో ఉత్తరాంధ్ర విద్యార్థులే తొలి ర్యాంకు సాధించడం విశేషం. అగ్రికల్చర్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి 141.68 మార్కులు సాధించి తొలి ర్యాంకు సొంతం చేసుకున్నాడు. ఈ విభాగంలో 136.49 మార్కులకు పదో ర్యాంకు దక్కింది. రెండు విభాగాల్లో టాప్ 10 ర్యాంకర్లలో ఒక్కరే అమ్మాయి ఉన్నారు. అగ్రికల్చర్ విభాగంలో మాదాపూర్‌లో చదివిన రెండ్ల బ్రాహ్మణి 138.71 మార్కులు సాధించి ఐదో ర్యాంకు సాధించింది.

### ఇంజినీరింగ్‌లో ఉత్తీర్ణత ఏటేటా కిందికి...

✦ ఇంజినీరింగ్‌లో గతేడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది. ఈ ఏడాది గణితం ప్రశ్నలను కఠినంగా ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. 2022తో పోలిస్తే ఈసారి 7 శాతానికిపైగా ఉత్తీర్ణత తగ్గడం విశేషం. ఎప్‌సెట్‌లో 160 ప్రశ్నలకు 180 నిమిషాల్లో సమాధానం ఇవ్వాలి. 40 మార్కులు వస్తే ఉత్తీర్ణులవుతారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కనీస మార్కుల నిబంధన వర్తించదు. మొత్తం 55,411 మంది అర్హత సాధించలేదు.

✦ అగ్రికల్చర్-ఫార్మా విభాగంలో ఈసారి ఉత్తీర్ణత దాదాపు 2 శాతం తగ్గింది ఈ విభాగంలో 9,889 మంది కనీస మార్కులు సాధించకపోవడంతో అర్హత పొందలేదు.

### ఎప్‌సెట్‌లో గురుకుల విద్యార్థుల సత్తా

సంక్షేమ గురుకుల సొసైటీ విద్యార్థులు ఎప్‌సెట్ ఫలితాల్లో సత్తా చాటారు. గిరిజన గురుకులాల విద్యార్థులు దాదాపు 170 మందికి వారి ర్యాంకుల ఆధారంగా జేఎన్‌టీయూ, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీతో పాటు ఇతర ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు లభిస్తాయని సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి తెలిపారు. ఇద్దరు విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు పొందారని చెప్పారు.

✦ బీసీ గురుకుల విద్యార్థులు ఇంజినీరింగ్ విభాగంలో 66 మంది, వ్యవసాయ-ఫార్మసీ విభాగంలో 35 మంది ప్రతిభ చూపించారని ఆ సొసైటీ కార్యదర్శి సైదులు పేర్కొన్నారు.

#### ఇంజినీరింగ్ విభాగంలో తొలి 10 ర్యాంకర్లు..

| ర్యాంకు | విద్యార్థి పేరు | సొంతూరు |
|---|---|---|
| 1 | పల్లా భరత్‌చంద్ర | పార్వతీపురం మన్యం, ఏపీ |
| 2 | ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి | మాదాపూర్, హైదరాబాద్ |
| 3 | పమ్మిన హేమసాయి సూర్యకార్తీక్ | విజయనగరం, ఏపీ |
| 4 | లక్ష్మీభార్గవ్ మెండె | నాచారం, హైదరాబాద్ |
| 5 | మంత్రిరెడ్డి వెంకటగణేశ్ రాయల్ | మాదాపూర్, హైదరాబాద్ |
| 6 | సుంకర సాయిరిశాంత్‌రెడ్డి | మాదాపూర్, హైదరాబాద్ |
| 7 | బండారి రష్మిత్ | మాదాపూర్, హైదరాబాద్ |
| 8 | బనిబ్రత మాజీ | బడంగ్‌పేట్, హైదరాబాద్ |
| 9 | కొత్త ధనుష్‌రెడ్డి | హైదరాబాద్ |
| 10 | కొమ్మ శ్రీకార్తీక్ | హైదరాబాద్ |

#### అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో..

| ర్యాంకు | విద్యార్థి పేరు | రాష్ట్రం/ సొంతూరు |
|---|---|---|
| 1 | పెద్దక్కగారి సాకేత్‌రెడ్డి | హైదరాబాద్ |
| 2 | సబ్బాని లలిత్‌వరేణ్య | కరీంనగర్ |
| 3 | చాడ అక్షిత్ | వరంగల్ |
| 4 | పెద్దింటి రాచర్ల సాయినంద్ | వనపర్తి |
| 5 | రెండ్ల బ్రాహ్మణి | మాదాపూర్ |
| 6 | గుమ్మడిదల తేజస్ | కూకట్‌పల్లి, హైదరాబాద్ |
| 7 | కొలను అఖిరానందన్‌రెడ్డి | నిజాంపేట, హైదరాబాద్ |
| 8 | సాధు భానుప్రకాశ్‌రెడ్డి | సరూర్‌నగర్, హైదరాబాద్ |
| 9 | అర్జా శామ్యూల్ సాత్విక్ | హైదరాబాద్ |
| 10 | అద్దుల శశికిరణ్‌రెడ్డి | బాలాపూర్, హైదరాబాద్ |

#### ఎప్‌సెట్ గణాంకాలు ఇవీ...

| | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ |
|---|---|---|
| దరఖాస్తు చేసిన వారు | 2,20,326 | 86,762 |
| పరీక్ష రాసినవారు | 2,07,190 | 81,198 |
| అర్హత సాధించిన వారు | 1,51,779 | 71,309 |
| ఉత్తీర్ణత శాతం | 73.26 | 87.82 |

#### 2022 నుంచి ఉత్తీర్ణత శాతాలు

| సంవత్సరం | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ |
|---|---|---|
| 2022 | 80.42 | 88.34 |
| 2023 | 80.34 | 86.31 |
| 2024 | 74.98 | 89.67 |
| 2025 | 73.26 | 87.82 |

#### సామాజికవర్గాల వారీగా అర్హత సాధించిన అభ్యర్థులు

| కేటగిరీ | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ |
|---|---|---|
| బీసీ ఎ | 9,817 | 4,249 |
| బీసీ బి | 29,816 | 8,872 |
| బీసీ సి | 654 | 448 |
| బీసీ డి | 27,060 | 9,920 |
| బీసీ ఇ | 7,541 | 8,727 |
| ఓసీ | 38,460 | 7,633 |
| ఎస్సీ | 24,188 | 20,208 |
| ఎస్టీ | 14,243 | 11,252 |

ఈనాడు
epaper.eenadu.net

# టాప్ ర్యాంకర్లయినా.. స్థానికేతరులైతే సీట్లు రావు!

- పునర్విభజన చట్టం 'పదేళ్ల గడువు' పూర్తవడంతో ఏపీ విద్యార్థులకు 15% కోటా రద్దు
- ఏడేళ్లలో నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉంటేనే లోకల్ కోటా సీట్లు
- ఎప్‌సెట్‌లో ఈ ఏడాది నుంచే అమలులోకి..

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగంలో పలువురు ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారు. అయితే విభజన చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్యాసంవత్సరం నుంచి అమలులోకి వస్తున్న కొత్త ఉత్తర్వుల ప్రకారం.. వీరు తెలంగాణలో కన్వీనర్ కోటాలో 15% సీట్లు పొందే అవకాశం లేదు. కన్వీనర్ కోటాలో 85 శాతం సీట్లను యథాతథంగా స్థానికులకే కేటాయిస్తుండగా... మిగిలిన 15 శాతం స్థానికేతర కోటా సీట్లను కూడా తెలంగాణ మూలాలున్న కుటుంబాల్లోని విద్యార్థులకు మాత్రమే కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అంటే తెలంగాణకు చెంది ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉంటున్నవారు, ఇతర రాష్ట్రాల వారై ఉండి... తెలంగాణలో 'స్థానిక' అర్హత లేకపోయినా.. వారి తల్లి లేదా తండ్రి ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నట్లయితే.. ఆ విద్యార్థులు 15 శాతం నాన్ లోకల్ కోటా కింద సీట్లు పొందటానికి అర్హులు.

✦ గత పదేళ్లలో ఏటా 15 శాతం కోటాలో 3,500 నుంచి 4 వేల సీట్లలో ఏపీ విద్యార్థులు చేరేవారు. ఈసారి ఆ అవకాశం లేకపోవడంతో తెలంగాణ విద్యార్థులకు ఆ మేరకు ప్రయోజనం కలగనుంది. దానివల్ల ఈసారి ప్రముఖ కళాశాలల్లో కటాఫ్ ర్యాంకు కొంత పెరగవచ్చని భావిస్తున్నారు.

## హైదరాబాద్‌లో ఇంటర్ చదివినా.. చేరలేరు..

రాష్ట్రంలో స్థానిక కన్వీనర్ కోటాలో సీటు పొందాలంటే 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు... అంటే ఏడేళ్లలో నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలి. ఉదాహరణకు ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు (లేదా) 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివిన వారిని స్థానికులుగా పరిగణిస్తారు. అయితే హైదరాబాద్‌లో పలు కార్పొరేట్ కళాశాలలు ఉండటంతో అనేక మంది ఏపీ విద్యార్థులు సొంత రాష్ట్రంలో పదో తరగతి వరకూ చదివి... ఇంటర్‌మీడియట్‌ను నగరంలో చదువుతున్నారు. ఇక్కడ వారు రెండేళ్లు మాత్రమే చదివినందున వారిని స్థానికేతరులుగానే పరిగణిస్తారు. వారు టాప్ ర్యాంకులు సాధించినా తెలంగాణలో కన్వీనర్ కోటా సీటు పొందలేరని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. విజయవాడలోని కార్పొరేట్ కళాశాలల్లో చదువుతున్న వందల మంది విద్యార్థులు సైతం సమీపంలోని కోదాడ, సత్తుపల్లిలో తెలంగాణ ఎప్‌సెట్ రాశారు. ఇతర బోర్డుల నుంచి అని దరఖాస్తు చేసి... పరీక్ష రాశారు. వారిలో అనేక మందికి ఉత్తమ ర్యాంకులు దక్కాయి. అయినా వారు ప్రవేశాలు పొందటానికి అర్హులు కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి వీరంతా ప్రాక్టీస్ కోసమే ఈ పరీక్షలు రాస్తుంటారని నిపుణులు చెబుతున్నారు.

## గతంలోనూ టాప్ ర్యాంకర్లు.. ఇక్కడ చేరడం తక్కువే

ఎప్‌సెట్‌లోని ఉత్తమ ర్యాంకర్లు దాదాపు అందరూ జేఈఈ మెయిన్‌లోనూ మంచి ర్యాంకులు సాధించిన వారే కావడం గమనార్హం. ఉదాహరణకు ఇంజినీరింగ్‌లో 2వ ర్యాంకర్ రామచరణ్‌రెడ్డికి జేఈఈ మెయిన్‌లో 53వ ర్యాంకు దక్కింది. మూడో ర్యాంకర్ హేమసాయి సూర్యకార్తీక్ మెయిన్‌లో 75వ ర్యాంకు సాధించాడు. వారు ఈ నెల 18వ తేదీన జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సన్నద్ధమవుతున్నారు. దాన్ని బట్టి వారు ఐఐటీలు లేదా టాప్ ఎన్ఐటీల్లో ప్రవేశాలు పొందుతారు. ఏపీ విద్యార్థులే కాదు... ఎప్‌సెట్‌లో టాప్ ర్యాంకులు సాధించిన తెలంగాణ విద్యార్థుల్లో సైతం రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరేవాళ్లను వేళ్లపై లెక్కపెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు.

సాక్షి

## క్లుప్తంగా...

### డిగ్రీలో 142 క్రెడిట్స్

**వీసీల సమావేశంలో ఖరారు**

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరం (2025–26) నుంచి 142 క్రెడిట్స్‌ను అందుబాటులోకి తేవాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సూచనల మేరకు ఈ మార్పులు చేశారు. దీనివల్ల విద్యార్థులకు కొంత భాగం తగ్గుతుందని సమాచారం. మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో గురువారం వైస్ చాన్స్‌లర్ల సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా క్రెడిట్స్ ఖరారుపైనే చర్చించారు. మూడేళ్ల డిగ్రీ కోర్సులో గతంలో 150 క్రెడిట్స్ ఉండేవి. యూజీసీ వీటిని 124కు తగ్గించాలని సూచించింది. దీంతో వీటిని 130కి తగ్గించారు. లాంగ్వేజ్‌ని మొదటి ఏడాదికే పరిమితం చేశారు. ఈ నిర్ణయంపై లాంగ్వేజ్ అధ్యాపకుల నుంచి నిరసన వచ్చిన నేపథ్యంలో రెండేళ్ల డిగ్రీ కోర్సులోనూ లాంగ్వేజ్‌ను అమలు చేయాలని నిర్ణయించారు. వీటిని కలుపుకొని 142 క్రెడిట్స్‌ను ఫైనల్ చేశారు.

### బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల జాబితా విడుదల

సాక్షి, హైదరాబాద్: మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని గురుకుల డిగ్రీ కళాశాలల్లో.. మొదటి సంవత్సరం ప్రవేశాలకు అర్హత సాధించిన విద్యార్థుల జాబితాను సొసైటీ కార్యదర్శి బి.సైదులు

# కామర్సే మన దోస్త్

**డిగ్రీలో కామర్స్ వైపే విద్యార్థుల మొగ్గు**

- ఆర్ట్స్ కోర్సులకు స్పందన అంతంత మాత్రమే
- దోస్త్ తొలి దశ సీట్ల కేటాయింపు..
- వివిధ విభాగాల్లో 60,436 మందికి సీట్లు
- సీట్ల భర్తీలో నిజాం కాలేజీకి మొదటి స్థానం
- 74 కాలేజీల్లో సీట్ల కేటాయింపు సున్నా
- నేటి నుంచి రెండో దశ దోస్త్ ప్రక్రియ


పి. వసంత్‌కుమార్


ఆకునూరి మీనాక్షి


పెన్మత్స తేజస్విని


ఎం.అంకిత

సాక్షి, హైదరాబాద్: డిగ్రీలో కామర్స్ కోర్సులో చేరేందుకే ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపారు. ఆ తర్వాత ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్ కోర్సులను ఎంచుకున్నారు. ఆర్ట్స్ గ్రూపులో చేరేందుకు విద్యార్థులు పెద్దగా ముందుకు రాలేదు. డిగ్రీ ఆన్‌లైన్ సేవలు, తెలంగాణ (దోస్త్) ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు గురువారం సీట్లు కేటాయించారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో దోస్త్ పరిధిలో మొత్తం 805 డిగ్రీ కాలేజీలున్నాయి. వీటిల్లో మొత్తం 457 కోర్సులకు సంబంధించి 3,71,096 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తొలి దశలో 89,572 మంది దోస్త్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 65,191 మంది 3,34,960 వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సహా మొత్తం 74 కాలేజీల్లో సీట్ల కోసం ఒక్కరు కూడా ఆప్షన్లు ఇవ్వలేదు. మెరిట్ ప్రకారం వచ్చిన ఆప్షన్లకు అనుగుణంగా మొదటి దశలో 60,436 సీట్లు కేటాయించారు.

**తెలుగు మీడియంలో 1,552 మందే..**

డిగ్రీ కోర్సుల్లో సీట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నవారితో పాటు సీట్లు పొందిన టాప్ ర్యాంకర్లలో ఎక్కువ మంది బాలికలే ఉన్నారు. ఇంగ్లిష్ మీడియంలో 58,575 మందికి సీట్లు కేటాయిస్తే, తెలుగు మీడియం విద్యార్థులు 1,552 మంది మాత్రమే ఉన్నారు. ఉర్దూమీడియం విద్యార్థుల సంఖ్య 309. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6వ తేదీలోగా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. రెండో దశ దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారం నుంచి మొదలు పెడుతున్నామని, సీట్ల కేటాయింపు జూన్ 13న ఉంటుందని చెప్పారు. మీడియా సమావేశంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



టాపర్ల జాబితా విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి తదితరులు

**తొలి దశలో కోర్సుల వారీగా కేటాయించిన సీట్లు**

| కోర్సు | సీట్లు |
|---|---|
| ఆర్ట్స్ | 5,986 |
| కామర్స్ | 21,758 |
| లైఫ్ సైన్సెస్ | 11,005 |
| ఫిజికల్ సైన్సెస్ | 15,249 |
| ఇతర కోర్సులు | 6,438 |
| మొత్తం | 60,436 |

**దోస్త్ సీట్లు పొందిన టాపర్స్**

| విభాగం | పేరు | దోస్త్ ర్యాంకు | ఇంటర్‌లో మార్కులశాతం |
|---|---|---|---|
| కామర్స్ | పల్లెపంగు వసంత్‌కుమార్ | 1 | 99.60 |
| ఫిజికల్ సైన్స్ | పెన్మత్స తేజస్విని | 4 | 99.50 |
| లైఫ్ సైన్సెస్ | ఆకునూరి మీనాక్షి | 2 | 99.50 |
| ఆర్ట్స్ | ఎం.అంకిత | 56 | 99.20 |

దోస్త్ సీట్ల భర్తీలో టాప్ టెన్ కాలేజీలు | మేనేజ్‌మెంట్‌వారీగా సీట్ల కేటాయింపు
సాక్షి ప్లస్ ఈ పేపర్‌లో

ఈనాడు
epaper.eenadu.net

# 3 లక్షల మంది విద్యార్థులకు ఐటీ శిక్షణ

- మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నాస్కామ్, విద్యామండలి ఒప్పందం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థులతోపాటు అధ్యాపకులకు మార్కెట్లో డిమాండు ఉన్న సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలపై నైపుణ్యం పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని కోసం నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్(నాస్కామ్)తో శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి లక్ష మంది చొప్పున వచ్చే మూడేళ్లలో 3 లక్షల మంది యువతకు ఎమర్జింగ్ టెక్నాలజీలైన.. సైబర్ సెక్యూరిటీ, ఏఐ అండ్ ఎంఎల్, క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఐఓటీ, డేటా సైన్స్ తదితర వాటిపై ఆన్‌లైన్ కోర్సులను ఉచితంగా అందజేసేందుకు సంకల్పించారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి సమక్షంలో నాస్కామ్ ఐటీ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ సీఈఓ అభిలాష గౌర్, విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్ ఎంఓయూ పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ. . ప్రతి విద్యార్థి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సాధించి విద్యాసంస్థల నుంచి బయటకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. అందుకే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా మారుస్తున్నామని, పాలిటెక్నిక్ కళాశాలలను ఉన్నతీకరిస్తామని పేర్కొన్నారు. ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఏడాది క్రితమే బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ)తో ఎంఓయూ కుదుర్చుకున్నామని గుర్తుచేశారు. అభిలాష గౌర్ మాట్లాడుతూ.. ఐటీ పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులను రూపొందించామన్నారు. ఇవి పూర్తి చేసిన వారికి చదువులో క్రెడిట్లు కలిసేలా రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్లు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షులు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, ఉపకులపతులు కిషన్‌కుమార్‌రెడ్డి(జేఎన్‌టీయూహెచ్), ఖాజా అల్తాఫ్ హుస్సేన్(మహాత్మాగాంధీ), ప్రతాప్ రెడ్డి(కేయూ), గోవర్ధన్(ఆర్‌జీయూకేటీ), నాస్కామ్ స్కిల్ సెక్టార్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్య చింతల తదితరులు పాల్గొన్నారు.




శ్రీధర్‌బాబు, బాలకిష్టారెడ్డి సమక్షంలో ఎంఓయూ పత్రాలను మార్చుకుంటున్న అభిలాష గౌర్, శ్రీరాం వెంకటేశ్. చిత్రంలో సంధ్య, పురుషోత్తం, మహమూద్ తదితరులు

సాక్షి

# డిగ్రీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

## మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా బోధన ప్రణాళిక

- ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
- ఎమర్జింగ్ స్కిల్స్‌పై నాస్కామ్–ఉన్నత విద్యామండలి మధ్య ఎంఓయూ




ఎంఓయూ పత్రాలు చూపుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, నాస్కామ్ సీఈఓ అభిలాషా గౌర్, బాలకిష్టారెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ పూర్తి చేసిన ప్రతీ విద్యార్థి ఉపాధి పొందేలా నైపుణ్య శిక్షణ ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఓ విజన్ ఉందన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా నైపుణ్య శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. రాష్ట్రాన్ని ఐటీ నైపుణ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉన్నత విద్యలో ఎమర్జింగ్ టెక్నాలజీలకు సంబంధించిన నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు వీలుగా నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీలు (నాస్కామ్), రాష్ట్ర ఉన్నత విద్యామండలి మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నాస్కామ్ సీఈవో డాక్టర్ అభిలాషా గౌర్, మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉన్నతవిద్య బోధన ప్రణాళికలో మార్పులు అవసరమని.. ఆ దిశగా కసరత్తు జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని 250 కాలేజీల్లో డిగ్రీలు తీసుకున్న ప్రతి విద్యార్థి సైతం ఉపాధి పొందేలా నైపుణ్యంతో కూడిన బోధన ఉండాలన్నారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ కేంద్రాలుగా మార్చి 100 శాతం ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**ఉన్నత విద్యలో గుణాత్మక మార్పు: ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి**

నాస్కామ్ తోడ్పాటుతో చేపట్టిన నైపుణ్య శిక్షణ ఉన్నత విద్యలో గుణాత్మక మార్పు తెస్తుందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఆకాంక్షించారు. డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, ఏఐ వంటి ఎమర్జింగ్ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతుందన్నారు. ఇప్పటికే బోధన ప్రణాళికలో మార్పులకు శ్రీకారం చుట్టామని.. అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నత విద్యను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. పారిశ్రామిక భాగస్వామ్యంతో అత్యున్నత నైపుణ్యాన్ని విద్యార్థులకు అందించడమే ఎంఓయూ ముఖ్య ఉద్దేశమన్నారు.

**ఎమర్జింగ్ స్కిల్ ఎంతో అవసరం: డాక్టర్ అభిలాష గౌర్**

ఎమర్జింగ్ కోర్సులు చేస్తున్న విద్యార్థులకు మార్కెట్ అవసరాలకు తగ్గట్లుగా నైపుణ్యం ఎంతో అవసరమని నాస్కామ్ సీఈవో డాక్టర్ అభిలాష చెప్పారు. ఐటీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూనివర్సిటీలతో కలిసి విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వివిధ వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

# మూడురోజుల పాటు కెఎబి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో



**మన తెలంగాణ / మహబూబ్ నగర్ టౌన్ :** టివి9, కెఎబి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో 2025 ఆధ్వర్యంలో ఈనెల 23, 24, 25వ తేదిలలో హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ పి క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ రాష్ట్రంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యను, వివిధ విభాగాలను గురించి, వాటికి సంబంధించి శిక్షణ, ఉద్యోగ అవకాశాల గురించి ఇంజనీరింగ్ చేరబోయే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ విద్య సంస్థల స్టాల్ జెపిఎన్‌సిఈ/జెపిఎన్‌హెచ్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ, బాలక్రిష్ణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన బ్రోచర్‌ను విడుదల చేశారు. కళాశాల చైర్మన్ కెఎస్ రవి కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో 1997 సం. రంలో స్థాపించబడిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల అని, తన విద్యా పరిధిని హైదరాబాద్‌కు విస్తరించే భాగంగా జయప్రకాష్ ఇంజనీరింగ్ కళాశాల పేరుతో బండ్లగూడ ప్రాంతంలో ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి క్రిష్ణమూర్తి, పరీక్ష విభాగాధిపతి కె సందీప్ కుమార్, కళాశాల అధ్యాపకులు వెంకటేష్, సంపత్ పటేల్ పాల్గొన్నారు.

Hans India




# TGCHE signs MoU with NASSOM's IT-ITeS Sector Skills Council

- IT Minister Sridhar Babu reiterates CM's vision to empower every graduate with industry-relevant skills
- NASSCOM will facilitate the upskilling of one lakh learners annually over next three years in Telangana

HANS NEWS SERVICE
HYDERABAD

MINISTER for IT, D Sridhar Babu emphasised the crucial role of the Government of Telangana in the growth and development of the Information Technology and Communications (IT&C) sector.

During an event on Friday marking the signing of a Memorandum of Understanding (MoU) between the Telangana Council of Higher Education (TGCHE) and NASSCOM's IT-ITeS Sector Skills Council, he reiterated the Chief Minister's vision to empower every graduate with industry-relevant skills.

He praised the collaborative efforts of TGCHE and NASSCOM in advancing this important mission. He highlighted the transformation of ITIs into Advanced Training Centres (ATCs), which will ensure job placement for all students. He further aimed to establish Hyderabad as the skilled capital of India.

Additionally, he stressed the significance of industry-academia collaboration by focusing on imparting skills that meet market demand and providing suitable industry internships for students in Telangana.

Dr Abhilasha Gaur, CEO of the IT-ITeS Sector Skills Council, NASSCOM, highlighted the substantial contributions made by NASSCOM for the development of the IT industry in India. She also outlined various initiatives by the IT-ITeS Sector Skills Council aimed at strengthening skill development across the sector.

Prof V Balakista Reddy, Chairman of TGCHE, showcased recent initiatives to align higher education with industry demands. He elaborated on comprehensive curriculum reforms at the undergraduate level, ensuring that all students are exposed to technology-driven courses in emerging domains such as Digital Marketing, Cybersecurity, Fintech, Artificial Intelligence, and Sustainable Sciences. These transformative changes aim to significantly enhance the employability and industry readiness of graduates in Telangana.

The collaboration will offer micro-learning content, foundation and deep-skilling courses (both free and paid), and a specialised offline course in "Embedded Software Development and Testing" to build essential digital capabilities. NASSCOM will facilitate the upskilling of one lakh learners annually over the next three years in Telangana.

TGCHE will encourage universities and colleges to develop internal talent pools by motivating students to complete certifications that align academic learning with industry demands. Completion certificates will be awarded to eligible learners upon successful course completion.

Certified learners will be linked to potential employers via the Skill Sector Council (SSC) NASSCOM's Talent Connect- an employment-enabling platform- that supports their transition from learning to earning.

R.N.I. No. 52731/90 Regd. No. A7/RNP/H-HD-GPO/032/2022/2025

Press Media
ENGLISH DAILY
www.pressmediaenglishdaily.com

# TV9 & KAB Education Expo 2025 Kicks Off at HITEX; JPNCE Expands Presence to Hyderabad



Mahabubnagar May 23 (Press Media) The TV9 & KAB Education Expo 2025 is being held on May 23, 24, and 25 at the HITEX Exhibition Center in Hyderabad. Several prominent engineering colleges from across the state are participating in the event, providing valuable insights to aspiring engineering students and their parents about engineering education, various academic streams, related training, and job opportunities. As part of the event, the Jayaprakash Narayan Engineering Colleges (JPNCE/JPNH) set up a dedicated stall, which was formally inaugurated by Telangana State IT Minister Sri D. Sridhar Babu and Chairman of the Telangana State Council of Higher Education, Prof. Balakista Reddy. On this occasion, they also released the official brochure of the institutions. Chairman of the institutions, K.S. Ravi Kumar, expressed his gratitude to the dignitaries for their support. He stated that Jayaprakash Narayan Engineering College, established in 1997, was the first engineering college in Mahabubnagar district. As part of their expansion plans, a new engineering college under the same brand is being launched this academic year in Bandlaguda, Hyderabad. College Principal Dr. P. Krishnamurthy, Head of Examinations Sri K. Sandeep Kumar, and faculty members Mr. Venkatesh and Mr. Sampath Patel attended the event.

# మూడురోజుల పాటు కెఎబి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో



మన తెలంగాణ / మహబూబ్ నగర్ టౌన్ : టివి9, కెఎబి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో 2025 ఆధ్వర్యంలో ఈనెల 23, 24, 25వ తేదిలలో హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ పి క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ రాష్ట్రంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యను, వివిధ విభాగాలను గురించి, వాటికి సంబంధించి శిక్షణ, ఉద్యోగ అవకాశాల గురించి ఇంజనీరింగ్ చేరబోయే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ విద్య సంస్థల స్టాల్ జెపిఎన్‌సిఈ/జెపిఎన్ హెచ్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ, బాలక్రిష్ణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన బ్రోచర్‌ను విడుదల చేశారు. కళాశాల చైర్మన్ కెఎస్ రవి కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో 1997 సం. రంలో స్థాపించబడిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల అని, తన విద్యా పరిధిని హైదరాబాద్‌కు విస్తరించే భాగంగా జయప్రకాష్ ఇంజనీరింగ్ కళాశాల పేరుతో బండ్లగూడ ప్రాంతంలో ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి క్రిష్ణమూర్తి, పరీక్ష విభాగాధిపతి కె సందీప్ కుమార్, కళాశాల అధ్యాపకులు వెంకటేష్, సంపత్ పటేల్ పాల్గొన్నారు.

# డిగ్రీలో 60,436 మందికి సీట్లు

- దోస్త్ ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్మెంట్
- కామర్స్‌లోనే 21,758 మంది
- 74 కాలేజీల్లో ఒక్కరూ చేరలె
- దోస్త్ టాపర్‌కు 'నిజాం'లో సీటు

**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ఫస్ట్ ఫేజ్ సీట్లు అలాట్ మెంట్ అయ్యాయి. దోస్త్ ద్వారా డిగ్రీలో చేరేందుకు 89,572 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వారిలో 65,191 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వీరిలో 60,436 మందికి సీట్లు కేటాయించారు. దీంట్లో అమ్మాయిలు 38,041 మంది, అబ్బాయిలు 22,395 మంది ఉన్నారు. గురువారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌లో టీజీసీహెచ్ ఈ చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సీట్ల అలాట్మెంట్ వివరాలను వెల్లడించారు. ఫస్ట్ ఆప్షన్‌తోనే 42,014 మందికి సీట్లు అలాట్ అయ్యాయి. ఈ ఏడాది కూడా కామర్స్ కోర్సు వైపే విద్యార్థులు ఆసక్తి చూపించారు. మొత్తం 30436 మంది సీట్లు పొందగా.. వారిలో 21,758 మంది కామర్స్ స్టూడెంట్లు, 15,249 మంది ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్సెస్‌లో 11,005 మంది, ఆర్ట్స్ గ్రూపుల్లో 5,986 మంది, ఇతర కోర్సుల్లో 6,438 మంది సీట్లు పొందారు. వీరిలో ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 58,575 మంది ఉండగా, తెలుగు మీడియం 1,552 మంది, ఉర్దూ మీడియం 309 మంది ఉన్నారు.

**దోస్త్ టాపర్ వసంత్ కుమార్**

ఇంటర్ మార్కుల ఆధారంగా దోస్త్ టాపర్లను ప్రకటించారు. ఇంటర్‌లో 99.60% మార్కులు పొందిన వసంత్ కుమార్ టాపర్‌గా నిలవగా, నిజాం కాలేజీలో కామర్స్ గ్రూపులో సీటు అలాట్ అయింది. రెండో టాపర్ ఆకునూరి మీనాక్షికి కరీంనగర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో లైఫ్ సైన్సెస్ కోర్సులో, మూడో టాపర్ వి.అక్షరకు ఉమెన్స్ వర్సిటీలో సీటు దక్కింది.

**6వ తేదీ వరకు రిపోర్టు చేయాలె**

దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 6 వరకూ ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టు చేయాలని బాలకిష్టారెడ్డి తెలిపారు. అంతకు ముందు విద్యార్థులు దోస్త్ లాగిన్ లో రూ.500/రూ.వెయ్యి చెల్లించాలని సూచించారు. ఒకవేళ ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయకపోతే సీటు రద్దవుతుందని చెప్పారు. సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 30న ప్రారంభమై, వచ్చే నెల 9 వరకూ ఉంటుందన్నారు.




## సీట్లు 3.71 లక్షలు.. అలాట్‌మెంట్ 60 వేలు

రాష్ట్రవ్యాప్తంగా 805 డిగ్రీ కాలేజీలు ఉండగా, వాటిలో 3,71,096 సీట్లున్నాయి. దీంట్లో ఫస్ట్ ఫేజ్‌లో కేవలం 60,436 మందికి మాత్రమే సీట్లు అలాట్ అయ్యాయి. ఏకంగా 74 కాలేజీల్లో ఒక్క విద్యార్థి చేరలేదు. దీంట్లో సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట డిగ్రీ కాలేజీ ఉండగా, మిగిలినవన్నీ ప్రైవేటు కాలేజీలే. డిగ్రీలో ఏకంగా 457 కోర్సులున్నాయి. రాష్ట్రంలో 117 సర్కారు డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 49,110 సీట్లలో 8,091 మందికి అలాట్ అయ్యాయి. గవర్నమెంట్ అటానమస్ 35 కాలేజీల్లో 38,580 సీట్లకు 18,096 మందికి, 617 ప్రైవేటు డిగ్రీ కాలేజీలో 2,59,640 సీట్లుండగా, కేవలం 23,018 సీట్లు మాత్రమే విద్యార్థులకు అలాట్ అయ్యాయి. వర్సిటీ అటానమస్ కాలేజీలు రెండు ఉండగా, వాటిలో 2,967 సీట్లకు 2,340 మందికి, వర్సిటీ కాలేజీలు నాలుగు ఉండగా, వాటిలో 3,300 సీట్లకు 3,174 మందికి సీట్లు కేటాయించారు. ప్రైవేటు ఎయిడెడ్ 24 కాలేజీల్లో 11,130 సీట్లకు 3,438 మందికి అలాట్ అయ్యాయి.

# డిగ్రీలో మూడేండ్లకు 142 క్రెడిట్స్

**ఫైనల్ చేసిన హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్**

**హైదరాబాద్, వెలుగు:** డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్స్ సంఖ్యను మళ్లీ పెంచారు. పది రోజుల క్రితం 150 క్రెడిట్స్ నుంచి 124కు కుదిస్తున్నట్టు ఉన్నత విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. తాజాగా ఆ సంఖ్యను మళ్లీ 142కు పెంచారు. ఈ మేరకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్నది. గురువారం హైదరాబాద్ లో టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన యూనివర్సిటీ వీసీల సమావేశం జరిగింది. దీంట్లో డిగ్రీలో క్రెడిట్స్, సిలబస్ తగ్గింపుపై చర్చించారు. అయితే, గతంలో నిర్ణయించినట్టు లాంగ్వేజీల్లో క్రెడిట్స్ తగ్గిస్తే.. పీజీ కోర్సుల్లో ఆయా లాంగ్వేజీల్లో చేరాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వీసీలు సమావేశంలో వివరించారు. దీంతో పాత విధానంలోనే లాంగ్వేజీలకు 20 క్రెడిట్స్ అమలు చేయాలని నిర్ణయించారు. చిన్నచిన్న మార్పులతో 2025-26 విద్యాసంవత్సరం నుంచి 142 క్రెడిట్స్ విధానం అమలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. మరోపక్క డిగ్రీ ఫస్టియర్ సిలబస్‌లోనూ వివిధ సబ్జెక్టుల్లో 15 శాతం నుంచి 20 శాతం తగ్గించాలని డిసైడ్ అయ్యారు. ఈ సిలబస్ డేటాను అన్ని వర్సిటీలకు పంపించనున్నారు. ఇక నుంచి ఒకే సిలబస్‌ను అమలు చేయాలని డిసైడ్ అయ్యారు.

# Over 20 credits allotted to skill-based degree courses

## Move To Ease Academic Load On Students

Nirupa.Vatyam
@timesofindia.com

### 'MORE EXPOSURE TO PRACTICAL KNOWLEDGE'

- TGCHE decided to reduce number of credits from 150 to 142
- According to the council, 30 credits each will be allotted for two majors, 40 credits for languages, 22 credits for skill-based courses and 20 for minor subjects
- Managements said it is refreshing to see more weightage being given to practical education



The main problem we face is a lack of exposure to practical knowledge and the latest technology. If colleges here implement this, it will be beneficial for us – **N Deepthi,** WHO COMPLETED INTERMEDIATE STUDIES

**Hyderabad:** The University Grants Commission's (UGC) new framework for undergraduate programmes which assigns over 20 credits to skill-based and value-added courses, has found support among managements and students in Telangana.

As per the new arrangement, these credits will be allotted to courses such as AI tools and technologies, cybersecurity, and soft skills.

The new regulation will kick in from the 2025-26 academic year.

According to officials of the Telangana Council of Higher Education (TGCHE), the move will help in alleviating academic pressure on students. The TGCHE which recently met with vice chancellors of state universities has decided to reduce number of credits from 150 to 142.

"In tune with UGC, we are reducing the number of credits for a degree course. We will have 30 credits each for two majors, 40 credits for languages, and 20 for minor subjects. The rest will be allotted to skill-based and value-added courses," V Balakista Reddy, chairman of TGCHE, told TOI.

**Refreshing move: Faculty**

He said these changes will not just reduce academic pressure but also enhance practical knowledge of students.

Managements said it is refreshing to see more weightage being given to practical education. "Until now, there were no credits allotted to skill-based and value-added courses. It is good to see the higher education council pushing for more practical education," said Y Ramakrishna, secretary, Telangana Degree College Managements Association. He, however, pointed out that there is a need to revise the syllabus as well.

"Right now, the syllabus is vast for degree courses. It needs to be reduced first so students are not overburdened in a semester," he added.

Even students looking at joining degree courses said that learning emerging tech courses along with their subject will give them an edge over others.

"The main problem we face is lack of exposure to practical knowledge and the latest technology. If colleges here implement this, it will be beneficial for us," said N Deepthi, who completed her intermediate.

This year, a total of 3,71,096 courses are available in 457 courses across degree colleges in Telangana through Degree Online Services, Telangana (DOST). A total of 89,572 candidates registered for the first phase counselling, and 60,436 of them got a seat allotted.